
'ఆర్థిక అసమానతలు తొలగకపోతే రాజకీయ స్వాతంత్య్రానికి అర్థం లేదు'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16+4+32 పేజీల ఆదివారం అనుబంధం   వెల: ₹ 7.00   సంపుటి: 17   సంచిక: 36

SUNDAY Special   ఆదివారం 28-4-2024

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | BANGALORE | CHENNAI | DELHI | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



జ్యోతి సురేఖ స్వర్ణాల 'హ్యాట్రిక్'

ప్రపంచ ఆర్చరీ కాంపౌండ్ విభాగంలో ఏపీ క్రీడాకారిణి వెన్నం జ్యోతి సురేఖ మరోసారి తన ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. వరల్డ్ కప్ స్టేజ్-1 టోర్నీలో జ్యోతి సురేఖ ఏకంగా 3 స్వర్ణ పతకాలు గెలిచింది. - 14లో



60 ఏళ్ల వయసులో అందాల కిరీటం

అర్జెంటీనాకు చెందిన 60 ఏళ్ల అలెహాండ్రా మారిసా రోడ్రిగెజ్ 'మిస్ యూనివర్స్ బ్యూనస్‌ఎయిర్స్' కిరీటం దక్కించుకున్నారు. ఈ వయసులో ఈ ఘనత సాధించిన తొలి మహిళగా చరిత్రకెక్కారు. - 6లో



మిలిటెంట్ల దాడి

మణిపూర్‌లోని విష్ణుపూర్ జిల్లాలో భద్రతా బలగాల క్యాంపుపై మిలిటెంట్లు దాడి చేయడంతో ఇద్దరు జవాన్లు నేలకొరిగారు.

వివరాలు 6లో ▸



ఈడీది ఆధిపత్య ధోరణి

తనకు బెయిల్ రాకుండా ఈడీ ఉద్దేశపూర్వకంగా అడ్డంకులు సృష్టిస్తోందని ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ ఆరోపించారు.

వివరాలు 6లో ▸



అమెరికాలో రోడ్డు ప్రమాదం

అమెరికాలోని సౌత్ కరోలినాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో భారత సంతతికి చెందిన ముగ్గురు మహిళలు ప్రాణాలు కోల్పోయారు.

వివరాలు 6లో ▸



కళింగ యుద్ధం!

ఒడిశా అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో సత్తా చాటేందుకు బీజేడీ, బీజేపీ, కాంగ్రెస్ హోరాహోరీగా తలపడుతున్నాయి.

వివరాలు IIలో ▸

జగన్ ఇస్తున్న మాట

ప్రస్తుతం అమలు చేస్తున్న పథకాలన్నీ కొనసాగిస్తామని హామీ

- 'అమ్మ ఒడి' రూ.15 వేల నుంచి రూ.17 వేలకు
- దీని నుంచి ఇప్పటిలానే ఆయా స్కూళ్ల నిర్వహణ నిధికి రూ.2వేలు
- రైతుకు మరింత భరోసా.. రూ.13,500 నుంచి రూ.16 వేలకు పెంపు
- రూ.8వేలు, రూ.4వేలు, రూ.4వేలు చొప్పున మూడు విడతల్లో చెల్లింపు
- వృద్ధాప్య పెన్షన్ రూ.3 వేల నుంచి రెండు విడతల్లో రూ.3,500లకు పెంపు
- ఈ పెంపు 2028 జనవరి నుంచీ రెండు విడతల్లో చేస్తామని స్పష్టంగా వెల్లడి
- వచ్చే ఐదేళ్లలో మరో నాలుగు విడతల్లో రూ.75వేల వైఎస్సార్ చేయూత
- 'జగనన్న తోడు' రుణం ఇకపై రూ.15వేలు.. సక్రమంగా చెల్లిస్తే 20వేల వరకూ...
- గడిచిన ఐదేళ్లలో 4 సార్లు 'వైఎస్సార్ కాపు నేస్తం' కింద రూ.60 వేలు
- వచ్చే ఐదేళ్లలో మరో 4 సార్లు రూ.60 వేలు చెల్లిస్తామని మేనిఫెస్టోలో హామీ
- ఆటో, ట్యాక్సీ డ్రైవర్లకు ఇస్తున్న వాహన మిత్ర ఇకపై లారీ, టిప్పర్లకు కూడా
- సొంత వాహనాలు నడిపే డ్రైవర్లకు వర్తింపు; డ్రైవర్లకు బీమా కూడా...
- లా నేస్తం కింద మూడేళ్ల పాటు కొత్త న్యాయవాదులకు రూ.30 వేలు
- రాష్ట్రంలో 175 స్కిల్ హబ్‌లు; 26 స్కిల్ డెవలప్‌మెంట్ కాలేజీలు
- తిరుపతిలో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు
- వీటిలో శిక్షణ పొందే అబ్బాయిలకు నెలకు రూ.2,500.. అమ్మాయిలకు రూ.3,000
- ఇకపై క్రమం తప్పకుండా యూపీఎస్సీ తరహాలో గ్రూప్స్ క్యాలెండర్, పరీక్షలు
- హృద్రోగ బాధితుల కోసం విశాఖ, గుంటూరు, కర్నూలులో 3 వైద్య హబ్‌లు
- గుంటూరు, కర్నూలు, విశాఖ, కడప, కాకినాడ, అనంతపురంలో క్యాన్సర్ కేర్ సెంటర్లు
- కొత్తగా 1,020 సీట్లతో 17 నర్సింగ్ కాలేజీలు
- విదేశీ విద్యాదీవెనకు ఎంపిక కాని ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు రుణ వెసులుబాటు
- రుణంలో రూ.10 లక్షల వరకూ వడ్డీని ప్రభుత్వమే చెల్లిస్తుంది
- రూ.25వేల వరకూ జీతం ఉన్న ఆప్కాస్, అంగన్‌వాడీలు, ఆశావర్కర్లు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు విద్య, వైద్యం, గృహ నిర్మాణానికి సంబంధించిన నవరత్న పథకాలన్నీ వర్తింపు
- అన్ని మతాల ప్రార్థనాలయాల నిర్వహణకూ ప్రత్యేక నిధి

- వివరాలు 2,10,11, 12,15లో..



2024 ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్

భారీ ప్రాజెక్టులు..

పెద్ద ఎత్తున ఉద్యోగాలు



- ఈ ఐదేళ్లలో రూ.85,543 కోట్ల పెట్టుబడులు, 28.89 లక్షల ఉద్యోగాలు వచ్చాయి.. వచ్చే ఐదేళ్లలో పూర్తయ్యేలా వివిధ దశల్లో భారీ మౌలిక ప్రాజెక్టులు.. ఇవి పూర్తయితే రాష్ట్ర ముఖచిత్రం మారుతుంది... ఉద్యోగాలూ వస్తాయి
- రూ.24,592 కోట్లతో 4 పోర్టులు, పది ఫిషింగ్ హార్బర్లు, ఆరు ఫిష్‌ల్యాండింగ్ కేంద్రాలు
- రూ.4,592 కోట్లతో భోగాపురం అంతర్జాతీయ ఎయిర్‌పోర్ట్
- 2024లో మన ప్రభుత్వం ఏర్పడగానే పరిపాలన రాజధానిగా విశాఖ
- రాష్ట్రాభివృద్ధికి గ్రోత్ ఇంజన్‌లా పనిచేసేలా విశాఖ అభివృద్ధి
- అమరావతి శాసన రాజధానిగా, కర్నూలు న్యాయ రాజధానిగా అభివృద్ధి
- వచ్చే ఐదేళ్లలో పోలవరం ప్రాజెక్టు, 17 మెడికల్ కాలేజీల నిర్మాణం పూర్తి.. ప్రభుత్వ బడులు, హాస్టళ్లు, అంగన్‌వాడీలు, ఆస్పత్రుల్లో నాడు-నేడు
- పేదలందరికీ ఇళ్ల స్థలాలు, మొదలుపెట్టిన ఇళ్ల నిర్మాణాలు ఐదేళ్లలో పూర్తి
- ప్రతి జిల్లాలో పీపీపీ పద్ధతిలో ఇండస్ట్రియల్ పార్కు
- కొత్త రోడ్లు, రోడ్ల మరమ్మతులపై ప్రత్యేక శ్రద్ధ
- రోడ్లు, పార్కులు, డ్రైనేజీలతో స్మార్ట్ సిటీలుగా జిల్లా కేంద్రాలు
- ఇందుకోసం తొలిదశలో రూ.2,000 కోట్లు కేటాయింపు
- ఎంఎస్‌ఎంఈలకు ఇక ప్రతి ఏటా రాయితీలు
- ప్రతి ఇంటికీ సురక్షిత తాగునీరుపై ప్రత్యేక శ్రద్ధ
- వైఎస్సార్‌సీపీ ఎన్నికల మేనిఫెస్టో-2024లో వెల్లడి

12 లో

ముంబైపై ఢిల్లీ పైచేయి

- 14లో

పాదయాత్ర స్ఫూర్తితో పాలన

ఒక హీరోలా ప్రజల వద్దకు వెళుతున్నా: సీఎం జగన్

- మేనిఫెస్టోను పవిత్ర గ్రంథంలా అమలు చేయడం దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది.. ఒక నాయకుడు మాటిస్తే అవన్నీ చేస్తాడనే నమ్మి ప్రజలు ఓట్లేస్తారు
- జనం నమ్మకం, జీవితాలతో ఆటలు ఆడకూడదు
- లీడర్‌షిప్ అంటే ప్రతి మాటా అమలు చేయడం, బిడ్డలా తోడుండటం

10 లో

"2014 ఎన్నికల్లో చంద్రబాబుతో అబద్ధాల్లో పోటీ పడలేకపోయా. కానీ ఈరోజు గర్వపడుతున్నా. 2014లో అధికారం దక్కకున్నా చరిత్రలో చరిత్రహీనుడిగా మిగిలిపోకుండా చేయగలిగేవి మాత్రమే చెప్పి, చేసి చూపించి, ఒక హీరోగా ఈరోజు ప్రజల వద్దకు వెళుతున్నా. - సీఎం జగన్

ఏ సంపద సృష్టించావు బాబూ?

14 ఏళ్లూ రెవెన్యూ లోటే ఉంటే చంద్రబాబు సృష్టించిందేంటి?

ఆయనకు ముందు, తర్వాత 'మిగులు' ఎలా వచ్చింది?

- ఆయనకు ఆర్థిక క్రమశిక్షణ లేకపోవటం వల్లే కదా!
- రాష్ట్రానికి ఎక్కువ అప్పులు తెచ్చింది కూడా చంద్రబాబే
- ఆయన పాలనలో ఐదేళ్లూ అప్పులో పెరుగుదల 21.87 శాతం
- మా పాలనలో అప్పుల పెరుగుదల కేవలం 12.13 శాతమే
- మూలధన వ్యయం ఎవరి హయాంలో ఎక్కువో తెలియదా?
- గణాంకాలతో సహా వివరించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్

10 లో

అలవాటైన మోసగాడు బాబు

సాధ్యం కాదని తెలిసీ అబద్ధాలకు రెక్కలు: సీఎం జగన్

- 2014లోనూ జనసేన, బీజేపీతో కూటమి కట్టి ఎడాపెడా వాగ్దానాలు
- అధికారంలోకి వచ్చాక తుంగలో తొక్కి ప్రజల జీవితాలతో చెలగాటమాడారు.. ఇప్పుడు మళ్లీ అదే కూటమి కట్టి సూపర్ సిక్స్.. సూపర్ టెన్ అంటున్నాడు
- ఆ హామీలకు అయ్యే ఖర్చెంత? అమలు సాధ్యమేనా?.. ఇలా చేయడం దొంగతనం కన్నా దారుణం కాదా? 420.. ఛీటింగ్ కాదా?

2 లో

సీఎం జగన్ మలివిడత ప్రచారం

నేటి నుంచే...

- తాడిపత్రి వైఎస్సార్ సర్కిల్‌లో ఉదయం 10 గంటలకు నిర్వహించే సభతో ప్రచార భేరి
- మధ్యాహ్నం 12.30 గంటలకు వెంకటగిరి త్రిభువని సర్కిల్‌లో.. 3 గంటలకు కందుకూరులో కేఎంసీ సర్కిల్‌లో సీఎం వైఎస్ జగన్ ప్రచార సభలు
- రోజూ మూడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో నిర్వహణ
- సిద్ధం సభలు, 'మేమంతా సిద్ధం' బస్సు యాత్ర గ్రాండ్ సక్సెస్‌తో వైఎస్సార్‌సీపీలో జోష్

5 లో

అసెంబ్లీకి 2,705, లోక్‌సభకు 503

నామినేషన్లు ఆమోదం



5 లో

రాష్ట్రంలో 25 లోక్‌సభ స్థానాలకు 503 నామినేషన్లు, 175 అసెంబ్లీ స్థానాలకు 2,705 నామినేషన్లను ఆమోదించినట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా తెలిపారు. లోక్‌సభకు దాఖలైన వాటిలో 183, అసెంబ్లీకి దాఖలైన వాటిలో 939 నామినేషన్లను తిరస్కరించినట్లు వెల్లడించారు. అత్యధికంగా నంద్యాల లోక్‌సభ స్థానానికి 36, అత్యల్పంగా రాజమహేంద్రవరం లోక్‌సభ స్థానానికి 12 నామినేషన్లు ఆమోదం పొందాయని పేర్కొన్నారు.



విశ్వసనీయత అన్న పదానికి అర్థం లేకపోతే రాజకీయాలెందుకు?

"రాజకీయ నాయకుడు విశ్వసనీయత కోల్పోతే.. రాజకీయాల్లో విశ్వసనీయత అన్న పదానికి అర్థం లేకపోతే.. రాజకీయాలు ఎందుకు చేస్తున్నాం? ఎవరి కోసం? దేనికోసం? చనిపోయాక కూడా ప్రతి పేదవాడి ఇంట్లో, ప్రతి పేదవాడి గుండెల్లో మన ఫొటో ఉండాలన్న తాపత్రయం లేనప్పుడు రాజకీయాలు ఎందుకు చేయాలి?"

– ముఖ్యమంత్రి వైఎస్ జగన్



అలవాటైన మోసగాడు బాబు

సాధ్యం కాదని తెలిసీ అబద్ధాలకు రెక్కలు: సీఎం జగన్

2014లోనూ జనసేన, బీజేపీతో కూటమి కట్టి ఎడాపెడా వాగ్దానాలు

- అధికారంలోకి వచ్చాక తుంగలో తొక్కి ప్రజల జీవితాలతో చెలగాటమాడారు
- ఇప్పుడు మళ్లీ అదే కూటమి కట్టి సూపర్ సిక్స్.. సూపర్ టెన్ అంటున్నాడు
- ఆ హామీలకు అయ్యే ఖర్చెంత? అమలు సాధ్యమేనా?
- ఇలా చేయడం దొంగతనం కన్నా దారుణం కాదా? 420.. చీటింగ్ కాదా?

సాక్షి, అమరావతి: 2014 ఎన్నికల్లో జనసేన, బీజేపీతో జట్టు కట్టి దొంగ హామీలిచ్చి ప్రజలను వంచించిన టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు ఇప్పుడు మళ్లీ అదే కూటమి కట్టి సూపర్ సిక్స్.. సూపర్ సెవెన్.. సూపర్ టెన్ అంటూ నమ్మబలుకుతున్నారని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విమర్శించారు. ''చంద్రబాబు చెప్పే ఈ సూపర్ సిక్స్.. సూపర్ టెన్‌లకు ఎంత ఖర్చవుతుంది..? ఏటా రూ.1.50 లక్షల కోట్లు ఇవ్వాలి. అసలు ఇది సాధ్యమేనా?' అని నిలదీశారు. ''మళ్లీ అదే కూటమి.. మళ్లీ అదే సంతకం.. మళ్లీ అవే మోసాలు.. హిస్టరీ రిపీట్'' అంటూ మండిపడ్డారు. శనివారం వైఎస్సార్‌సీపీ ఎన్నికల మేనిఫెస్టో–2024ను విడుదల చేస్తూ సీఎం వైఎస్ జగన్ ఏమన్నారంటే..

హామీలు అమలు చేయకుంటే పేదల బతుకులు ఛిన్నాభిన్నం..

అధికారంలోకి వచ్చిన పార్టీ తాను ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే పేదల బతుకులు ఛిన్నాభిన్నం అవుతాయి. ఈ మాట ఎందుకు చెబుతున్నానంటే.. మనకన్నా ముందు పరిపాలించిన ప్రభుత్వమే దీనికి ఉదాహరణ. అప్పట్లో చంద్రబాబు, ఆయన కూటమి, ఆ మేనిఫెస్టోలో ఏం చెప్పారు? అవి ఏ ఒక్కటీ అమలు చేయకపోవడంతో ప్రజల బతుకులు ఏ విధంగా ఛిన్నాభిన్నమయ్యాయో ఒక్కసారి గుర్తు చేసుకోవాలి.

2014లో ఇదే మూడు పార్టీలు కూటమిగా ఏర్పడి ముగ్గురి ఫోటోలు, చంద్రబాబు సంతకంతో ముఖ్యమైన అంశాలు అంటూ ప్రతి ఇంటికి ఒక పాంప్లెట్ పంపించారు. ఎల్లో మీడియాలోనూ ఊదరగొట్టారు. ఒక తల్లి మెడలో మంగళసూత్రం లాగేస్తూ ఉంటే ఒక చెయ్యి వచ్చి అడ్డుకుంటుంది. బాబు వస్తున్నాడు.. బ్యాంకులో పెట్టిన బంగారం ఇంటికి వస్తుంది... అనేది ఆ అడ్వర్టైజ్‌మెంట్. వాళ్లు చెప్పిన మాటలు, హామీలను నమ్మి ఓటు వేసినందుకు నాడు తమ బతుకులు ఎలా అతలాకుతలం అయ్యాయో నాగరిక ప్రపంచంలో ప్రజలు గుర్తించాలి. ఒక రాజకీయ నాయకుడిని, ఒక పార్టీని, మేనిఫెస్టోను నమ్మి ప్రజలు ఓట్లు వేస్తారు. ఆ తర్వాత అవి అమలు చేయకుంటే ప్రజలు బతుకులు ఏమవుతాయోనని కనీసం ఆలోచన కూడా లేకుండా రాజకీయాలు చేయడం మొదలుపెడితే పరిస్థితులు ఎలా ఉంటాయి?



మాట మీద నిలబడే వాడే నాయకుడు..

రాజకీయ నాయకుడుంటే ఎలా ఉండాలి? ఒక మాట చెబితే ఆ మాట మీద తాను నిలబడతాడనే నమ్మకం ఉండాలి. అదిగో ఫలానా వ్యక్తి మా నాయకుడు, మా లీడర్ అని ఏ కార్యకర్త అయినా కాలర్ ఎగరేసుకుని చెప్పుకునేలా ఉండాలి. చంద్రబాబులా చేస్తే కాలర్ ఎగరేసుకుని చెప్పడం మాట దేవుడెరుగు.. ఎన్నికలు అయిపోయిన తర్వాత ప్రజలు కనిపిస్తే దొడ్డిదారిన పారిపోవాల్సి వస్తుంది.

గ్రామాల్లో సమూల మార్పులు

ఇవాళ గ్రామాల్లోకి అడుగుపెట్టి నాలుగు అడుగులు ముందుకు వేస్తే సచివాలయం కనిపిస్తోంది. 600 రకాల సేవలు, 60 – 70 ఇళ్లకు ఒక వలంటీర్, వివక్ష, అవినీతి లేకుండా ఇంటికే డోర్ డెలివరీ చేస్తున్న సేవలు అందుతున్నాయి. మరో నాలుగు అడుగులు ముందుకు వేస్తే విలేజ్ క్లినిక్ కనిపిస్తుంది. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌తోపాటు ప్రతి ఇంటినీ జల్లెడ పడుతూ ఆరోగ్య సురక్ష తెచ్చాం. విస్తరించిన ఆరోగ్యశ్రీ సేవలతోపాటు ఆరోగ్య ఆసరా అందిస్తున్నాం. గ్రామాల్లో రైతన్నను చేయిపట్టుకుని నడిపించే రైతుభరోసా కేంద్రాలు, నాడు నేడుతో సమూలంగా మారిపోయిన ఇంగ్లీషు మీడియం బడులు కనిపిస్తున్నాయి. ఇవన్నీ మరో 10–15 సంవత్సరాలు కొనసాగితే ఎంత గొప్ప మార్పు వస్తుందో ఆలోచన చేయండి.

సాధ్యం కాదని తెలిసీ దొంగ హామీలు

- 2019లో మనం ప్రకటించి అమలు చేసిన స్కీమ్‌లు, సంస్కరణలు, డీబీటీ, నాన్ డీబీటీ (ఇళ్ల స్థలాలు, పిల్లలకిచ్చే ట్యాబ్‌లు, విద్యాకానుక, గోరుముద్ద లాంటివన్నీ) కలిపితే సంవత్సరానికి దాదాపు రూ.70 వేల కోట్లు ఖర్చు అవుతుంది. ఎక్కడా లంచాలు, వివక్ష లేకుండా, ఎప్పుడూ చూడని మార్పులతో అడుగులు ముందుకు వేస్తే అంత డబ్బు ప్రజలకు మనం నేరుగా ఇవ్వగలిగాం.
- ఈ రోజు చంద్రబాబు చెబుతున్న సూపర్ సిక్స్, సూపర్ టెన్‌లు గమనిస్తే వాటికి ఏడాదికి రూ.1,21,619 కోట్లు అవుతుంది. వీటికి తోడు జగన్ అమలు చేస్తున్న కొన్ని పథకాలను ఆపడం ఎవరి వల్లా కాదు. అటువంటివి కొన్ని పథకాలున్నాయి. వసతి దీవెన, విద్యాదీవెన ఆపడం ఎవరి వల్లా కాదు. ఆరోగ్యశ్రీ, సంపూర్ణ పోషణ ఆపడం ఎవరి వల్లా కాదు. ఉచిత బియ్యం ఇస్తున్నాం. 18.50 లక్షల మంది రైతన్నలకు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. జగన్ చిన్నపిల్లలకు గోరుముద్ద ఇస్తున్నాడు. ఎవరున్నా ఇది అమలు చేయక తప్పదు. ఇటువంటి పథకాలకు మరో రూ.29,100 కోట్లు ఏ ప్రభుత్వమైనా ఖర్చు చేయక తప్పదు. ఇవన్నీ కలిపితే రూ.1,50,718 కోట్లు కావాలి. జగన్ ఎంతో కష్టపడితే, ఎప్పుడూ జరగని విధంగా పరిపాలన అందిస్తే రూ.70 వేల కోట్లు చాలా కష్టపడి ఇవ్వగలుగుతున్నాం.

నమ్మి ఓటేస్తే ఒక్క హామీనైనా నెరవేర్చావా బాబూ?

- టీడీపీ 2014 మేనిఫెస్టో ముఖ్యమైన హామీల్లో రైతుల రుణమాఫీపై మొదటి సంతకం చేస్తానని చంద్రబాబు అన్నారు. రూ.87,612 కోట్ల రుణాలు మాఫీ అయ్యాయా?
- పొదుపు సంఘాల రుణాలు రూ.14,205 కోట్లు పూర్తిగా మాఫీ చేస్తామన్నారు. ఒక్క రూపాయి అయినా మాఫీ చేశారా?
- ఆడబిడ్డ పుట్టిన వెంటనే రూ.25 వేలు బ్యాంకులో డిపాజిట్ చేస్తాం అన్నారు. ఒక్క రూపాయి అయినా డిపాజిట్ చేశారా?
- ఇంటికో ఉద్యోగం లేదంటే నెలకి రూ.2,000 నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చారు. ఐదేళ్లు అంటే 60 నెలలు. నెలకు రూ.2,000 చొప్పున రూ.1.20 లక్షలు ఏం ఇంటికైనా ఇచ్చారా? పిల్లల జీవితాలతో ఆడుకున్నారు.
- అర్హులందరికీ మూడు సెంట్లు స్థలం, పక్కా ఇల్లు అన్నారు. కనీసం ఒక్క సెంటు స్థలం ఎవరికైనా ఇచ్చారా?
- రూ.పదివేల కోట్లతో బీసీ సబ్ ప్లాన్, చేనేత పవర్ లూమ్ రుణాల మాఫీ అన్నారు. అయ్యాయా? ఉమెన్ ప్రొటెక్షన్ ఫోర్స్ ఏర్పాటు చేశారా? సింగపూర్‌కు మించి అభివృద్ధి, ప్రతి నగరంలో హైటెక్ సిటీ నిర్మిస్తా అన్నారు.తాడేపల్లి సంగతి దేవుడెరుగు.. విజయవాడలో కూడా కనిపించడం లేదు.
- నాడు ప్రజలు మిమ్మల్ని నమ్మి ఓట్లు వేస్తే ఒక్కటంటే ఒక్క హామీ అయినా నెరవేర్చారా చంద్రబాబూ? ప్రత్యేక హోదా అయినా తెచ్చారా? దాన్నీ అమ్మేశారు! ప్రత్యేక హోదా ఏమైనా సంజీవినా? అంటూ వెటకారం చేశారు.
- అంతవరకు అందుతున్న సున్నావడ్డీ రుణాలను కూడా రైతులకు ఎగ్గొట్టారు.
- పొదుపు సంఘాలకు రుణమాఫీ దేవుడెరుగు 2016 అక్టోబరు వరకు అందుతున్న సున్నావడ్డీని సైతం రద్దు చేశారు. దీంతో పొదుపు సంఘాలు ఓవర్ డ్యూస్, ఎన్‌పీఏలు 18 శాతానికి వెళ్లిపోయాయి. ఏ గ్రేడ్, బి గ్రేడ్ సంఘాలన్నీ సీ, డీ గ్రేడ్‌గా మారిపోయాయి. పొదుపు సంఘాలన్నీ రోడ్డున పడ్డాయి.

రిపీటెడ్‌గా.. హేబిట్యువల్ అఫెండర్‌లా

చంద్రబాబు రూ.1.50 లక్షల కోట్లు ఖర్చయ్యే సూపర్ సిక్స్, సూపర్ టెన్ పేరుతో ప్రజలను అడ్డగోలుగా మోసం చేసేందుకు అడుగులు ముందుకు వేస్తున్నాడు. మనం చెబుతున్న రూ.70 వేల కోట్లకు అదనంగా మరో రూ.80 వేల కోట్లు ఇస్తామంటున్నాడు. సాధ్యం కాదని తెలిసినా నమ్మబలుకుతున్నాడు. సాధ్యం కాదని తెలిసీ ఒక రాజకీయ నాయకుడు రిపీటెడ్‌గా.. హేబిట్యువల్ అఫెండర్‌లా.. 2014లో మాదిరిగా సాధ్యం కాని హామీలతో అబద్ధాలకు రెక్కలు కడుతున్నారు. సాధ్యం కాని హామీలతో ఇలా మోసం చేసేందుకు అడుగులు వేయడం దొంగతనం కన్నా దారుణం కాదా? 420 కాదా? చీటింగ్ కాదా? ఆలోచన చేయండి. మీ మనసులకే విడిచిపెడుతున్నా.

99 శాతం హామీలు అమలు చేశాం

- 2014 నుంచి 2019 వరకు ఇచ్చిన ప్రభుత్వ ఉద్యోగాలు కేవలం 32,000 కాగా మనం ఈ 58 నెలల కాలంలో ఏకంగా 2.31 లక్షల ఉద్యోగాలు ఇచ్చాం. ప్రతి సచివాలయంలో ఆ పిల్లలు కనిపిస్తారు. ప్రతి ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్లు, నర్సులు, స్టాఫ్‌లు, పారామెడికల్ స్టాఫ్ కనిపిస్తారు. 2019లో అధికారంలోకి వచ్చిన తర్వాత మేనిఫెస్టోలో చెప్పిన 99 శాతం హామీలను అమలు చేశాం.
- వలంటీర్లు, గ్రామ సచివాలయాల వ్యవస్థలు గ్రామ స్వరాజ్యానికి నిజమైన అర్థం చెబుతున్నాయి. ఈ 58 నెలల పాలనకు ముందు ప్రభుత్వ పథకాలు లంచాలు, వివక్ష లేకుండా అందుతాయంటే ఎవరైనా నమ్మేవారా? ఎవరి చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా మీ ఇంటికే వస్తాయంటే నమ్మేవాళ్లా? మొట్టమొదటసారిగా మార్పు చేసి చూపించాం.
- ఇవాళ నా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలే 68 శాతం మంత్రి పదవుల్లో ఉన్నారు. ఐదుగురు డిప్యూటీ సీఎంలలో నలుగురు ఆ వర్గాల వారే ఉన్నారు. నామినేటెడ్ పదవులు, పనుల్లో 50 శాతం రిజర్వేషన్లను ఏకంగా చట్టం చేసి మరీ అమలు చేశాం. 175 అసెంబ్లీ, 25 ఎంపీలు కలిపి మొత్తం 200 స్థానాలకు గానూ ఏకంగా 50శాతం అంటే 100 స్థానాలు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు ఇవ్వడం రాష్ట్ర చరిత్రలోఎప్పుడైనా జరిగిందా? పోనీ దేశంలో ఎప్పుడైనా జరిగిందా? ఎవరైనా, ఏ రాజకీయ పార్టీ అయినా ఇచ్చిందా?. సామాజిక న్యాయానికి అర్థం చెబుతూ మాటల్లో కాకుండా చేతల్లో చూపించాం.
- మన పల్లెటూరి పిల్లలు, పేద పిల్లలు ఐక్యరాజ్యసమితికి వెళ్లి రెట్టించిన ఆత్మ విశ్వాసంతో ఇంగ్లీషులో అనర్గళంగా మాట్లాడటం ఇవాళ మనమంతా చూశాం. గవర్నమెంటు బడుల్లో నాడు నేడుతో రూపురేఖలు మారాయి. ఇంగ్లీషు మీడియం గవర్నమెంటు బడుల్లో ఒక హక్కుగా అందుబాటులోకి వచ్చింది. మరో పదేళ్ల ఇదే పాలన కొనసాగితే ఎలాంటి పెను మార్పులు వస్తాయో ఒక్కసారి ఊహించండి. ఇప్పుడు ఒకటో తరగతి చదువుతున్న పిల్లవాడు 2035లో టెన్త్ క్లాస్‌లో ఐబీ ఎగ్జామ్ రాస్తాడు. మొట్టమొదటిసారిగా ప్రఖ్యాత ఆక్స్‌ఫర్డ్, స్టాన్‌ఫర్డ్, హార్వర్డ్, ఎంఐటీ లాంటి వర్సిటీల కోర్సులు మన డిగ్రీలతో అనుసంధానం చేసి ఆన్‌లైన్ ద్వారా సర్టిఫికెట్లు అందించేలా చర్యలు తీసుకున్నాం. 2035 నాటికి ఐబీలో మన పిల్లలు పదోతరగతి సర్టిఫికెట్ తీసుకుంటారు. ఆ తర్వాత నాలుగైదేళ్లకు డిగ్రీ పాసవుతారు. ఆ డిగ్రీ కోర్సుల్లో దాదాపు 30 శాతం కోర్సులకు హార్వర్డ్, స్టాన్‌ఫర్డ్ నుంచి సర్టిఫికెట్లు వస్తాయి. మరో 10–15 ఏళ్లలో క్వాలిటీ చదువులతో పిల్లలు అనర్గళంగా ఇంగ్లీషు మాట్లాడుతూ ఉద్యోగాలు సాధిస్తారు. పేదరికం మటుమాయం అవుతుంది. విద్యారంగంలో మొదలుపెడితే వైద్యం, వ్యవసాయం, మహిళా సాధికారత, అవ్వాతాతల సంక్షేమం, సామాజిక న్యాయంలో ఇవాళ విప్లవాత్మక మార్పులు కనిపిస్తున్నాయి.

విద్యారంగం మరింత సమున్నతం

- గత ఐదేళ్లలో విద్యా రంగ సంస్కరణలకు రూ.73 వేల కోట్ల వ్యయం
- మన బడి నాడు–నేడుతో ప్రభుత్వ పాఠశాలల్లో సకల సౌకర్యాలు
- విద్యార్థులకు పోషకాహారంతో జగనన్న గోరుముద్ద
- జగనన్న విద్యా కానుక కింద పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్, షూ, తదితరాలు
- 8వ తరగతి పిల్లలకు ట్యాబ్‌లు
- 3వ తరగతి నుంచే టోఫెల్ శిక్షణ
- డిజిటల్ ఎడ్యుకేషన్‌తో విద్యా రంగం మరింత బలోపేతం
- వచ్చే ఐదేళ్లూ కొనసాగనున్న ఈ పథకాలు

గత 58 నెలల్లో ప్రభుత్వం విద్యా రంగ సంస్కరణల కోసం ప్రభుత్వం రూ.73 వేల కోట్లు ఖర్చు చేసింది. ప్రభుత్వ బడుల్లో నాడు-నేడు, ఇంగ్లిష్ మీడియం, 6వ తరగతి నుంచి డిజిటల్ క్లాస్ రూములు, డిజిటల్ ఎడ్యుకేషన్, 8వ తరగతి పిల్లలకు ట్యాబ్‌లు, 3వ తరగతి నుంచే టోఫెల్ శిక్షణ, సబ్జెక్ట్ టీచర్, బైలింగ్వల్ పాఠ్యపుస్తకాలు, బైజూస్ కంటెంట్, సీబీఎస్ఈ బోధన అమలు చేసింది. దీంతోపాటు ఐబీ సిలబస్ అమలుకు శ్రీకారం చుడుతోంది. ఇలా మన పిల్లలకు అంతర్జాతీయ స్థాయి విద్య అందించే దిశగా విప్లవాత్మక చర్యలు తీసుకుంది.

2019 మేనిఫెస్టోలో చెప్పినట్టుగా..

పిల్లను బడికి పంపించే 44.48 లక్షల మంది తల్లుల బ్యాంకు ఖాతాల్లో జగనన్న అమ్మఒడి కింద ఏటా రూ.15 వేల చొప్పున రూ.26 వేల కోట్లను ప్రభుత్వం జమ చేసింది. ప్రభుత్వ బడుల్లో ఒకటో తరగతి నుంచి ఇంగ్లిష్ మీడియం చదువులను అందుబాటులోకి తెచ్చింది. జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి దీవెన పథకాల కింద రూ.18 వేల కోట్లను పైగా అందించింది. మనబడి నాడు–నేడు కింద మొదటి దశలో రూ.3,669 కోట్లతో 15,715 స్కూళ్లను తీర్చిదిద్దగా, రెండో దశలో రూ.8 వేల కోట్లతో 22,344 స్కూళ్లలో పరిస్థితులను మార్చే ప్రక్రియ చేపట్టింది. జగనన్న గోరుముద్ద కింద వారంలో 6 రోజులు 16 రకాల పదార్థాలతో విద్యార్థులకు పోషకాహారం అందిస్తోంది. దీనికోసం రూ.4,417 కోట్లను ఖర్చు చేసింది.

మేనిఫెస్టోలో చెప్పకపోయినా..

- జగనన్న విద్యా కానుక ద్వారా ప్రభుత్వం రూ.3,366 కోట్ల వ్యయంతో 47,40,421 మంది విద్యార్థులకు ఉచితంగా యూనిఫామ్, బ్యాగు, షూస్, సాక్సులు, బెల్టు, బైలింగువల్ పాఠ్య పుస్తకాలు, వర్క్ బుక్స్, ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీ మొదలైనవి అందించింది.
- రూ.1,306 కోట్లతో వ్యయంతో 8వ తరగతి పిల్లలకు, టీచర్లకు బైజూస్ కంటెంట్‌తో 9,52,925 ట్యాబ్స్‌ను ఉచితంగా అందించారు. 45 వేల ప్రభుత్వ బడుల్లో ఇంగ్లిష్ మీడియం, 1,000 పాఠశాలల్లో సీబీఎస్ఈ సిలబస్ బోధనను అందిస్తోంది. దీంతోపాటు ఐబీ సిలబస్ బోధన వైపు అడుగులు వేసింది.
- ఆరో తరగతి నుంచి ఇంటర్ వరకు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో పనిచేసే 62 వేల ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్స్‌తో ప్రతి తరగతిలోనూ డిజిటల్ బోధన ప్రవేశపెట్టింది.
- ప్రతీ బడిలోనూ ఇంగ్లిష్ ల్యాబులు, ఒకటి నుంచి 5వ తరగతి పిల్లలకు ప్రతీ బడిలోనూ ఒక స్మార్ట్ టీవీ చొప్పున 45 వేల స్మార్ట్ టీవీలు, ఇంగ్లిష్ ల్యాబ్‌లకు ఇప్పటికే అనుసంధానం చేసింది.
- 3వ తరగతి నుంచే టోఫెల్ శిక్షణ, సబ్జెక్ట్ టీచర్ కాన్సెప్ట్‌ను అందుబాటులోకి తెచ్చింది.
- 7 నుంచి 12వ తరగతి వరకు చదువుతున్న 10 లక్షల మంది విద్యార్థినులకు ఉచితంగా శానిటరీ నాప్‌కిన్స్.
- 6,100 పోస్టులతో డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చాం. మొత్తంగా 21,108 టీచర్ పోస్టులను భర్తీ చేశాం.
- ప్రతి మండలంలోనూ రెండు జూనియర్ కాలేజీలు.. ఇందులో ఒకటి బాలికలకు కేటాయిస్తూ 679 జూనియర్ కాలేజీలను అందుబాటులోకి తెచ్చింది.



వచ్చే ఐదేళ్లలో చేసేవి ఇవీ..

- వచ్చే 5 ఏళ్లలో అమ్మ ఒడి(రూ.17 వేలు, ఇందులో రూ.15 వేలు తల్లుల ఖాతాల్లోనూ, మరో రూ.2 వేలు పాఠశాల నిర్వహణ నిధి, టాయిలెట్ మెయింటనెన్స్ ఫండ్‌కు జమ) పెంచనున్నారు. విద్యాదీవెన, వసతి దీవెన, విదేశీ విద్యా దీవెన కొనసాగిస్తారు.
- అన్ని ప్రభుత్వ బడుల రూపురేఖలను మార్చే మనబడి నాడు–నేడు పనులు కొనసాగుతాయి. అన్ని సంక్షేమ హాస్టళ్లు, అంగన్‌వాడీలు, డిగ్రీ కాలేజీల రూపురేఖలను సమున్నతంగా మార్చనున్నారు.
- 2025 నుంచి ఒకటో తరగతికి ఐబీ విద్యా విధానం అందుబాటులోకి తెస్తారు. ఇలా ప్రతి ఏడాది ఒక తరగతి చొప్పున పెంచుకుంటూ 2035 నాటికి పదో తరగతి పరీక్షలు పాసైన విద్యార్థులకు ఐబీ, రాష్ట్ర బోర్డుల జాయింట్ సర్టిఫికేషన్ ప్రదానం చేస్తారు.
- 8వ తరగతి విద్యార్థులకు ఏటా ట్యాబ్‌లు అందజేసే కార్యక్రమం కొనసాగుతుంది.
- పెండింగ్‌లో ఉన్న కోర్టు కేసులను అధిగమించి 18 యూనివర్సిటీల్లో 3,295 అధ్యాపకుల పోస్టులను త్వరితగతిన భర్తీ చేస్తారు.
- డిజిటల్ ఎడ్యుకేషన్‌తో విద్యారంగాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు వచ్చే ఐదేళ్లు ఈ సంక్షేమం, అభివృద్ధిని ఇలాగే కొనసాగిస్తారు.

యువత- ఉపాధి

వచ్చే ఐదేళ్లలో ఇలా..

- క్రమం తప్పకుండా గ్రూప్–1, గ్రూప్–2 వంటి పోటీ పరీక్షల నోటిఫికేషన్లను ప్రకటించి.. యూపీఎస్సీ తరహాలో నిర్దిష్ట సమయంలో పరీక్షల నిర్వహణ.
- తిరుపతిలో స్కిల్ వర్సిటీ ఏర్పాటు
- విశాఖలో స్టార్టప్ హబ్, ప్రతి జిల్లా కేంద్రంలో స్కిల్ కాలేజీ, ప్రతి నియోజకవర్గంలో స్కిల్ హబ్ ఏర్పాటు
- పదో తరగతి డ్రాపవుట్లు, ఐటీఐ, పాలిటెక్నిక్ విద్యార్థులను ఒకే క్యాంపస్‌లోకి తీసుకొచ్చి శిక్షణ ఇచ్చేలా స్కిల్ హబ్స్ ఏర్పాటు
- ప్రతి జిల్లాలోనూ క్రీడా మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక శ్రద్ధ
- విశాఖలో ప్రపంచ స్థాయి క్రీడా స్టేడియం
- స్థానిక క్రీడాకారుల ప్రతిభను వెలికితీసేందుకు 'ఆడుదాం ఆంధ్ర' కొనసాగింపు
- ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, చాట్ జీపీటీ వంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రభుత్వ బడుల్లోని విద్యార్థులకు బోధించేందుకు ఇంజనీరింగ్ విద్యార్థులను ఫ్యూచర్ స్కిల్స్ ఎక్స్‌పర్ట్‌లుగా నియమించి వారికి రూ.12 వేల స్టైపెండ్, క్రెడిట్లు మంజూరు.
- విద్యార్థులను పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దేందుకు మరిన్ని చర్యలు

ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యం

సాక్షి, అమరావతి : వచ్చే ఐదేళ్లలో వైద్య రంగ అభివృద్ధిని మరింతగా కొనసాగిస్తామని సీఎం జగన్ తాజా మేనిఫెస్టోలో స్పష్టం చేశారు. ఐదు వైద్య కళాశాలలు ఇప్పటికే ప్రారంభించామని, మరో 12 కళాశాలల నిర్మాణం పూర్తి చేసి రానున్న ఐదేళ్లలో అందుబాటులోకి తెస్తామన్నారు. తద్వారా 2,550 ఎంబీబీఎస్, 2,737 పీజీ మెడికల్ సీట్లు సమకూరుస్తామన్నారు. కొత్తగా 17 నర్సింగ్ కాలేజీల ద్వారా 1020 నర్సింగ్ సీట్లను అందుబాటులోకి తెస్తామన్నారు. హృద్రోగ బాధితుల కోసం విశాఖ, గుంటూరు, కర్నూలులో మూడు వైద్య హబ్‌లు ఏర్పాటు చేస్తామన్నారు. క్యాన్సర్ వైద్యాన్ని మరింత బలోపేతం చేసేలా గుంటూరు, కర్నూలు, విశాఖ, కడప, కాకినాడ, అనంతపురంలో క్యాన్సర్ కేర్ సెంటర్లు అందుబాటులోకి తెస్తామన్నారు. కాగా, 2019 ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ఐదేళ్లలో జగన్ ప్రభుత్వం వైద్య రంగంలో అనేక మార్పులు చేపట్టింది. విలేజ్ క్లినిక్‌లు, పీహెచ్‌సీ, సీహెచ్‌సీ, ఏరియా, జిల్లా ఆస్పత్రులు, వైద్య కళాశాలలను నాడు–నేడు కింద అభివృద్ధి చేస్తోంది. ఒక్క వైద్య శాఖలోనే 54 వేలకుపైగా వైద్యులు, సిబ్బందిని నియమించింది. వైద్యుల కొరత జాతీయ స్థాయిలో 61 శాతం ఉండగా.. పెద్దఎత్తున నియామకాలు చేపట్టడంతో స్పెషలిస్టు రాష్ట్రంలో కేవలం 3.94 శాతమే ఉంది.

దేశానికే దిక్సూచిగా

వైఎస్సార్ విలేజ్ క్లినిక్స్, ఫ్యామిలీ డాక్టర్, జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు వంటి ప్రతిష్టాత్మక కార్యక్రమాలతో దేశానికే దిక్సూచిగా నిలిచింది. ఆరోగ్యశ్రీ వార్షికాదాయ పరిమితిని ఇప్పటికే రూ.5 లక్షలకు పెంచింది. వైఎస్సార్ ఆరోగ్య ఆసరా ద్వారా చికిత్స అనంతరం కోలుకునే సమయంలో రోజుకు రూ.225, గరిష్టంగా నెలకు రూ.5 వేలు చెల్లింపు చేపట్టారు. దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం రూ.10 వేల పింఛన్ అందించింది.

చెప్పకపోయినా చేసినవి ఎన్నో..

2019లో మేనిఫెస్టో ద్వారా ఇచ్చిన హామీలతో పాటు, అందులో చెప్పని పలు ప్రజోపయోగ కార్యక్రమాలను ఐదేళ్లలో సీఎం జగన్ చేసి చూపించారు.

- ఆరోగ్యశ్రీ వైద్య ఖర్చుల పరిమితిని రూ.25 లక్షలకు పెంచారు. క్యాన్సర్ లాంటి ప్రాణాంతక వ్యాధులకూ ఉచితంగా వైద్యం అందిస్తున్నారు. ఆరోగ్యశ్రీలో ప్రొసీజర్‌లను 1,059 నుంచి 3,257కు, నెట్‌వర్క్ ఆసుపత్రుల సంఖ్యను 919 నుంచి 2,309కి పెంచారు.
- 104, 108 సేవల కోసం కొత్తగా 1,704 వాహనాలు, 500 తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్‌లను అందుబాటులోకి తెచ్చారు.
- వైద్యం కోసం డాక్టర్ల చుట్టూతిరగాల్సిన అవసరం లేకుండా విలేజ్ క్లినిక్స్‌తో అనుసంధానించి ఫ్యామిలీ డాక్టర్, జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలు అమలు చేస్తున్నారు. ప్రతి కుటుంబాన్నీ జల్లెడ పట్టి, ఇళ్లలో అనారోగ్యంతో ఉన్న వారిని గుర్తించి వారికి అక్కడే వైద్యం, టెస్టులు, మందులు అందిస్తున్నారు.
- కొత్త వైద్య కళాశాలల నిర్మాణంతో మల్టీ స్పెషాలిటీ డాక్టర్ల సేవలు, టెర్షియరీ కేర్‌ను జిల్లా కేంద్రాలకు తెచ్చారు.
- 2023–24 విద్యా సంవత్సరంలో 5 మెడికల్ కాలేజీలను ప్రారంభించి 750 ఎంబీబీఎస్ సీట్లను కొత్తగా అందుబాటులోకి తెచ్చారు. 5 ఏళ్లలోనే 801 పీజీ సీట్లను పెంచారు. మరో 12 వైద్య కళాశాలలు నిర్మాణంలో ఉన్నాయి.
- గిరిజన ప్రాంతాల్లో 5 మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్మాణం చేపట్టారు.
- తిరుపతిలో పిల్లల హార్ట్ సెంటర్, కడపలో సూపర్ స్పెషాలిటీ బ్లాక్, క్యాన్సర్ ఆసుపత్రి, మానసిక ఆరోగ్య కేంద్రం నిర్మించారు.
- 10,132 విలేజ్ హెల్త్ క్లినిక్స్, పట్టణ ప్రాంతాల్లో 542 అర్బన్ హెల్త్ క్లినిక్స్ ఏర్పాటు చేశారు.
- ఉద్దానం ప్రాంత కిడ్నీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతూ రూ.785 కోట్లతో వైఎస్సార్ సుజలధార మంచి నీటి ప్రాజెక్టు, వైఎస్సార్ కిడ్నీ పరిశోధన, సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మించి ప్రారంభించారు.
- వెలిగొండ ప్రాజెక్టు 2 టన్నెళ్లను పూర్తి చేశారు. తద్వారా ప్రకాశం, నెల్లూరు, వైఎస్సార్ జిల్లాల్లోని ఫ్లోరైడ్ ప్రభావిత మండలాల్లో 15.25 లక్షల మంది జనాభాకు సురక్షిత తాగునీరు అందించనున్నారు.
- కరోనా విపత్తును సమర్థవంతంగా ఎదుర్కొని దేశానికే ఆదర్శంగా నిలిచారు. కరోనా, బ్లాక్ ఫంగస్ చికిత్సలను తొలిసారిగా రాష్ట్రంలోనే ఆరోగ్యశ్రీలో చేర్చారు.

సీఎస్ కార్యాలయం వద్ద నేతల హడావుడి

- ఈసీ ఆదేశాల ప్రకారం పనిచేస్తామన్న సీఎస్
- టీడీపీ, జనసేన, బీజేపీ నేతల బైఠాయింపు

సాక్షి, అమరావతి: వెలగపూడి సచివాలయంలోని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) జవహర్‌రెడ్డి కార్యాలయం వద్ద శనివారం టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు హడావుడి చేశారు. ప్రతి నెలా ఇంటికెళ్లి పంపిణీ చేసే పెన్షన్లను అడ్డుకున్న వారే ఇప్పుడు ఇంటింటికి వెళ్లి పంపిణీ చేయాలంటూ డ్రామాకు దిగారు. సచివాలయంలో సీఎస్‌ను కలిసి పెన్షన్ల పంపిణీపై వినతిపత్రం ఇచ్చారు. ఈసీ ఆదేశాల ప్రకారమే పనిచేస్తానని ఆయన చెప్పగా బయటకు వచ్చిన నేతలు అక్కడ బైఠాయించారు. గ్రామ సచివాలయ ఉద్యోగులు సహా ఇతర ప్రభుత్వ ఉద్యోగులను కూడా పెన్షన్ల పంపిణీకి వినియోగించాలని చెబితే సీఎస్ పట్టించుకోవడంలేదంటూ ఆందోళన చేశారు. పెన్షన్ల పంపిణీ ఇంటింటికీ వెళ్లకుండా ఆపడంతో టీడీపీపై వృద్ధులు, సామాన్య ప్రజలు ఆగ్రహంతో రగిలిపోతూ తిట్టి పోస్తుండడంతో దాన్నుంచి జనం దృష్టిని మరల్చేందుకు ఓవర్ యాక్షన్ చేసిన నేతల్లో టీడీపీ నేతలు దేవినేని ఉమ, వర్ల రామయ్య, బీజేపీలోని టీడీపీ కోవర్టు లంకా దినకర్ తదితరులున్నారు.

సైకిల్ ఎక్కేదిలేదు... ప్రచారం చేసేదిలేదు

- మమ్మల్ని కుక్కలు కంటే హీనంగా చూస్తున్నారు
- గంగాధర నెల్లూరు టీడీపీ అభ్యర్థికి మేం మద్దతు ఇవ్వం
- జనసేన, బీజేపీ నేతల తీర్మానం


సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ, జనసేన నాయకులు

శ్రీరంగరాజపురం (చిత్తూరు జిల్లా): 'విలువలు లేని వ్యక్తులతో కలసి మేం పనిచెయ్యం. కూటమి అభ్యర్థి థామస్ వ్యవహారశైలితో విసిగిపోయాం. ఇక మీదట సైకిల్ ఎక్కేది లేదు... ప్రచారం చేసేది లేదు' అని గంగాధర నెల్లూరు నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జి యుగంధర్, బీజేపీ ఇన్‌చార్జి రాజేంద్రలు స్పష్టంచేశారు. ఈ మేరకు ఎస్ఆర్ పురం మండలం కటికపల్లి గ్రామంలో శనివారం నిర్వహించిన జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తల సమావేశంలో తీర్మానం కూడా చేశారు. ఈ సందర్భంగా యుగంధర్, రాజేంద్ర మాట్లాడుతూ కూటమి అభ్యర్థి థామస్ వ్యవహార శైలి చూస్తుంటే బీజేపీ, జనసేన మద్దతు అవసరం లేదని పరోక్షంగా చెబుతున్నట్లు ఉందన్నారు. థామస్ నామినేషన్ రోజు తమ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు కనీసం తాగునీరు, భోజనం కూడా ఏర్పాటు చేయలేదని ఆవేదన వ్యక్తంచేశారు. తమ పార్టీల ఆదేశాల మేరకు కూటమి అభ్యర్థి గెలుపు కోసం ప్రచారానికి వెళితే... 'థామస్ కనీసం పలకరించడం లేదు. చూసీ చూడనట్లు నటిస్తున్నాడు. మమ్మల్ని కుక్కల కంటే హీనంగా చూస్తున్నాడు. అసలు ఎందుకు వచ్చారు.. అన్నట్లు వ్యవహరిస్తున్నాడు. మాకు గౌరవం ఇవ్వని అభ్యర్థికి మేం మద్దతుగా ఉండలేం. అందుకే ఆయనకు మద్దతు ఇవ్వబోం అని తీర్మానం చేశాం' అని వివరించారు. మరోవైపు వైఎస్సార్‌సీపీ అభ్యర్థి కృపాలక్ష్మి వారి పార్టీలో ఉన్న అసంతృప్తులను కూడా కలుపుకుని ప్రచారంలో దూసుకువెళుతున్నారని, టీడీపీ అభ్యర్థికి మాత్రం ఎవరిపైనా గౌరవం లేదన్నారు. థామస్ వ్యవహారశైలిపై బీజేపీ, జనసేన అధిష్టానాలకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో గంగాధర నెల్లూరు నియోజకవర్గంలోని ఆరు మండలాల బీజేపీ, జనసేన అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆ మెమోకు ల్యాండ్ టైటిలింగ్ చట్టానికి సంబంధం లేదు

రిజిస్ట్రేషన్ల శాఖ కమిషనర్ రామకృష్ణ

సాక్షి, అమరావతి: రిజిస్ట్రేషన్ల శాఖలో కార్డ్ ప్రైమ్ ద్వారా ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లు చేయడానికి సంబంధించి జారీ చేసిన మెమోకి, ల్యాండ్ టైటిలింగ్ చట్టానికి సంబంధం లేదని స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ ఐజీ అండ్ కమిషనర్ వి.రామకృష్ణ స్పష్టం చేశారు. కార్డ్ ప్రైమ్ సాఫ్ట్‌వేర్ ద్వారా రిజిస్టర్ చేసే డాక్యుమెంట్లను పరీక్షించడం కోసం రాష్ట్రంలోని పలు సబ్ రిజిస్ట్రార్‌లకు జారీ చేసిన మెమోని చూపి ల్యాండ్ టైటిలింగ్ చట్టంతో సంబంధం ఉన్నట్టు సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని తమ దృష్టికి వచ్చిందని పేర్కొన్నారు. ఆన్‌లైన్‌లో డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్, ఆన్‌లైన్ స్లాట్ బుకింగ్, ఎక్కడ నుంచైనా రిజిస్ట్రేషన్ చేసుకోవడం, ఆటోమ్యుటేషన్, ఆటోమ్యుటేషన్ సర్టిఫికెట్ అండ్ ఈసీ జారీ, స్టాక్ హోల్డింగ్ ఇంటిగ్రేషన్‌తో ఈ-స్టాంపింగ్ వంటి అంశాలకు సంబంధించి ప్రైమ్ కార్డ్ సాఫ్ట్‌వేర్ మాడ్యూల్‌ని పరీక్షించేందుకు ఆ మెమో జారీ చేసినట్టు తెలిపారు. సోషల్ మీడియాలో ల్యాండ్ టైటిలింగ్ చట్టానికి సంబంధించి జరుగుతున్న ప్రచారానికి తమ శాఖ జారీ చేసిన మెమోకి ఎటువంటి సంబంధం లేదని తెలిపారు.



> నమ్మకమైన సాక్షియు, మృతులలోనుండి ఆది సంభూతుడుగా లేచిన వాడును, భూపతులకు అధిపతియునైన యేసుక్రీస్తు నుండియు, కృపానమాధానములు మీకు కలుగునుగాక.
>
> – క్రైస్తవ ధర్మం

గ్రహం అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం, ఉత్తరాయణం, వసంత ఋతువు చైత్ర మాసం, **తిథి:** బ.చవితి ఉ.6.20 వరకు తదుపరి పంచమి, **నక్షత్రం:** మూల రా.2.56 వరకు, తదుపరి పూర్వాషాఢ, **వర్జ్యం:** ఉ.10.56 నుండి 12.26 వరకు, తదుపరి రా.1.22 నుండి 2.58 వరకు, **దుర్ముహూర్తం:** సా.4.37 నుండి 5.25 వరకు, **అమృతఘడియలు:** రా.8.23 నుండి 10.42 వరకు.

సూర్యోదయం : 5.40
సూర్యాస్తమయం : 6.14
రాహుకాలం : సా.4.30 నుంచి 6.00 వరకు
యమగండం : ప.12.00 నుంచి 1.30 వరకు

జైరాం రమేష్ (కాంగ్రెస్ నేత)

రాయని డైరీ

మాధవ్ శింగరాజు

డెడ్ అయి, మూలన పడి ఉన్న ల్యాండ్ లైన్ ఫోన్ సడెన్‌గా రింగ్ అయితే ఎంతటి వారైనా ఒక్కసారిగా ఉలిక్కిపడతారు.

శామ్ పిత్రోడాకు కూడా అలా హఠాత్తుగా ఉలికిపాటుకు గురి చేసే అలవాటు ఉంది. దురదృష్టం ఏమిటంటే... సాధారణంగా ఆయన తన సొంత కాంగ్రెస్ పార్టీనే ఉలిక్కిపడేలా చేస్తుంటారు!

ఒడిశాలో పుట్టిన గుజరాత్ సంతతి ప్రవాస భారతీయుడు శామ్ పిత్రోడా. 1984లో ఒకసారి భారత ప్రధాని ఇందిరా గాంధీ పిలిస్తే ఇండియా వచ్చారు. 1987లో ఇంకోసారి భారత ప్రధాని రాజీవ్ గాంధీ పిలిస్తే ఇండియా వచ్చారు. తిరిగి 2004లో భారత ప్రధాని మన్మోహన్ సింగ్ పిలిస్తే ఇండియా వచ్చారు. అదీ ఆయన కమ్యూనికేషన్ రేంజ్. ఆయనలోని టెలికమ్యూనికేషన్ ఇంజినీరును ఒడిసి పట్టుకుంది ఆ ముగ్గురు ప్రధానులే!

"జైరాం జీ! మీరొకసారి శామ్ పిత్రోడాకు ఫోన్ చేసి, ఇలా హఠాత్తుగా ఉలికిపాటుకు గురి చేసే తన అలవాటును ఈ ఎన్నికలు



అయ్యేవరకైనా మార్చుకోవటానికి వీలవుతుందేమో అడగ్గలరా?" అని సోనియాజీ నన్ను అభ్యర్థించే సమయానికి... సరిగ్గా నేను పార్టీ ఆఫీస్‌లో నా ఎదురుగా గోడకు ఉన్న ఇందిర, రాజీవ్, మన్మోహన్‌జీల ఫొటోలను చూస్తూ ఉన్నాను.

"జైరాం జీ! మిమ్మల్నే... పిత్రోడాను కొన్ని రోజుల పాటు మాట్లాడకుండా ఉండమని చెప్పగలరా ప్లీజ్?" అన్నారు మళ్లీ సోనియాజీ.

"అదే ఆలోచిస్తున్నాను మేడమ్‌జీ! శామ్ పిత్రోడాకు మనం ఖర్గేజీ చేత చెప్పించడం బాగుంటుందేమో కదా... " అన్నాను.

ఖర్గేజీ ఆలిండియా కాంగ్రెస్ అధ్యక్షుడు అయితే పిత్రోడా ఓవర్‌సీస్ కాంగ్రెస్ అధ్యక్షుడు. ఒక అధ్యక్షుడికి ఇంకో అధ్యక్షుడి చేత చెప్పిస్తే గౌరవంగా ఉంటుందని నా ఆలోచన. కానీ మేడమ్‌జీ ఆలోచన వేరుగా ఉన్నట్లుంది!

"జైరాం జీ! శామ్ పిత్రోడా కమ్యూనికేషన్స్ ఎక్స్‌పర్ట్. మీరు పార్టీ కమ్యూనికేషన్స్ జనరల్ సెక్రెటరీ. కనుక ఆయనకు మీరు చెప్పటమే కరెక్టు" అన్నారు సోనియాజీ.

"అలాగే మేడమ్‌జీ" అని వెంటనే పిత్రోడాకి ఫోన్ చేశాను. ఒక్క రింగుకే కనెక్ట్ అయ్యారు పిత్రోడా!

"హలో జైరాం జీ! మేడమ్ నా మీద కోపంగా ఉన్నారా?!" అని అడిగారు పిత్రోడా.

నవ్వాను నేను.

"అలాంటిదేమీ లేదు పిత్రోడా జీ. కోప్పడితే మేడమ్ మిమ్మల్ని ... 'రాముడేమైనా ఉద్యోగాలిస్తాడా?' అన్నప్పుడే కోప్పడి ఉండాలి. 'అయితే ఇప్పుడేంటి?!' అని సిక్కులపై దాడుల గురించి మీరు అన్నప్పుడే కోప్పడి ఉండాలి. 'కంటికి కన్ను సిద్ధాంతం పైన నాకు నమ్మకం లేదు' అని సర్జికల్ స్ట్రయిక్స్ గురించి మీరు అన్నప్పుడే కోప్పడి ఉండాలి. 'అంబేడ్కర్ కన్నా నెహ్రూ గొప్ప' అన్నప్పుడే కోప్పడి ఉండాలి. 'మధ్యతరగతి వాళ్లు త్యాగాలు చెయ్యాలి' అన్నప్పుడైనా కోప్పడి ఉండాలి. ఎప్పుడూ కోప్పడని మేడమ్‌జీ ఇప్పుడు మాత్రం మిమ్మల్ని ఎందుకు కోప్పడతారు! ఎంత మీరు 'ఉన్నోళ్ల వారసత్వ ఆస్తిని లేనోళ్లకు పంచాలి...' అని అంటే మాత్రం?" అన్నాను.

"జైరాం జీ అవన్నీ నేను అలా అనలేదు. బీజేపీ నా మాటల్ని వక్రీకరించింది" అన్నారు పిత్రోడా.

"మేడమ్ కూడా అదే అంటున్నారు పిత్రోడాజీ. మనం ఏం మాట్లాడినా మోదీజీ ఆ మాటల్ని అటు తిప్పి, ఇటు తిప్పి కాంగ్రెస్‌పై దుష్ప్రచారం చేస్తున్నారని..." అన్నాను.

"అయితే ఇప్పుడేం చేద్దామంటారు?" అని అడిగారు పిత్రోడా!

"అక్కడ మీరు అమెరికాలోని 'వారసత్వ పన్ను' గొప్పతనం గురించి చెప్పటం మాని, భారతదేశంలో కాంగ్రెస్ వారసత్వ ఘనతను చాటండి" అన్నాను... మేడమ్ వైపు చూస్తూ.

'వెల్‌డన్' అన్నట్లు నా వైపు చూస్తూ బొటన వేలెత్తారు సోనియాజీ.

గోడ పైన ఉన్న ఆ ముగ్గురు కూడా బొటన వేళ్లు ఎత్తినట్లుగా నాకు అనిపించింది.

ఆ పేరే... ఒక నమ్మకం!



జనతంత్రం

వర్ధెల్లి మురళి



నలభై రెండు డిగ్రీలు దాటిన ఎండల్లో నడిరోడ్లపై గంటల తరబడి వేలాదిమంది ప్రజలు ఒక నాయకుడి కోసం ఎదురు చూస్తున్నారంటే అర్థం ఏమిటి? వయోభేదం లేదు. కులమతాల పరిధులు లేవు. ఆడామగా తేడా లేదు. ఆబాల గోపాల జన తరంగం ఆ నాయకుడు కనిపించగానే కేరింతలు కొట్టడం దేనికి సంకేతం? ఆ నిరీక్షణలకు అర్థం అక్కడో ప్రభంజనం వీస్తున్నదని! ఒక వేవ్ పుట్టిందనడానికి సంకేతాలే అక్కడ కనిపించే పరవశాల కేరింతలు. 'మేమంతా సిద్ధం' పేరుతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ 27 రోజులపాటు సాగించిన బస్సు యాత్ర సందర్భంగా అటువంటి ఒక ప్రభంజనం పెల్లుబికింది.

నాన్నల భుజాల మీద నిలబడి నాయకుడు కనిపించగానే సంభ్రమంతో 'జగన్ మామా' అని ఎలుగెత్తే చిన్నారులు. ఓ చేత్తో చంటిబిడ్డనెత్తుకొని మరో చేత్తో మొబైల్ ఫోన్ ఎక్కుపెట్టి దగ్గరగా జగనన్న ఫోటోను తీసుకోవడానికి ఆరాటపడుతున్న ఆడపడుచులు. దూరంగా బస్సు కనిపించగానే 'అదిగో నా కొడుకొస్తున్నాడ'ని బోసినవ్వుతో భావప్రకటన చేసే అవ్వాతాతలు. నాయకుని వాహనం ముందూవెనుకా ఉరకలెత్తుతున్న యువ్వనోత్తేజాలు. రోడ్డు పక్కనున్న స్తంభాలను అధిరోహించి, చెట్ల కొమ్మలనాక్రమించి జయ జయధ్వానాలు చేసే చిట్టి తమ్ముళ్లు. ముఖాల మీద భద్రతా భావాన్ని, భరోసాను వేలాడదీసుకొని రోడ్డు పక్క భవనాల మీద నిలబడి ఎదురు చూస్తున్న నడివయసు అన్నలూ అక్కలూ!

ఆనందోద్వేగాల వ్యక్తీకరణలో ఎన్ని ఛాయలుంటాయి? అభినందనాభివ్యక్తిని ఎన్ని రంగుల్లో ప్రకటించవచ్చును? కృతజ్ఞతాపూర్వక అరుపుల్లో, కంటి మెరుపుల్లో కనిపించే సందేశ కావ్యాల్లో ఎన్ని రకాలుంటాయి? బస్సు యాత్రలో పాల్గొన్న జనప్రవాహం దృశ్యాలను ఫ్రేములుగా విడదీసి ఒక్కొక్కటే గమనించండి. లెక్కించలేనన్ని ఛాయలు. ఊహలకందని రంగులు. చదవలేనన్ని సందేశాలు కనిపిస్తాయి. ఒక నాయకుడు లక్షలాది మంది ప్రజలతో విడివిడిగా ముఖాముఖి సంబంధం ఏర్పరుచుకుంటే తప్ప ఇన్ని భావోద్వేగాలు ఉదయించవు. ఒక సూర్యుడు సమస్త జీవులకు తాను ఒక్కొక్కడిగా కనిపిస్తాడట! జన సమ్మోహన నాయకుడు కూడా అంతే! నాయకుడి మీద ప్రజలకు బలమైన నమ్మకం ఏర్పడినప్పుడే ఈ ఆత్మీయ బంధం అల్లుకుంటుంది.

డెబ్బయ్యో దశకంలో ఇందిరాగాంధీ దగ్గర ఈ మ్యాజిక్ ఉండేది. కోట్లాదిమంది భారతీయులు ఆమెను 'అమ్మ'గా పిలుచుకునేవారు. ఎనభయ్యో దశకంలో ఎమ్‌జీ రామచంద్రన్, ఎన్టీరామారావు వారి రాష్ట్రాల్లోని ప్రజలతో ఆత్మీయ స్పర్శను అనుభవించగలిగారు. పేదల జీవితాల్లో మార్పులు తెస్తాడన్న నమ్మకంతో ఎమ్‌జీఆర్‌ను 'పురట్చి తలైవర్' (విప్లవ నాయకుడు)గా తమిళ ప్రజలు పిలుచుకున్నారు. పేదవాడి అన్నం గిన్నెగా మారిన ఎన్టీఆర్‌ను తెలుగు ప్రజలు 'అన్న'గా సంబోధించారు. ఐదు పదుల వయసున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి తన ఐదేళ్ల పదవీ కాలంలో పేదల బతుకుల్లో విప్లవాత్మక మార్పులకు పునాదులు వేయడంతోపాటు కోట్లాది మంది నోట ఆప్యాయంగా 'అన్నా' అని పిలుచుకోగలుగుతున్నారు.

ఎమ్‌జీఆర్, ఎన్టీఆర్‌ల సంగతి వేరు. వారు రాజకీయాల్లోకి రాకముందే అఖండ ప్రజాదరణ కలిగిన సినీ హీరోలు. సినిమాల్లో వారు ఎక్కువగా పోషించినవి కూడా ఉదాత్తమైన పాత్రలు. అందువల్ల వారి రాజకీయ ప్రవేశం తమకు మేలు చేస్తుందని ప్రజలు నమ్మకం పెట్టుకున్నారు. ప్రజల నమ్మకాన్ని వారు కూడా వమ్ము చేయలేదు. వారి సంగతి సరే! మరి జగన్‌మోహన్‌రెడ్డికి ఇంతటి జనాకర్షణ ఏర్పడటానికి కారణమేమిటి? ప్రజలు ఆయన్ను ఇంతగా గుండెల్లో ఎందుకు పెట్టుకున్నారు? ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఆరేళ్లు పనిచేసిన అనంతరం 1989లో ఎన్నికలకు వెళ్లినప్పుడు పూర్వపు ఆదరణ కనిపించలేదు. ఆయన ప్రచార రథం వెంట జనం పరుగులు తీయలేదు. ఆయన రాక కోసం గంటల తరబడి నిరీక్షించడం కనిపించలేదు.

జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ల పరిపాలన తర్వాత మొన్నటి

డెబ్బయ్యో దశకంలో ఇందిరాగాంధీ దగ్గర ఈ మ్యాజిక్ ఉండేది. కోట్లాదిమంది భారతీయులు ఆమెను 'అమ్మ'గా పిలుచుకునేవారు. ఎనభయ్యో దశకంలో ఎమ్‌జీ రామచంద్రన్, ఎన్టీరామారావు వారి రాష్ట్రాల్లోని ప్రజలతో ఆత్మీయ స్పర్శను అనుభవించగలిగారు. పేదల జీవితాల్లో మార్పులు తెస్తాడన్న నమ్మకంతో ఎమ్‌జీఆర్‌ను 'పురట్చి తలైవర్' (విప్లవ నాయకుడు)గా తమిళ ప్రజలు పిలుచుకున్నారు. పేదవాడి అన్నం గిన్నెగా మారిన ఎన్టీఆర్‌ను తెలుగు ప్రజలు 'అన్న'గా సంబోధించారు. ఐదు పదుల వయసున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి తన ఐదేళ్ల పదవీ కాలంలో పేదల బతుకుల్లో విప్లవాత్మక మార్పులకు పునాదులు వేయడంతో పాటు కోట్లాదిమంది నోట ఆప్యాయంగా 'అన్నా' అని పిలుచుకోగలుగుతున్నారు.

ఎమ్‌జీఆర్, ఎన్టీఆర్‌ల సంగతి వేరు. వారు రాజకీయాల్లోకి రాకముందే అఖండ ప్రజాదరణ కలిగిన సినీ హీరోలు. సినిమాల్లో వారు ఎక్కువగా పోషించినవి కూడా ఉదాత్తమైన పాత్రలు. అందువల్ల వారి రాజకీయ ప్రవేశం తమకు మేలు చేస్తుందని ప్రజలు నమ్మకం పెట్టుకున్నారు. ప్రజల నమ్మకాన్ని వారు కూడా వమ్ము చేయలేదు. వారి సంగతి సరే! మరి జగన్‌మోహన్‌రెడ్డికి ఇంతటి జనాకర్షణ ఏర్పడటానికి కారణమేమిటి? ప్రజలు ఆయన్ను ఇంతగా గుండెల్లో ఎందుకు పెట్టుకున్నారు?

బస్సు యాత్ర సందర్భంగా కనిపించిన దృశ్యాలు వేరు. ఎన్టీఆర్ తొలిరోజుల్లో సభావేదిక నెక్కి 'నేల ఈనిందా... ఆకాశం చిల్లులు పడిందా' అనగానే జన సముద్ర ఘోష దద్దరిల్లేది. 'నా రక్తంలో రక్తమైన నా సోదరులారా' అని ఎమ్‌జీఆర్ ప్రసంగం ప్రారంభించగానే ఝంఝామారుతంలా హర్షధ్వానాలు మార్మోగేవి. కానీ ఐదేళ్ల పాలన తర్వాత కూడా జగన్‌మోహన్‌రెడ్డికి అదే స్పందన. ప్రసంగానికి ముందు చేతిలోకి మైకు తీసుకుని వేళ్లతో దాని మీద తాళం వేయగానే వేల గొంతుకల్లో ఆ ప్రతిధ్వని మార్మోగుతున్నది. మాట మాటకూ చప్పట్ల కోరస్. మంత్రం వేసినట్టుగా ఆయన మాటతో మాట కలుపుతున్నారు. జనానికీ, జగన్‌కూ మధ్య ఏర్పడిన ఈ కమ్యూనికేషన్ ఓ అధ్యయనాంశం.

జగన్‌మోహన్‌రెడ్డి సొంతంగా రాజకీయ పార్టీని స్థాపించుకొని పదమూడేళ్లయింది. ఐదేళ్లు ప్రతిపక్ష నేతగా, ఐదేళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసి మరోసారి అధికారం కోసం జనం ముందుకు వెళ్తున్నారు. మళ్లీ భారీ ఆధిక్యతతో అధికారంలోకి వస్తారని అంచనాలు వెలువడుతున్నాయి. ప్రజలతో ఆయన సంబంధం రోజురోజుకూ బలపడుతున్నది. పధ్నాలుగేళ్లు ముఖ్య మంత్రిగా, పదిహేనేళ్లు ప్రతిపక్ష నేతగా పనిచేసిన సీనియర్ మోస్ట్ రాజకీయవేత్త ప్రజాదరణలో జగన్‌మోహన్‌రెడ్డి దరిదాపుల్లోకి కూడా రాలేకపోతున్నారు. కారణం ఏమై ఉంటుంది?

కారణం... ఆయన క్యారెక్టర్. మాట తప్పని, మడమ తిప్పని నైజం. ఎట్టి పరిస్థితుల్లో నోటి వెంట ఒక్క అబద్ధం కూడా చెప్పని తత్వం. పేదలకు, అసహాయులకు, రోగగ్రస్థులకు ప్రేమను పంచే స్వభావం. ప్రజలిచ్చిన అధికారాన్ని ప్రజల కోసమే ఉపయోగించాలన్న పొలిటికల్ ఫిలాసఫీ. అంబేడ్కర్, అబ్రహాం లింకన్‌ల ప్రజాస్వామ్య స్ఫూర్తి. ఈ లక్షణాలన్నీ ఆయన్ను వర్తమాన రాజకీయ నేతల మధ్య ప్రత్యేకంగా నిలబెట్టాయి. ఆయన స్వభావానికీ, ఫిలాసఫీకీ పూర్తి భిన్నమైన చిత్రీకరణతో ఆయన ఎదుర్కొన్నంత దుష్ప్రచారాన్ని దేశ రాజకీయ నాయకుల్లో ఎవరూ ఎదుర్కోలేదు. ఆయన మీద జరిగినన్ని కుట్రలు ఎవరి మీదా జరగలేదు. అయినా శిలాసదృశంగా నిలబడగలిగారంటే అందుకు కారణం ఆయన క్యారెక్టర్. నిజాయితీ. ఇదిగో ఈ నిజాయితీ జనంలోకి డైరెక్ట్‌గా కమ్యూనికేట్ అయింది. గోబెల్స్ గొలుసుల్ని తెంచుకొని, మీడియా గోడల్ని బద్దలు కొట్టుకొని మరీ ఆయన క్యారెక్టర్ జనం గుండెల్లోకి వెళ్లిపోయింది.

జగన్‌మోహన్‌రెడ్డి మీద జరిగిన కుట్రల కమామిషు, ఆయన నాయకుడుగా ఎదిగిన కథాక్రమం తెలుగు ప్రజలు ఎరిగిన సంగతులే. చర్విత చర్వణం అనవసరం. ప్రజలిచ్చిన అధికారాన్ని అయిదేళ్లపాటు ప్రజా సాధికారత కోసమే ఆయన ఖర్చు చేశారు. అంతకు ముందు పది శాతమున్న పేదరికాన్ని నవరత్న పథకాల సాయంతో నాలుగు శాతానికి తగ్గించగలిగారు. వచ్చే ఐదేళ్ల లోపల పేదరికాన్ని నిశ్శేషం చేయడం కోసం ఆ రత్నాలకు మరింత మెరుగుదిద్దినట్టు శనివారం ఆయన విడుదల చేసిన మేనిఫెస్టోలో వెల్లడైంది. మేనిఫెస్టో విడుదల సందర్భంగా చేసిన ప్రసంగం జగన్‌మోహన్‌రెడ్డి నిజాయితీకి అద్దం పట్టింది. ఆయన విజన్‌ను, తాత్వికతను మేనిఫెస్టో ఆవిష్కరించింది. ఒకపక్క ఆయన ప్రత్యర్థి అలవికాని వాగ్దానాలతో చెలరేగిపోతున్నారు. అరచేతిలో వైకుంఠాన్ని చూపెడుతున్నారు. బొందితో కైలాసానికి తీసుకెళ్తానన్న స్థాయిలో వాగ్దానాలు కురిపిస్తున్నారు. సూపర్ సిక్స్‌లు కొడతానంటున్నారు. ప్రత్యర్థి చేస్తున్న ఈ ఊకదంపుడు... ముఖ్యమంత్రిపై ఏమాత్రం ప్రభావం చూపలేకపోయింది. ఎందుకంటే, ఆయన పేరే ఒక నమ్మకంగా ప్రజల గుండెల్లో స్థిరపడిపోయింది.

చంద్రబాబు బోగస్ హామీలను పూర్వపక్షం చేస్తూ జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడిన తీరు లైవ్‌లో చూస్తున్న లక్షలాది మంది టీవీ వీక్షకులను ఆకట్టుకున్నది. సంపద సృష్టించి హామీలు అమలుచేస్తానని చెబుతున్న చంద్రబాబు వాదనలోని

జగన్‌మోహన్‌రెడ్డి మీద జరిగిన కుట్రల కమామిషు, ఆయన నాయకుడుగా ఎదిగిన కథాక్రమం తెలుగు ప్రజలు ఎరిగిన సంగతులే. చర్విత చర్వణం అనవసరం. ప్రజలిచ్చిన అధికారాన్ని అయిదేళ్లపాటు ప్రజా సాధికారత కోసమే ఆయన ఖర్చు చేశారు. అంతకు ముందు పది శాతమున్న పేదరికాన్ని నవరత్న పథకాల సాయంతో నాలుగు శాతానికి తగ్గించగలిగారు. వచ్చే ఐదేళ్ల లోపల పేదరికాన్ని నిశ్శేషం చేయడం కోసం ఆ రత్నాలకు మరింత మెరుగుదిద్దినట్టు శనివారం ఆయన విడుదల చేసిన మేనిఫెస్టోలో వెల్లడైంది. మేనిఫెస్టో విడుదల సందర్భంగా చేసిన ప్రసంగం జగన్‌మోహన్ రెడ్డి నిజాయితీకి అద్దం పట్టింది. ఆయన విజన్‌ను, తాత్వికతను మేనిఫెస్టో ఆవిష్కరించింది. ఒకపక్క ఆయన ప్రత్యర్థి అలవికాని వాగ్దానాలతో చెలరేగిపోతున్నారు. అరచేతిలో వైకుంఠాన్ని చూపెడుతున్నారు. బొందితో కైలాసానికి తీసుకెళ్తానన్న స్థాయిలో వాగ్దానాలు కురిపిస్తున్నారు. సూపర్ సిక్స్‌లు కొడతానంటున్నారు. ప్రత్యర్థి చేస్తున్న ఈ ఊకదంపుడు... ముఖ్యమంత్రిపై ఏమాత్రం ప్రభావం చూపలేకపోయింది. ఎందుకంటే, ఆయన పేరే ఒక నమ్మకంగా ప్రజల గుండెల్లో స్థిరపడిపోయింది.

చంద్రబాబు బోగస్ హామీలను పూర్వపక్షం చేస్తూ జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడిన తీరు లైవ్‌లో చూస్తున్న లక్షలాదిమంది టీవీ వీక్షకులను ఆకట్టుకున్నది. సంపద సృష్టించి హామీలు అమలుచేస్తానని చెబుతున్న చంద్రబాబు వాదనలోని డొల్లతనాన్ని ఆయన బయట పెట్టారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా పనిచేసిన పధ్నాలుగేళ్లూ ప్రతిపాదించిన బడ్జెట్‌లన్నీ రెవెన్యూ లోటునే చూపెట్టాయనీ, ఇక సంపద సృష్టించిందెక్కడని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. పేదల సంక్షేమం సాధికారతల పట్ల తనకంటే చిత్తశుద్ధి ఉన్న వారెవరూ లేరని చెబుతూ ప్రజలకు ఎంత గరిష్ఠంగా మేలు చేయగలమో ఆ మేరకే హామీలివ్వగలం తప్ప అబద్ధాలు చెప్పలేనని ఆయన స్పష్టం చేశారు.

డొల్లతనాన్ని ఆయన బయటపెట్టారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా పనిచేసిన పధ్నాలుగేళ్లూ ప్రతిపాదించిన బడ్జెట్‌లన్నీ రెవెన్యూ లోటునే చూపెట్టాయనీ, ఇక సంపద సృష్టించిందెక్కడనీ ముఖ్యమంత్రి ప్రశ్నించారు. పేదల సంక్షేమం సాధికారతల పట్ల తనకంటే చిత్తశుద్ధి ఉన్న వారెవరూ లేరని చెబుతూ ప్రజలకు ఎంత గరిష్ఠంగా మేలు చేయగలమో ఆ మేరకే హామీలివ్వగలం తప్ప అబద్ధాలు చెప్పలేనని ఆయన స్పష్టం చేశారు.

విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో విప్లవాత్మక మార్పులకు బాటలు పరుస్తూ, బలహీనవర్గాలు – మహిళల సాధికారత కోసం అడుగులు వేస్తూ సాగిన ఐదేళ్ల పాలన కొనసాగింపుగానే మరో ఐదేళ్ల పాలనకు సంబంధించిన మేనిఫెస్టోను ఆయన విడుదల చేశారు. ఇది విప్లవ కర్తవ్యాల కొనసాగింపు. విద్యారంగంలో తాను ప్రవేశపెడుతున్న మార్పులు మరో పదిహేనేళ్లు కొనసాగితే పేదరికం ఆనవాళ్లు కూడా రాష్ట్రంలో కనిపించవని ఆయన నమ్ముతున్నారు. పేద విద్యార్థులందరూ సంపన్నుల బిడ్డలతో సమానంగా నాణ్యమైన విద్యను అభ్యసించగల పరిస్థితులను ప్రజలంతా స్వాగతించాలి. ప్రతి ఇంటినీ ఓ ఫ్యామిలీ డాక్టర్ సందర్శించగల అత్యున్నత స్థాయి వైద్య సేవల సమాజాన్ని నిండు మనసుతో ఆహ్వానించాలి. రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక రంగాల్లో తరతరాలుగా వెనుకబడిన సమూహాలను, మహిళలను ముందడుగు వేయించే ప్రయత్నాలకు ప్రజలందరూ భుజం కాయాలి. ఉన్నతస్థాయి సమాజ నిర్మాణం కోసం జరుగుతున్న ప్రయత్నాల వెన్నంటి నడవాలి. పేదల విముక్తికి అడ్డుగోడలా నిలబడుతున్న పెత్తందారీ శక్తులనూ, వారి రాజకీయ శిబిరాలనూ ఓడించాలి. లాంగ్ లివ్ ది రివల్యూషన్! ఇంక్విలాబ్ జిందాబాద్!!

vardhelli1959@gmail.com

సాక్షి ఎడిటోరియల్ పేజీకి వ్యాసాలను, అభిప్రాయాలను యూనికోడ్‌లో పంపాలి. ఎక్కడా పరిశీలనలో లేనట్టు హామీపత్రం జతచేయాలి. ఈ-మెయిల్: editpage@sakshi.com
ఎడిట్ పేజీలో ప్రచురితమయ్యే వ్యాసాలను ఆ యా రచయితల వ్యక్తిగత అభిప్రాయాలుగా గమనించాలి.

ఎన్నికల పోరులో ఇదేం భాష?

అభిప్రాయం



డా॥ యు. రుూన్సీ

ఈ సృష్టిలో మాట్లాడగలిగే మహద్భాగ్యం మనిషికే ఉంది. ఆ మాటను సవ్యంగా ఉపయోగిస్తే మాటే మంత్రమై గొప్ప గొప్ప పనులు నెరవేరుస్తుంది. లేదంటే ఆ మాటే కార్చిచ్చు అవుతుంది. నేటి ఎన్నికల సమరాంగణంలో భాషా ప్రయోగం ఎలా ఉంది? దాని పాత్ర ఏంటో చూద్దాం.

భాష అంటే మనసులో ఉన్న భావాన్ని మాటల రూపంలో వ్యక్తం చేసే సాధనం. ప్రస్తుత ఎన్నికల వ్యవహారం చూస్తుంటే అమ్మ భాషకు తూట్లు పొడుస్తున్నట్లుంది. ఎన్నికల్లో పోటీచేసే ప్రతీపార్టీ ప్రతినిధులూ ఓటరు వద్దకు వెళ్లి, ఓటు కోసం అభ్యర్థించడం సర్వసాధారణమైన అంశం. అభ్యర్థించడం అంటేనే ఒక విన్నపం. విన్నపం అంటేనే వినయంగా అడిగేది. కానీ పార్టీ ప్రచార సభల్లో నాయకులు తమ తమ విద్యాస్థాయులు, హోదాలు మరచి వ్యక్తిగత దూషణలకు పాల్పడటం శోచనీయం.

నేటి ఎన్నికల ప్రచార సభల్లో కొన్ని రాజకీయ పార్టీల నాయకులు వారి అజెండా ఏమిటి? అధికారంలోకి వస్తే ఎలాంటి పాలన అందిస్తారు? వారి భవిష్యత్ ప్రణాళికలు ఏమిటి? అనే అంశాలను పూర్తిగా పక్కన పెట్టేసి, ఇతర పార్టీ నాయకులను దుయ్యబట్టడమే అజెండాగా కనిపిస్తోంది. 'నీ తోలు తీస్తా, నీ పళ్లు రాలగొడతా, చెప్పుతో కొడతా, చిప్పకూడు తినిపిస్తా...' వంటి అప్రజాస్వామిక భాషను వాడడం ఎంతవరకు సబబు? కొంతమంది నేతలు, వేరే నాయకులను దూషిస్తూ, కించపరుస్తూ, కొన్ని వర్గాల వారిని రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారు. 'నిన్ను పాతాళానికి తొక్కేస్తా' అంటారొకరు. ఒక వ్యక్తిని అధికార పీఠం ఎక్కించాలా, దించాలా, పాతాళానికి తొక్కేయాలా అనేది నిర్ణయించేది వీళ్లు కాదు, కేవలం ఓటరు మాత్రమే. రాజకీయ నాయకులు ఒకరినొకరు పాతాళానికి తొక్కెయ్యడం వల్ల ఓటరుకు ఒరిగేదేముంది? ఒకరు మరొక నాయకుడిని 'నీ అంతు చూస్తా' అంటాడు. ప్రజాస్వామ్య పాలనలో ఎవరి అంతుచూడాలన్నది 'ఓటరన్న'కే సాధ్యం అనే గ్రహింపు కలిగి ఉండాలి. ప్రజా సమస్యలను తుంగలో తొక్కేసి, పర నింద, పరుష నింద వల్ల ఒరిగేదేమిటో వారికే ఎరుక!



మరో నాయకుడు 'ప్రతి అవ్వకు, ప్రతి తాతకు' అంటూ బంధుత్వాన్ని కలుపుతారు. ఈ మాటలు ఆ నాయకుడికీ, ఓటరుకీ మధ్య ఒక మనోబంధాన్ని ఏర్పరుస్తాయి. తద్వారా ప్రజలకు ఆ నాయకుడిపై ఒక నమ్మకం, ఒక భరోసా కలిగిస్తాయి.

పార్టీ అజెండా ప్రజలకు అర్థమయ్యే భాషలో, అర్థమయ్యే విధంగా వివరించాలి. గతకాలంలో చేసిన వాగ్దానాలు, వాటి నెరవేర్పు ఏమేరకు జరిగింది, వాటి మధ్య ఉన్న అంతరమెంత, ఆ అంతరాన్ని పూరించడానికి ఈసారి అధికారంలోకొస్తే ఎలాంటి కార్యాచరణ చేస్తారు అనే అంశాలను విశదీకరించాలి. అంతే కాని, మన మాటలు మన వ్యక్తిత్వాన్ని దిగజార్చేవిగా, లేదా ఇతరులను దిగజార్చేదిగా ఉండకూడదు. మన నైతికత మనకు సిబిల్ స్కోర్ లాంటిది. అది ఎంత ఎక్కువైతే అంత లాభిస్తుంది. అది ఎంత తక్కువైతే అంత పరోక్ష నష్టం వాటిల్లుతుంది.

ఇటీవల కాలంలో ఒక పార్లమెంట్ సభ్యుడిపై, ఆయన ప్రత్యర్థులు అతనిని 'హంతకుడిగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నప్పటికీ ఆయన తమ ప్రతివాదులను తిరిగి ఒక్క పరుషమైన మాట మాట్లాడక పోవడం చూపరులను ఆశ్చర్యానికి గురిచేస్తుంది. ఇది ఆయన సంస్కార స్థాయిని వ్యక్తపరుస్తుంది. ఇలాంటి వ్యక్తిత్వం కలిగినవారు రాజకీయాల్లో అరుదుగా కనిపిస్తారు. రాజకీయ నాయకులు వాడే అవాంఛనీయ భాష పార్టీల మధ్య కంటే, సామాన్య ప్రజల మధ్య చిచ్చు పెట్టేదిగా ఉంది. ఇలాంటి సందర్భాల్లో సామాన్యుడు జాగ్రత్తగా ఉండడం ఎంతైనా అవసరం. అలాగే నాయకులు భాషను భ్రష్టు పట్టించకుండా ఉండాలి. అదే భాషా ప్రేమికుల ఆశ. మాతృ దేవో భవ, పితృ దేవో భవ అనే సంస్కృతిలో పుట్టి పెరిగిన మనం అలాంటి మాటలు మాట్లాడుతున్నామంటే మన సంస్కారం ఏ స్థాయిలో ఉందో అర్థమవుతుంది.

భాషను మనం సునిశితంగా పరిశీలించినట్లయితే, భాషలో పబ్లిక్ భాష, ప్రైవేట్ భాష, తక్కువ స్థాయి భాష, ఎక్కువ స్థాయి భాష, ప్రజాస్వామ్య భాష అనే రకాలున్నాయి. ప్రజల్లో మాట్లాడేటప్పుడు ప్రజాస్వామిక భాష మాట్లాడితే ఎక్కువ ప్రయోజనం ఉంటుంది. భాష అనేది రెండు అంచులు గల కత్తి లాంటిది. మనం మంచిగా భాషను వాడితే సత్ఫలితాలనిస్తుంది. లేదంటే దుష్ఫలితాలనిస్తుంది. నాయకులు తమ నాయకత్వాన్ని వర్ధిల్ల చేసుకోవాలంటే, మంచి 'భాషా శైలి' ముఖ్యం అనే అంశాన్ని గ్రహించాలి.

వ్యాసకర్త తెలుగు అధ్యాపకురాలు, రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్, నూజివీడు

కోరికలకు దూరంగా...

కోరికలు లేని మనిషి ఉండడు. కోరిన ప్రతిదీ దైవం తీరుస్తాడన్న భరోసా లేకపోయినప్పటికీ మనిషి కోరికలను మాత్రం త్యజించడు. నాణేనికి బొమ్మ, బొరుసు వలెనే మనిషిలోని కోరికకు తీరడం, తీరకపోవడం అన్న రెండు సంభవాలకూ ఆస్కారం ఉంటుంది. దైవ నిర్ణయం కొన్ని సందర్భాలలో సంతోషాన్ని పండిస్తే, మరికొన్ని సందర్భాలలో దుఃఖాన్ని తెచ్చి పెడుతుంది. సుఖం సంగతి పక్కన ఉంచి, ఈ దుఃఖాన్ని దృష్టిలో ఉంచుకుని– తీరడానికి అవకాశం లేని కోరికలతో మనసును నింపి చివరికి భంగపాటుకు గురికావద్దని విజ్ఞులు చెప్పారు. కేవలం దైవ నిర్ణయంగా దక్కిన సుఖాలను మాత్రమే అనుభవించి తృప్తిపడమన్నారు. ఈ ఆధ్యాత్మిక చింతనను 'కవిరాజ మనోరంజనం' కావ్యంలోని ప్రథమాశ్వాసంలో కనుపర్తి అబ్బయామాత్యుడు ఒక ఉత్పలమాల పద్యంగా మలిచి ఇలా చెప్పాడు.

జ్యోతిర్మయం

కోరకు మేపదార్థమును గోరిన వచ్చునె రాని వస్తువుల్
గోరకయున్న రావె తనకున్ లభియింపగ నున్న యర్థముల్
గోరినరానిచో గలిగి కోల్పడుచో వెతగాన సజ్జనుల్
గోర రనాప్త బ్రాప్తములు గొందరు కుందరు వస్తుహానికిన్.

'ఏదీ కోరవద్దు. దేనినీ ఆశించవద్దు. కోరుకున్నంత మాత్రాన ప్రాప్తంలో లేనివి దక్కుతాయా? కోరుకోనంత మాత్రాన ప్రాప్తంగా రాసిపెట్టి ఉన్నవి దక్కకుండా పోతాయా? అదలావుండగా, కాలం బాగుండక ఒక్కొక్కసారి ఏదో ఆశించి కోరుకున్నప్పుడు, కోరుకున్నది దక్కకపోగా, ప్రారబ్ధాన్ని బట్టి ఉన్నది కూడా పోయి, ఊహించని బాధలలోకి నెట్టేసే పరిస్థితి కూడా ఏర్పడే ఆవకాశం ఉంటుంది. కాబట్టి, సజ్జనులు దేనినీ తమంతగా ఆశించరు' అని స్పష్టంచేశాడు అబ్బయామాత్యుడు. 'అనాప్త ప్రాప్తములు'– అనగా ఒక వ్యక్తి తనంత తానుగా ఏ ప్రయత్నమూ చేయకున్నా లభించే సుఖాలు లేదా దుఃఖాలు... వాటిని మాత్రమే ప్రాప్తంగా స్వీకరించే వాడే 'సజ్జనుడు' అనిచెబుతూ, పోయిన వస్తువులకు కూడా బాధపడనివాడుగా ఉంటాడు 'సజ్జనుడు' అని అదనంగా మరో మాట కూడా చేర్చి చెప్పాడు అందులోనే!

'కవిరాజ మనోరంజనం' కావ్యానికి 'పురూరవశ్చరిత్రము' అనే పేరు కూడా ఉంది. పురూరవుడికి దేవఋషి అయిన నారదునికి మధ్య ఒక సందర్భంలో ఆధ్యాత్మిక విషయాలను గురించి జరిగిన సంభాషణలో, నారదుడు పురూరవుడితో చెప్పిన మాటలు పై పద్యంలోనివి. చిత్తశాంతిని అభిలషించే వ్యక్తులు అర్థం చేసుకుని ఆచరణలో పెట్టదగినవి.

– భట్టు వెంకటరావు

క్లుప్తంగా...

జగన్ మళ్లీ గెలుస్తారు..

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



సాక్షి, హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్ జగన్ మరోసారి విజయం సాధించబోతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. తారకరామారావు అన్నారు. ఈ మేరకు తమకు సమాచారముందన్నారు. బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్ పార్టీ జెండాను ఎగురవేశారు. తర్వాత మీడియాతో చిట్‌చాట్ చేస్తూ ఈ విషయం చెప్పారు. ''దేశంలో బీజేపీని అడ్డుకునేవి ప్రాంతీయ పార్టీలే. కాంగ్రెస్ కాదు. తమిళనాడు సహా చాలా రాష్ట్రాల్లో ఎక్కడికక్కడ ప్రాంతీయ పార్టీలే మోదీని అడ్డుకుంటున్నాయి. ఏపీలోనూ ప్రాంతీయ పార్టీలే గెలవాలని కోరుకుంటున్నాం. అక్కడ వైఎస్ జగన్ మరోసారి విజయం సాధించబోతున్నారని మాకు సమాచారముంది'' అని కేటీఆర్ పేర్కొన్నారు.

అసెంబ్లీకి 2,705, లోక్‌సభకు 503.. ఓకే

- అసెంబ్లీకి 939, లోక్‌సభకు 183 నామినేషన్ల తిరస్కరణ
- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో 25 లోక్‌సభ స్థానాలకు 503 నామినేషన్లు, 175 అసెంబ్లీ స్థానాలకు 2,705 నామినేషన్లను ఆమోదించినట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 18 నుంచి 25వ తేదీ వరకు 25 లోక్‌సభ స్థానాలకు 686 నామినేషన్లు, 175 అసెంబ్లీ నియోజకవర్గాలకు 3,644 నామినేషన్లు దాఖలైనట్లు తెలిపారు. వీటిని శుక్రవారం పరిశీలించి లోక్‌సభ దాఖలైనవాటిలో 183, అసెంబ్లీకి దాఖలైన వాటిలో 939 నామినేషన్లను తిరస్కరించినట్లు పేర్కొన్నారు. పార్లమెంటుకు సంబంధించి అత్యధికంగా గుంటూరు లోక్‌సభ స్థానానికి 47 నామినేషన్లు, అత్యల్పంగా శ్రీకాకుళం లోక్‌సభ స్థానానికి 16 నామినేషన్లు దాఖలైనట్లు తెలిపారు. పరిశీలన అనంతరం అత్యధికంగా నంద్యాల లోక్‌సభ స్థానానికి 36 నామినేషన్లు, అత్యల్పంగా రాజమహేంద్రవరం లోక్‌సభ స్థానానికి 12 నామినేషన్లు ఆమోదం పొందాయని పేర్కొన్నారు. అసెంబ్లీకి సంబంధించి అత్యధికంగా తిరుపతి స్థానానికి 52, అత్యల్పంగా చోడవరం స్థానానికి ఎనిమిది నామినేషన్లు దాఖలైనట్లు తెలిపారు. పరిశీలన అనంతరం అత్యధికంగా తిరుపతి స్థానానికి 48, అత్యల్పంగా చోడవరం స్థానానికి ఆరు నామినేషన్లు ఆమోదం పొందాయని వివరించారు. నామినేషన్ల ఉపసంహరణకు ఈ నెల 29 వరకు అవకాశం ఉందని తెలిపారు. ఉపసంహరించుకున్న అభ్యర్థులు మినహా మిగిలినవారు మే 13న జరిగే ఎన్నికల్లో అభ్యర్థులుగా ఉంటారని ఆయన పేర్కొన్నారు.

సీఎం వైఎస్ జగన్‌తోనే మైనార్టీలకు రక్షణ

- ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్

వన్‌టౌన్ (విజయవాడ పశ్చిమ): సీఎం జగన్‌తోనే మైనార్టీలకు రక్షణ ఉంటుందని కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్ అన్నారు. విజయవాడ వన్‌టౌన్‌లోని ముసాఫిర్‌ఖానా ప్రాంగణంలో శనివారం ముస్లిం యునైటెడ్ ఫ్రంట్ ఆధ్వర్యంలో ఈద్‌మిలాప్ నిర్వహించారు. దీనికి విజయవాడ పశ్చిమ నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి షేక్ అసిఫ్‌తో కలిసి హాఫీజ్‌ఖాన్ హాజరై ప్రసంగించారు. మైనార్టీల రిజర్వేషన్లను రద్దు చేస్తామని బీజేపీ ప్రకటించిన నేపథ్యంలో తమకు అండగా ఉండే పాలకులను ఎన్నుకోవాలని సూచించారు. వైఎస్ జగన్ అద్భుత పాలనను అందరూ చూశారని, ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి ఆయన అండగా నిలిచారని చెప్పారు. బీజేపీ కూటమి అభ్యర్థులను గెలిపిస్తే రిజర్వేషన్లను వదులుకున్నట్లేనన్నారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించి జగన్‌ను మళ్లీ సీఎంను చేసుకుందామని ఆయన పిలుపునిచ్చారు.

అడ్డొస్తే తొక్కేస్తాం

- ముస్లింలపై టీడీపీ నేతల దౌర్జన్యం



ఇబ్రహీంపట్నం (మైలవరం): ఎన్టీఆర్ జిల్లా పశ్చిమ ఇబ్రహీంపట్నంలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వసంత కృష్ణప్రసాద్ సతీమణి వసంత శిరీష ఎన్నికల ప్రచారం ఉద్రిక్తంగా మారింది. శనివారం ప్రచారానికి వచ్చిన టీడీపీ నాయకులను తమ వార్డులోకి రావద్దంటూ ముస్లిం యువకులు, మహిళలు వారించారు. ఎన్‌డీఏ కూటమి గెలిస్తే ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేస్తామని చెబుతున్నారని, దానిపై సమాధానం చెప్పి వార్డులోకి రావాలని వసంత శిరీష, టీడీపీ నాయకులను నిలదీశారు. గతంలో షాదీఖానా భవనం నిర్మాణంలో ఆ స్థలం ఆక్రమించిన వ్యక్తికి కౌన్సిలర్ భర్త రావి ఫణి అండగా నిలవడంపైనా ముస్లింలు ప్రశ్నించారు. రిజర్వేషన్ల రద్దుపై ప్రశ్నించిన ముస్లింలపై స్థానిక వార్డు కౌన్సిలర్ రావి అనూష భర్త ఫణి, మరికొంత మంది టీడీపీ నాయకులు దౌర్జన్యానికి దిగారు. దాడి చేసేందుకు ముస్లిం యువకులు, మహిళలపై దూసుకెళ్లారు. అడ్డొస్తే తొక్కేస్తామని కేకలు వేస్తూ కన్నెర్రజేశారు. దీంతో ఇరువర్గాల మధ్య తోపులాట జరగ్గా.. పలువురు ముస్లిం యువకులు, మహిళలు కిందపడిపోయారు. తమ ప్రాంతానికి వచ్చి తమపైనే దౌర్జన్యానికి దిగుతారా అంటూ ముస్లిం మహిళలు టీడీపీ నాయకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

సీఎం జగన్ మలివిడత ప్రచారం నేటి నుంచే...

తాడిపత్రి వైఎస్సార్ సర్కిల్‌లో ఉ.10 గంటలకు నిర్వహించే సభతో ప్రచార భేరి



సాక్షి, అమరావతి : పేదింటి భవిష్యత్తును మరింత గొప్పగా మార్చేందుకు.. అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపేందుకు మరోసారి చారిత్రక విజయంతో అధికారంలోకి రావడమే లక్ష్యంగా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు, సీఎం వైఎస్ జగన్ మలివిడత ఎన్నికల ప్రచారానికి సిద్ధమయ్యారు. రాష్ట్రంలో 175కు 175 అసెంబ్లీ స్థానాలు, 25కు 25 లోక్‌సభ స్థానాల్లో విజయమే లక్ష్యంగా అనంతపురం జిల్లా తాడిపత్రిలోని వైఎస్సార్ సర్కిల్‌లో ఆదివారం ఉ.10 గంటలకు నిర్వహించే బహిరంగసభతో ఈ ప్రచార భేరి మోగించనున్నారు. అనంతరం.. మ.12.30కు తిరుపతి లోక్‌సభ స్థానం పరిధిలోని వెంకటగిరిలోని త్రిభువని సర్కిల్‌లో నిర్వహించే బహిరంగసభలోనూ.. అలాగే, మ.3 గంటలకు నెల్లూరు లోక్‌సభ స్థానం పరిధిలోని కందుకూరు కేఎంసీ సర్కిల్‌లో జరిగే సభలోనూ సీఎం జగన్ పాల్గొంటారు. సార్వత్రిక ఎన్నికలకు వైఎస్సార్‌సీపీ శ్రేణులను సన్నద్ధం చేయడానికి భీమిలి (ఉత్తరాంధ్ర), దెందులూరు (ఉత్తర కోస్తా), రాప్తాడు (రాయలసీమ), మేదరమెట్ల (దక్షిణ కోస్తా)లలో ముఖ్యమంత్రి ఇప్పటికే నిర్వహించిన సిద్ధం సభలకు జనం సునామీలా పోటెత్తారు. రాప్తాడు, మేదరమెట్ల సభలు ఉమ్మడి, తెలుగు రాష్ట్రాల చరిత్రలో అతిపెద్ద ప్రజాసభలుగా నిలిచాయి.

రేపటి ప్రచారం ఇలా..

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ నెల 29న (సోమవారం) అనకాపల్లి, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ, గుంటూరు జిల్లాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి తలశిల రఘురాం వెల్లడించారు. ఈ మేరకు శనివారం ఆయన షెడ్యూల్ విడుదల చేశారు. 29 ఉ.10 గంటలకు అనకాపల్లి జిల్లా చోడవరంలో.. అదేరోజు మ.12.30కు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరంలో.. సా.3.00 గంటలకు గుంటూరు జిల్లా పొన్నూరు సభల్లో సీఎం జగన్ పాల్గొని ప్రసంగిస్తారన్నారు.

కూటమి కకావికలు...

మరోవైపు.. టీడీపీ–జనసేన–బీజేపీ మూడు పార్టీలు కూటమిగా జట్టుకట్టాక తాడేపల్లిగూడెం, చిలకలూరిపేటలో నిర్వహించిన సభలతో పాటు చంద్రబాబు, పవన్ ఎన్నికల ప్రచారానికి జనస్పందన కన్పించకపోవడంతో కూటమి శ్రేణులు డీలాపడ్డాయి. 2014 ఇదే కూటమి ఎడాపెడా హామీలిచ్చేసి, అధికారంలోకి వచ్చాక చంద్రబాబు చేసిన మోసంపై ఇప్పటికీ ప్రజలు రగిలిపోతున్నారు. 2019 ఎన్నికల్లో విడిపోయి మళ్లీ ఇప్పుడు మరోసారి జనసేన, బీజేపీతో టీడీపీ జట్టుకట్టడాన్ని పచ్చి అవకాశవాదంగా ప్రజలు పరిగణిస్తున్నారని.. అందుకే కూటమి సభలకు జనం మొహం చాటేస్తున్నారని రాజకీయ పరిశీలకులు స్పష్టంచేస్తున్నారు. ఇది కూటమి శ్రేణులను కకావికలం చేస్తోంది.

వైఎస్సార్‌సీపీ శ్రేణుల్లో నయాజోష్..

ఇక సిద్ధం సభలు గ్రాండ్ సక్సెస్ కావడం.. బస్సుయాత్ర చరిత్ర సృష్టించడంతో వైఎస్సార్‌సీపీ శ్రేణులు, అభిమానులు, సానుభూతిపరులు రెట్టించిన ఉత్సాహంతో కదం తొక్కుతున్నారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్తున్నారు. సీఎం జగన్ ఎన్నికల మలివిడత ప్రచారానికి శ్రీకారం చుడుతుండటంతో వైఎస్సార్‌సీపీ శ్రేణుల్లో నయాజోష్ నెలకొంది.

ఉప్పొంగుతున్న అభిమాన సంద్రం..

ఎన్నికల తొలివిడత ప్రచారంలో భాగంగా గతనెల 27న వైఎస్సార్ జిల్లా ఇడుపులపాయలో మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి ఘాట్ వద్ద నుంచి సీఎం జగన్ ప్రారంభించిన 'మేమంతా సిద్ధం' బస్సుయాత్ర 23 జిల్లాల్లో 86 నియోజకవర్గాల్లో 2,188 కిలోమీటర్ల దూరం సాగి, ఈనెల 24న శ్రీకాకుళం జిల్లా అక్కవరం వద్ద ముగిసింది. ఈ యాత్రకు జనం తండోపతండాలుగా పోటెత్తడంతో నైతిక స్థైర్యం దెబ్బతిన్న కూటమి శ్రేణులు కుదేలయ్యాయి. బస్సుయాత్రలో మండుటెండైనా.. అర్ధరాత్రయినా అభిమాన సంద్రం ఉప్పొంగింది. ఇక ఇచ్చిన హామీలన్నీ అమలుచేయడం.. సుపరిపాలన అందించడం ద్వారా రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నిలిపిన సీఎం జగన్ నాయకత్వంపై ప్రజల్లో బలమైన నమ్మకాన్ని బస్సుయాత్ర ప్రతిబింబించిదని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. గత ఎన్నికల్లో పాదయాత్ర తరహాలో ఇప్పుడు బస్సుయాత్ర ద్వారా రాష్ట్ర రాజకీయ ముఖచిత్రాన్ని సమూలంగా సీఎం జగన్ మార్చేశారని తేల్చిచెబుతున్నారు. దీంతో రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఘనవిజయం సాధించడం తథ్యమని జాతీయ, ప్రతిష్టాత్మక పొలిటికల్ కన్సల్టెన్సీలు నిర్వహించిన 20కి పైగా సర్వేలు తేల్చిచెప్పడమే అందుకు తార్కాణం.

జడ్జీల పనితీరుతో న్యాయవ్యవస్థ ప్రతిష్ట పెరగాలి



మాట్లాడుతున్న సుప్రీంకోర్టు న్యాయమూర్తి గవాయ్, చిత్రంలో జస్టిస్ భట్టి, జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్

- సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ ఎస్‌వీఎన్ భట్టి
- చిత్తూరులో ఘనంగా కోర్టు భవనాల సముదాయం ప్రారంభోత్సవం

చిత్తూరు అర్బన్: 'న్యాయవ్యవస్థ ప్రతిష్ట పెంచేలా న్యాయమూర్తుల పనితీరు ఉండాలి. న్యాయవాదులు నిజాయితీ, అంకితభావంతో వృత్తిలో రాణించాలి' అని సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ బీఆర్.గవాయ్, జస్టిస్ ఎస్‌వీఎన్ భట్టి అన్నారు. చిత్తూరులో రూ.40 కోట్లకు పైగా వ్యయంతో నిర్మించిన కోర్టు భవనాల సముదాయాలను జస్టిస్ ఎస్‌వీఎన్ భట్టి, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్‌తో కలిసి జస్టిస్ బీఆర్.గవాయ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జస్టిస్ బీఆర్. గవాయ్ మాట్లాడుతూ.. చిత్తూరు జిల్లా నుంచి ఎంతోమంది గొప్ప వ్యక్తులు న్యాయవ్యవస్థలో సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు. న్యాయవ్యవస్థలో పనిచేస్తున్నవాళ్లు సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎస్‌వీఎన్ భట్టి వంటి వారిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. సాంఘిక, ఆర్థిక న్యాయం ద్వారానే సమ న్యాయం సాధ్యమవుతుందన్నారు. కోర్టుల్లో మౌలిక వసతుల కల్పనపై దృష్టి పెట్టామని చెప్పారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎస్‌వీఎన్ భట్టి మాట్లాడుతూ.. కోర్టుల్లో న్యాయవాదులకు అవసరమైన మౌలిక వసతుల కల్పనపై హైకోర్టు ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. న్యాయవాద వృత్తిలో రిటైర్మెంట్ ఉండదని.. కాలానుగుణంగా వచ్చే మార్పులను అన్వయించుకుంటూ ముందుకు వెళ్లాలని సూచించారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ ప్రసంగించారు.

మాకు పవిత్రం.. కూటమిది వంచించే తంత్రం

- మేనిఫెస్టోపై మాజీ మంత్రి పేర్ని నాని
- ఇచ్చిన హామీలను పక్కాగా అమలు చేస్తాం
- 2019 మేనిఫెస్టోయే అందుకు నిదర్శనం
- 2014లో చంద్రబాబు హామీలను నమ్మి ప్రజలు మోసపోయారు
- అధికారంలోకి వచ్చాక మేనిఫెస్టోనే మాయం చేశారు
- ఇప్పుడు కూటమి హామీలను నమ్మేందుకు ప్రజలు సిద్ధంగా లేరు



సాక్షి, అమరావతి: మేనిఫెస్టోను భగవద్గీత, ఖురాన్, బైబిల్ అంత పవిత్రంగా తాము భావిస్తామని, సూపర్ 6, సూపర్ 10 పేరుతో టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల కూటమి ప్రజల్ని మోసం చేసేందుకు ప్రయత్నం చేస్తోందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే పేర్ని వెంకటరామయ్య(నాని) అన్నారు. శనివారం తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయం మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడారు. 2014లో చంద్రబాబు మాయమాటలు చెప్పి ప్రజల్ని నమ్మించి అధికారంలోకి వచ్చారని, నమ్మి ఓటేసిన ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. 2019లో మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను సీఎం జగన్ 99.4 శాతం అమలు చేసి చరిత్ర సృష్టించారని చెప్పారు. ఈసారి ఇచ్చిన హామీలను పక్కాగా అమలు చేస్తామన్నారు. 2019 మేనిఫెస్టోను సీఎం జగన్ ప్రతి ఇంటికి చేర్చారని, అధికారంలోకి వచ్చాక ప్రతి గడపకు నాయకులను పంపి పథకాలు ప్రజలకు ఎలా అందుతున్నాయి, ఎవరెవరు ఎంతెంత ప్రయోజనం పొందారు అనే విషయం సీఎం జగన్ తెలుసుకొన్నారని చెప్పారు. మేనిఫెస్టోను చంద్రబాబు మోసం చేయడానికే వాడుకుంటారని విమర్శించారు. అంతే కాదు టీడీపీ మేనిఫెస్టోను తమ వెబ్‌సైట్ నుంచే తొలగించారని చెప్పారు.

ప్రజలే మెచ్చుకున్న మేనిఫెస్టో..


అన్ని వర్గాలకు మంచి జరిగేలా వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టో ఉందని ప్రజలే చెబుతున్నారని నాని వివరించారు. విద్యా, వైద్యం, వ్యవసాయంపై సీఎం జగన్ ప్రత్యేక దృష్టి పెట్టారని, పేదల ఆత్మగౌరవాన్ని పెంపొందించేలా పథకాలు ఉన్నాయని చెప్పారు. గతంలో చంద్రబాబు రుణమాఫీ చేస్తానని చెప్పి మోసం చేశారని, ఇప్పుడు చంద్రబాబు మాయ మాటలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని చెప్పారు. ఇచ్చిన ప్రతి మాటను సీఎం జగన్ నిలబెట్టుకున్నారని అన్నారు. లంచాలు, వివక్షకు తావు లేకుండా డీబీటీ ద్వారా నగదు జమ చేసి ప్రజల అభిమానాన్ని జగన్ చూరగొన్నారని తెలిపారు. మేనిఫెస్టోలో పెట్టని అంశాలు కూడా ఎన్నో సీఎం అమలు చేసి చూపించారని చెప్పారు. గత మేనిఫెస్టోలోని అంశాలు కొనసాగిస్తూ.. అదనంగా మరి కొన్నింటిని చేర్చారని, మూడు రాజధానుల అంశాన్ని ప్రస్తావించటం ఆనందదాయకం అని పేర్ని నాని చెప్పారు.

విశ్వసనీయతలేని చంద్రబాబు..

రాష్ట్రంలో పేదరికాన్ని రూపుమాపేలా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విధానాలు ఉన్నాయని నాని చెప్పారు. చంద్రబాబుకు సమర్థవంతమైన ఆర్థిక నియంత్రణ లేదని, సంపదను సృష్టిస్తానంటూ ప్రజలను మోసగించడం మాత్రం వచ్చని చెప్పారు. రాజకీయాల్లో ఇచ్చిన మాటకు కట్టుబడినప్పుడే ప్రజలకు పాలకుల పట్ల విశ్వసనీయత ఏర్పడుతుందన్నారు. చంద్రబాబుకు ప్రజల విశ్వసనీయతతోను సామాజిక న్యాయంతో అవసరం లేదని విమర్శించారు. ఆయనకు అధికారం మాత్రమే కావాలని చెప్పారు. అబద్ధాలు చెప్పకపోవడం సీఎం జగన్ లక్షణం అయితే.. నిస్సిగ్గుగా అబద్ధాలు ఆడటం చంద్రబాబు లక్షణం అని చెప్పారు.

మేనిఫెస్టో మాకు భగవద్గీత, ఖురాన్, బైబిల్

- మరింత ప్రజోపయోగ, అభివృద్ధి కార్యక్రమాలతో 2024 మేనిఫెస్టో
- సంక్షేమం, అభివృద్ధి, విద్య, వైద్యం, వ్యవసాయం, ఉద్యోగ కల్పనపై ప్రధాన దృష్టి
- ప్రపంచంలో మేటి నగరంగా విశాఖ అభివృద్ధి
- బాబులా అబద్ధపు హామీలు ఇవ్వం
- రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స



విశాఖ సిటీ: 'మేనిఫెస్టో మాకు భగవద్గీత, ఖురాన్, బైబిల్‌తో సమానం. చంద్రబాబులా అబద్ధపు హామీలు ఇవ్వం. 2019 మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో 99 శాతానికి పైగా నెరవేర్చాం. తాజాగా పేద, మధ్యతరగతి ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు ఏది అవసరమో దాన్ని దృష్టిలో పెట్టుకొని, మరింతగా ప్రజోపయోగమైన అభివృద్ధి కార్యక్రమాలతో సీఎం జగన్ 2024 మేనిఫెస్టో రూపొందించారు. రాష్ట్ర ప్రజలందరూ దీన్ని ఆమోదించి, మరోసారి జగన్‌ను ముఖ్యమంత్రిగా గెలిపించాలి' అని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ చెప్పారు. ఆయన శనివారం ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ.. సీఎం జగన్ గత ఎన్నికలకు ముందు నిక్కచ్చిగా, కచ్చితంగా ఏదైతే చేస్తామని చెప్పారో, వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి దళారులు, మధ్యవర్తులు లేకుండా రూ.2.7 లక్షల కోట్లు నేరుగా పేద ప్రజలకు అందించారని తెలిపారు. దేశంలో ఏ పార్టీ, ఏ నాయకుడు మేనిఫెస్టోలో పెట్టిన అంశాల్లో 99 శాతం అమలు చేయలేదని, ఒక్క సీఎం వైఎస్ జగన్‌కి మాత్రమే అది సాధ్యమైందని, దేశ రాజకీయాల్లో కొత్త రికార్డులు నెలకొల్పి ఈ రోజు మీ ముందుకు వచ్చారని తెలిపారు. విద్య, వైద్యం, వ్యవసాయం, సంక్షేమం, అభివృద్ధి, ఉద్యోగాల కల్పన తమ ప్రభుత్వ ప్రాధాన్యాంశాలని చెప్పారు. విద్య, వైద్యాన్ని ఒక పెట్టుబడిగా చూస్తున్నామన్నారు.

మూడు రాజధానులు మా అజెండా

రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం సీఎం జగన్ మూడు రాజధానుల ఏర్పాటుకు నిర్ణయించారని తెలిపారు. ఇదే తమ అజెండా అని చెప్పారు. దీనిని మేనిఫెస్టోలో పెట్టి ఎన్నికలకు వెళ్లగలరా అని కొందరు ప్రశ్నించారని, ఇప్పుడు అదే రెఫరెండంగా మేనిఫెస్టోలో పెట్టి ఎన్నికలకు వెళుతున్నామని చెప్పారు. విశాఖను ప్రపంచంలో మేటి నగరంగా తయారు చేయడానికి సీఎం జగన్ ప్రణాళికలు సిద్ధం చేశారన్నారు. ఇక్కడ ఐటీ హబ్, డేటా సెంటర్లు ఏర్పాటు చేసి ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. పట్టణ ప్రజల కోసం అర్బన్ లేఅవుట్లు డెవలప్ చేసి గృహ నిర్మాణాలు చేపడతామని చెప్పారు. ఎటువంటి లాభాపేక్ష లేకుండా ప్రజలకు కాస్ట్ టు కాస్ట్‌కు ఇళ్లు ఇవ్వడంపై దృష్టి పెడతామన్నారు.

అవుట్ సోర్సింగ్‌లకు తీపి కబురు

అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఆదాయ పరిమితి పెట్టడంతో నవరత్నాలు అందడంలేదన్న ఉద్యోగ సంఘాల వినతిని తాము సీఎం జగన్ దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు. మనసున్న ముఖ్యమంత్రి జగన్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు కూడా ఆర్థిక పరిపుష్టిగా ఉండాలని రూ.25 వేలు వరకు జీతాలున్న వారందరూ అర్హులని మేనిఫెస్టోలో చేర్చడం చాలా పెద్ద విషయమన్నారు. ఇందుకు సీఎం జగన్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు. విద్యా శాఖలో ఉపాధ్యాయుల ఖాళీలను వెంటనే భర్తీ చేసేలా నో వెకెన్సీ విధానం అమలు చేయాలని భావిస్తున్నట్లు తెలిపారు. ఏ ఏడాది ఖాళీ ఏర్పడితే అదే ఏడాది భర్తీ చేసే విధానాన్ని తేవాలని చూస్తున్నామన్నారు.

బాబు మోసకారి.. టీడీపీ నక్కల పార్టీ

చంద్రబాబు మోసకారి అని, టీడీపీ నక్కల పార్టీ అని బొత్స వ్యాఖ్యానించారు. రుణమాఫీ చేస్తానని అధికారంలోకి వచ్చిన చంద్రబాబు రైతులను, మహిళలను మోసం చేశాడన్నారు. మేనిఫెస్టోలో పెట్టిన ఒక్క హామీనీ అమలు చేయలేదని, మేనిఫెస్టోనే మాయం చేశారని చెప్పారు. బాబు రూ.4 వేలు పెన్షన్ ఇస్తానన్నా ఎవరు నమ్మరని అన్నారు. 2019లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసిన నాటికి మహిళలకు ఎంత రుణం ఉందో అంతటినీ ముఖ్యమంత్రి జగన్ మాఫీ చేశారని గర్వంగా చెబుతున్నామని అన్నారు.

నాడు స్కూళ్లు, పోడర్లకు మూల ధన వ్యయం

టీడీపీ హయాంలో మూల ధన వ్యయం ఏడాదిలో రూ.15,227 కోట్లు మాత్రమే కేటాయించి, దానిని కూడా స్కూళ్లు, పోడర్లకు దుబారా ఖర్చు చేశారన్నారు. అందులోనూ అవినీతికి పాల్పడ్డారని చెప్పారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అయిదేళ్లలో రైతు భరోసా కేంద్రాలు, సచివాలయాలు, ఆస్పత్రులు, నాడు–నేడు, వెల్‌నెస్ సెంటర్ల కోసం ఏటా రూ.17,757 కోట్లు ఖర్చు చేసిందని తెలిపారు. టీడీపీ హయాంలో ఎఫ్ఆర్‌బీఎం పరిమితికి మించి రూ.28,457 కోట్లు అప్పులు చేశారని చెప్పారు. ఇప్పుడు ఇది మైనస్ రూ.366 కోట్లుగా ఉందన్నారు. ఎఫ్ఆర్‌బీఎం పరిమితిలోనే అప్పులు తెచ్చామని, ఇదీ జగన్ ప్రభుత్వ ఘనత అని తెలిపారు.

ముందస్తు కుట్రతోనే సీఎం జగన్‌పై హత్యాయత్నం!

- నేరం తానే చేశానని ధ్రువీకరించిన నిందితుడు సతీష్
- పోలీస్ కస్టడీ విచారణలో వెలుగులోకి ఆసక్తికర అంశాలు
- ఏ2 ప్రేరణ, పక్కాప్లాన్‌తోనే దాడి
- నిందితుడికి ముగిసిన మూడురోజుల పోలీస్ కస్టడీ



సాక్షి ప్రతినిధి, విజయవాడ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌పై రాయి దాడి పక్కాప్లాన్, ముందస్తు కుట్రతో జరిగిందని మరోసారి తేటతెల్లమైంది. ఏ2 పోద్బలంతోనే సీఎం జగన్‌పై రాయితో దాడిచేసినట్లు ప్రధాన నిందితుడు (ఏ1) వేముల సతీష్‌కుమార్ పోలీసుల వద్ద అంగీకరించినట్లు సమాచారం. వివేకానంద స్కూల్ వద్ద కంటే ముందు డాబా కొట్ల కూడలిలోనే రాయి విసిరేందుకు మొదట ప్రయత్నించినట్లు నిందితుడు పోలీసులకు చెప్పినట్లు తెలిసింది. న్యాయస్థానం ప్రత్యేక అనుమతితో విచారణ నిమిత్తం ఈ నెల 25వ తేదీన నిందితుడు సతీష్‌ను పోలీసులు మూడురోజుల కస్టడీకి తీసుకున్న విషయం తెలిసిందే. ఈ మూడు రోజులు సతీష్‌ను అతడి తండ్రి దుర్గారావు, అతడి న్యాయవాది సమక్షంలో సింగ్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో విచారించారు. శనివారం కస్టడీ ముగిసిన వెంటనే నిందితుడిని పోలీసులు సబ్‌జైలులో అప్పగించారు. మూడురోజుల విచారణ, సీన్ రీ కన్‌స్ట్రక్షన్‌కు సంబంధించిన పూర్తి వివరాలను పోలీసులు సీల్డ్ కవర్‌లో న్యాయాధికారికి అందజేశారు. విచారణలో నిందితుడు పూర్తిగా సహకరించలేదని, అతడు ఇంకా ఏదో దాస్తున్నాడని పోలీసులు అనుమానిస్తున్నారు. ఇంకా నిందితుడిని విచారించాల్సి ఉందని భావిస్తున్నారు.

విశ్వసనీయ సమాచారం మేరకు..

మూడురోజుల విచారణలో దాడికి సంబంధించిన పలు కుట్రపూరిత అంశాలను సతీష్ పోలీసులకు వివరించినట్లు తెలిసింది. ఈ నెల 13వ తేదీన ఎన్టీఆర్ జిల్లా విజయవాడ సింగ్‌నగర్‌లోని వివేకానంద స్కూల్ వద్ద సీఎం జగన్‌పై హత్యాయత్నం వెనుక ఏ2తో పాటు, మరికొందరి కుట్ర ఉందని స్పష్టమవుతోంది. ఆ రోజు ఉదయం నిందితుడు వేముల సతీష్‌కుమార్ కూలిపనికి వెళ్లాడు. అదేరోజు సీఎం జగన్ 'మేమంతా సిద్ధం' బస్సుయాత్ర సెంట్రల్ నియోజకవర్గంలో ఉండటంతో హత్యాయత్నానికి వారు కూలిపని చేస్తున్న ప్రదేశంలోనే స్కెచ్ వేశారు. ఆ రోజు సాయంత్రం వరకు ఎలా దాడిచేయాలి? ఎలా తప్పించుకోవాలి? దాడిచేస్తే ఎంత డబ్బు చెల్లిస్తారు? వంటి అంశాలను ఏ1తో కలిసి ఏ2 చర్చించాడు. ప్రధానంగా పోలీసులు ఏ2గా అనుమానిస్తున్న వ్యక్తి ప్రోద్బలంతోనే ఏ1 సతీష్ హత్యాయత్నానికి ఒడిగట్టినట్లు పోలీసులు నిర్ధారణకు వచ్చారు. వారు నివసించే వడ్డెర కాలనీ అరుగు మీద ఆ రోజు సాయంత్రం ఆరు నుంచి ఆరున్నర గంటల వరకు ఈ కుట్ర ఎలా అమలు చేయాలనే అంశంపై వారు చర్చించారు. అనంతరం సతీష్ తన ఇంటి నుంచి నడుచుకుంటూ సింగ్‌నగర్ ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్దకు చేరుకున్నాడు. ఆ సమయంలో సీఎం జగన్ బస్సుయాత్ర గవర్నమెంట్ ప్రెస్ కూడలి దాటి ఫ్లైఓవర్‌పై వెళ్లేందుకు సిద్ధంగా ఉంది. మరో రెండు నిమిషాల్లో యాత్ర తాను నిలబడిన (డాబాకొట్లు) సెంటర్ వద్దకు చేరుకుంటుందని గ్రహించిన నిందితుడు సతీష్ వంతెన వద్దే ఓ కాంక్రీట్ రాయిని సేకరించాడు. ఆ సమయంలో సతీష్‌తో పాటు అతడి స్నేహితుడు ఉన్నాడు. బస్సుయాత్ర డాబాకొట్లు సెంటర్‌కు చేరుకోగానే అప్పుడే సీఎం జగన్‌పై రాయి విసిరేందుకు ప్రయత్నించాడు. ఆ ప్రాంతంలో ప్రజలు ఎక్కువగా ఉండటంతో ఇక్కడ వద్దని, ఎవరైనా చూస్తే దొరికిపోతామని సతీష్‌ను అతడి స్నేహితుడు వారించి నిలువరించాడు. భయపడిన ఆ స్నేహితుడు అక్కడి నుంచి వెళ్లిపోయాడు. బస్సుయాత్ర వివేకానంద స్కూల్ వద్దకు చేరడానికి ముందే సతీష్ వేగంగా స్కూల్, గంగానమ్మ గుడి మధ్యనున్న చీకటి ప్రాంతానికి చేరుకున్నాడు. ముందే సేకరించిన కాంక్రీట్ రాయితో ఆ ప్రదేశం నుంచే సీఎం జగన్‌పై దాడిచేశాడు. రాయి బలంగా విసరడంతో సీఎం జగన్‌తో పాటు ఆయన పక్కనే ఉన్న సెంట్రల్ నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వెలంపల్లి శ్రీనివాస్‌కు తీవ్ర గాయాలయ్యాయి. దాడిచేసిన వెంటనే తన ఇంటికెళ్లిన సతీష్ అక్కడే ఉన్న టీడీపీ నాయకులను కలిశాడు. తరువాత వారంతా అక్కడ టపాసులు కాల్చారు. ఈ విషయాలన్నీ పోలీసులు నిర్వహించిన సీన్ రీ కన్‌స్ట్రక్షన్‌లో నిర్ధారణ అయినట్లు విశ్వసనీయంగా తెలిసింది.

వైఎస్సార్‌సీపీలోకి టీడీపీ నేత యనమల కృష్ణుడు



సాక్షి, అమరావతి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సమక్షంలో కాకినాడ జిల్లా టీడీపీ సీనియర్ నేత యనమల కృష్ణుడు శనివారం వైఎస్సార్‌సీపీలో చేరారు. తాడేపల్లిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో యనమల కృష్ణుడుకు సీఎం జగన్ వైఎస్సార్‌సీపీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఆయనతో పాటు టీడీపీ నేతలు పి.శేషగిరిరావు, పి.హరికృష్ణ, ఎల్.భాస్కర్ కూడా వైఎస్సార్‌సీపీలో చేరారు. ఈ సందర్భంగా యనమల కృష్ణుడు మాట్లాడుతూ.. వైఎస్సార్‌సీపీ విధానాలు, ఆశయాలు నచ్చి పార్టీలో చేరానని చెప్పారు. ఇచ్చిన మాట నిలబెట్టుకునే తత్వం సీఎం జగన్‌ది అయితే.. మాట తప్పి మోసం చేసే గుణం చంద్రబాబుదన్నారు. ఈ కార్యక్రమంలో తుని వైఎస్సార్‌సీపీ అభ్యర్థి దాడిశెట్టి రాజా, కాకినాడ ఎంపీ అభ్యర్థి చలమలశెట్టి సునీల్ పాల్గొన్నారు.

కృష్ణా జిల్లా పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ సమక్షంలో టీడీపీ బీసీ నేత మోర్ల సాంబశివయ్య తన వర్గంతో శనివారం వైఎస్సార్‌సీపీలో చేరారు. అలాగే, మోపిదేవి మండల టీడీపీ క్లస్టర్ ఇన్‌చార్జ్ మండవ పవన్‌కుమార్ అవనిగడ్డ వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే అభ్యర్థి సింహాద్రి రమేష్ బాబు సమక్షంలో పార్టీలో చేరారు.
– కూచిపూడి /పెదప్రోలు(మోపిదేవి)



అనిల్‌కుమార్ సమక్షంలో చేరిన సాంబశివయ్య



పవన్‌కుమార్‌కు కండువా కప్పుతున్న సింహాద్రి

కూటమికి బీఎస్పీ పోటు!



ముస్లింలకు భారీగా టికెట్లిచ్చిన మాయావతి ● యూపీలో కాంగ్రెస్, ఎస్పీలకు దెబ్బే!

సాక్షి, న్యూఢిల్లీ: లోక్‌సభ ఎన్నికల్లో ఉత్తరాదిలో బీజేపీ కోటను బద్దలు కొట్టాలన్న విపక్ష ఇండియా కూటమి ఆశలపై బీఎస్పీ అధినేత్రి మాయావతి నీళ్లు చల్లేలా కన్పిస్తున్నారు. ముఖ్యంగా ఉత్తర్‌ప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలంటల బీజేపీని నిలువరించేందుకు ఓట్ల సమీకరణకు కాంగ్రెస్ కిందా మీదా పడుతోంది. ఆ ప్రయత్నాలను వమ్ము చేసేలా బీఎస్పీ వ్యవహరిస్తోంది. ముఖ్యంగా యూపీలో ముస్లిం ఓట్ల సమీకరణతో బీజేపీ స్థానాలకు భారీగా గండి కొట్టాలని కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీలు శక్తివంచన లేకుండా ప్రయత్నిస్తున్నాయి. కానీ ముస్లిం ఓట్లను నిలువునా చీల్చేలా రాష్ట్రంలో బీఎస్పీ ముస్లింలకు ఎక్కువ టికెట్లిచ్చింది! అసెంబ్లీ ఎన్నికల్లో ఇప్పటికే ప్రాభవం కోల్పోయిన బీఎస్పీ లోక్‌సభ ఎన్నికల్లోనైనా ఉనికిని కాపాడుకునేందుకు చేస్తున్న ఈ ప్రయత్నాలు ఇండియా కూటమికి ప్రాణ సంకటంగా పరిణమిస్తున్నాయి.

యూపీలో కూటమికి దెబ్బే!

అత్యంత కీలకమైన యూపీలో 80 స్థానాలకు గానూ బీజేపీ ఈసారి సొంతంగానే 70 సీట్లపై గురిపెట్టింది. పొత్తులో భాగంగా కట్టిన కాంగ్రెస్ 13, ఎస్పీ 67 స్థానాల్లో పోటీ చేస్తున్నాయి. యూపీలో 21 శాతమున్న యాదవ ఓట్లకు 19 శాతం ముస్లిం ఓట్లు కలిస్తే భారీగా ఓట్లు రాలుతాయని ఆశ పడుతున్నాయి. రాష్ట్రంలో ఏకంగా 18 జిల్లాల పరిధిలోని పలు లోక్‌సభ స్థానాల్లో ముస్లింలు నిర్ణాయక శక్తిగా ఉన్నారు. వీటిలో పలు జిల్లాలో ముస్లిం జనాభా ఏకంగా 30 శాతం పైగా ఉంది. వీరంతా కాంగ్రెస్, ఎస్పీ, బీఎస్పీలకు సంప్రదాయ ఓటు బ్యాంకే. దాంతో ముస్లింల ఓట్లను సంఘటితంగా తమవైపు సమీకరించుకునేందుకు కాంగ్రెస్, ఎస్పీ వారికి 11 సీట్లు కేటాయించాయి. మాయా నిర్ణయాలు వాటి ప్రయత్నాలకు గండి కొట్టేలా ఉన్నాయి. బీఎస్పీ ఈసారి ఏకంగా 18 స్థానాల్లో ముస్లింలకే టికెట్లిచ్చింది! దాంతో ముస్లిం ఓట్లకు గండిపడి ఎస్పీ/కాంగ్రెస్ అభ్యర్థుల అవకాశాలకు గండిపడేలా కన్పిస్తోంది. ఇక దళిత ప్రాబల్య పశ్చిమ యూపీలో వాటి ఓట్లను ఆకట్టుకునేందుకు కాంగ్రెస్/ఎస్పీ విశ్వప్రయత్నాలు చేస్తుంటే అక్కడా బీఎస్పీ ప్రచారాన్ని ఉధృతం చేసి కాంగ్రెస్‌పై ముప్పేట దాడి కొనసాగిస్తోంది. ఇది వాటికి మరో తలనొప్పిగా మారింది. రాజస్థాన్‌లోనూ బీఎస్పీ ఆరుచోట్ల ముస్లింలకు టికెటిచ్చింది! మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లలోనూ ఇదే పరిస్థితి!

లోక్‌సభ ఎన్నికల్లో యూపీలో బీఎస్పీ ప్రదర్శన

ఎన్నికలు	సీట్లు	ఓట్ల శాతం
2004	19	5.33
2009	21	6.17
2014	0	4.19
2019	10	3.67

ప్రభావం తగ్గలేదు

బహుజన నేత కాన్షీరాం వారసురాలిగా రాజకీయాల్లోకి వచ్చిన మాయావతి నాలుగుసార్లు యూపీ ముఖ్యమంత్రిగా చేశారు. రాష్ట్రంలో 21 శాతమున్న ఎస్సీల్లో సగానికి పైగా జాతవ్‌లే. ఆ కులం నుంచి వచ్చిన మాయావతికి వారిపై పట్టు ఉంది. కానీ 2017, 2022 అసెంబ్లీ ఎన్నికల్లో ఎస్సీలు పూర్తిగా బీజేపీ వైపు మొగ్గడంతో మాయా ప్రభను కోల్పోయారు. 2017లో బీఎస్పీకి 19 సీట్లు రాగా 2022లో ఒక్కటంటే ఒక్క సీటే వచ్చింది! కాకపోతే ఆ ఎన్నికల్లో బీఎస్పీ 12.88 శాతం ఓట్లు సాధించింది. ఇక 2004 లోక్‌సభ ఎన్నికల్లో 19, 2009లో 21 సీట్లు సాధించిన బీఎస్పీ, 2014లో మాత్రం ఖాతాయే తెరవలేకపోయింది. 2019లో ఎస్పీ, రాష్ట్రీయ లోక్‌దళ్‌తో పొత్తుల వల్ల 10 సీట్లు గెలుచుకుంది. కానీ వారిలో ఐదుగురు ఎంపీలు పార్టీని వీడారు. ఈ ఎన్నికల్లో మాయవతి ఒంటరిగా పోరాడుతున్నారు. యూపీలో 80 స్థానాలకు గానూ 64 చోట్ల అభ్యర్థులను నిలిపారు. అలాగే రాజస్థాన్‌లో 25, మధ్యప్రదేశ్‌లో 7, ఛత్తీస్‌గఢ్‌లో 8 స్థానాల్లోనూ బీఎస్పీ పోటీ చేస్తోంది. ఈసారి కూడా ముస్లిం-దళిత ఫార్ములాతోనే ఆమె బరిలో దిగారు. ఆమె ప్రచార సభలకు జనం భారీగా వస్తున్నారు. దాంతో మాయా దెబ్బకు మోదీ ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలుతుందని కాంగ్రెస్ తదితర విపక్షాలు భయపడుతున్నాయి.

అడవి రాముడు



ఎన్నికల విచిత్రం

పశ్చిమబెంగాల్‌లోని ముర్షిదాబాద్ జిల్లా బెర్హంపూర్‌లో శనివారం ఎన్నికల ప్రచారంలో ఓ మహిళను ఓటు అభ్యర్థిస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి అధిర్ రంజన్ చౌదరి

ఇండియా కూటమి గెలిస్తే

ఐదేళ్లలో ఐదుగురు ప్రధానులు

- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎద్దేవా
- మహారాష్ట్ర, గోవాలో ఎన్నికల ప్రచారం



మహారాష్ట్రలోని కొల్హాపూర్‌లో ప్రసంగిస్తున్న ప్రధాని మోదీ

కొల్హాపూర్/గోవా: కేంద్రంలో విపక్ష 'ఇండియా' కూటమి అధికారంలోకి వస్తే ఐదు సంవత్సరాల్లో ఐదుగురు ప్రధానమంత్రులు కుర్చీ ఎక్కుతారని ప్రధాని మోదీ ఎద్దేవా చేశారు. ఈ ఎన్నికల్లో ఆ కూటమి గెలిచే అవకాశమే లేనప్పటికీ ఎవరెప్పుడు ప్రధాని కావాలన్న దానిపై ఇప్పటినుంచే మంతనాలు సాగిస్తున్నారని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. ఐదేళ్లలో ఐదుగురు ప్రధానులను దేశం భరించబోదని అన్నారు. మహారాష్ట్రలోని కొల్హాపూర్‌తోపాటు గోవాలో ఎన్నికల ప్రచారంలో మోదీ ప్రసంగించారు. కర్ణాటకలో ఓబీసీల జాబితాలో ముస్లింలను చేర్చారని తప్పుపట్టారు. దీంతో ఓబీసీలకు 27 శాతం రిజర్వేషన్లు దక్కడం లేదన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే కర్ణాటక మోడల్ దేశమంతటా అమల్లోకి వస్తుందంటూ ప్రజలను అప్రమత్తం చేశారు. సామాజిక న్యాయాన్ని హత్య చేయాలన్నదే కాంగ్రెస్ లక్ష్యమా? అని నిలదీశారు. కాంగ్రెస్‌కు ఓటు బ్యాంకు, బుజ్జగింపు రాజకీయాలే తప్ప ప్రజల సంక్షేమం పట్టడం లేదని దుయ్యబట్టారు. వారసత్వ పన్ను విధించి జనం ఆస్తులు లాక్కోవాలని చూస్తున్న పార్టీలను అధికారానికి ఆమడ దూరంలో ఉంచాలని ప్రజలకు నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై ప్రజల్లో అనుమానాలు రేకెత్తించడానికి ప్రయత్నించినందుకు కాంగ్రెస్ క్షమాపణ చెప్పాలన్నారు. ఈసారి ఎన్నికలు రెండు శిబిరాల మధ్య జరుగుతున్నాయని వివరించారు. దేశ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడానికి కృషి చేస్తున్న ఎన్డీయే ఒకవైపు, సొంత ప్రయోజనాల కోసం పాకులాడుతున్న 'ఇండియా' కూటమి మరోవైపు ఉందని పేర్కొన్నారు.

రెండో దశలో 66.7% పోలింగ్

2019తో పోలిస్తే తొలి రెండు దశల్లోనూ తక్కువ నమోదైన పోలింగ్

న్యూఢిల్లీ: శుక్రవారం 13 రాష్ట్రాల్లోని 88 లోక్‌సభ స్థానాలకు జరిగిన ఎన్నికల్లో తాజా గణాంకాల ప్రకారం పోలింగ్ 66.7 శాతానికి పెరిగిందని విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. అయితే ఈ గణాంకాలను ఇంకా కేంద్ర ఎన్నికల సంఘం అధికారికంగా ప్రకటించలేదు. 2019లో రెండో దశలో 95 లోక్‌సభ స్థానాలకు జరిగిన ఎన్నికల్లో 69.64 శాతం పోలింగ్ నమోదైంది. తొలి దశలో ఏప్రిల్ 19న 21 రాష్ట్రాల్లోని 101 స్థానాలకు జరిగిన ఎన్నికల్లో 65.5 శాతం పోలింగ్ నమోదవడం తెల్సిందే. 2019లో తొలి దశలో 91 లోక్‌సభ స్థానాలకు జరిగిన ఎన్నికల్లో 69.43 శాతం పోలింగ్ నమోదవడం గమనార్హం. భరించలేని ఎండవేడిమి వల్లే ఈసారి ఓటర్లు పోలింగ్ కేంద్రం దాకా రావడానికి భయపడ్డారని విశ్లేషణలు వినిపించాయి.

'అర్బన్ నక్సల్స్'ను ఎన్నుకుని

పొరపాటు చేయొద్దు

- కాంగ్రెస్, ఆప్ చెప్పేవన్నీ అబద్ధాలే
- అమిత్ షా ఆరోపణలు



గుజరాత్‌లోని రాజ్‌కోట్‌లో మాట్లాడుతున్న అమిత్ షా

భరూచ్: ఓటు వేసి అర్బన్ నక్సలైట్లను ఎన్నుకునే పొరపాటు ఎప్పుడూ చేయొద్దని గుజరాత్ ఓటర్లకు బీజేపీ అగ్రనేత అమిత్ షా హితవు పలికారు. గుజరాత్‌లోని భరూచ్ నియోజకవర్గంలో సిట్టింగ్ ఎంపీ మన్‌సుఖ్ వాసావా తరఫున శనివారం ఎన్నికల ర్యాలీలో అమిత్‌షా మాట్లాడారు. "మన్‌సుఖ్‌లాంటి చక్కని ప్రజా ప్రతినిధి ఇంకొకరు మీకు దొరకదు. పొరపాటున వేరేవాళ్లకు ఓటేస్తే అర్బన్ నక్సలైట్లలో ఒకరు ఎంపీ సీటులో కూర్చుంటారు. ఈ గిరిజన ప్రాంతాన్ని నాశనం చేస్తారు. ప్రజలను లూటీచేసేందుకు ఆప్, కాంగ్రెస్ కలిసి వచ్చాయి. కాంగ్రెస్ గిరిజనుల వ్యతిరేక పార్టీ. ఓట్లేశాక ఆప్ గిరిజనులను గాలికొదిలేస్తుంది. 400 మెజారిటీతో బీజేపీ గెలిస్తే రాజ్యాంగాన్ని మారుస్తుందని ఆప్, కాంగ్రెస్ చెప్పేవన్నీ అసత్యాలు. అబద్ధాలు ప్రచారం చేయడంలో కాంగ్రెస్ నైపుణ్యం సాధించింది. ఆప్ సర్దార్ స్థాయికి ఎదిగింది. నిజంగానే మేం రాజ్యాంగాన్ని మార్చేవారమే అయితే ఈ పదేళ్ల అధికారంలో ఉన్నప్పుడే మార్చేవాళ్లం కదా?' అని వ్యాఖ్యానించారు. "ఆదివాసీలు, దళితులు, ఓబీసీల రిజర్వేషన్లను మేం ముట్టుకోబోం. ఎవరినీ ముట్టుకోనివ్వం కూడా. గిరిజనుల ప్రాథమిక హక్కులను ఉమ్మడి పౌరస్మృతి(యూసీసీ) లాగేసుకుంటుందని ఆప్, కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తున్నాయి. యూసీసీకి గిరిజనులకు సంబంధమే లేదు. భరూచ్‌లో ఆప్ అభ్యర్థి చైతర్ వాసావా లేనిపోనివి ప్రచారంచేస్తున్నారు. ఆదివాసీలకు మోదీ ఎల్లప్పుడూ మిత్రుడే" అని అమిత్ షా చెప్పారు.

ఎలక్షన్ బీట్

కశ్మీర్‌లోయ బరిలో 'బయటి వ్యక్తి'

ప్రజాప్రాతినిధ్య చట్టం-1957 జమ్మూకశ్మీర్‌లో ఎన్నికల్లో స్థానికేతరులు పోటీ చేయడాన్ని నిషేధించింది. ఆగస్టు 2019లో ఆర్టికల్ 370ని రద్దు చేయడంతో ఈ కేంద్రపాలిత ప్రాంతంలో బయటి వ్యక్తులు ఎన్నికల్లో పోటీ చేసేందుకు మార్గం సుగమం అయ్యింది. ప్రస్తుత ఎన్నికల్లో మొట్టమొదటిసారి రాష్ట్రేతర వ్యక్తి బరిలోకి దిగుతున్నారు. అక్కడ పోటీ చేస్తున్న మొట్టమొదటి నాన్‌లోకల్ వ్యక్తి పంజాబ్ వాసి బల్‌దేవ్ కుమార్. మొహాలీలోని నయాగావ్ ప్రాంతానికి చెందిన బల్‌దేవ్.. స్వతంత్ర అభ్యర్థిగా అనంతనాగ్-రాజౌరీ నియోజకవర్గం నుంచి పోటీ పడుతున్నారు.

బల్‌దేవ్ కుమార్.. 20 సంవత్సరాలుగా కశ్మీర్‌లో స్వచ్ఛంద సేవలందిస్తున్నారు. 2014 వరదల సమయంలో ప్రజలకు అండగా నిలబడ్డారు. చాలా మంది విద్యార్థులకు విద్యకు ఆర్థిక సాయం అందించారు. కశ్మీర్ నుంచి వైద్యం కోసం పంజాబ్ వెళ్లిన వారికి వసతి, సౌకర్యాలు కల్పించారు. అయితే స్థానిక ప్రజల కోరిక మేరకే తాను పోటీ చేస్తున్నట్టు కుమార్ చెబుతున్నారు. రోగులకోసం పంజాబ్‌లో 'కశ్మీర్ భవన్' నిర్మించాలని ఎప్పటినుంచో డిమాండ్ చేస్తున్నారు. సామాజిక కార్యకర్త మేధా పాట్కర్ తన స్వచ్ఛంద సంస్థ కోసం గుజరాత్ ప్రభుత్వం నుంచి 20 ఎకరాల భూమిని పొందారని, కశ్మీర్ భవన్ కోసం రెండు ఎకరాలు కూడా కేటాయించలేదని విమర్శిస్తున్నారు. అధికారం ఉంటే ఏదైనా చేయగలమని, అందుకే ఎన్నికల్లో పోటీ చేయాలని నిర్ణయించుకున్నానని తెలిపారు. జమ్మూ కశ్మీర్ నివాస ధ్రువీకరణ పత్రం ఉందా? అని అడగ్గా.. తాను ఒక్క చోట ఉండనందున తనకు నివాసం లేదని చెప్పారు. **– సాక్షి, నేషనల్ డెస్క్**

చెంబు వర్సెస్ చిప్ప



బళ్లారి సభలో చెంబును చూపుతున్న రాహుల్

కర్ణాటకలో 'చెంబు వర్సెస్ చిప్ప' రాజకీయాలు నడుస్తున్నాయి. రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం ఖాళీ చెంబు చేతికిచ్చిందని కాంగ్రెస్ విమర్శిస్తుంటే.. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రానికి ఖాళీ చిప్ప గతి అయ్యిందని బీజేపీ నేతలు కౌంటర్ ఇస్తున్నారు.

ఎవరికైనా ఏదైనా అన్యాయం జరిగినప్పుడు 'చెంబు చేతికిచ్చారు' అని ఎద్దేవా చేస్తారు. కేంద్ర ప్రభుత్వం కర్ణాటకకు అన్యాయం చేసిందని చెప్పేందుకు కాంగ్రెస్ ఈ 'చెంబు' సామెతను అందుకుంది. ఓ స్టీల్ చెంబు బొమ్మతో పత్రికలకు ఫుల్ పేజ్ యాడ్ కూడా ఇచ్చింది. ప్రతి ఒక్కరి అకౌంట్‌లో 15 లక్షలు వేస్తామని వేయలేదని, రైతుల ఆదాయాన్ని డబుల్ చేస్తామని వాగ్దానం చేసిన బీజేపీ, జేడీఎస్‌కు చెందిన 27 మంది ఎంపీలు రాష్ట్రం చేతిలో చెంబు పెట్టారని, ఈ ఎన్నికల్లో ఓటర్లు బీజేపీ చేతికి చెంబు ఇవ్వాలని కాంగ్రెస్ విజ్ఞప్తి చేసింది.

రగిలిపోయిన కర్ణాటక బీజేపీ నేతలు ఖాళీ కొబ్బరి చిప్పతో కౌంటర్ ఇస్తున్నారు. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రానికి ఖాళీ చిప్ప మిగిలిందని ఎద్దేవా చేస్తున్నారు. ఎమ్మెల్సీ, మండలి చీఫ్ విప్ ఎన్.రవికుమార్.. చిప్ప ప్రచారాన్ని ప్రారంభించారు. రైతులకు కేంద్రం ఇచ్చే కిసాన్ సమ్మాన్‌కు అదనంగా రూ.4వేలు ఇవ్వడం ఆపేసిందని, పాడి రైతులకు మద్దతు ధర, విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, వృద్ధులకు పెన్షన్లు అందడం లేదని బీజేపీ ఎద్దేవా చేస్తోంది. మొత్తానికి కర్ణాటక రాజకీయాల్లో చెంబు, చిప్ప హాట్ టాపిక్‌గా మారాయి. **– సాక్షి, నేషనల్ డెస్క్**

పూనమ్ మహాజన్ బదులు ఉజ్వల్ నికమ్

ముంబై నార్త్ సెంట్రల్ అభ్యర్థిని మార్చిన బీజేపీ



న్యూఢిల్లీ: ముంబై నార్త్ సెంట్రల్ నియోజకవర్గం అభ్యర్థి, సిట్టింగ్ ఎంపీ పూనమ్ మహాజన్‌ను బీజేపీ బరి నుంచి తప్పించింది. బదులుగా ప్రముఖ లాయర్ ఉజ్వల్ డియోరావ్ నికమ్‌ను రంగంలోకి దించింది. మాజీ స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ అయిన నికమ్ 1993 ముంబై పేలుళ్లు, 2008 ముంబైలో ఉగ్రదాడి, పూనమ్ తండ్రి ప్రమోద్ మహాజన్ హత్య, గుల్షన్ కుమార్ హత్య వంటి హై ప్రొఫైల్ కేసులను వాదించిన నికమ్ న్యాయవర్గాల్లో బాగా పరిచయమున్న వ్యక్తి. పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా ఉన్న నికమ్ ముంబై వరుస పేలుళ్ల కేసులో పరిణామాలను వెల్లడించే క్రమంలో నిత్యం జాతీయ వార్తల్లో ప్రముఖంగా కనిపించేవారు. 2016లో పద్మశ్రీ పురస్కారం అందుకున్నారు. ఆయన రాజకీయ ప్రవేశం చేయనున్నారంటూ ఇటీవలి కాలంలో వార్తలు కూడా వస్తున్నాయి. కాగా, పూనమ్ 2014, 2019 ఎన్నికల్లో ఎంపీగా గెలుపొందారు. బీజేపీ యువజన విభాగం అధ్యక్షురాలిగానూ ఉన్నారు. ఈసారి ఈమెను మార్చొచ్చంటూ గత కొన్ని రోజులుగా ఊహాగానాలు వస్తున్నాయి. సర్వేలు, సంస్థాగతంగా వెల్లడైన అభిప్రాయాల ఆధారంగానే పూనమ్‌ను ఎన్నికల బరి నుంచి తప్పిస్తూ అగ్ర నాయకత్వం నిర్ణయం తీసుకుందని పార్టీ వర్గాలు తెలిపాయి. సరైన అభ్యర్థిని వెదికే క్రమంలో కొంత సమయం పట్టిందని ఆ వర్గాలు వివరించాయి. ముంబైలో మే 20న ఐదో దశలో పోలింగ్ జరగనుంది. కాగా, ఉజ్వల్ నికమ్ ప్రధాన ప్రత్యర్థి, కాంగ్రెస్‌కు చెందిన వర్షా గైక్వాడ్‌తో తలపడాల్సి ఉంది.

షాజహాన్‌పూర్ అభ్యర్థిని మార్చిన ఎస్పీ

షాజహాన్‌పూర్: ఉత్తరప్రదేశ్‌లోని షాజహాన్‌పూర్ లోక్‌సభ నియోజకవర్గం అభ్యర్థి రాజేశ్ కశ్యప్‌ను సమాజ్‌వాదీ పార్టీ(ఎస్పీ) మార్చివేసింది. ఆయన స్థానంలో జ్యోత్స్న గోండ్‌ను ప్రకటించింది. కశ్యప్ ఈ నెల 22వ తేదీన దాఖలు చేసిన నామినేషన్‌ను పరిశీలన అనంతరం అధికారులు తిరస్కరించడంతో 24వ తేదీన గోండ్‌తో నామినేషన్ వేయించినట్లు ఎస్పీ వర్గాలు తెలిపాయి. అయితే, సమాజ్‌వాదీ పార్టీ తనతో ఆటాడుకుందని కశ్యప్ ఆరోపించారు.

మిలిటెంట్ల దాడిలో నేలకొరిగిన ఇద్దరు జవాన్లు

ఇంఫాల్: మణిపూర్‌లోని విష్ణుపూర్ జిల్లాలో భద్రతా బలగాల క్యాంపుపై మిలిటెంట్లు దాడికి తెగబడ్డారు. ఘటనలో సీఆర్‌పీఎఫ్‌కు చెందిన ఇద్దరు జవాన్లు నేలకొరగ్గా మరో ఇద్దరు గాయపడ్డారు. మొయిరంగ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నరన్‌సీనా ఇండియా రిజర్వ్ బెటాలియన్ క్యాంప్‌పై శనివారం వేకువజామున ఈ దాడి జరిగింది. బెటాలియన్ ఔట్‌పోస్ట్‌పైకి మిలిటెంట్లు బాంబులు విసిరారు. ఇరువర్గాల మధ్య దాదాపు రెండు గంటలపాటు కాల్పులు జరిగాయి. ఘటనలో ఇద్దరు జవాన్లు చనిపోగా మరో ఇద్దరు గాయపడ్డారు. మృతులను అస్సాంకు చెందిన సబ్ ఇన్‌స్పెక్టర్ ఎన్.సర్కార్, బెంగాల్‌కు చెందిన హెడ్ కానిస్టేబుల్ అరూప్ సైనీగా గుర్తించారు. గాయపడిన ఇన్‌స్పెక్టర్ జాదవ్ దాస్, కానిస్టేబుల్ అఫ్తాబ్ దాస్‌లను ఇంఫాల్‌లోని ఆస్పత్రికి తరలించారు. వారికి ప్రాణాపాయం లేదని పోలీసులు తెలిపారు.

కాంబోడియాలో భారీ పేలుడు.. 20 మంది సైనికులు మృతి

నాంఫెన్: కాంబోడియాలోని సైనిక కేంద్రంలో శనివారం సంభవించిన భారీ పేలుడులో 20 మంది సైనికులు ప్రాణాలు కోల్పోయారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. పేలుడు సామగ్రిని నిల్వ ఉంచిన మూడు భవనాలు సహా మొత్తం నాలుగు భవనాలు ధ్వంసం కాగా పలు సైనిక వాహనాలు సైతం దెబ్బతిన్నాయి. సమీప గ్రామంలోని కనీసం 25 ఇళ్లు ధ్వంసమైనట్లు ఆర్మీ చీఫ్ జనరల్ మావో సొఫాన్ చెప్పారు.

హైదరాబాద్ విద్యార్థికి 16 ఏళ్ల జైలు శిక్ష

లండన్: లండన్‌లో మాజీ గర్ల్‌ఫ్రెండ్‌పై హత్యాయత్నం చేసిన హైదరాబాద్ యువకుడు శ్రీరాం అంబర్ల(23)కు కోర్టు 16 ఏళ్ల జైలు శిక్ష విధించింది. శ్రీరాంకు, కేరళకు చెందిన సోనా బిజు(23)తో హైదరాబాద్‌లోని కాలేజీలో చదువుకునే రోజుల్లో 2017 నుంచి పరిచయముంది. తరచూ ఇద్దరి మధ్య గొడవలు జరుగుతుండటంతో సోనా శ్రీరాంతో సంబంధం తెంచుకుంది. 2022లో ఫిబ్రవరిలో యూనివర్సిటీ ఆఫ్ ఈస్ట్‌లండన్‌లో ఇద్దరూ మాస్టర్స్ డిగ్రీలో చేరారు. ఈ సందర్భంగా శ్రీరాం తెచ్చిన పెళ్లి ప్రతిపాదనను సోనా తిరస్కరించింది. పగ పెంచుకున్న శ్రీరాం 2022 మార్చి 5న సోనా పనిచేస్తున్న హైదరాబాద్ వాలా రెస్టారెంట్‌కు వెళ్లి వెంట తెచ్చుకున్న 10 అంగుళాల పొడవైన కత్తితో ఆమెను పొడిచాడు. నెల రోజులు ఆస్పత్రిలో మృత్యువుతో పోరాడి సోనా చివరికి గెలిచింది. సీసీ టీవీ ఫుటేజీ తదితర ఆధారాలను పరిశీలించిన ఓల్డ్ బెయిలీ కోర్టు జడ్జి.. శ్రీరాంకు 16 ఏళ్ల జైలు శిక్ష, కత్తిని కలిగి ఉన్నందుకు మరో ఏడాది జైలు శిక్ష విధించారు.

అబ్‌కీ బార్ ఆప్ కా సర్కార్

ప్రధాని మోదీ 'అబ్‌కీ బార్ చార్ సౌ బార్' నినాదాన్ని తిప్పికొట్టిన ప్రియాంక



ధరంపూర్/లాతూర్: అబ్‌కీ బార్ చార్‌సౌ బార్(ఈసారి 400కుపైగా లోక్‌సభ స్థానాలు) అంటూ ఈ ఎన్నికల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించిన నినాదాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా తిప్పికొట్టారు. తనదైన శైలిలో కొత్త నినాదం వినిపించారు. అబ్‌కీ బార్ ఆప్ కా సర్కారు... అబ్‌కీ బార్ జనతాకీ సర్కారు (ఈసారి మీ ప్రభుత్వం, ఈసారి ప్రజల ప్రభుత్వం) అని ప్రజలను ఉద్దేశించి పిలుపునిచ్చారు. పదేళ్ల మోదీ పాలనలో ప్రజలు ఎన్నో కష్టాలు పడ్డారని చెప్పారు. ప్రజల ఆలోచనల్లో మార్పు మొదలైందన్న సంగతి ప్రధాని మోదీ, ఆయన మంత్రులకు అర్థమైందని, అందుకే కొత్త నాటకాలు ఆడుతున్నారని విమర్శించారు. వారి నాటకాలు ఇక సాగవని, అంతిమంగా సత్యమే జయిస్తుందని తేల్చిచెప్పారు. శనివారం గుజరాత్ రాష్ట్రం వల్సాద్ జిల్లాలోని ధరంపూర్, మహారాష్ట్రలో లాతూర్ జిల్లాలోని ఉద్గిర్‌లో సార్వత్రిక ఎన్నికల ప్రచార సభల్లో ప్రియాంక గాంధీ మాట్లాడారు. ఎన్నికల సమయంలో రాజ్యాంగంపై ప్రజలకు బీజేపీ మాయమాటలు చెబుతోందని, రాజ్యాంగాన్ని మార్చే ఉద్దేశం లేనట్లు నమ్మబలుకుతోందని మండిపడ్డారు. కేంద్రంలో బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చేయడం తథ్యమని చెప్పారు. బీజేపీ పెద్దలు చేయాలనుకున్నది ఎలాగైనా చేస్తారని పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని మారిస్తే సామాన్య ప్రజలు హక్కులు కోల్పోతారని, ఇంకా బలహీనులుగా మారుతారని, వారి జీవితాల మరింత దుర్భరంగా తయారవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచార వేదికలపై సూపర్‌మ్యాన్‌గా పోజులిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ద్రవ్యోల్బణం పెంచిన వ్యక్తిగా గుర్తుపెట్టుకోవాలని ప్రజలకు సూచించారు. ఉక్రెయిన్-రష్యా యుద్ధాన్ని చిటికెలో ఆపేసే సత్తా మోదీకి ఉందని బీజేపీ నేతలు ప్రచారం చేస్తున్నారని, మోదీ అంత శక్తివంతమైన నాయకుడైతే మన దేశంలో పేదరికాన్ని ఎందుకు నిర్మూలించలేకపోతున్నారని నిలదీశారు.

60 ఏళ్ల వయసులో అందాల కిరీటం




- 'మిస్ యూనివర్స్ బ్యూనస్ ఎయిర్స్'గా ఎంపికైన అలెహాండ్రా మారిసా రోడ్రిగెజ్
- మరో టైటిల్ గెలిస్తే 'మిస్ యూనివర్స్' పోటీకి..

బ్యూనస్ ఎయిర్స్: అర్జెంటీనాకు చెందిన 60 ఏళ్ల అలెహాండ్రా మారిసా రోడ్రిగెజ్ సరికొత్త రికార్డు సృష్టించారు. లేటు వయసులో 'మిస్ యూనివర్స్ బ్యూనస్ ఎయిర్స్'గా కిరీటం దక్కించుకున్నారు. ఈ వయసులో ఈ ఘనత సాధించిన తొలి మహిళగా చరిత్రకెక్కారు. విశ్వ సుందరి పోటీకి అర్జెంటీనా నుంచి ప్రాతినిధ్యం వహించడానికి అడుగు దూరంలో నిలిచారు. ఈ నెల 24న జరిగిన 'మిస్ యూనివర్స్ బ్యూనస్ ఎయిర్స్' కాంపిటీషన్‌లో 35 మంది పాల్గొన్నారు. వీరిలో మారిసా విజేతగా నిలిచారు. అర్జెంటీనాలోని బ్యూనస్ ఎయిర్స్ ప్రావిన్స్ రాజధాని లా ప్లాటాకు చెందిన మారిసా తొలుత జర్నలిస్టుగా పనిచేశారు. లా చదివి ప్రస్తుతం న్యాయవాద వృత్తిలో కొనసాగుతున్నారు. వచ్చే నెలలో జరిగే 'మిస్ యూనివర్స్ అర్జెంటీనా' పోటీలో బ్యూనస్ ఎయిర్స్ నుంచి ప్రాతినిధ్యం వహించబోతున్నారు. ఆ పోటీలో నెగ్గితే ఈ ఏడాది సెప్టెంబర్‌లో మెక్సికోలో జరిగే 'మిస్ యూనివర్స్-2024' పోటీకి అర్జెంటీనా తరఫున హాజరవుతారు. విశ్వ సుందరి పోటీల్లో 18 ఏళ్ల నుంచి 28 ఏళ్ల లోపు వయసున్నవారే పాల్గొనాలన్న నిబంధనను గత ఏడాది తొలగించారు. 18 నుంచి 73 ఏళ్లలోపు వారు మిస్ యూనివర్స్ టైటిల్ కోసం పోటీ పడొచ్చు. ఇదే ఇప్పుడు అలెహాండ్రాకు అనుకూలంగా మారింది. అదృష్టం కలిసివస్తే ఆమెకు విశ్వసుందరి కిరీటం దక్కినా దక్కొచ్చు.

కేజ్రీవాల్ సింహంలాంటి వ్యక్తి

తొలి రోడ్‌షోలో సునీతా కేజ్రీవాల్



న్యూఢిల్లీ: ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ జ్యుడీషియల్ కస్టడీలో ఉండటంతో పార్టీ ఎన్నికల ప్రచార బాధ్యతలను భుజాలకు ఎత్తుకున్న కేజ్రీవాల్ భార్య సునీత శనివారం ఢిల్లీలో తొలి లోక్‌సభ ఎన్నికల రోడ్‌షో నిర్వహించారు. ఈస్ట్ ఢిల్లీ నియోజకవర్గంలో ఆప్ అభ్యర్థి కుల్‌దీప్ కుమార్‌కే ఓటేయాలంటూ కుండలీ ప్రాంతంలో ఎన్నికల ప్రచార రోడ్ షోలో పాల్గొన్నారు. ఓపెన్‌టాప్ వాహనంలో నిలబడి పార్టీ కార్యకర్తలు, మద్దతుదారులకు దారిపొడవునా అభివాదం చేశారు.

జైలులో ఆయనను చంపేస్తారా?

" నెల రోజులుగా నా భర్త(కేజ్రీవాల్)ను జైలుకు పరిమితం చేశారు. ఇంతవరకు ఆయన దోషి అని ఏ కోర్టూ నిర్ధారించలేదు. కేసు విచారణ సుదీర్ఘంగా కొనసాగుతోంది. కేసు దర్యాప్తు ఇలాగే ఓ పదేళ్లపాటు కొనసాగితే అంతకాలం ఆయనను చెరసాలలోనే బంధిస్తారా? గతంలో దోషిగా తేలితేనే అరెస్టుచేసి జైలులో పడేసేవాళ్లు. ఇప్పుడు ఏ నేరమూ నిర్ధారణ కాకముందే అరెస్ట్‌చేసి తీరిగ్గా దర్యాప్తు మొదలుపెడుతున్నారు. కేజ్రీవాల్ షుగర్‌తో బాధపడుతూ 12 సంవత్సరాలుగా ఇన్సులిన్ తీసుకుంటున్నారు. అలాంటి వ్యక్తికి జైలులో ఇన్సులిన్ ఇవ్వరా? చంపేస్తారా? ఢిల్లీ ప్రజలు కేజ్రీవాల్ పాలనను ప్రేమిస్తారు. అది ఆయన తప్పా?" అని మోదీ ప్రభుత్వాన్ని నిలదీశారు. "కేజ్రీవాల్ పాఠశాలలు నిర్మించడం, ఉచిత విద్యుత్ అందించడం, మొహల్లా క్లినిక్‌లు ఏర్పాటుచేయడమే పాపమైపోయింది. అందుకే ఆయనను జైలులో మగ్గిపోయేలా చేస్తున్నారు. కేజ్రీవాల్ సింహంలాంటి వారు. ఆయనను ఎవ్వరూ ఏమీ చేయలేరు. సీఎం ఎవరికీ తలవంచరు" అని అన్నారు.

ఆధిపత్య ధోరణితో వ్యవహరిస్తున్న ఈడీ

అరవింద్ కేజ్రీవాల్ ఆరోపణ

న్యూఢిల్లీ: మద్యం కుంభకోణానికి సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) తీరు పట్ల ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ కేసులో తాను బెయిల్‌కు అర్హుడినేనని పేర్కొన్నారు. తనకు బెయిల్ రాకుండా ఈడీ ఉద్దేశపూర్వకంగా అడ్డంకులు సృష్టిస్తోందని ఆరోపించారు. మనీ లాండరింగ్ కేసులో తనను అరెస్టు చేయడాన్ని సవాలు చేస్తూ తాను దాఖలు చేసిన పిటిషన్‌కు వ్యతిరేకంగా సుప్రీంకోర్టుకు ఈడీ సమర్పించిన అఫిడవిట్‌పై కేజ్రీవాల్ స్పందించారు. కోర్టుకు శనివారం వివరణ ఇచ్చారు. ఈడీ ఆధిపత్య ధోరణితో వ్యవహరిస్తోందని విమర్శించారు. విచారణకు తాను పూర్తిగా సహకరించానని తెలిపారు. ఈడీ జారీ చేసిన అన్ని నోటీసులు, సమన్లకు స్పందించానని, సమాధానం ఇచ్చానని వివరించారు. ఈ కేసులో తనకు మంజూరు చేయా లని సుప్రీంకోర్టును కేజ్రీవాల్ అభ్యర్థించారు. మనీ లాండరింగ్ కేసులో మార్చి 21న కేజ్రీవాల్‌ను ఈడీ అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఆయన తిహార్ జైలులో ఉన్నారు.

అమెరికాలో ఘోర రోడ్డు ప్రమాదం.. ముగ్గురు భారతీయ మహిళలు మృతి

న్యూయార్క్: అమెరికాలోని సౌత్ కరోలినా రాష్ట్రంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో భారత సంతతికి చెందిన ముగ్గురు మహిళలు ప్రాణాలు కోల్పోయారు. గ్రీన్‌విల్లె కౌంటీలో ఇంటర్‌స్టేట్ 85 హైవేపై శుక్రవారం మధ్యాహ్నం ఈ ఘటన చోటుచేసుకుంది. గుజరాత్‌లోని ఆనంద్ జిల్లా బోర్సాడ్ తాలూకా వాసులైన వీరు ప్రస్తుతం జార్జియాలోని అట్లాంటాలో నివసిస్తున్నారు. మృతులు రేఖా పటేల్, సంగీతా పటేల్, మనీషా పటేల్ ఒకే కుటుంబానికి చెందిన వారు. అత్యంత వేగంతో వెళ్తున్న వీరి ఎస్‌యూవీ కారు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. అంతే వేగంతో నాలుగు లైన్లు దాటి వంతెన మీదుగా 20 అడుగుల ఎత్తు నుంచి దూసుకెళ్లి దిగువనున్న చెట్లపై పడిపోయింది. ఈ దుర్ఘటనలో అందులోని ముగ్గురు మహిళలు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. బంధువైన మహిళా డ్రైవర్ మాత్రం గాయాలపాలై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు పోలీసులు తెలిపారు. ప్రమాద తీవ్రతకు ఎస్‌యూవీ తునాతునకలైంది. వాహనం మితిమీరిన వేగంతో ప్రయాణించడానికి గల కారణాలపై దర్యాప్తు జరుపుతున్నామని పోలీసులు చెప్పారు. ఘటనకు మరే ఇతర వాహనంతోనూ సంబంధం లేదని స్పష్టం చేశారు.

సాక్షి విజయవాడ సిటీ


ఎన్టీఆర్ జిల్లా

ఆదివారం । 28 । ఏప్రిల్ । 2024



శాంతిభద్రతల పరిరక్షణే..

ఎన్నికల వేళ శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పటిష్టమైన చర్యలు తీసుకున్నామని కృష్ణా జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మీ చెప్పారు. -8లో▸



సాగర్ నీటిమట్టం

విజయపురిసౌత్: నాగార్జున సాగర్ జలాశయ నీటిమట్టం శనివారం 505.40 అడుగుల వద్ద ఉంది. ఎస్ఎల్‌బీసీకి 800 క్యూసెక్కులు విడుదలవుతోంది.



	కనిష్టం	గరిష్టం
నందిగామ	28.1	41.8
జగ్గయ్యపేట	28	40
మచిలీపట్నం	29	36
గుడివాడ	28	40

న్యూస్‌రీల్

బ్రహ్మోత్సవాలు పరిసమాప్తం

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): ఇంద్రకీలాద్రిపై శ్రీదుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో నిర్వహిస్తున్న చైత్రమాస బ్రహ్మోత్సవాలు శనివారంతో పరిసమాప్తమయ్యాయి. 19వ తేదీన ఉత్సవాలు ప్రారంభమవగా.. 24న పూర్ణాహుతి జరిగింది. 25 నుంచి మూడు రోజుల పాటు మల్లేశ్వర స్వామి వారి ఆలయం సమీపంలోని అద్దాల మండపంలో దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల ఉత్సవ మూర్తులకు పవళింపు సేవ నిర్వహించారు. చివరి రోజైన శనివారం రాత్రి ఉత్సవ మూర్తులకు పూజా కార్యక్రమాలను నిర్వహించిన అర్చకులు, వేద పండితులు పవళింపు సేవను జరిపించారు. సేవలో ఆలయ ఈవో కేఎస్ రామరావు, వైదిక కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రవాణా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రద్యుమ్న రక్తదానం



లబ్బీపేట(విజయవాడతూర్పు): రాష్ట్ర రవాణా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ పీఎస్ ప్రద్యుమ్న శనివారం రక్తదానం చేశారు. విజయవాడ గాంధీనగర్‌లోని రెడ్‌క్రాస్ బ్లడ్‌బ్యాంకును ఆకస్మికంగా సందర్శించిన ఆయన రక్తదానం చేశారు. అనంతరం ప్రద్యుమ్న మాట్లాడుతూ వేసవిలో రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంకుల్లో రక్తదానం చేసేందుకు యువత ముందుకు రావాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో విలువైన ప్రాణాలను కాపాడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏపీ రెడ్‌క్రాస్ బ్లడ్‌బ్యాంకు స్టేట్ కో ఆర్డినేటర్ బీవీఎస్ కుమార్ కూడా పాల్గొన్నారు. రక్తదానం చేసిన ప్రద్యుమ్నకు సర్టిఫికెట్ మెమెంటో అందజేశారు.

నిత్యాన్నదానానికి విరాళం



ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ సన్నిధిలో జరుగుతున్న నిత్యాన్నదానానికి నూజివీడుకు చెందిన భక్తులు రూ. లక్ష విరాళాన్ని శనివారం అందజేశారు. నూజివీడుకు చెందిన ఎస్‌వీపీఎస్ ఎంటర్‌ప్రైజర్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన లక్కిరెడ్డి శ్రీనివాసరెడ్డి కుటుంబం అమ్మవారిని దర్శించుకునేందుకు ఇంద్రకీలాద్రికి విచ్చేసింది. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి కుటుంబం ఆలయ అధికారులను కలిసి రూ. 1,00,116 విరాళాన్ని అందజేసింది. అనంతరం దాతలకు ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం కల్పించారు. వేద పండితుల ఆశీర్వచనం అందజేయగా, ఏఈవో ఎన్.రమేష్‌బాబు దాతలకు అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలు, శేషవస్త్రాలను బహూకరించారు.

బంగారు తాపడం పనులకు విరాళాలు



ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న దుర్గమ్మ ఆలయ బంగారు తాపడం పనులకు శనివారం పలువురు భక్తులు విరాళాలను అందజేశారు. విజయవాడకు చెందిన టి. సత్యసాయిబాబారెడ్డి రూ. 1,01,116, హనుమంతు రాజేశ్వరరావు స్వప్న దంపతులు రూ. 1,01,116, బండి కళావతి ఆంజనేయులు రూ. 1,00,116 విరాళాలను ఆలయ అధికారులకు అందజేశారు. అమ్మవారి దర్శనం తర్వాత వేద పండితుల ఆశీర్వచనం అనంతరం దాతలకు ఈఈ కోటేశ్వరరావు అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలు, శేషవస్త్రాలను బహూకరించారు.

ప్రశాంతంగా పాలిసెట్-2024

మొగల్రాజపురం(విజయవాడ తూర్పు): పాలిటెక్నిక్ కోర్సుల్లో ప్రవేశానికి ఆంధ్రప్రదేశ్ సాంకేతిక విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పాలిసెట్-2024 ప్రవేశ పరీక్ష ఎన్టీఆర్ జిల్లాలో శనివారం ప్రశాంతంగా జరిగింది. శనివారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పరీక్షను నిర్వహించారు. ఎన్టీఆర్ జిల్లాలో ఏర్పాటు చేసిన 20 పరీక్ష కేంద్రాల్లో 6,870 మంది విద్యార్థులు ఈ పాలిసెట్ పరీక్షను రాశారని పాలిసెట్-2024 ఎన్టీఆర్ జిల్లా కో-ఆర్డినేటర్ ఎం.విజయసారథి చెప్పారు. తిరువూరులో 4 సెంటర్లలో 1196 మంది, నందిగామలో 5 సెంటర్లలో 1281 మంది, విజయవాడలోని 11 సెంటర్లలో 4,393 మంది విద్యార్థులు పరీక్ష రాశారన్నారు. ఆంధ్రా లయోలా కళాశాల, నలందా విద్యానికేతన్ స్కూల్‌లో పరీక్షను ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ట్రైనింగ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్.సురేష్ కుమార్ పరిశీలించారు.

ప్రచార పర్వం



గన్నవరం వైఎస్సార్ సీపీ అభ్యర్థి వల్లభనేని వంశీమోహన్ రంగన్నగూడెంలో ప్రచారం నిర్వహించారు. స్థానికులు హారతులిచ్చి ఆహ్వానం పలికారు. - హనుమాన్ జంక్షన్ రూరల్



పెనమలూరులో వైఎస్సార్‌సీపీ బందరు ఎంపీ అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావు, పెనమలూరు అసెంబ్లీ అభ్యర్థి జోగి రమేష్ శనివారం కానూరులో రోడ్ షో చేశారు. - పెనమలూరు



విజయవాడ తూర్పు నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ ఎంపీ అభ్యర్థి కేశినేని నాని, ఎమ్మెల్యే అభ్యర్థి దేవినేని అవినాష్ విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. శనివారం 8వ డివిజన్ గాయత్రీ నగర్‌లో ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. - సాక్షి ఫొటోగ్రాఫర్, విజయవాడ

స్వర్ణయుగ శోభితం..

నవరత్న భరితం

- 2019లో ఇచ్చిన హామీల్లో 99 అమలు చేసిన ప్రభుత్వం
- తాజాగా మరిన్ని హామీలతో మరింత మంచి చేసే ప్రణాళిక
- హర్షం వ్యక్తం చేస్తూ స్వాగతిస్తున్న జనం
- సీఎం జగన్ హామీలపై ప్రజలకు అపార నమ్మకం

వైఎస్సార్ సీపీ మేనిఫెస్టో ప్రకటించిన సీఎం వైఎస్ జగన్





లబ్బీపేటలో వైఎస్ జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు

సాక్షి, నెట్‌వర్క్: వైఎస్సార్ సీపీ ఎన్నికల మేనిఫెస్టోను పార్టీ అధినేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో శనివారం ఆయన విడుదల చేసిన ఈ మేనిఫెస్టోపై జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ స్వాగతిస్తున్నారు. 2019లో కేవలం రెండు పేజీల్లోనే ఇచ్చిన హామీల్లో 99 శాతం అమలు చేసిన సీఎంగా చరిత్ర సృష్టించిన సీఎం జగన్ ప్రభుత్వం ప్రజలకు ఎంతో మంచి చేసింది. గతంలో ఎన్నడూ లేని విధంగా లబ్ధి కలగడంతో ప్రజలు ఆయనను గుండెల్లో పెట్టుకున్నారు. ఇప్పుడు ప్రకటించిన హామీలపై అపారమైన నమ్మకం ఉందని జనం అంటున్నారు. జగనన్న 'చెప్పాడంటే.. చేస్తాడంతే.. మాటిచ్చాడంటే.. నెరవేరుస్తాడంతే'.. అని చెబుతున్నారు. ఇది కేవలం నినాదానికే పరిమితం కాకుండా చెప్పిన ప్రతి ఒక్కటీ అమలు చేసి చూపారు. ఇప్పటికే సీఎం జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చంద్రబాబు కాపీ కొట్టి.. ఎన్నికల్లో లబ్ధి కోసం సూపర్ సిక్స్ పథకాలంటూ ప్రజల ముందుకు వస్తున్నారు.

అన్ని వర్గాలకు మేలు..

మరోవైపు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 2019లో ఇచ్చిన హామీలనే కాకుండా ఇవ్వని అనేక పథకాలను తీసుకొచ్చారు. ఇప్పుడు ప్రకటించిన మేనిఫెస్టోలో ఎన్నికల్లో తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే చేసే మంచిని వివరించారు. పేదలు, మధ్య తరగతి వర్గాలకు మరింత మేలు చేకూర్చేలా రూపొందించారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

లబ్బీపేట(విజయవాడతూర్పు): అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగేలా అద్భుతమైన మేనిఫెస్టో విడుదల చేసిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి లబ్బీపేటలో శనివారం క్షీరాభిషేకం చేశారు. 19వ డివిజన్ కార్పొరేటర్ ఎండీ రెహానా నాహీద్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

అన్ని వర్గాలకు మేలు కలిగేలా..



అన్నివర్గాలకు మేలు కలిగేలా మేనిఫెస్టో విడుదల చేయడం అభినందనీయం. ముఖ్యంగా అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు నవరత్నాలు అమలు చేయడం, రానున్న ఐదేళ్లలో మెడికల్ హబ్‌ల ఏర్పాటు వంటివి స్వాగతించే విషయం. ఆచరణ సాధ్యం కాని హామీలు ఇవ్వకుండా, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని మేనిఫెస్టోను రూపొందించారు.

- చింతగుంట విజయ్, ఫకీరుగూడెం, విజయవాడ

పారదర్శకతకు పెద్దపీట



గతంలో మహిళలు బంగారాన్ని తాకట్టు పెట్టుకోండి తాను విడిపిస్తానని ఘోరంగా చంద్రబాబు మోసం చేశారు. అమలు సాధ్యం కాని హామీలు ఇవ్వడం కంటే సాధ్యం అయిన హామీలనే ఇవ్వాలని జగనన్న పారదర్శకమైన మేనిఫెస్టోను ప్రకటించారు. సున్నా వడ్డీ, వైఎస్సార్ చేయూత లబ్ధిని పెంచడం అద్భుతం.

- మేరీ వినీత, బలుసుపాడు, జగ్గయ్యపేట

విశ్వసనీయతకే పట్టం



అన్ని వర్గాలకూ సముచిత స్థానం కల్పించేలా వైఎస్సార్ సీపీ మేనిఫెస్టో ఉంది. గత ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి విశ్వసనీయత పెంచేలా పాలన సాగించారు. టీడీపీ గతంలోనూ అనేక హామీలు ఇచ్చింది. ఒక్కటీ నెరవేర్చింది లేదు. వైఎస్ జగన్ ఇచ్చిన మాటకు నిలబడి పాలన సాగించారు. విశ్వసనీయతకే ఎన్నికల్లో పట్టం కడతాం.

- బీహెచ్ నరేష్‌రెడ్డి, కుందేరు, కంకిపాడు మండలం

ప్రజలు మెచ్చే మేనిఫెస్టో



సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించిన మేనిఫెస్టో ప్రజలు మెచ్చే విధంగా ఉంది. గత ఐదేళ్ల అందించిన సంక్షేమ పాలన మరో ఐదేళ్ల అందుతుంది. అన్నివర్గాల ప్రజలకు మేనిఫెస్టో ఎంతగానో ఉపయోగపడుతుంది. రైతులు, మహిళలు, విద్యార్థులకు ఎంతో మేలు చేస్తుంది. అభివృద్ధి పనులతో ఉపాధి అవకాశాలు పెరుగుతాయి.

- కాకర్ల వెంకటరత్నం, పెనమలూరు

అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా..



ఇప్పటికే నవరత్నాలతో ప్రతి ఇంటా వెలుగులు నింపిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విలువలు, విశ్వసనీయతకు నిదర్శనంగా నిలిచారు. ఆయన చెప్పిన ప్రతి మాటను నెరవేరుస్తారని అందరూ విశ్వసిస్తున్నారు. నవరత్నాలను కొనసాగించటంతో పాటు మరింత మెరుగైన సేవలు అందిస్తారని నమ్మకం ఉంది.

- బ్రహ్మదేశం వసంతకుమార్, రిటైర్డ్ రైల్వే ఉద్యోగి

మేనిఫెస్టోకు పవిత్రత..



గతంలో మేనిఫెస్టో అంటే ఎన్నికల స్టంట్‌గా భావించే వాళ్లం. ఎన్నికల ముందు మేనిఫెస్టో విడుదల చేయడం తర్వాత బుట్టదాఖలు చేయడం చూశాం. కానీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మేనిఫెస్టోకు పవిత్రత చేకూర్చారు. ఈ ఎన్నికలకు విడుదల చేసిన మేనిఫెస్టోలోని హామీలు కూడా కచ్చితంగా అమలు చేస్తారన్న విశ్వాసం ఉంది.

- రాజారెడ్డి, అజిత్‌సింగ్‌నగర్, విజయవాడ

విజయవాడలో అంతర్జాతీయ లా ఫర్మ్ ప్రారంభం



అంతర్జాతీయ లా ఫర్మ్ బ్రోచర్ ఆవిష్కరిస్తున్న కావేటి శ్రీనివాస్

పటమట(విజయవాడతూర్పు): ప్రముఖ అంతర్జాతీయ న్యాయవాది, అమెరికాలోని న్యూయార్క్ ప్రధాన కేంద్రంగా 'ఎరంర కావేటి లా ఫర్మ్' అధినేత, కావేటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో విజయవాడలో అంతర్జాతీయ లా ఫర్మ్ ప్రారంభమైంది. బందరురోడ్డులోని ఓ ప్రైవేటు భవనంలో ఈ కార్యాలయాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో పలు శాఖలతో విస్తరించిన తమ సంస్థ ఎఫ్‌సీ ఓవర్సీస్ ఎడ్యుకేషనల్ కన్సల్టెన్సీ సంయుక్త భాగస్వామ్యంతో ప్రారంభిస్తున్నామని తెలిపారు. ఇటీవల సుప్రీం కోర్టు అంతర్జాతీయ న్యాయ సంస్థలు దేశంలో ప్రాక్టీసు చేసుకోవచ్చని నిర్ణయించినందున ఈ అవకాశాన్ని అందిపుచ్చుకుని న్యూఢిల్లీలో ప్రధాన కార్యాలయాన్ని, హైదరాబాద్‌లో దక్షిణ భారత ప్రధాన కార్యాలయాన్ని, వరంగల్, కరీంనగర్, ఖమ్మంలో వివిధ శాఖలను ఇటీవలే ప్రారంభించామని పేర్కొన్నారు. ఏప్రిల్ 28న గుంటూరులో, 29న తిరుపతిలో కూడా తమ భాగస్వామ్య శాఖలను ప్రారంభిస్తున్నట్లు ఎఫ్‌సీ ఓవర్సీస్ ఎడ్యుకేషనల్ కన్సల్టెన్సీ అధినేత చిల్లకల్ల అభినాష్ తెలిపారు. తమ సంస్థ ఆధ్వర్యంలో విదేశాల్లోని భారతీయులందరికీ, విదేశాలకు వెళ్లాలనుకునే వారికి ఉచిత న్యాయ సలహాల్ని అందిస్తామని కావేటి లా ఇండియన్ ఆపరేషన్స్ అధిపతి, అంతర్జాతీయ ఇమ్మిగ్రేషన్ లా నిపుణుడు విక్ గాఫ్నీ తెలిపారు. హైకోర్టు న్యాయవాదులు మల్లెల ఆదిత్య, తూపిలి రవీంద్రబాబు, ఇమ్మిగ్రేషన్ కన్సల్టెంట్ బెల్లంకొండ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యానికి ఓటు వజ్రాయుధం

ఇబ్రహీంపట్నం: పటిష్టమైన ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు వజ్రాయుధమని ఎన్నికల సాధారణ పరిశీలకులు నరేంద్రసింగ్ బాలి అన్నారు. మండల పరిధిలోని గుంటుపల్లి, జూపూడి, దాములూరు, కొటికలపూడి, మూలపాడు, కేతనకొండ గ్రామాల్లో ఆయన శనివారం పర్యటించారు. పోలింగ్ బూత్‌లలో సదుపాయాలు, రక్షణ వ్యవస్థపై ఆరా తీశారు. తాగునీరు, వెలుతురు, విద్యుత్ సదుపాయం, మరుగుదొడ్లు, వేసవి దృష్ట్యా షామియానా ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. నిమ్రా మెడికల్ కళాశాలలో నూతనంగా ఓటు పొందిన విద్యార్థులకు ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. అనంతరం కళాశాలలో ఉన్న స్ట్రాంగ్ రూమ్‌లు పరిశీలించారు. తహసీల్దార్ రాజు, రెవెన్యూ సిబ్బంది, కళాశాల యాజమాన్యం పాల్గొన్నారు.

ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో బెజవాడ బుడతడు



విజయవాడస్పోర్ట్స్: రెండున్నరేళ్ల వయసులో ఏ నుంచి జెడ్ వరకు ఆల్ఫాబెట్ ఆర్డర్‌ను చకచకా చెప్పేసి, 1 నుంచి 20 అంకెలను గుర్తించేసి, పలు రకాలైన ఫ్రూట్స్ పేర్లు, కూరగాయల పేర్లు, రంగుల పేర్లు, మానవ శరీర భాగాల పేర్లు, ఐదు దేశాల రాజధాని పేర్లు చెప్పేసి విజయవాడకు చెందిన కొప్పరపు నాగవెంకట అభిరామ్ ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకున్నాడు. అభిరామ్ ప్రస్తుతం నగరంలోని దుర్గా అగ్రహారంలో తల్లిదండ్రులు జయలక్ష్మీసాయి, సాయిశంకర్ కలిసి ఉంటున్నాడు. అభిరామ్ చెప్పే పై అంశాలను తల్లిదండ్రులు వీడియో తీసి అమృతసర్‌లోని ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్ ప్రతినిధులకు 45 రోజుల క్రితం పంపారు. దీంతో సూపర్ ట్యాలెంటెడ్ కిడ్ విభాగంలో ఈ నెల 26వ తేదీన బుక్‌లో చోటు కల్పించారు.

'ఆమె' తీర్పే ఫైనల్!

మొత్తం ఓటర్లు	17,04,007
అత్యధికంగా మైలవరంలో	2,81,732 మంది
అత్యల్పంగా జగ్గయ్యపేటలో	2,05,364 మంది
కొత్త ఓటర్లు	29,082

(జనవరి 25 నుంచి ఏప్రిల్ 18 మధ్య)

జిల్లాలో మహిళా ఓటర్లే అధికం



ఏప్రిల్ 27న ప్రకటించిన ఓటర్ల జాబితా

నియోజకవర్గం	పురుషులు	స్త్రీలు	థర్డ్ జెండర్	మొత్తం
తిరువూరు(ఎస్సీ)	101994	105190	6	207190
విజయవాడ వెస్ట్	126634	129296	33	255963
విజయవాడ సెంట్రల్	134829	142845	50	277724
విజయవాడ ఈస్ట్	132441	138160	23	270624
మైలవరం	136740	144972	20	281732
నందిగామ	99398	106076	6	205480
జగ్గయ్యపేట	98463	106888	13	205364
మొత్తం	8,30,499	8,73,427	151	17,04,077

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): ఓటర్ల లెక్క పక్కాగా తేలింది. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా యంత్రాంగం ఈ ఏడాది జనవరి 25వ తేదీన ఓటర్ల తుది జాబితాను విడుదల చేసింది. అయితే అభ్యర్థుల నామినేషన్ ప్రక్రియ వరకు సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఓటర్ల నమోదుకు అవకాశం కల్పించారు. దీంతో జిల్లాలో ఆయా నియోజకవర్గాల నుంచి కొత్తగా ఓటర్ల నమోదు, ఇతర జిల్లాల నుంచి ఇక్కడకు వచ్చిన వారు ఓటరుగా దరఖాస్తు చేసుకున్నారు. శనివారం విడుదల చేసిన కొత్త జాబితా ప్రకారం జిల్లాలో మహిళా ఓటర్లే అధికంగా ఉన్నారు.

ఇదీ లెక్క..

కొత్త జాబితా ప్రకారం జిల్లాలో మొత్తం 17,04,007 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 18–19 మంది వయసు ఓటర్లు 43,054 మంది, సర్వీసు ఓటర్లు 392, పీడబ్ల్యూడీ ఓటర్లు 14,955 మంది, 85 సంవత్సరాలు పైబడిన వారు 9,342 మంది ఓటర్లు ఉన్నారు. జిల్లాలో అత్యధికంగా మైలవరంలో 2,81,732 మంది ఓటర్లు నమోదు కాగా అత్యల్పంగా జగ్గయ్యపేటలో 2,05,364 మంది ఓటర్లుగా నమోదయ్యారు. జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లోనూ మైలవరం నియోజకవర్గంలో అత్యధికంగా మహిళా ఓటర్లు 1,44,972 మంది ఉన్నారు. జనవరి 25 నుంచి ఏప్రిల్ 18 మధ్య కొత్తగా 29,082 మంది ఓటు హక్కు నమోదు చేసుకున్నారు.


ప్రత్యేక చర్యలు..

ఎక్కువ మంది ఓటర్లు నమోదయ్యేలా ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పలు అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. జనాభా ప్రకారం జిల్లాలో చాలా మంది యువత, వివిధ రంగాలకు చెందిన వారు ఓటర్లుగా నమోదు చేసుకోవాల్సి ఉంది. దీనికి 'స్వీప్' ఏర్పాటు చేసి ఓటరుగా ఎలా నమోదు చేసుకోవాలో వివిధ ప్రాంతాల్లో ప్రచార జాతాల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. దీంతో పాటుగా జిల్లాలోని పలు నగరాలు, పట్టణాలు, గ్రామాల్లోని ప్రధాన కూడళ్ల వద్ద సైన్ బోర్డులను ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించారు.

హోం ఓటింగ్‌కు అవకాశం

85 ఏళ్లు దాటిన వృద్ధులు, వికలాంగులకు ఇంటి వద్దనే ఓటు హక్కును వినియోగించుకునేలా ఈ ఏడాది ఎన్నికల సంఘం ప్రత్యేక అవకాశమిచ్చింది. దీనికి జిల్లాలో 85 సంవత్సరాలు పైబడిన వృద్ధులు 9,342 మంది, దివ్యాంగులు 14,955 మందిని గుర్తించారు. వీరు ఇంటి వద్దనే ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఫారం-12 ద్వారా దరఖాస్తు చేసుకుంటే ఇంటి నుంచే ఓటు హక్కు వినియోగించుకోవచ్చని సూచించారు. మే ఒకటో తేదీలోపు దరఖాస్తు చేసుకోవచ్చు.

పారదర్శకంగా ఓటర్ల జాబితా..



జిల్లాలో ఓటర్ల జాబితాను అత్యంత పారదర్శకంగా రూపొందించాం. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి అర్హులకు ఓటు హక్కు కల్పించాం. ఎటువంటి తప్పులు దొర్లకుండా జాగ్రత్తలు తీసుకున్నాం. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రతి బుధవారం ప్రత్యేక సమావేశం నిర్వహించి అభ్యంతరాలను స్వీకరించి వివక్షకు తావులేకండా తుది ఓటర్ల జాబితా తయారు చేశాం.

- ఎస్ ఢిల్లీరావు, కలెక్టర్, ఎన్టీఆర్ జిల్లా

క్లుప్తంగా

అనుమానం పెనుభూతమై..


షకీలా (ఫైల్)

పెనమలూరు: అనుమానం పెనుభూతంగా మారి ఓ భర్త భార్యను హతమార్చిన ఘటన తాడిగడపలో శనివారం చోటుచేసుకుంది. సీఐ టీవీవీ రామారావు తెలిపిన వివరాల ప్రకారం... యనమలకుదురుకు చెందిన షేక్.షకీలా (40) ఆర్ఎంపీ డాక్టర్‌గా పని చేస్తుంది. ఆమెకు ఖాదర్‌వలి అనే వ్యక్తితో గతంలో వివాహం అయింది. విభేదాల కారణంగా ఇద్దరూ విడిపోయారు. వీరికి ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. గత 9 సంవత్సరాల క్రితం రావులపాలెం సమీపంలో ఉన్న దేవరపల్లికి చెందిన శీలం శ్రీనివాసరావు ఫేస్‌బుక్‌లో షకీలాకు పరిచయమయ్యాడు. అయనకు కూడా గతంలో వివాహమై భార్యతో విడిపోయాడు. దీంతో షకీలా, శ్రీనివాసరావు వివాహం చేసుకున్నారు. వీరికి పిల్లలు లేరు. శీలం శ్రీనివాసరావు పోరంకి వచ్చ్ల కంపెనీలో ఎలక్ట్రీషన్‌గా పని చేస్తున్నాడు. వీరు పటమట, అయ్యప్పనగర్, కానూరు మహదేవపురం, యనమలకుదురు, సనత్‌నగర్‌లలో కాపురం ఉండి గత నెల రోజుల క్రితం తాడిగడప విజయనగర్‌కాలనీలో అద్దెకు వచ్చారు. అయితే భార్య షకీలా ప్రవర్తనపై భర్తకు అనుమానం రావటంతో తరచుగా గొడవ పడుతున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం రాత్రి 11 గంటలకు భర్త శ్రీనివాసరావు ఇంటికి వచ్చిన సమయంలో షకీలా ఎవరితోనో ఫోన్‌లో గుసగుసలాడటం భర్త శ్రీనివాసరావు చూశాడు. దీంతో షకీలాతో శ్రీనివాసరావు గొడవపడ్డాడు. నైటీ క్లాత్‌తో ఆమె మెడకు బిగించి ఊపిరాడకుండా చేసి హత్య చేశాడు. భార్య భర్తలు గొడవపడుతున్న అరుపులు విన్న ఇంటి యజమాని అడుసుమిల్లి జితేంద్ర పై అంతస్తులో ఉన్న షకీలా ఉంటున్న పోర్షన్ వద్దకు వచ్చిచూడగా అప్పటికే హత్యకు గురై ఆమె మృతి చెందింది. మృతురాలి కుమార్తె షేక్ షామినా ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు హత్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడు శ్రీనివాసరావును పోలీసులు అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చారు. 14 రోజులు రిమాండ్ విధిస్తూ న్యాయమూర్తి ఆదేశాలిచ్చారు.

ప్రమాదవశాత్తూ ట్రాక్టర్ డ్రైవర్ మృతి



కోనేరుసెంటర్: ప్రమాదవశాత్తూ జరిగిన దుర్ఘటనలో ఓ ట్రాక్టర్ డ్రైవర్ మృతి చెందాడు. ఈ ఘటనపై బందరు రూరల్ పోలీస్‌స్టేషన్‌లో శనివారం కేసు నమోదయింది. బందరు మండలం పోతేపల్లి పంచాయతీ శివారు ఉల్లిపాలెం గ్రామానికి చెందిన పుప్పాల గణేష్ (33) ట్రాక్టర్ నడుపుతుంటాడు. అయనకు భార్య ఆర్నేళ్ల కుమార్తె, ఐదేళ్ల కుమారుడు ఉన్నారు. రోజులానే శనివారం తెల్లవారుజామున పనుల నిమిత్తం గణేష్ ట్రాక్టర్‌పై బయటకు వెళ్లాడు. పోతేపల్లి పరిధిలోని ఓ ప్రాంతం నుంచి మట్టిలోడు చేసుకుని డంపింగ్ కోసం బయలుదేరగా మార్గమధ్యంలో ట్రాక్టర్ అదుపుతప్పి గుంతలో పడింది. ఈ ఘటనలో గణేష్ ప్రమాదం నుంచి బయట పడేందుకు ట్రాక్టర్‌పై నుంచి దూకాడు. ఆ ప్రయత్నంలో గణేష్ తలకు కనపడని దెబ్బ తగలటంతో పాటు సున్నిత అవయవాలు స్టీరింగ్‌కు నొక్కుకోవటంతో అక్కడిక్కడే మృతి చెందాడు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి పేర్ని కిట్టు ఆసుపత్రికి చేరుకుని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. మృతుడి సోదరుడు పండు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని అప్పగించినట్లు రూరల్ ఇన్‌చార్జి ఎస్ఐ ఎన్. వీరప్రసాద్ తెలిపారు.

డబ్బు, మద్యం అక్రమ రవాణాపై ఉక్కుపాదం

- చెక్‌పోస్టుల వద్ద నిరంతరం నిఘా
- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు, పోలీస్ కమిషనర్ పీహెచ్‌డీ రామకృష్ణ హెచ్చరిక


సమావేశంలో మాట్లాడుతున్న ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు, సీపీ పీహెచ్‌డీ రామకృష్ణ

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): సాధారణ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని చెక్‌పోస్టుల వద్ద నిరంతరం నిఘా కొనసాగుతోందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు, పోలీస్ కమిషనర్ పీహెచ్‌డీ రామకష్ణ తెలిపారు. మద్యం, డబ్బు తదితరాల అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతున్నామని చెప్పారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు, కమిషనర్ పీహెచ్‌డీ రామకృష్ణ, అసిస్టెంట్ కలెక్టర్ శుభం నోఖ్వాల్‌తో కలిసి పోలీస్, ఎక్సైజ్, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో, రెవెన్యూ తదితర శాఖల అధికారులతో శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. మార్చి 16 నుంచి ఏప్రిల్ 26వరకు రూ. 3.13 లక్షల విలువైన 1,052 లీటర్ల కాపుసారా తరలిస్తున్న 38 మందిని అరెస్టు చేసినట్లు అధికారులు వివరించారు. అదే విధంగా రూ. 16.88 లక్షల విలువైన గంజాయి రవాణా చేస్తున్న 29 మందిని అరెస్టు చేసినట్లు పేర్కొన్నారు. నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్, డ్యూటీ పెయిడ్ లిక్కర్‌కు సంబంధించిన ఉల్లంఘనలు, కేసుల నమోదు వివరాలు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఢిల్లీరావు మాట్లాడుతూ అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టులతో సహా జిల్లాలోని వివిధ చెక్‌పోస్టుల వద్ద కట్టుదిట్టమైన నిఘాను ఏర్పాటు చేశామని వెల్లడించారు. ఫ్లయింగ్ స్క్వాడ్స్ బందాలు, స్టాటిక్ సర్వైలెన్స్ బృందాలు సమర్థవంతంగా పనిచేస్తున్నాయని స్పష్టం చేశారు. నిఘా ఎన్‌ఫోర్స్‌మెంట్‌ను మరింత పెంచే ఉద్దేశంతో అదనపు బృందాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

శాంతియుత వాతావరణంలో ఎన్నికలు...

పోలీస్ కమిషనర్ పీహెచ్‌డీ రామకృష్ణ మాట్లాడుతూ మద్యం దుకాణాలు, డిస్టిలరీలు, డిపోలు, బాట్లింగ్ యూనిట్లు తదితరాలపై నిఘా ఉంటుందన్నారు. ఎక్సైజ్ కంట్రోల్ కేంద్రంగా ఇప్పటికే సీసీ టీవీల ఫుటేజీ డేటా విశ్లేషణ జరుగుతోందని వెల్లడించారు. ఎలాంటి ప్రలోభాలకు తావులేకుండా శాంతియుత, స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు తీసుకుంటున్న చర్యల్లో భాగంగా ఎక్కడా రాజీ పడకుండా నిఘా ఏర్పాట్లు చేశామని ఆయన వివరించారు. ఈ సమావేశంలో డిస్ట్రిక్ట్ సూపరింటెండెంట్ ఆఫ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫీసర్ రామకృష్ణ ప్రసాద్, డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్ శ్రీనాథుడు, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ కోటేశ్వరరావు, అసిస్టెంట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ (విజయవాడ) ఆర్‌వీ రామశివ తదితరులు పాల్గొన్నారు.

బొండా తప్పుడు ధ్రువపత్రాలతో ఓటు పొందారు

- ఉమా కుటుంబ సభ్యులందరి ఓట్లు పార్టీ కార్యాలయంలోనే
- ఓట్లు రద్దు చేసేంత వరకు న్యాయ పోరాటం చేస్తా
- వైఎస్సార్ సీపీ విజయవాడ సెంట్రల్ అభ్యర్థి వెలంపల్లి


సమావేశంలో మాట్లాడుతున్న వెలంపల్లి శ్రీనివాసరావు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): విజయవాడ సెంట్రల్ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బొండా ఉమామహేశ్వరరావు ఎన్నికల అఫిడవిట్ పూర్తిగా తప్పులు తడకలతో ఉందని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వెలంపల్లి శ్రీనివాసరావు ఆరోపించారు. అజిత్‌సింగ్‌నగర్ ఆంధ్రప్రభ కాలనీలోని నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. బొండా ఉమా 2014, 2019 ఎన్నికల సమయంలో సమర్పించిన అఫిడవిట్‌లో తన నివాసం తూర్పు నియోజకవర్గంలో ఉన్నట్లు చూపించారన్నారు. ఈ ఎన్నికల నామినేషన్ల సందర్భంగా దాఖలు చేసిన అఫిడవిట్‌లో మాత్రం అజిత్‌సింగ్‌నగర్‌లోని టీడీపీ కార్యాలయాన్ని తన నివాసంగా చూపించారని చెప్పారు. 2023 లో నిర్మించిన ఈ భవనం పూర్తిగా కమర్షియల్ బిల్డింగ్ అని, పార్టీ కార్యాలయ నిర్మాణానికి బిల్డింగ్ ప్లాన్ తీసుకున్నారని తెలిపారు. బొండా ఉమా ఎన్నికల అధికారులకు తప్పుడు పత్రాలు సమర్పించి పార్టీ కార్యాలయంలో ఓటు పొందారన్నారు. తనతో పాటు తన భార్య, కుమారులు, కోడలు అందరి ఓట్లు పార్టీ కార్యాలయంలోనే చూపించారన్నారు. పార్టీ కార్యాలయంలో ఓటు హక్కు ఏ విధంగా ఇస్తారని నిలదీశారు. వాస్తవానికి తన నివాసం తూర్పులో ఉన్నప్పటికీ పార్టీ కార్యాలయం నివాసంగా చూపి ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా బొండా తప్పుడు సమాచారం ఇచ్చాడన్నారు. తనకు పార్టీ కార్యాలయం ఉందని, వంద ఓట్లు నమోదు చేసుకుంటానని ఎన్నికల అధికారులు అవకాశమిస్తారా? అని ప్రశ్నించారు. గతంలో ఇదే బొండా తమ పార్టీ కార్పొరేటర్‌కు పార్టీ కార్యాలయంలో ఓట్లు ఉన్నాయని ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసి రద్దు చేయించారన్నారు. మరి ఇదే నిబంధన బొండా ఉమాకు వర్తించదా అని ప్రశ్నించారు. పార్టీ కార్యాలయంలో ఓట్లు ఉన్నాయని, వాటిని పరిగణనలోకి తీసుకోవద్దంటూ తాము ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశామని, స్థానిక ఎన్నికల అధికారులు పరిశీలించి కమిషన్‌కు తప్పుడు నివేదిక ఇచ్చారన్నారు. నామినేషన్ల పరిశీలన సమయంలోనూ అధికారులకు ఫిర్యాదు చేశామన్నారు. అధికారులు సరైన చర్యలు తీసుకోలేదన్నారు. ఉమా ఓటు రద్దు చేయాలని, ఓటు రద్దు చేసేంత వరకు న్యాయ పోరాటం చేస్తామన్నారు. బొండా ఉమాను అనర్హుడుగా ప్రకటించాలని కోరారు. ఉమా 2014, 2019, 2024లో సమర్పించిన అఫిడవిట్లకు సంబంధం లేదన్నారు. ఒకసారి అఫిడవిట్‌లో చూపిన వివరాలు మరో అఫిడవిట్‌లో చూపలేదన్నారు. ఆదాయ పన్ను శాఖకు రూ.2.54 కోట్లు ఎగ్గొట్టిన ఆర్థిక నేరగాడు అని విమర్శించారు. ఆర్థిక నేరస్తుడికి ఓటు వేయొద్దని ఓటర్లను అభ్యర్థించారు. డెప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజరెడ్డి, కార్పొరేటర్లు, నాయకులు ఒగ్గు గవాస్కర్, సుందర్ పాల్, ఆత్మకూరు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

ఉంగుటూరు: ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండల కేంద్రంలో శనివారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. ఉంగుటూరు ఎస్సీకాలనికి చెందిన కాటూరి దుర్గారావు (51) కూలీ పనులు చేసుకుని జీవనం కొనసాగిస్తున్నాడు. భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. శుక్రవారం రాత్రి మద్యం తాగి ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. శనివారం ఉదయం ఇంటికి సమీపంలో పంట పొలాల్లో ఓ చెట్టుకు ఉరికి వేలాడుతూ ఉండటాన్ని కుటుంబసభ్యులు గమనించారు. వెళ్లి చూడగా అప్పటికే మృతి చెంది ఉన్నాడు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గన్నవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుడి కుమారుడు దినేష్ ఫిర్యాదు మేరకు ఎస్ఐ రవిచంద్రకుమార్ అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చిన్నారుల్లో ప్రతిభను ప్రోత్సహించాలి



విజయవాడ కల్చరల్: బాల బాలికల్లోని ప్రతిభను గుర్తించి వారిని ప్రతాభవంతులైన చిత్రకారులుగా తీర్చిదిద్దాలని ప్రపంచ తెలుగు చిత్రకారుల సొసైటీ అధ్యక్షుడు ప్రొఫెసర్ పీరస్ అన్నారు. ప్రపంచ తెలుగు చిత్రకారుల సొసైటీ, ఆంధ్రప్రదేశ్ సృజనాత్మక సమితి, ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక అభివృద్ధి సంస్థ, విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా రాష్ట్రస్థాయిలో నిర్వహించిన చిత్రలేఖనం పోటీల విజేతల బహుమతి ప్రదానం స్వరాజ్యమైదానంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్నా పీరస్ మాట్లాడుతూ జాతికి స్ఫూర్తి నిచ్చిన మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. జాయింట్ సెక్రటరీ మురళీ కృష్ణ మాట్లాడుతూ ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని చిత్రకారుల సంక్షేమం కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రధాన కార్యదర్శి బాలయోగి సంస్థ లక్ష్యాలను వివరించారు. సీనియర్ విభాగంలో మెదటి బహుమతి ఎం.హన్సిత, ద్వితీయ బహుమతులు సోమేష్, గుణ సాహిత్య, సుకన్య పొందారు. తృతీయ బహుమతులు షణ్ముముఖ సూర్య రుత్విక్‌రెడ్డి, దేశశ్రీ, రోహిణి, దీక్షిత సాధించారు. జూనియర్ విభాగంలో మెదటి బహుతి దీక్షిత, ద్వితీయ బహుమతి రోహిత, కావ్యశ్రీ, మూడవ బహుమతి హసిత, స్వర్ణలత, మోహిత్ సాయి, మోక్షిత, స్నేహవినీల కార్తికేయ గెలుచుకున్నారు. వీరితో పాటు వివిధ కేటగిరీలకు చెందిన బాల చిత్రకారులు 200 మందికి బహుమతులు అందజేశారు.

శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయం

కృష్ణా జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మీ


సచివాలయ మహిళా పోలీసుల నుంచి వివరాలు అడిగి తెలుసుంటున్న ఎస్పీ

ఎదురుమొండి(నాగాయలంక): ఎన్నికల వేళ శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా పటిష్టమైన చర్యలు తీసుకున్నామని కృష్ణా జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మీ చెప్పారు. మండలంలోని సమస్యాత్మక ప్రాంతమైన ఎదురుమొండి దీవిలో శనివారం ఆయన పర్యటించారు. ఎదురుమొండి, నాచుగుంట తదితర గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఓటర్ల వివరాలతో పాటు ఇతర విషయాల గురించి బీఎల్‌ఓలు, గ్రామ రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామస్తులు, పెద్దలతో మాట్లాడారు. ఈ ప్రాంతాల్లో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అందరూ సహకారం అందించాలని కోరారు. పోలింగ్ శాతం కూడా బాగుంటుందని గత ఎన్నికల సమాచారంతో తెలిసిందన్నారు. అది నిలబెట్టుకుంటూ ప్రశాంత వాతావరణంలో ఓటింగ్ శాతం పెంచుకోవాలని సూచించారు. అలాగే దీవుల్లో గ్రామాల భౌగోళిక స్వరూపం ఎన్నికల్లో మౌలిక వసతుల అవసరత తదితర అంశాలను గుర్తించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఎన్నికలు సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగడానికి వీలులేదని హెచ్చరించారు. డీఎస్పీ మురళీధర్‌తో మాట్లాడి గత ఎన్నికల్లో పోలింగ్ తీరు తెన్నులు, గొడవలకు అవకాశం ఏమైనా ఉందా అనే అంశాలపై చర్చించారు. గ్రామాల్లో గ్రూపుల కారణంగా తలెత్తే సమస్యలపై వాకబు చేశారు. అవనిగడ్డ సీఐ పి.త్రినాథ్, స్థానిక ఎస్ఐ ఎం.సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

సమాచారం, నిఘా ఆధారిత ఎన్‌ఫోర్స్‌మెంట్ కీలకం



మాట్లాడుతున్న కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు, వేదికపై ఎన్నికల పరిశీలకులు

నోడల్ అధికారుల సమీక్షా సమావేశంలో ఎన్నికల పరిశీలకులు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): ఎన్నికల సీజర్ మేనేజ్‌మెంట్ వ్యవస్థను మరింత పకడ్బందీగా అమలుచేసేందుకు సమాచారం, నిఘా ఆధారిత ఎన్‌ఫోర్స్‌మెంట్ కీలకమని జిల్లా ఎన్నికల పరిశీలకులు తెలిపారు. ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా స్వేచ్ఛాయుత వాతావరణంలో పారదర్శకంగా ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు జరిగాయన్నారు. కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు ఆధ్వర్యంలో శనివారం 16 విభాగాల నోడల్ అధికారుల సమీక్షా సమావేశం నిర్వహించారు. సాధారణ పరిశీలకులు మంజూ రాజ్‌పాల్, నరేందర్ సింగ్ బాలి, పోలీస్ అబ్జర్వర్ ప్రీతీందర్ సింగ్, ఎన్నికల వ్యయ పరిశీలకులు వి.జస్టిన్, సౌరభ్ శర్మ, మదన్ కుమార్‌తో పాటు సీపీ పీహెచ్‌డీ రామకృష్ణ, జాయింట్ కలెక్టర్ పి.సంపత్ కుమార్, విజయవాడ మునిసిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తదితరులు పాల్గొన్నారు. . తొలుత కలెక్టర్ ఢిల్లీరావు జిల్లా ఎన్నికల ప్రణాళికలోని అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. నామినేషన్ల పరిశీలన ప్రక్రియ సాఫీగా సాగిందని... ఈవీఎంల ర్యాండమైజేషన్, కమిషనింగ్ తదితర పనులను ఎక్కడా ఎలాంటి లోపాలు లేకుండా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ వచ్చిన నాటి నుంచి నేటి వరకు రూ. 6.79 కోట్ల విలువైన సీజర్లు జరిగినట్లు వివరించారు. ఇప్పటి వరకు 1993 ఫిర్యాదులు రాగా వాటిలో 1974 ఫిర్యాదులు పరిష్కరించినట్లు తెలిపారు.

ఓటింగ్ శాతం పెంచేందుకు...

జిల్లాలో ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు ప్రత్యేక స్వీప్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎంసీసీ ఉల్లంఘనలు, సీజర్స్ కేసులు, చెక్‌పోస్టుల వద్ద నిఘా తదితర అంశాలను వివరించారు. జిల్లాకు అదనపు బలగాలు రానున్నాయని తెలిపారు. శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు చేపట్టిన చర్యలను వివరించారు. జనరల్‌అబ్జర్వర్ మంజూ రాజ్‌పాల్ మాట్లాడుతూ జిల్లాలో సమర్థవంతమైన అధికారులు పనిచేస్తున్నారని తెలిపారు. మరో జనరల్ అబ్జర్వర్ నరేందర్ సింగ్ బాలి.. పోలింగ్ స్టేషన్ల వద్ద చేయనున్న ఏర్పాట్లపై పలు సూచనలిచ్చారు. పోలీస్ పరిశీలకులు ప్రీతీందర్ సింగ్. సమాచార, నిఘా ఆధారిత ఎన్‌ఫోర్స్‌మెంట్ ప్రాధాన్యాన్ని తెలియజేశారు. ఎలాంటి ప్రలోభాలు లేని వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు చేపట్టిన చర్యల్లో భాగంగా సీజర్ మేనేజ్‌మెంట్ వ్యవస్థను అమలుచేయడం జరుగుతోందన్నారు. ఈ సమావేశంలో డీఆర్‌వో వి.శ్రీనివాసరావు, డీసీపీలు అధిరాజ్ సింగ్ రాణా, కె.శ్రీనివాసరావు, ఆర్డీవోలు బీహెచ్ భవానీ శంకర్, కె మాధవి, ఏ రవీంద్రరావు, కేఆర్‌సీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఇ.కిరణ్మయి పాల్గొన్నారు.

జై భీం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మధు వైఎస్సార్ సీపీలో చేరిక


కరిసె మధును పార్టీలోకి ఆహ్వానిస్తున్న ప్రభుత్వ విప్ ఉదయభాను, వెంకటకృష్ణ ప్రసాద్

జగ్గయ్యపేట అర్బన్: జై భీం పార్టీ తరపున జగ్గయ్యపేట అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీలో ఉన్న పట్టణానికి చెందిన కరిసె మధు వైఎస్సార్ సీపీలోకి చేరారు. తొర్రగుంటపాలెంలో శనివారం రాత్రి నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి సామినేని ఉదయభాను, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ యువనేత వెంకటకృష్ణ ప్రసాద్ సమక్షంలో పార్టీలో చేరగా, వారు కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కరిసె మధు మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసే ఏకైక నాయకుడు ఉదయభాను మాత్రమే అన్నారు. ఆయన చేస్తున్న అభివృద్ధిని చూసే పార్టీలోకి చేరినట్లు తెలిపారు. ఎన్నికల్లో ఉదయభాను గెలుపునకు కృషి చేస్తానన్నారు.

క్లుప్తంగా

సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం



కృష్ణలంక(విజయవాడతూర్పు): ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా మేనిఫెస్టో నవరత్నాలు 2.0 విడుదల చేసిన శుభ సందర్భంగా కృష్ణలంక ప్రాంతంలో పెద్ద ఎత్తున వైఎస్సార్ సీపీ శ్రేణులు, మహిళలు శనివారం జగనన్న చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. 17వ డివిజన్‌లో కార్పొరేటర్ తంగిరాల రామిరెడ్డి ఆధ్వర్యంలో, 18వ డివిజన్‌లో కార్పొరేటర్ వెంకట సత్యనారాయణ ఆధ్వర్యంలో, 20వ డివిజన్‌లో వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పల్లెం రవి ఆధ్వర్యంలో, 21వ డివిజన్‌లో కార్పొరేటర్ పుప్పాల కుమారి ఆధ్వర్యంలో, 22వ డివిజన్‌లో కార్పొరేటర్ తాటిపర్తి కొండారెడ్డి ఆధ్వర్యంలో జగనన్న చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. 21వ డివిజన్‌లో జరిగిన కార్యక్రమంలో దేవినేని క్రాంతి పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యండి

కృష్ణలంక(విజయవాడతూర్పు): భవిష్యత్‌లో నవరత్నాలు కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైఎస్సార్ సీపీకి పట్టం కట్టి జగన్ మోహన్‌రెడ్డిని సీఎంగా చేసుకోవాలని 17వ డివిజన్ కార్పొరేటర్ తంగిరాల రామిరెడ్డి అన్నారు. రాణిగారితోట, 17వ డివిజన్‌లోని తారకరామనగర్ కరకట్ట ప్రాంతంలో శనివారం ఆయన పార్టీ శ్రేణులతో కలిసి అవినాష్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడప గడపకు తిరిగి అవినాష్ ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రామిరెడ్డి మాట్లాడుతూ మే నెల 13వ తేదీన జరిగే సాధారణ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి ఎమ్మెల్యేగా దేవినేని అవినాష్‌ను, ఎంపీగా కేశినేని శ్రీనివాస్(నాని)ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆకట్టుకుంటున్న నేషనల్ సిల్క్ ఎక్స్‌పో



లబ్బీపేట(విజయవాడతూర్పు): మహాత్మాగాంధీరోడ్డులోని శ్రీ శేషసాయి కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన నేషనల్ సిల్క్ ఎక్స్‌పో మహిళలను ఆకట్టుకుంటోంది. మే 1 వరకూ నిర్వహించే ఈ ఎక్స్‌పోలో విస్తృత శ్రేణి వస్త్రాలు, వివాహాలు, వేసవికి కావాల్సిన అద్భుతమైన పట్టు, కాటన్ చీరలు, అందుబాటులో ఉంచారు. దేశంలోని పలు రాష్ట్రాల నుంచి వంద మందికి పైగా పేరొందిన డిజైనర్లు, చేనేత పనివారు స్టాల్స్ ఏర్పాటు చేసినట్లు మేనేజర్ రాజు తెలిపారు. పట్టు, కాటన్ చీరలు, సూట్లు, డ్రెస్ మెటీరియల్స్‌తో పాటు, ఆకర్షణీయమైన ఫ్యాషన్ జ్యూయలరీ, ఎన్నో రకాల ఉత్పత్తులను ఈ ఎక్స్‌పోలో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ప్రతిరోజూ ఉదయం 11 నుంచి రాత్రి 8.30 గంటల వరకూ అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు.

300 మందికి ఉచిత వైద్య పరీక్షలు

లబ్బీపేట(విజయవాడతూర్పు): సీతారామపు



రంలోని దీపక్ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి ఆధ్వర్యంలో శనివారం నిమ్మతోట సెంటర్‌లోని రిలయన్స్ సూపర్‌మార్కెట్ వద్ద ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో ఆ షోరూమ్‌లో పనిచేసే సిబ్బందితో పాటు, కొనుగోలు చేసేందుకు వచ్చిన కస్టమర్స్‌కి పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా బీపీ, షుగర్, బీఎంఐ పరీక్షలతోపాటు, అవసరమైన వారికి ఉచితంగా ఈసీజీ చేశారు. శిబిరంలో పాల్గొన్న వారికి డాక్టర్ జయకిషోర్ వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ పదముత్తం సురేష్‌కుమార్ మాట్లాడుతూ శిబిరంలో నిర్వహించిన పరీక్షల్లో ఆస్పత్రిలో చికిత్సలు అవసరమైన వారికి 50 శాతం రాయితీతో అందించనున్నట్లు తెలిపారు. అన్ని రకాల రక్తపరీక్షలపై 50 శాతం రాయితీ ఇస్తున్నామని, ప్రత్యేక ప్యాకేజీలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు.

ముమ్మరంగా వాహన తనిఖీలు

కంకిపాడు: కృష్ణాజిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి ఆదేశాల మేరకు దావులూరు టోల్‌గేట్ వద్ద పోలీసులు, కేంద్ర బలగాలు, ఎన్నికల ప్రత్యేక బృందాలు శనివారం వాహన తనిఖీలను నిర్వహించాయి. విజయవాడ–మచిలీపట్నం మార్గంలో రాకపోకలు సాగిస్తున్న వాహనాలను తనిఖీ చేశారు.

వైఎస్సార్ సీపీని గెలిపించడానికి ప్రజలు సిద్ధం

- వైఎస్సార్ సీపీ విజయవాడ పార్లమెంటు అభ్యర్థి కేశినేని నాని
- ఎమ్మెల్యే కాకపోయినా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన అవినాష్
- ఎన్నికల ఫలితాల ప్రకటన తర్వాత టీడీపీ ఆఫీసుకు తాళాలు గ్యారంటీ
- 8వ డివిజన్‌లో ఎమ్మెల్యే అభ్యర్థి దేవినేని అవినాష్‌తో కలసి ఎన్నికల ప్రచారం



ఎన్నికల ప్రచారంలో కేశినేని నాని, అవినాష్



కేశినేని నాని, అవినాష్‌లకు గజమాలతో స్వాగతం

మొగల్రాజపురం(విజయవాడ తూర్పు): వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని వైఎస్సార్‌సీపీ విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని నాని చెప్పారు. తూర్పు నియోజకవర్గ పరిధిలోని 8వ డివిజన్‌లో తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దేవినేని అవినాష్ కలిసి శనివారం ఉదయం ఆయన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. డివిజన్‌లోని నాయకులు, కార్యకర్తలు గజమాలతో వారికి ఘనస్వాగతం పలికారు. వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమం గురించి ప్రతి ఇంటికీ వెళ్లి కరపత్రాలను అందజేసి వివరించారు. ఈ సందర్భంగా కేశినేని నాని మాట్లాడుతూ దేవినేని అవినాష్ ఎమ్మెల్యే కాకపోయినా ఈ నియోజకవర్గంలో సుమారు రూ.650 కోట్ల వ్యయంతో వివిధ అభివృద్ధి పనులు పూర్తి చేశాడని చెప్పారు. ఎమ్మెల్యే కాకుండానే ఈ స్థాయిలో అభివృద్ధి చేస్తే ఇక ఎమ్మెల్యే అయితే నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి చేస్తాడనడంతో ఎటువంటి సందేహం లేదన్నారు. రాజకీయాలతో సంబంధం లేకుండా అవినాష్ డివిజన్‌లోని అన్ని రోడ్లను సీసీ రోడ్లుగా నిర్మాణం చేయించారన్నారు. గత పదేళ్లుగా ఇక్కడ ఎమ్మెల్యేగా ఉన్న గద్దె రామ్మోహన్ విజయవాడ తూర్పులో చెప్పుకోదగిన అభివృద్ధి ఏమీ చేయలేదని నాని అన్నారు.

టీడీపీ ఆఫీసుకు తాళాలు గ్యారంటీ

అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ప్రకటించిన తర్వాత మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయానికి తాళం వేయడం గ్యారంటీ అని కేశినేని నాని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ గెలిచి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను బీజేపీ నాశనం చేసిందని గతంలో చెప్పిన చంద్రబాబునాయుడు ఇప్పుడు ఏ కారణంతో మళ్లీ బీజేపీతో జత కట్టారో చెప్పాలన్నారు. ఎన్నికల తర్వాత తెలుగుదేశం పార్టీని బీజేపీలో కలపడం ఖాయమని కేశినేని నాని అన్నారు.

8వ డివిజన్‌లో వైఎస్సార్‌సీపీకి అపూర్వ ఆదరణ

దేవినేని అవినాష్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కంచుకోటగా వారు చెప్పుకునే 8వ డివిజన్‌లో తమకు అపూర్వమైన ఆదరణ లభిస్తోందన్నారు. పార్టీలు చూడకుండా ఈ డివిజన్‌లో రూ.9 కోట్ల వ్యయంతో వివిధ అభివృద్ధి పనులు చేశామన్నారు. అందువల్లనే ప్రతి ఒక్కరూ తమకు మద్దతు తెలుపుతున్నారని అవినాష్ చెప్పారు. అభివృద్ధితో పాటుగా డివిజన్‌లో ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందజేశామన్నారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలతో పాటుగా వైఎస్సార్‌సీపీ డివిజన్ ఇన్‌చార్జి యలమంచలి జయప్రకాష్ తన తండ్రి పేరుతో ఏర్పాటు చేసిన వైఎన్నార్ చారిటీస్ తరఫున ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారని వివరించారు. గత పదేళ్లుగా ఎమ్మెల్యేగా ఉన్న రామ్మోహన్ నియోజకవర్గంలో ఏ విధమైన అభివృద్ధి పనులు చేయలేదని టీడీపీ మద్దతుదారులే బహిరంగంగా చెబుతున్నారని అవినాష్ అన్నారు. చంద్రబాబునాయుడు,పవన్ కళ్యాణ్ చేసిన మోసాలను తెల్సుకున్న తూర్పు నియోజకవర్గంలోని టీడీపీ, జనసేన నాయకులు వైఎస్సార్‌సీపీలో చేరుతున్నారని అన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు చూసి వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా కేశినేని నానిని గెలిపించాల్సిందిగా ఆయన కోరారు. పార్టీ డివిజన్ ఇన్‌చార్జి యలమంచలి జయప్రకాష్‌తో పాటుగా పార్టీ డివిజన్ నాయకులు, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యం



బాడవపేటలో ప్రచారం చేస్తున్న దేవినేని సుధీర

లబ్బీపేట(విజయవాడతూర్పు): విజయవాడ తూర్పు నియోజకవర్గంలో నాలుగున్నరేళ్లుగా అభివృద్ధి పనులు చేస్తూ, సంక్షేమ పథకాలు అందరికీ అందేలా కృషి చేసిన దేవినేని అవినాష్‌ను ఆశీర్వదించాలని, ఆయన సతీమణి దేవినేని సుధీర అన్నారు. ఆమె శనివారం 7వ డివిజన్‌లోని లబ్బీపేట, బాడవపేట ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి రానున్న ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాను గుర్తుపై వేయాలని కోరారు. మంచి చేసే వారిని ఆదరించాలని, నిరంతరం అందుబాటులో ఉంటూ, ప్రజల సమస్యలు పరిష్కరించే వారికి మద్దతుగా నిలవాలన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాలకు మేలు చేసేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన చేశారని, మరోసారి అధికారంలోకి వచ్చేలా కృషి చేయాలన్నారు. ఆమె వెంట స్థానిక కార్పొరేటర్ మెరకనపల్లి మాధురి, పార్టీ నేతలు సంపత్, కుటుంబరావు, మట్టా ప్రేమలత, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం కొనసాగింపు దిశగా మేనిఫెస్టో



విలేకరులతో మాట్లాడుతున్న దేవినేని అవినాష్

గుణదల(విజయవాడ తూర్పు): ప్రజా సంక్షేమాన్ని కొనసాగిస్తూ, జన రంజకమైన పాలన అందించే దిశగా సీఎం జగన్ మేనిఫెస్టో విడుదల చేయటం హర్షణీయమని వైఎస్సార్ సీపీ తూర్పు ఇన్‌చార్జి దేవినేని అవినాష్ అన్నారు. గుణదలలోని వైఎస్సార్ సీపీ 3వ డివిజన్ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేదలకు మరింత భరోసా కల్పించే దిశగా సీఎం జగన్ మేనిఫెస్టో విడుదల చేశారన్నారు. రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి సాధించే దిశగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రణాళికలు రూపొందించారని వివరించారు.

కల్లబొల్లి కబుర్లతో చంద్రబాబు..

ప్రజలను ఓటు బ్యాంకుగా వినియోగించుకునేందుకు చంద్రబాబు తన కల్లబొల్లి మాటలతో మేనిఫెస్టో రూపొందించారని దేవినేని అవినాష్ విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో చంద్రబాబు ఇచ్చిన హామీలు నెరవేర్చని కారణంగానే ప్రజలు ఆ పార్టీని గద్దె దించారని గుర్తు చేశారు. అయినా బుద్ధితెచ్చుకోని చంద్రబాబు మళ్లీ ప్రజలను మభ్యపెట్టే విధంగా మేనిఫెస్టోను సిద్ధం చేశారని తప్పుబట్టారు. టీడీపీ హామీలను ప్రజలు విశ్వసించడం లేదని, వచ్చే ఎన్నికల్లో ఆ పార్టీ కనుమరుగవడం ఖాయమన్నారు. సమావేశంలో 3వ డివిజన్ కార్పొరేటర్ భీమిశెట్టి ప్రవల్లిక, 5వ డివిజన్ కార్పొరేటర్ కలపాల అంబేడ్కర్, కో ఆప్షన్ సభ్యుడు ముసునూరి సుబ్బారావు పాల్గొన్నారు.

జగనన్నతోనే అన్ని వర్గాల సంక్షేమం



ఓటర్లకు కరపత్రాలు పంపిణీ చేసి ఓట్లు అభ్యర్థిస్తున్న క్రాంతి, కేశినేని హైమ

కృష్ణలంక(విజయవాడతూర్పు): ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనతోనే అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధి సాధ్యమైందని, ఈ పాలన ఇలాగే కొనసాగాలంటే మళ్లీ సీఎంగా జగనన్న రావాల్సిన అవసరం ఉందని వైఎస్సార్ సీపీ తూర్పు నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి దేవినేని అవినాష్ సోదరి దేవినేని క్రాంతి అన్నారు. కృష్ణలంక, 20వ డివిజన్‌లోని ద్వారకనగర్, మంటాడవారి వీధి, స్పార్క్‌ఇన్ హోటల్ రోడ్లలో శనివారం ఆమె కేశినేని నాని కుమార్తె కేశినేని హైమతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 21వ డివిజన్‌లోని రణధీర్‌గనర్ కరకట్ట ప్రాంతంలో స్థానిక కార్పొరేటర్ పుప్పాల కుమారితో కలిసి క్రాంతి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి గడపకు వెళ్లి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధిని వివరించి ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. కరపత్రాలు పంపిణీ చేశారు. వచ్చే నెలలో జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి ఎమ్మెల్యేగా దేవినేని అవినాష్‌ను, ఎంపీగా కేశినేని శ్రీనివాస్(నాని)ను గెలిపించాలని కోరారు.

సంక్షేమ సారథికి జేజేలు

నవరత్నాల పథకాలను కొనసాగిస్తూ వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శనివారం విడుదల చేసిన మేనిఫెస్టోపై ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. సీఎం జగన్ తాను ఆచరణలో చేయగలిగినవి మాత్రమే చెప్పారు. ఆచరణ సాధ్యం కాని హామీలను ఇవ్వలేదు. కేవలం ఓట్ల కోసం తలకు మించిన భారాన్ని మోయలేనని, అబద్ధపు హామీలు ఇవ్వలేనని ఆయన చెప్పడం ఆయన నిజాయతీకి నిదర్శనమని మేధావులు ప్రశంసిస్తున్నారు. సంక్షేమ సారథికి జేజేలు పలుకుతున్నారు.

–లబ్బీపేట/ఆటోనగర్(విజయవాడతూర్పు)



అభివృద్ధికి బాటలు వేసే మేనిఫెస్టో

అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, అన్ని ప్రాంతాల సమాన అభివృద్ధికి దోహదపడేలా మేనిఫెస్టో ఉంది. ఐదేళ్లలో అద్భుతంగా అమలు చేసిన సంక్షేమ పథకాలను మరింత ఎక్కువ మందికి అందించాలనే తపన, ఆకాంక్షలకు ప్రతిబింబంగా రూపొందించారు. రానున్న ఐదేళ్లలో గుంటూరు, తిరుపతి, అనంతపురం, కడప, కర్నూలు, విశాఖపట్నంలలో మెడికల్ హబ్‌ల ఏర్పాటు ప్రశంసనీయం.

–డాక్టర్ మెహబూబ్ షేక్, డీసీఐ సభ్యుడు, విజయవాడ



అన్ని వర్గాలకు మేలు కలిగేలా...

అన్నివర్గాలకు మేలు కలిగేలా మేనిఫెస్టో విడుదల చేయడం అభినందనీయం. ముఖ్యంగా అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు నవరత్నాలు అమలు చేయడం, రానున్న ఐదేళ్లలో మెడికల్ హబ్‌ల ఏర్పాటు వంటివి స్వాగతించే విషయం. ముఖ్యంగా ఆచరణ సాధ్యం కాని హామీలు ఇవ్వకుండా, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని మేనిఫెస్టోను రూపొందించారు. ప్రతిపక్షాలు ఇచ్చే హామీల్లో ఒక్కటీ అమలు చేయలేరు. అధికారంలోకి వచ్చిన తర్వాత వారు ఇచ్చే హామీలన్నీ విస్మరిస్తారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మేనిఫెస్టోలో పేర్కొన్న ప్రతి అంశాన్ని అమలు చేసి తీరుతారనే నమ్మకం ప్రజల్లో ఉంది.

–చింతగుంట విజయ్, ఫకీరుగూడెం

చంద్రబాబువి బూటకపు హామీలు



ప్రతిపక్ష నేత చంద్రబాబు ఇచ్చేవన్నీ బూటకపు హామీలే. తన రాజకీయ జీవితంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేసిన చరిత్ర ఎన్నడూ లేదు. వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 2019 ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు 99శాతం అమలు చేశారు. ఇప్పుడు కూడా ఆచరణ సాధ్యం అయ్యే హామీలే ఇచ్చారు. అమ్మఒడి రూ.17 వేలు చేయడం అభినందనీయం.

–చందా కిరణ్‌తేజ, ఎస్సీ నాయకుడు

సంక్షేమం, అభివృద్ధి సమన్వయం

వైఎస్సార్ సీపీ మేనిఫెస్టో సర్వజనుల సంక్షేమంతో పాటు రాష్ట్ర అభివృద్ధిని సమాంతరంగా జోడెద్దుల బండిలాగా తీసుకెళ్లే విధంగా ఉంది. నవరత్నాల కొనసాగింపుతో పాటు మానవాభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుంది. జగనన్న చెప్పింది చేస్తారు.. చేసేదే చెబుతారు.

–ఆచార్య గాజులపల్లి రామచంద్రారెడ్డి, ఉత్తమ అధ్యాపక అవార్డు గ్రహీత

విద్యార్థిని అదృశ్యంపై కేసు నమోదు

పెనమలూరు: పోరంకిలో పరీక్షలు రాసేందుకు వచ్చిన డిగ్రీ విద్యార్థిని అదృశ్యమైన ఘటనపై పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. పెనమలూరు సీఐ టీవీవీ రామారావు తెలిపిన వివరాల ప్రకారం పటమటకు చెందిన డిగ్రీ రెండో సంవత్సరం చదివే విద్యార్థిని(20) ఈ నెల 26న పరీక్ష రాయటానికి పోరంకిలోని శ్రీ కృష్ణవేణి డిగ్రీ కాలేజీకి వెళ్లి పరీక్ష రాసింది. ఆ తరువాత ఆమె తిరిగి ఇంటికి వెళ్లలేదు. విద్యార్థిని తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు.

ముస్లిం రిజర్వేషన్‌పై మోదీతో స్పష్టత ఇప్పించగలరా?

- రీకాల్ విధానంలో మొదటి వేటు సుజనాపైనే
- ఎంపీ కేశినేని నాని కుమార్తె కేశినేని శ్వేత



ప్రచారంలో భాగంగా ప్రజలతో కేశినేని శ్వేత, రెహమతున్నీసా, నీలోఫర్, హయాత్

భవానీపురం(విజయవాడపశ్చిమ): ఎన్డీఏ కూటమి అధికారంలోకి వస్తే ముస్లిం మైనార్టీ రిజర్వేషన్ రద్దు చేస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ఇతర బీజేపీ నాయకులు బాహాటంగానే ప్రకటించడంపై ముస్లిం సామాజికవర్గం మొత్తం నివ్వెరపోతోందని విజయవాడ పార్లమెంట్ వైఎస్సార్ సీపీ అభ్యర్థి కేశినేని శ్రీనివాస్(నాని) కుమార్తె కేశినేని శ్వేత అన్నారు. వచ్చే నెల 3న ప్రధాని మోదీ విజయవాడకు రానున్నారని ప్రచారం చేసుకుంటున్న కూటమి పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి సుజనా చౌదరి ముస్లిం మైనార్టీ రిజర్వేషన్‌పై మోదీతో స్పష్టత ఇప్పించగలరా అని సవాల్ విసిరారు. విద్యాధరపురంలో 38వ డివిజన్ కార్పొరేటర్ షేక్ రెహమతున్నీసా, ఆమె తనయుడు, వైఎస్సార్ సీపీ యూత్ వింగ్ రాష్ట్ర కార్యదర్శి షేక్ హయాత్ షరీఫ్–నీలోఫర్ దంపతుల ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో కేశినేని శ్వేత ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వైఎస్సార్ సీపీ ఎంపీ అభ్యర్థి కేశినేని నాని, పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ ఆసిఫ్ గెలుపును కాంక్షిస్తూ వారు గడప గడపకు వెళ్లి స్థానికులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ కొనసాగాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలని కోరారు. ఇక అభివృద్ధి విషయానికి వస్తే సీఎం జగనన్న నాయకత్వంలోని వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాతే విజయవాడ నగరం, ముఖ్యంగా పశ్చిమ నియోజకవర్గం అభివృద్ధి చెందిందని తెలిపారు.

రీకాల్ విధానం వస్తే మొదట సుజనా చౌదరినే పిలవాలి

పశ్చిమ బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరి కోరుకుంటున్నట్లుగా ఇచ్చిన హామీలను అమలు చేయని ప్రజాప్రతినిధులను రీకాల్ చేసే విధానం వస్తే ముందుగా అతన్నే వెనక్కి పిలవాలని కేశినేని శ్వేత అన్నారు. ఎందుకంటే 12 ఏళ్లపాటు రాజ్యసభ సభ్యుడిగా, కేంద్ర మంత్రిగా ఉన్న సుజనా చౌదరి విజయవాడ నగరానికి ఏం చేశారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాజ్యసభ సభ్యులకు కేంద్రం ప్రతి ఏటా కేటాయించే రూ.60 కోట్లలో విజయవాడకు ఎంత ఖర్చు చేశారని ప్రశ్నించారు. సుజనా చౌదరి వంటి పొలిటికల్ టూరిస్ట్ వలన నియోజకవర్గానికి ఒనగూరేదేమీ లేదని చెప్పారు. సీటు కోసం వందల కోట్లు ఖర్చు చేసే సుజనా వంటి పెత్తందార్లు రేపు పొరపాటున గెలిస్తే అంతకు మించి దోచుకునేందుకే తప్ప ప్రజాసేవకు కాదని అన్నారు.

విజయవాడ పార్లమెంట్ పరిధిలో సమస్య వస్తే ముందుగా తలుపు తట్టేది కేశినేని భవన్‌దని, నగరంలో రెండు ఫ్లై ఓవర్‌లను సాధించిన ఘనత కేశినేని నానిదేనని అన్నారు. అభివృద్ధిని కాంక్షించే వారు రానున్న ఎన్నికల్లో కేశినేని నానితో పాటు నిరంతరం ప్రజల మధ్య ఉండే పశ్చిమ అభ్యర్థి షేక్ ఆసిఫ్‌లను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు షేక్ అనీస్, ఎస్‌కే నజీర్, బి.శాంతి, ఈశ్వర్(ఈసు), అబ్దుల్ రవూఫ్, దాదా, నేలంగి నరసింహారావు, విజయ్, మంటి రాము, పితాని వెంకటరావు, సూర్య తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి చేశాం.. అండగా నిలిచాం

విజయవాడ తూర్పు వైఎస్సార్ సీపీ అభ్యర్థి దేవినేని అవినాష్



అవినాష్‌కు హారతులిస్తున్న మహిళ

గుణదల(విజయవాడ తూర్పు): కొండ ప్రాంతంలో నివసించే పేదలకు అండగా నిలిచి ఆయా ప్రాంతాలను అభివృద్ధి చేశామని వైఎస్సార్‌సీపీ తూర్పు ఇన్చార్జ్ దేవినేని అవినాష్ తెలిపారు. గుణదల విజయనగర్ కాలనీలో శనివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదలు అధికంగా నివసించే కొండ ప్రాంతాల్లో కోట్లాది రూపాయల వ్యయంతో మౌలిక అభివృద్ధి జరిగిందన్నారు. విజయనగర్ కాలనీ, క్రీస్తురాజపురం, గంగిరెద్దుల దిబ్బ కొండ ప్రాంతంలో ఇప్పటికే మెట్ల మార్గాలు, కాలిబాటలు నిర్మించినట్లు చెప్పారు. తాగునీరు, భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచామన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికీ అందించే దిశగా చర్యలు తీసుకున్నామని వివరించారు. స్థానికులకు ఉపయోగపడే దిశగా గుణదల గంగిరెద్దుల దిబ్బ కొండ పైభాగంలో కోటి ఇరవై లక్షల రూపాయల వ్యయంతో పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని నిర్మించామని గుర్తు చేశారు. అనారోగ్యంతో బాధపడే రోగులకు ఉచితంగా కార్పొరేట్ తరహాలో వైద్యం అందిస్తున్నామన్నారు. ప్రభుత్వం అనుసరిస్తున్న విధి విధానాలే తిరిగి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి నిలబెడతాయని చెప్పారు.

ఈ ఐదేళ్లూ ఇంటికే పరిమితమైన గద్దే

తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఉన్న గద్దె రామ్మోహన్ ఈ ఐదేళ్లూ తన సొంత వ్యాపారాలు చూసుకుంటూ ఇంటికే పరిమితమయ్యారని దేవినేని అవినాష్ విమర్శించారు. ప్రజా సమస్యలు పట్టించుకోకుండా, అభివృద్ధి పనులకు దూరంగా ఉంటూ కాలం గడిపారని దుయ్యబట్టారు. ఇదిలా ఉండగా ప్రభుత్వం చేసే ప్రతి అభివృద్ధి పనిని తానే చేసినట్లు ప్రచారం చేసుకోవడం ఆయనకు అలవాటుగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు ప్రజలను ఓట్లు అడిగే అర్హత గద్దే రామ్మోహన్‌కు లేదని తెలిపారు. ఈసారి ఎన్నికల్లో గద్దే రామ్మోహన్ ఓటమిపాలవక తప్పదని అభిప్రాయపడ్డారు.

మేనిఫెస్టో ద్వారా గెలుపు తథ్యం

పేదలకు భరోసా కల్పించే దిశగా సీఎం జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన మేనిఫెస్టో ఉందని తెలిపారు. కొన్ని సంక్షేమ పథకాలు పెంచుతూ మిగతా పథకాలు యథావిధిగా కొనసాగిస్తూ సీఎం జగన్ మేనిఫెస్టో ప్రకటించారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని, అనంతరం రాష్ట్రంలో సంక్షేమ పాలన కొనసాగిస్తుందని వివరించారు. కార్యక్రమంలో 3వ డివిజన్ కార్పొరేటర్ భీమిశెట్టి ప్రవల్లిక, 5వ డివిజన్ కార్పొరేటర్ కలపాల అంబేడ్కర్, వైఎస్సార్ సీపీ నాయకులు విజయకుమార్, సుబ్బారావు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అలరించిన భరత నాట్య ప్రదర్శన



ధర్మపథం వేదికపై భరత నాట్య ప్రదర్శన ఇస్తున్న చెన్నైకు చెందిన యువతులు

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రిపై చెన్నైకి చెందిన మైత్రి సెంటర్ ఆఫ్ ఆర్ట్స్‌కు చెందిన నృత్యకారులు ప్రదర్శించిన భరత నాట్య ప్రదర్శన భక్తులను ఆకట్టుకుంది. అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని ధర్మపథం వేదికపై శనివారం సాయంత్రం మైత్రి సెంటర్‌కు చెందిన అధితి అరుణ్, దీక్షిక అరుణ్, ఆర్.స్వాతి, ఆర్.శ్వేత, బి.నివాసిని, ఆర్.శ్రీజ, గాయత్రి ఆనంద్, సాయిశ్రేయ, అభినయ, దీపిక పలు కీర్తనలకు నృత్య ప్రదర్శన చేశారు. అనంతరం వారికి అమ్మవారి దర్శనం కల్పించి, ప్రసాదాలను అందజేశారు.

మధురంగా సాగిన ఐశ్వర్య గాత్ర కచేరి



విజయవాడ కల్చరల్: శ్రీ సద్గురు సంగీత సభ ఆధ్వర్యంలో లబ్బీపేట పైడయ్యవీధిలోని మహతి మినీ ఆడిటోరియంలో యువ సంగీత విద్వాంసురాలు ఎ.ఐశ్వర్య నిర్వహించిన శాస్త్రీయ సంగీత కచేరి మధురంగా సాగింది. నారాయణ తీర్థుల తరంగం జయ జానకీ కాంత, అన్నమాచార్య సంకీర్తన భావయామి, త్యాగరాజ స్వామి కీర్తన వాసుదేవయని, భద్రశైల రాజమందిర తదితర కీర్తనలను ఆలపించారు. వయోలిన్‌పై గండూరి శ్రీనివాస మూర్తి, మృదంగంపై సీహెచ్ సూర్య సహకరించారు. సంస్థ ప్రధాన కార్యదర్శి మే 13 వ తేదీనుంచి వారం రోజులపాటు శివరామకృష్ణ క్షేత్రంలోని శ్రవణ సదనంలో సద్గురు త్యాగరాజ స్వామి 257వ జయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వివిధ ప్రాంతాల నుంచి సంగీత విద్వాంసులతో పాటు యువ సంగీత విద్వాంసులు త్యాగరాజ స్వామికి కృతుల సమర్పణ చేస్తారన్నారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు బీవీఎస్ ప్రకాష్ పాల్గొన్నారు.



> ప్రజల దగ్గరికి ఓ హీరోగా వెళ్తున్నాను
>
> చెయ్యగలిగినవి మాత్రమే మేనిఫెస్టోలో పెట్టి.. అవి చేసిచూపించి మళ్లీ ఈ రోజు ప్రజల దగ్గరికి చరిత్రలో ఓ హీరోగా వెళ్తున్నాను.. అంటూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సామాజిక మాధ్యమం (ఎక్స్)లో శనివారం పోస్టు చేశారు.
>
> – ముఖ్యమంత్రి వైఎస్ జగన్



ఏ సంపద సృష్టించావు బాబూ?

14 ఏళ్లూ రెవెన్యూ లోటే ఉంటే బాబు సృష్టించిందేంటి?

ఆయనకు ముందు, తర్వాత 'మిగులు' ఎలా వచ్చింది?

ఆయనకు ఆర్థిక క్రమశిక్షణ లేకపోవటం వల్లే కదా!

రాష్ట్రానికి ఎక్కువ అప్పులు తెచ్చింది కూడా చంద్రబాబే

మూలధన వ్యయం ఎవరి హయాంలో ఎక్కువో తెలియదా?

నాడు ఏటా రూ.15,227 కోట్లు ఖర్చుచేస్తే... ఇప్పుడది రూ.17,757 కోట్లు

పోర్టులు, హార్బర్లు, మెడికల్ కాలేజీలు.. 'నాడు-నేడు' అన్నీ ఇప్పుడే..

దేశ జీడీపీలో మన వాటా నాడు 4.47 శాతమైతే ఇప్పతడు 4.83 శాతం

అడ్డంగా జనంపై పడి పన్నులు బాదేసింది కూడా బాబే..

నాడు జీడీపీలో పన్నుల వాటా 6.57 శాతం... ఇప్పుడు 6.35 శాతమే

గణాంకాలతో సహా వివరించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్

సాక్షి, అమరావతి: అలవికాని హామీలిస్తూ.. వాటిలో ఒక్కటి కూడా నెరవేర్చని చరిత్ర ఉన్న తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు... ఈసారి మరిన్ని మోసపూరిత హామీలతో ముందుకు వచ్చే ప్రమాదం కనిపిస్తోందని, అంతా జాగ్రత్తగా ఉండాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హెచ్చరించారు. ఇప్పటిదాకా చంద్రబాబు ఇచ్చిన హామీలకే తాము వెచ్చిస్తున్న మొత్తం కన్నా దాదాపు రెట్టింపు అవుతోందని, ఇది నెరవేర్చే అవకాశం లేకపోయినా.. తాను సంపద సృష్టించి ఇవన్నీ చేస్తానని బాబు మాయమాటలు చెబుతున్నారని దుయ్యబట్టారు. ప్రతి సందర్భంలోనూ 'నేను సంపద సృష్టిస్తా.. సంపద సృష్టిస్తా' అని చంద్రబాబు అరిచే అరుపుల వెనక మర్మాన్ని ముఖ్యమంత్రి శనివారం మేనిఫెస్టో విడుదల సందర్భంగా గణాంకాలతో సహా వివరించారు. అవి ఆయన మాటల్లోనే...



ప్రసంగిస్తున్న సీఎం వైఎస్ జగన్

జగన్ అబద్ధాలు చెప్పడు...


వీళ్లంతా కూడా అబద్ధానికి రెక్కలు కట్టి ఎలా మోసం చేస్తారో తెలియజేయడానికే ఇదంతా చెబుతున్నా. ఇది ధర్మమేనా? అని ప్రతి ఒక్కరూ ఆలోచించాలి. ఈ సందర్భంగా నేను ఒకటి చెప్పదలచుకున్నా. నేను చేయలేకపోతే చేయలేనని చెబుతా. అంతే తప్ప అబద్ధాలు ఆడను. మోసం చెయ్యను. పేదలను ప్రేమించే, అభిమానించే విషయంలో మేనిఫెస్టోలో పెట్టినా, పెట్టకపోయినా జగన్ వేసినన్ని అడుగులు బహుశా రాష్ట్ర చరిత్రలో ఎవరూ వేయలేదు. వేయలేరు కూడా.

మేనిఫెస్టోలో లేనివి కూడా...

ఈ 58 నెలల కాలంలో మేనిఫెస్టోలో లేని అంశాలెన్నిటినో అమల్లోకి తెచ్చాం. కాపునేస్తం, ఈబీసీ నేస్తం, పిల్లలకు విద్యాకానుక, గోరుముద్ద ఇవేవీ 2019 మేనిఫెస్టోలో లేవు. కానీ ఇప్పుడు అమలవుతున్నాయి. అలాగే పిల్లలకు ట్యాబ్‌లు, ఆరోగ్య శ్రీని రూ.25లక్షలకు పెంచటం, 31 లక్షల కుటుంబాలకు ఇళ్ల పట్టాలివ్వటం... ఇవన్నీ మేనిఫెస్టోలో చెప్పకుండానే చేసి చూపించాం. అందుకే చెబుతున్నా. అబద్ధాలు చెప్పి నేను చంద్రబాబుతో పోటీ పడదల్చుకోలేదు. కారణం... అది అబద్ధమని తెలిసి కూడా చెప్పటం ధర్మం కాదు కాబట్టి. చేయగలిగిందే చెబుతా. అవకాశం ఉంటే పేదల కోసం పది అడుగులు ముందుకే వేస్తా.

14 ఏళ్ల పాలనలో ఎప్పుడూ రెవెన్యూ లోటే...


జగన్ చేయలేకపోయాడు. నేను సంపద సృష్టిస్తాను కనుక చేయగలుగుతానని చంద్రబాబు నాయుడు ప్రతి సందర్భంలోనూ అంటుంటాడు. అలా తాను చెప్పే అబద్ధాల్ని, చేసే మోసాల్ని నిస్సిగ్గుగా డిఫెండ్ చేసుకుంటాడు. మరి తన 14 ఏళ్ల పాలనలో ఏ సంపద సృష్టించాడు? అసలు ఆయన పాలించిన ఏ ఒక్క సంవత్సరంలోనైనా రెవెన్యూ మిగులు ఉందా? ప్రతి ఏటా లోటే కదా? మరి రెవెన్యూ వ్యయానికే రెవెన్యూ లోటు అవుతున్నప్పుడు... సంపద ఎక్కడ నుంచి సృష్టించారు? మరి చంద్రబాబు అధికారంలో లేక ముందు గానీ... తర్వాత గానీ ఎప్పుడు చూసినా రెవెన్యూ మిగులు కనిపిస్తుంది. ఇదీ వాస్తవం. అసలు ఇన్ని సంవత్సరాలు రెవెన్యూ లోటు అన్నది ఒక్క చంద్రబాబు పాలనలోనే కనిపిస్తుంది. అంటే లెక్కలన్నీ చంద్రబాబు సంపద సృష్టించలేదని చెబుతున్నాయి. ఎందుకంటే ఆయనకు సంపద సృష్టించే శక్తి లేదు. సమగ్రమైన ఆర్థిక నియంత్రణ కూడా లేదు. తన 14 ఏళ్ల పాలనంతా దోచుకోవడం, దాన్ని పంచుకోవటమే జరిగింది కాబట్టే ఇదంతా. బాబు చేయలేనిది నేను ఎందుకు చేయగలిగానంటే ఇక్కడ కరప్షన్ లేదు. వివక్ష లేదు. అందుకే!.



చంద్రబాబు 14 ఏళ్ల పాలనాకాలంలో రెవెన్యూ లోటు వివరాలు

అడ్డగోలు అప్పులు తెచ్చింది బాబేగా?

అప్పులపై నోటికొచ్చింది చెబుతున్నారు. కానీ లెక్కలు మారవు కదా? ఎవరెంత అప్పులు చేశారో ఒకసారి గమనిస్తే... 2014 నుంచి 2019 వరకు అప్పుల కాంపౌండెడ్ యాన్యువల్ గ్రోత్‌రేట్ (సీఏజీఆర్) 21.87 శాతం. కానీ 2019 నుంచి 2024 వరకు చూస్తే అది 12.13 శాతం. మరి ఎక్కువ అప్పులు తెచ్చిందెవరో తెలియటం లేదా? అప్పుల మొత్తాన్ని చూసినా... చంద్రబాబు పాలన 2019 మే వరకు జరిగింది. ఆయన అధికారంలోకి రాక ముందు రూ.1.18 లక్షల కోట్లు అప్పుంటే... 2019 నాటికి రూ.2.71 లక్షల కోట్లకు ఎగబాకింది. ఇక గవర్నమెంట్ గ్యారంటీడ్ రుణం... బాబు రాకముందు రూ.14వేల కోట్లు. బాబు దిగిపోయే నాటికి రూ.59వేల కోట్లు. ఇక ప్రభుత్వ గ్యారంటీ లేని పీఎస్‌యూల రుణాలు రూ.21,367 కోట్ల నుంచి రూ.81,337 కోట్లకు పెరిగాయి. మొత్తంగా అప్పులు బాబు హయాంలో రూ.1,53,346 కోట్ల నుంచి 4,12,288 కోట్లకు పెరిగాయి. ఇక ఈ ప్రభుత్వ హయాలలో చూస్తే ప్రభుత్వ రుణాలు రూ.4.90 లక్షల కోట్లకు, గ్యారంటీడ్ రుణాలు 1.43 లక్షల కోట్లకు పెరిగాయి. ప్రభుత్వ గ్యారంటీ లేని పీఎస్‌యూల అప్పులు రూ.69,372 కోట్లకు తగ్గాయి. మొత్తమ్మీద రుణాలు రూ.7,03,471 కోట్లకు చేరాయి. బాబు హయాంలో పెరుగుదల రేటు 21.87 శాతం ఉంటే... ఇప్పుడది 12.13 శాతం. మరి ఫైనాన్షియల్ డిసిప్లిన్ ఎవరికుంది?



అప్పులు కూడా చంద్రబాబు పాలనలో ఎక్కువ చేసిన వివరాలు

మూలధన వ్యయం... మాటల్లోనేనా?

డబ్బులన్నీ పంచేస్తున్నారంటూ చంద్రబాబు అడ్డగోలు ఆరోపణలకు దిగుతున్నాడు. ఎప్పుడైనా తను చెప్పేదొక్కటే. తాను స్కీములకు కాదని, క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ (మూలధన వ్యయం) రూపంలో ఖర్చు చేశానని. అందుకనే ఇన్ని స్కీములు ఇవ్వలేకపోయానంటాడు. ఇది పచ్చి అబద్ధం. ఎందుకంటే... అసలు నాడు-నేడు ఎవరి హయాంలో జరిగింది? ఎవరి హయాంలో ఆసుపత్రులు, స్కూళ్లు బాగుపడ్డాయి? ఎవరి హయాంలో క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ జరిగింది? ఆయన హయాం చూస్తే మూలధన వ్యయం కింద ఏడాదికి రూ.15,227 కోట్లు ఖర్చుచేస్తే... మన ప్రభుత్వ హయాంలో ఏడాదికి రూ.17,757 కోట్లు చేస్తున్నాం. కొత్తగా 4 సీపోర్టులు కడుతున్నాం. 10 కొత్త ఫిషింగ్ హార్బర్లు నిర్మిస్తున్నాం. కొత్తగా 6 ఫిష్ ల్యాండింగ్ సెంటర్లు కడుతున్నాం. 17 మెడికల్ కాలేజీలు కడుతున్నాం. 'నాడు-నేడు'తో స్కూళ్లు, ఆసుపత్రుల రూపురేఖలు మారుస్తున్నాం. ఇవన్నీ ఇప్పుడు కళ్లెదుటే జరుగుతున్నాయి. నిజానికి మనమంతా గమనించాల్సిన ముఖ్యమైన విషయం ఏంటంటే ఈ ప్రభుత్వ హయాంలో రెండేళ్లు కోవిడ్ నీడన గడిచిపోయాయి. ఆ రెండేళ్లూ రాష్ట్ర ఆదాయం తగ్గినా కూడా మూలధన వ్యయం కింద ఇంత భారీగా ఖర్చు చేయగలిగాం. పైపెచ్చు ఏ ఒక్క పథకాన్నీ ఆపలేదు. ఇదీ జగన్ పనితీరుకు, చంద్రబాబు పనితీరుకు తేడా!.



చంద్రబాబు పాలన కన్నా జగన్ పాలనలోనే మూలధన వ్యయంఎక్కువ

జీడీపీలో రాష్ట్ర వాటా పెరిగిందెప్పుడు?

పురోగతి అంటే ఏంటి? దేశ ఖజానాకు మనం ఎంత ఇవ్వగలుగుతున్నాం? జీడీపీలో మన రాష్ట్ర వాటా ఎంత? ఇవన్నీ చూడాలి కదా!! వాస్తవానికి చంద్రబాబు హయాంలో దేశ జీడీపీలో మన వాటా 4.47 శాతం ఉంటే.. అది ఇప్పుడు సగటున 4.83 శాతానికి పెరిగింది. కోవిడ్ లాంటి క్లిష్ట సమయాన్ని కలిపినా 4.83 శాతం మన వాటా ఉందంటే ఎవరి హయాంలో ఎంత అభివృద్ధి జరిగిందో తెలియటం లేదా? ఆస్తుల కల్పన ఎవరి హయాంలో జరిగిందో తెలియటం లేదా? ఎవరి హయాంలో సంక్షేమం, అభివృద్ధి రెండూ బ్రహ్మాండంగా పరుగెత్తుతున్నాయో తెలియటం లేదా?



చంద్రబాబు ఐదేళ్ల పాలన కన్నా వైఎస్ జగన్ పాలనలోనే జీడీపీలో పెరిగిన మన జీఎస్‌డీపీ వాటా

పన్నుల బాదుడులోనూ చంద్రబాబే టాప్...

చంద్రబాబు ప్రతిసారీ జగన్ ట్యాక్సులు ఎక్కువ వేస్తున్నాడని. పన్నులతో బాదేస్తున్నాడని అంటున్నారు. కానీ నిజానికి జీఎస్‌డీపీలో పన్నుల ద్వారా వచ్చే మొత్తం ఎవరి హయాంలో ఎక్కువో తెలుసా? చంద్రబాబు నాయుడి హయాంలో జీఎస్‌డీపీలో ట్యాక్స్ బర్డెన్ 6.57 శాతం. జగన్ హయాంలో అది 6.35 శాతమే. మరి ఎవరు ట్యాక్సులతో బాదారయ్యా? ఇవన్నీ కూడా ఆర్బీఐ, కాగ్, స్టేట్ బడ్జెట్ డాక్యుమెంట్లలో చెప్పినవే కదా?



చంద్రబాబు పాలనలో కన్నా వైఎస్ జగన్ పాలనలోనే తక్కువగా ప్రజలపై పన్నులు

అక్కచెల్లెమ్మలకు మరింత స్థిర ఆదాయం

- వైఎస్సార్ చేయూత ద్వారా ఇకపై రూ.1.50 లక్షల వరకు
- వైఎస్సార్ కాపు నేస్తం లబ్ధిదారులకు ఇకపై రూ.1.20 లక్షల వరకు
- ఈబీసీ నేస్తం లబ్ధిదారులకు ఇకపై రూ.1.05 లక్షల వరకు
- ఈ పథకాల ద్వారా గత ఐదేళ్లల్లో దాదాపు 43 లక్షల మందికి లబ్ధి
- వచ్చే ఐదేళ్లు కూడా ఈ పథకాల కొనసాగింపు



సాక్షి, అమరావతి: రాష్ట్రంలో 45–60 ఏళ్ల మధ్య ఉన్న పేద అక్కచెల్లెమ్మల సంక్షేమమే లక్ష్యంగా, వారు ప్రతి నెలా మరింత స్థిర ఆదాయం పొందడానికి గత ఐదేళ్లు రాష్ట్ర ప్రభుత్వం వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ కాపు నేస్తం, వైఎస్సార్ ఈబీసీ నేస్తం పథకాలను అమలు చేసింది. వచ్చే ఐదేళ్లు కూడా ఈ పథకాలను అమలు చేస్తామని తాజాగా ఎన్నికల మేనిఫెస్టోలో వైఎస్సార్‌సీపీ ప్రకటించింది. ఈ మూడు పథకాల ద్వారానే రాష్ట్రంలో 45–60 ఏళ్ల మధ్య వయసు ఉన్న అన్ని సామాజికవర్గాలకు చెందిన దాదాపు 43 లక్షల మంది అక్కచెల్లెమ్మలు ప్రయోజనం పొందారు. వీరిలో 18.37 లక్షల మంది ప్రభుత్వ సాయాన్ని ఉపయోగించుకుంటూ కొత్తగా వివిధ రకాల వ్యాపారాలు ఏర్పాటుకు ముందుకొచ్చారు. మరికొంతమంది తమకు వచ్చిన శాశ్వత జీవనోపాధులను ఏర్పాటు చేసుకున్నారు. తద్వారా ఇప్పటికే ప్రతి నెలా రూ. 10 వేల దాకా స్థిర ఆదాయం పొందుతున్నారు. ఆయా పథకాలను మరో ఐదేళ్ల పాటు కొనసాగించడం ద్వారా ఇంకా లక్షలాది పేద కుటుంబాలు ప్రతి నెలా స్థిర ఆదాయం పొందుతాయని అధికార వర్గాలు, ఆర్థిక నిపుణులు పేర్కొంటున్నారు.

వైఎస్సార్ చేయూత

(తమ కాళ్లపై తాము నిలబడేలా ఇకపై రూ.1.50 లక్షల వరకు)

ఈ ఐదేళ్లు 33.15 లక్షల మంది అక్కచెల్లెమ్మలకు ఏటా రూ.18,750 చొప్పున నాలుగు విడతల్లో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రూ.75 వేలు ఇచ్చింది. ఇలా ఇప్పటికే రూ.19,189 కోట్లు అందజేసింది.

వచ్చే ఐదేళ్లూ ఇలా..

45–60 ఏళ్ల వయసున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అక్కచెల్లెమ్మలకు ఏదో ఒక ఆదాయం ఉంటే ఆ కుటుంబం ఆర్థికంగా నిలదొక్కుకుంటుంది. అది పెన్షన్ లేదా చేయూత కావచ్చు.. ఇలా ఉండేలా చేయూత పథకాన్ని కొనసాగిస్తారు.

- వచ్చే ఐదేళ్లలో నాలుగు విడతల్లో రూ.18,750 చొప్పున మరో రూ.75 వేలు ప్రభుత్వం అందిస్తుంది. మొత్తంగా 8 విడతల్లో రూ.1.50 లక్షల లబ్ధి చేకూరినట్టవుతుంది.
- అలాగే బ్యాంకులతో, ప్రఖ్యాత సంస్థలతో టై అప్ కోసం సూచనలు, సలహాలు ఇస్తూ లేదా వారి సొంత వ్యాపారం ద్వారా వారు నిలదొక్కుకునేందుకు ఈ పథకం ఉపయోగపడుతుంది.

వైఎస్సార్ కాపు నేస్తం

(కాపు అక్కచెల్లెమ్మలకు భరోసా.. ఇకపై రూ.1.20 లక్షల వరకు)

- 4.63 లక్షల మంది కాపు అక్కచెల్లెమ్మలకు ఏటా రూ.15,000 చొప్పున నాలుగు విడతల్లో రూ.60 వేలు ప్రభుత్వం అందజేసింది. ఇలా ఇప్పటికే రూ.2,030 కోట్లు ఇచ్చింది.
- వచ్చే ఐదేళ్లలో నాలుగు విడతల్లో రూ.15,000 చొప్పున మరో రూ. 60 వేలు అందజేస్తుంది. మొత్తంగా 8 విడతల్లో రూ.1.20 లక్షల లబ్ధి.
- కాపు, బలిజ, తెలగ ఒంటరి కులాల అక్కచెల్లెమ్మలకు ఏదో ఒక ఆదాయం ఉంటే ఆ కుటుంబం ఆర్థికంగా నిలదొక్కుకుంటుంది. అది పెన్షన్ లేదా కాపు నేస్తం కావొచ్చు.. ఇలా ఉండేలా వైఎస్సార్ కాపు నేస్తం పథకాన్ని కొనసాగిస్తూ 45 నుంచి 60 ఏళ్ల లోపు ఆ వర్గాల నిరుపేద అక్కచెల్లెమ్మలకు ఏటా రూ.15 వేల చొప్పున నాలుగు విడతల్లో వచ్చే ఐదేళ్లలో రూ.60 వేలు అందజేస్తారు.

వైఎస్సార్ ఈబీసీ నేస్తం

(అగ్రవర్ణాల పేద అక్కచెల్లెమ్మలకు చేదోడు.. ఇకపై రూ.1.05 లక్షల వరకు)

- ఈ ఐదేళ్లలో ఇప్పటికే 4.95 లక్షల మంది అక్కచెల్లెమ్మలకు రూ.1,877 కోట్లు ప్రభుత్వం అందజేసింది.
- వచ్చే ఐదేళ్లలో నాలుగు విడతల్లో రూ.15,000 చొప్పున మరో రూ.60 వేలు అందిస్తుంది. మొత్తం ఏడు విడతల్లో రూ.1.05 లక్షల లబ్ధి
- రెడ్డి, కమ్మ, ఆర్యవైశ్య, బ్రాహ్మణ, క్షత్రియ, వెలమలతో పాటు ఇతర ఓసీ సామాజిక వర్గాలకు చెందిన పేద అక్కచెల్లెమ్మలకు ఏదో ఒక ఆదాయం ఉంటే ఆ కుటుంబం ఆర్థికంగా నిలదొక్కుకుంటుంది. అది పెన్షన్ లేదా ఈబీసీ నేస్తం కావొచ్చు. ఇలా ఉండేలా వైఎస్సార్ ఈబీసీ నేస్తం పథకాన్ని కొనసాగిస్తూ 45 నుంచి 60 ఏళ్ల లోపు ఆ వర్గాల నిరుపేద అక్కచెల్లెమ్మలకు ఏటా రూ.15 వేల చొప్పున నాలుగు విడతల్లో వచ్చే ఐదేళ్లలో మరో రూ. 60 వేలు అందిస్తారు.

ఆర్థిక తోడ్పాటుకు అదనంగా..

- కేవలం ఆర్థికసాయం అందజేయడానికే ప్రభుత్వం పరిమితం కాలేదు. వైఎస్సార్ చేయూత తదితర పథకాల ద్వారా అందుకున్న నగదును ఉపయోగించుకోవడంలో ప్రభుత్వం అక్కచెల్లెమ్మలకు పూర్తి స్వేచ్ఛని ఇచ్చింది. గత ఐదేళ్లలో చిన్న, మధ్యతరహా వ్యాపారాలతో ముందుకొచ్చిన లబ్ధిదారులకు అదనపు తోడ్పాటును కూడా అందించింది. ఇందులో భాగంగా నాలుగేళ్ల క్రితమే హిందుస్థాన్ యూనిలీవర్ లిమిటెడ్, ఐటీసీ, ప్రాక్టర్ – గాంబుల్, రిలయన్స్ రిటైల్, అమూల్, అజియో బిజినెస్ వంటి అంతర్జాతీయ వ్యాపార సంస్థలతో ఒప్పందాలు చేసుకుంది.
- ప్రభుత్వం అందజేసిన లబ్ధితో కొత్తగా శాశ్వత జీవనోపాధిని పొందడానికి ముందుకొచ్చిన వారికి ఆయా వ్యాపార సంస్థల ద్వారా తగిన శిక్షణ అందజేశారు. మిగిలిన రిటైల్ వ్యాపారుల కంటే తక్కువ ధరలకే ఆయా దిగ్గజ సంస్థలు తమ ఉత్పత్తులను సరఫరా చేస్తున్నాయి. లేదంటే అక్కచెల్లెమ్మలు తయారు చేసే ఉత్పత్తులను నేరుగా ఆయా సంస్థలే కొనుగోలు చేస్తూ తోడ్పాటును అందిస్తున్నాయి.
- శాశ్వత జీవనోపాధిని పొందే క్రమంలో ప్రభుత్వం ఇచ్చిన ఆర్థిక సహాయానికి అదనంగా ఇంకా నిధుల అవసరం పడితే.. ఆ మొత్తాన్ని కూడా బ్యాంకుల నుంచి రుణాల రూపంలో తక్కువ వడ్డీకే అందేలా ప్రభుత్వం సహకారం అందించింది.

పాదయాత్ర స్ఫూర్తితో పాలన

ఒక హీరోలా ప్రజల వద్దకు వెళుతున్నా: సీఎం వైఎస్ జగన్

మేనిఫెస్టోను పవిత్ర గ్రంథంలా అమలు చేయడం దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది

సాక్షి, అమరావతి: "నా 3,648 కి.మీ. ప్రజాసంకల్ప పాదయాత్రలో కళ్లారా చూసిన సమస్యలకు పరిష్కారం వెతుకుతూ 2019 ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చా. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఈ రోజు వరకూ ప్రతి అడుగులో కూడా నేను చూసిన ఆ సమస్యలను పరిష్కరిస్తూ 58 నెలల పాలన సాగింది" అని సీఎం వైఎస్ జగన్ చెప్పారు. 'మేనిఫెస్టో అంటే ఎంత పవిత్రమైన గ్రంథమో, దానికి ప్రాధాన్యత ఎప్పుడు వచ్చిందంటే ఈ 58 నెలల కాలంలోనే అని చెప్పడానికి గర్వపడుతున్నా. గతంలో మేనిఫెస్టో అని అందరూ చెప్పేవాళ్లు. ఎన్నికలప్పుడు రంగురంగుల కాగితాలతో, అబద్ధాలకు రెక్కలు తొడిగి ఒక డాక్యుమెంట్ చూపించేవాళ్లు. ఎన్నికలు ముగిశాక ఆ డాక్యుమెంట్ ఎక్కడుందో గాలిస్తే ఎవరికీ కానరాని పరిస్థితి. ఎన్నికల తర్వాత మేనిఫెస్టో డాక్యుమెంట్ చెత్తబుట్టలో కూడా దొరకని అధ్వాన్నమైన పరిస్థితిని మనమంతా చూశాం' అని గుర్తు చేశారు. మేనిఫెస్టో 2024ను విడుదల చేస్తూ ఇంకా ఏమన్నారంటే..

ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో మేనిఫెస్టో..

మొట్టమొదటిసారిగా మేనిఫెస్టోను బైబిల్‌గా, ఖురాన్, భగవద్గీతలా భావిస్తూ హామీలను 58 నెలలుగా అమలు చేసిన విధానం దేశ చరిత్రలో ఎప్పటికీ చిరస్థాయిగా నిలిచిపోతుంది. ఇది 2019 నాటి మన మేనిఫెస్టో (అప్పటి మేనిఫెస్టోను చూపిస్తూ). అప్పుడు ఇచ్చిన వాగ్దానాలన్నీ ఎంతో నిష్ఠగా అమలు చేశాం. వాటిని ఏ స్థాయిలో అమలు చేశామంటే మేనిఫెస్టో ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ప్రతి ముఖ్యమైన అధికారి దగ్గర ఉంది. మన మేనిఫెస్టో రాష్ట్రంలో ప్రతి ఇంట్లో ఉంది. అక్క చెల్లెమ్మలూ ఇదిగో మా మేనిఫెస్టో. చెప్పినవన్నీ నెరవేర్చామో లేదో మీరే టిక్ చేయాలని కోరాం. మొట్టమొదటి సంవత్సరంలో 85 – 88 శాతం టిక్ చేస్తే చివరి ఏడాది నాటికల్లా 99 శాతం పైచిలుకు మేనిఫెస్టో హామీలను అమలు చేసి ప్రజల వద్దకు వెళ్లాం.

నవరత్నాల పాలన...

నవరత్నాల పాలనకు అర్థం చెబుతూ 58 నెలల కాలంలో రూ.2.70 లక్షల కోట్లు డీబీటీతో నా అక్క చెల్లెమ్మల కుటుంబాల ఖాతాల్లోకి నేరుగా వెళ్లాయి. ఇదిఒక చరిత్ర. పేదల ఆత్మగౌరవాన్ని, అవ్వాతాతల ఆత్మాభిమానాన్ని ఎరిగినవాడిగా వారి ఇంటికే పథకాలన్నీ డోర్ డెలివరీ చేసిన పరిస్థితి కూడా 58 నెలల కాలంలోనే చూశారు. 2019లో మేనిఫెస్టో విడుదల చేసేటప్పుడు మనవాళ్లే చాలామంది సాధ్యమేనా? అని నాతో అన్నారు. ఈ మాదిరిగా స్కీమ్‌లు, బటన్ నొక్కడం, ముందుగానే క్యాలెండర్‌లో ఈ నెలలో ఏ పథకం అందుతుందో ప్రకటించి సరిగ్గా అదే సమయానికి అందించడం రాష్ట్ర చరిత్రలో ఎప్పుడు జరగలేదు.



దేశ చరిత్రలో తొలిసారిగా..

ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే వేగంగా అడుగులు వేస్తూ ఆగస్టులో వలంటీర్ వ్యవస్థను తీసుకొచ్చాం. అక్టోబర్ రెండో తారీఖు కల్లా సచివాలయ వ్యవస్థను తెచ్చాం. గ్రామ స్వరాజ్యానికి అర్థం చెబుతూ లంచాలు, వివక్ష లేకుండా ప్రతి పథకాన్ని అమలు చేశాం. ఎవరైనా పొరపాటున మిస్ అయితే వారిని జల్లెడ పట్టి వెతికి మరీ మరో అవకాశం కల్పించాం. మొట్టమొదటి సారిగా ఏటా ప్రజల వద్దకు మేనిఫెస్టోను పంపించడమే కాకుండా ఎమ్మెల్యేలు గడప గడపకూ వచ్చి నేరుగా ప్రజలను కలుసుకుని వారి ఆశీర్వాదాలు తీసుకోవడం దేశ చరిత్రలో ఎప్పుడూ జరగలేదు.

2014లో బాబు మోసపూరిత హామీలు..

2014లో చంద్రబాబు ఎన్నో మోసపూరిత హామీలిస్తున్నారు. మరి మనం కూడా ఇవ్వకపోతే ఎలా? తరువాత సంగతి తరువాత చూసుకుందాం .. ముందైతే హామీలు ఇచ్చేద్దామని నా శ్రేయోభిలాషులే సలహాలు ఇచ్చారు. కానీ ఆ రోజు నేను అలా చేయలేదు. ఆరోజు కూడా చేయగలిగేవి మాత్రమే చెప్పా. అబద్ధాల్లో చంద్రబాబుతో పోటీ పడలేకపోయా. కానీ ఈరోజు గర్వపడుతున్నా. నాకు 2014లో అధికారం రాలేకపోయినప్పటికీ చరిత్ర హీనుడిగా మిగిలిపోకుండా చేయగలిగేవి మాత్రమే చెప్పి, చేసి చూపించి, మళ్లీ ప్రజల దగ్గరికి ఈరోజు ఒక హీరోలా వెళుతున్నా. ఆ ప్రభుత్వానికి – ఈ ప్రభుత్వానికి తేడా గమనించండి.

సాకులు చూపకుండా.. ప్రజలకు అండగా

ఈరోజు పేదవాళ్ల పరిస్థితి ఏమిటి? ఎలా ఉన్నారు? ఎలా బతుకుతున్నారంటే అద్భుతంగా ఉన్నారు. పాదయాత్ర సమయంలో పేదవాళ్ల పరిస్థితి ఏమిటని గమనిస్తే ... చదివించాలని ఆరాటం ఉన్నా పిల్లలను చదివించలేని పరిస్థితి. తల్లితండ్రులు ఫీజులు కట్టలేక పోవడంతో పిల్లలు ఆత్మహత్యలు చేసుకున్న పరిస్థితులను కళ్లారా చూశా. అవ్వాతాతలకు అన్ని అర్హతలు ఉన్నా నాడు పెన్షన్ రాని పరిస్థితి. ఇళ్లు ఇవ్వని పరిస్థితి. రేషన్ కావాలన్నా, మరుగుదొడ్లు కావాలన్నా, సబ్సిడీ మీద లోన్లు రావాలన్నా, ఇచ్చే అరకొర వాటికి కూడా లంచాలు, వివక్ష, రాజకీయ నాయకులు, పార్టీలు సృష్టించిన సమస్యలు, వ్యవస్థల వల్ల పేదవాడి బతుకు ఎలా అతలాకుతలం అయిందో నా కళ్లారా చూశా. 2019లో మన పార్టీ అధికారంలోకి వచ్చిన దగ్గరనుంచి ఈరోజు వరకు ప్రతి అడుగు కూడా నేను చూసిన ఆ సమస్యలకు సొల్యూషన్ వెతుకుతూ, మేనిఫెస్టోలో చేర్చి పరిష్కరించేలా 58 నెలల పాలన సాగింది. కోవిడ్ వల్ల రెండేళ్లు రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు అతలాకుతలం అయినా, ఆదాయాలు రాకపోయినా, ఖర్చులు పెరిగినా మేం సాకులు చూపలేదు. మేనిఫెస్టో అమలు చేయకుండా ఉండేందుకు కారణాలు వెతుక్కోలేదు. ఎన్ని సమస్యలున్నా, ఎక్కడా సాకులు చూపకుండా చిరునవ్వుతోనే ప్రజలకు తోడుగా, అండగా ఉన్నాం.

నవరత్నాలు ఫ్లస్



అబద్ధాలకు రెక్కలు గట్టి మోసం చేసే లక్షణం మీ జగన్‌కు లేదు. నేను చెప్పేదొక్కటే. నేను చేయలేకపోతే చేయలేనని చెబుతా. అంతే తప్ప అబద్ధాలు ఆడను. మోసం చెయ్యను. పేదలను ప్రేమించే, అభిమానించే విషయంలో మేనిఫెస్టోలో పెట్టినా, పెట్టకపోయినా జగన్ వేసినన్ని అడుగులు బహుశా రాష్ట్ర చరిత్రలో ఎవరూ వేయలేదు. వేయలేరు కూడా.

- సీఎం వైఎస్ జగన్



అంబరాన్ని అంటిన సంక్షేమ సంబరం





ఈ ఐదేళ్లలో ఎస్సీలకు డీబీటీ ద్వారా రూ.45,412 కోట్లు, నాన్ డీబీటీ ద్వారా రూ.23,469 కోట్లు

సాక్షి, అమరావతి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో 2019 నుంచి ఇప్పటివరకు అంబరాన్ని అంటేలా సంక్షేమ ఫలాలు అందాయి. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు, అగ్రవర్ణ పేదల సంక్షేమమే లక్ష్యంగా ఈ ఐదేళ్ల పాలన సాగింది. కులమతాలు, ప్రాంతాలకతీతంగా అర్హతే ప్రామాణికంగా అన్ని వర్గాల ప్రజలకు వైఎస్ జగన్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందించింది. పైసా లంచం లేకుండా, ఎలాంటి పైరవీలు, సిఫారసులకు తావులేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాలకే నగదు జమ చేసి సరికొత్త చరిత్రను సృష్టించింది. 2019 ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినవే కాకుండా చెప్పనివాటిని కూడా అమలు చేసి సీఎం వైఎస్ జగన్ చరిత్ర సృష్టించారు. రానున్న ఐదేళ్లలో రాష్ట్ర ప్రజలకు మరిన్ని సంక్షేమ ఫలాలు అందిస్తానని శనివారం 2024 ఎన్నికల మేనిఫెస్టో విడుదల సందర్భంగా ప్రకటించారు.



ఈ ఐదేళ్లలో ఎస్సీ, ఎస్టీ సంక్షేమం ఇలా..

- ఎస్సీలకు డీబీటీ ద్వారా రూ.45,412 కోట్లు, నాన్ డీబీటీ ద్వారా రూ.23,469 కోట్లు అందించింది.
- ఎస్టీలకు డీబీటీ ద్వారా రూ.13,389 కోట్లు, నాన్ డీబీటీ ద్వారా రూ.5,963 కోట్లు అందజేసింది.
- 2019 మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ఎస్సీలకు 3 (మాల, మాదిగ, రెల్లి తదితర కులాలకు) కార్పొరేషన్లు ఏర్పాటు చేసి ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్‌ను పారదర్శకంగా అమలు చేసింది.
- అసైన్డ్ భూములపై శాశ్వత హక్కులు కల్పించింది.
- 500 మంది గిరిజన జనాభా ఉన్న ప్రతి తండా, గూడెంను పంచాయతీగా వర్గీకరిస్తూ 165 గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేసింది. అంతేకాకుండా గిరిజన ప్రాంతాల్లోని 497 సచివాలయాల్లో అన్ని ఉద్యోగాలనూ స్థానిక గిరిజనులకే ఇచ్చింది.
- ఎస్సీ, ఎస్టీ కాలనీలు, గిరిజన తండాల్లో 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పించింది.
- గిరిజనుల కోసం అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం జిల్లాలను ఏర్పాటు చేసింది. ▶ పార్వతీపురం, పాడేరుల్లో 2 వైద్య కళాశాలలు, కురుపాంలో గిరిజన ఇంజనీరింగ్ కళాశాల, సాలూరులో కేంద్రీయ గిరిజన వర్సిటీ ఏర్పాటు చేసింది.
- సీతంపేట, పార్వతీపురం, రంపచోడవరం, దోర్నాల, బుట్టాయిగూడెంలో ఐదు మల్టీస్పెషాలిటీ ఆస్పత్రుల నిర్మాణం చేపట్టింది.
- అటవీ భూములను సాగు చేసుకునే గిరిజన రైతులకు ఆర్వోఎఫ్ఆర్, డీకేటీ పట్టాలిచ్చింది.

మేనిఫెస్టోలో చెప్పకపోయినా..

- మేనిఫెస్టోలో చెప్పకపోయినా ఎస్సీ, ఎస్టీలకు ముఖ్యమంత్రి జగన్ ఉప ముఖ్యమంత్రి పదవులు ఇచ్చారు.
- విజయవాడలో రూ.404 కోట్లతో 206 అడుగుల అంబేద్కర్ 'సామాజిక న్యాయ మహాశిల్పాన్ని నిర్మించారు.
- ప్రతి గ్రామంలో విలేజ్ క్లినిక్, ఫ్యామిలీ డాక్టర్, జగనన్న ఆరోగ్య సురక్షతో గిరిజనులకు మెరుగైన వైద్యం అందిస్తూ గిరిజన ప్రాంతాల్లో 24/7 వైద్య సౌకర్యం కల్పించారు.
- రాష్ట్ర స్థాయిలో చైర్మన్, ఐదుగురు సభ్యులతో ప్రత్యేక ఎస్టీ కమిషన్ ఏర్పాటు చేశారు.

వచ్చే ఐదేళ్లలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఇవి చేస్తుంది..

- మొత్తం జనాభాలో కనీసం 50 శాతం దళితులు ఉండి, 500కిపైగా దళితుల జనాభా ఉన్న ఆవాసాలను ప్రత్యేక పంచాయతీలుగా ఏర్పాటు చేస్తారు.
- ఎస్టీ కమిషన్ కొనసాగింపు

ఈ ఐదేళ్లలో బీసీ సంక్షేమం ఇలా..

- ఇప్పటికే బీసీలకు డీబీటీ ద్వారా రూ.1.28 లక్షల కోట్లు, నాన్ డీబీటీ ద్వారా రూ.53 వేల కోట్లు అందించారు.
- 175 అసెంబ్లీ, 25 లోక్‌సభ నియోజకవర్గాలు కలిపి మొత్తం 200 స్థానాల్లో దేశంలో ఎక్కడా లేనివిధంగా ఏకంగా 50 శాతం అంటే 100 సీట్లు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకే 2024 ఎన్నికల్లో కేటాయించారు.
- బీసీలను బ్యాక్ బోన్ క్లాస్‌గా తీర్చిదిద్దారు. బీసీలకు ఉప ముఖ్యమంత్రి, స్పీకర్, మంత్రి పదవులు, రాజ్యసభ సభ్యత్వాలు, నామినేటెడ్ పదవులు.. ఇలా రాజకీయ సాధికారతనూ సాకారం చేశారు.

2019 మేనిఫెస్టోలో చెప్పినట్టుగా..

- బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల రాజకీయ ఎదుగుదల కోసం అన్ని నామినేటెడ్ పదవుల్లో 50 శాతం రిజర్వేషన్లు, వారి ఆర్థిక ఎదుగుదల కోసం అన్ని నామినేటెడ్, కాంట్రాక్ట్ పనుల్లో కూడా 50 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ చట్టం చేశారు.
- బీసీ ఉప ప్రణాళిక అమలు చేశారు. శాశ్వత ప్రాతిపదికన బీసీ కమిషన్ ఏర్పాటు చేశారు.
- కుల గణన(సర్వే) చేపట్టారు.
- బీసీల్లో ఉప కులాలకు 56 కొత్త కార్పొరేషన్లు ఏర్పాటు చేశారు.
- తిరుమలలో గర్భగుడిని సన్నిధి గొల్లలు తెరిచే సంప్రదాయాన్ని పునరుద్ధరించారు.
- గొర్రెల కాపరుల చనిపోయిన ప్రతి గొర్రెకూ రూ.6 వేల బీమా వర్తింపజేశారు.
- గొర్రెల కాపరులు సహజ మరణం చెందితే వైఎస్సార్ బీమా ద్వారా రూ.లక్ష, ప్రమాదంలో చనిపోతే రూ.5 లక్షల సాయం అందిస్తున్నారు.

ఈ ఐదేళ్లలో క్రిస్టియన్ మైనార్టీల సంక్షేమం ఇలా..

- మైనార్టీ సబ్ ప్లాన్‌ను ప్రభుత్వం పారదర్శకంగా అమలు చేసింది.
- సచివాలయ స్థాయిలోనే పాస్టర్లు వివాహ రిజిస్ట్రార్ లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకోవడంతోపాటు ధ్రువపత్రం డెలివరీ అయ్యేలా సులభతరం చేసింది.
- పాస్టర్లకు మొట్టమొదటిసారిగా రూ.5 వేల గౌరవ వేతనం అందించారు. హోలీ ల్యాండ్ వెళ్లే క్రిస్టియన్లకు సాయం అందజేశారు. ▶ వైఎస్సార్ బీమా వర్తింపజేశారు.
- పాస్టర్లకు జగనన్న కాలనీల్లో ఇళ్ల స్థలాలు, ఇళ్ల నిర్మాణం.

వచ్చే ఐదేళ్లలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఇవి చేస్తుంది..

- ప్రార్థనా స్థలాల నిర్వహణకు ప్రత్యేక నిధి ఏర్పాటు చేస్తుంది.

మేనిఫెస్టోలో చెప్పకపోయినా నాయీ బ్రాహ్మణుల సంక్షేమం

- నాయీ బ్రాహ్మణులకు మేనిఫెస్టోలో చెప్పకపోయినా.. 'మంగలి' వంటి అభ్యంతరకర పదాలను నిషేధిస్తూ జీవో జారీ చేశారు. ▶ దేవాలయాల్లో క్షుర కర్మ చేసే నాయీ బ్రాహ్మణులకు కనీసం రూ.20 వేల గౌరవ వేతనం ప్రతిపాదించారు. ఆలయాల పాలక మండళ్లలో మొదటిసారిగా నాయీ బ్రాహ్మణులకు చోటు కల్పించారు.
- నాయీ బ్రాహ్మణులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేశారు.
- వారి షాపులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నారు.

ఈ ఐదేళ్లలో ముస్లిం మైనార్టీల సంక్షేమం ఇలా..

- మెనార్టీ సబ్ ప్లాన్‌ను పారదర్శకంగా అమలు చేశారు.
- 2019 మేనిఫెస్టోలో చెప్పినట్టుగా వక్ఫ్ బోర్డ్, ముస్లిం మైనార్టీల ఆస్తుల సర్వే, పరిరక్షణకు చర్యలు చేపట్టారు.
- హజ్ యాత్రకు సాయమందించారు.
- వైఎస్సార్ బీమా అందించారు.
- ఇమామ్‌లకు జగనన్న కాలనీల్లో ఇళ్ల స్థలాలు, ఇళ్లు ఇచ్చారు.
- ఇమామ్‌లకు రూ.10 వేలు, మౌజన్‌లకు రూ.5 వేలు పెంచిన గౌరవ వేతనం అందించారు.

మేనిఫెస్టోలో చెప్పకపోయినా ముస్లిం మైనార్టీలకు మేలు..

- మేనిఫెస్టోలో చెప్పకపోయినా మైనార్టీలకు ఉప ముఖ్యమంత్రి పదవి, మండలిలో డిప్యూటీ చైర్‌పర్సన్ ఇచ్చి గౌరవించారు.
- ఉర్దూను రెండో అధికార భాషగా చేశారు.
- హజ్ యాత్రకు విజయవాడ నుంచే వెళ్లేలా ఎంబార్కేషన్ పాయింట్ ఏర్పాటు చేశారు.
- ఏపీ మైనార్టీస్ కాంపోనెంట్ చట్టం చేశారు.

వచ్చే ఐదేళ్లలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఇవి చేస్తుంది..

- ప్రార్థనా స్థలాల నిర్వహణకు ప్రత్యేక నిధి ఏర్పాటు చేస్తుంది.

ఈ ఐదేళ్లలో కాపు సంక్షేమం ఇలా..

- 2019 మేనిఫెస్టోలో చెప్పినట్టుగా కాపు సంక్షేమం కోసం 5 ఏళ్లలో రూ.10 వేల కోట్లు కేటాయించి ఖర్చు చేస్తామని చెప్పినా ఇచ్చిన హామీ కంటే మిన్నగా చేశారు. ఇప్పటికే రూ.34 వేల కోట్లకు పైగా కాపు కార్పొరేషన్ ద్వారా ఖర్చు చేశారు.

మేనిఫెస్టోలో చెప్పకపోయినా..

- మేనిఫెస్టోలో చెప్పకపోయినా కాపులకు ఉప ముఖ్యమంత్రి, ఇతర కీలక మంత్రి పదవులు ఇచ్చారు.

ఈ ఐదేళ్లలో ఓసీల సంక్షేమం ఇలా..

- 2019 మేనిఫెస్టోలో చెప్పినట్లుగా కార్పొరేషన్లు ఏర్పాటు చేసి నిధులు వెచ్చించారు.
- ఆర్యవైశ్యులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేశారు.
- ఆర్యవైశ్య సత్రాలు నడిపే హక్కు వారికే అప్పగించారు.
- వచ్చే 5 ఏళ్ల కూడా వీరి సంక్షేమం ఇలాగే కొనసాగుతుంది.

ఈ ఐదేళ్లలో హిందూ దేవాలయాలకు ఇలా..

- ఇప్పటిదాకా రూ.1,376 కోట్లతో 1,056 పురాతన ఆలయాల పునరుద్ధరణ, నూతన ఆలయాల నిర్మాణం పూర్తి చేశారు.
- 2019 మేనిఫెస్టోలో చెప్పినట్టుగా అర్చకులకు రిటైర్మెంట్ విధానాన్ని రద్దు చేశారు.
- అర్చకుల వేతనాల పెంచి అమలు చేశారు.
- అర్చకులకు జగనన్న కాలనీల్లో ఇళ్ల స్థలాలు, ఇళ్ల నిర్మాణం చేశారు.

మేనిఫెస్టోలో చెప్పకపోయినా బ్రాహ్మణ సంక్షేమం..

- బ్రాహ్మణ కార్పొరేషన్‌కు నిధులు పెంచారు.
- 5,416 ఆలయాలకు నిత్య ధూప, దీప, నైవేద్యాలకు నిధులు ఇచ్చారు.
- గత ప్రభుత్వం కూల్చేసిన ఆలయాలను పునర్నిర్మించారు.
- దేవాలయ బోర్డుల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించారు.
- విజయవాడలోని కనకదుర్గమ్మ గుడిలో రూ.215 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టారు.
- శ్రీశైలం మల్లికార్జునస్వామి దేవాలయంలో రూ.175 కోట్లతో అభివృద్ధి పనులు. 5,300 ఎకరాల భూవివాదాల పరిష్కారం.

వచ్చే ఐదేళ్లలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఇవి చేస్తుంది..

- దేవాలయాల నిర్వహణకు ప్రత్యేక నిధి ఏర్పాటు చేస్తారు.

ఈ ఐదేళ్లలో కులవృత్తిదారులు, చిరు వ్యాపారుల సంక్షేమం ఇలా..

- 2019 మేనిఫెస్టోలో చెప్పినట్టుగా కులవృత్తిదారులు, చిరువ్యాపారులకు గుర్తింపు కార్డులు ఇచ్చారు. జగనన్న తోడు ద్వారా సున్నావడ్డీకే రూ.10 వేల రుణ సదుపాయం కల్పించారు. మొత్తం రూ.3,373 కోట్ల రుణ సదుపాయం అందించి 16 లక్షల మందికి మేలు చేశారు.

వచ్చే ఐదేళ్లలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఇవి చేస్తుంది..

- జగనన్న తోడు రుణ పరిమితి రూ.10 వేల నుంచి రూ.15 వేలకు తక్షణమే పెంపు. సక్రమంగా రుణాలు చెల్లించేవారికి ఏటా రూ.1,000 పెంపుతో వచ్చే 5 ఏళ్లలో గరిష్టంగా రూ.20,000 వరకు వడ్డీలేని రుణాలు అందిస్తారు.

జగనన్న చేదోడు

- షాపులున్న నాయీ బ్రాహ్మణులు, టైలర్లు, రజకులకు ఏటా రూ.10 వేల చొప్పున ఈ ఐదేళ్లలో ఒక్కొక్కరికీ రూ.50 వేల సాయమందించారు. ఇప్పటికే 3.38 లక్షల మందికి రూ.1,260 కోట్లు అందజేశారు.
- అలాగే వచ్చే ఐదేళ్లు వీరందరి సంక్షేమం ఇలాగే కొనసాగించడంతోపాటు జగనన్న చేదోడును ఇకపై రూ.1 లక్ష వరకు అందిస్తారు.

డ్రైవర్లకు మరింత భరోసా


- 'వైఎస్సార్ వాహనమిత్ర' మరింత విస్తృతం
- ఇకపై టిప్పర్, లారీ డ్రైవర్లకూ వర్తింపు
- డ్రైవర్లకు రూ.10 లక్షల వరకు ప్రమాద బీమా
- ఆటో, టాక్సీ, లారీల కొనుగోలుపై రూ.3 లక్షల వరకు వడ్డీ రాయితీ
- స్పష్టమైన హామీ ఇచ్చిన వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టో
- ఇప్పటికే 13.02 లక్షల మందికి రూ.1,302 కోట్ల పంపిణీ
- రానున్న ఐదేళ్లలో మరింత మందికి వాహనమిత్ర భరోసా

కష్టజీవులైన డ్రైవర్లకు అండగా ఉండేందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టి విజయవంతంగా కొనసాగిస్తున్న పథకం 'వైఎస్సార్ వాహనమిత్ర'. ఇంతటి విప్లవాత్మకమైన పథకాన్ని దేశంలోనే తొలిసారిగా ప్రవేశపెట్టి ఐదేళ్లు సమర్థంగా అమలు చేసిన ఈ పథకాన్ని వచ్చే ఐదేళ్లలో మరింత విస్తృతం చేసి మరింత మంది డ్రైవర్లకు ఆర్థిక సహాయం అందిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హామీ ఇచ్చారు. అంతేకాదు ప్రగతిరథ చోదకులైన డ్రైవర్లకు రూ.10 లక్షల ప్రమాద బీమా, రవాణా వాహనాల కొనుగోలుపై రూ.3 లక్షల వరకు వడ్డీ రాయితీ రూపంలో మరో రెండు వరాలు కురిపించారు. తమ బాధలు గుర్తించి అడగకుండానే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ వరాలు కురిపిస్తున్నారని డ్రైవర్లు ముక్తకంఠంతో అభినందిస్తున్నారు.

-సాక్షి, అమరావతి

ఇచ్చిన హామీ నెరవేర్చిన సీఎం జగన్

వాహనాల మరమ్మతులు, బీమా ఖర్చులు తడిసిమోపెడవుతుండటంతో డ్రైవర్లు సమస్యలు ఎదుర్కొంటున్నారన్న విషయాన్ని పాదయాత్రలో వైఎస్ జగన్ గుర్తించారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే డ్రైవర్లను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాటకు కట్టుబడి అధికారంలోకి వచ్చిన వెంటనే వైఎస్సార్ వాహనమిత్ర పథకాన్ని ప్రకటించారు. ఈ పథకం కింద అర్హులైన ఆటో, టాక్సీ, మాక్సీక్యాబ్ డ్రైవర్లకు ఒక్కొక్కరికీ ఏటా రూ.10 వేల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నారు. ఇంటింటికి రేషన్ అందిస్తున్న ఎండీయూ వాహనాల డ్రైవర్లు 9,260 మందికి కూడా ఈ పథకాన్ని వర్తింపచేయడం విశేషం. గడచిన ఐదేళ్లలో ఒక్కొక్క డ్రైవర్‌కు రూ.50 వేల చొప్పున 2.76 లక్షల మందికి రూ.1,302 కోట్లను ఆర్థిక సాయంగా ప్రభుత్వం అందజేసింది. లబ్ధిదారుల సంఖ్య ఏటా పెరుగుతున్నా ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోంది. కరోనా పరిస్థితులతో ఆర్థిక ఇబ్బందులు తలెత్తినా పేదలైన డ్రైవర్లను ఆదుకునేందుకు ప్రభుత్వం ఈ పథకాన్ని కొనసాగించింది.



రూ.10 లక్షల ప్రమాద బీమా

నిత్యం రహదారులపై తమ వాహనాలతో పరుగులు తీసే డ్రైవర్ల కుటుంబాల గురించి కూడా సీఎం జగన్ యోచించారు. ప్రమాదవశాత్తు డ్రైవర్ మృతి చెందితే వారి కుటుంబాలను ఆదుకునే బాధ్యతను ఆయన తన భుజానికెత్తుకున్నారు. ఆటో, మేక్సీక్యాబ్, టాక్సీ, టిప్పర్, లారీ డ్రైవర్లకు రూ.10 లక్షల ప్రమాద బీమా కల్పిస్తామని మేనిఫెస్టోలో హామీ ఇచ్చారు. దేశంలోనే తొలిసారిగా డ్రైవర్లకు ప్రమాద బీమా కల్పిస్తామని వైఎస్సార్‌సీపీ హామీనివ్వడం ప్రాధాన్యం సంతరించుకుంది.

టిప్పర్, లారీ డ్రైవర్లకూ వర్తింపు

ఇప్పటివరకు ఆటో, మేక్సీక్యాబ్, టాక్సీ డ్రైవర్లకే అందిస్తున్న 'వైఎస్సార్ వాహనమిత్ర' పథకాన్ని మరింత విస్తరిస్తామని సీఎం జగన్ హామీ ఇచ్చారు. టిప్పర్, లారీ డ్రైవర్లను కూడా ఈ పథకం పరిధిలోకి తీసుకువచ్చి వారికి కూడా ఆర్థిక సహాయం అందిస్తామని తెలిపారు. అంటే ప్రస్తుతం ఏడాదికి సగటున 2.76 లక్షల మందికి వర్తిస్తున్న ఈ పథకం పరిధిలోకి మరో 50 వేల మందికి పైగా డ్రైవర్లు అర్హులయ్యే అవకాశం ఉంది. ప్రభుత్వానికి ఆర్థికంగా భారమైనప్పటికీ డ్రైవర్ల సంక్షేమం కోసం సీఎం జగన్ ఈ నిర్ణయం తీసుకోవడం ప్రశంసనీయం.

వాహనాల కొనుగోలుపై రూ.3 లక్షల వరకు వడ్డీ రాయితీ

డ్రైవర్లు ఎప్పటికీ డ్రైవర్లుగానే ఉండిపోకూడదని.. వారు కూడా వాహన యజమానులు కావాలని సీఎం జగన్ ఆకాంక్ష. అందుకే ఆటో, టాక్సీ, లారీ వంటి రవాణా వాహనాలు కొనుగోలు కోసం బ్యాంకుల నుంచి రుణాలు తీసుకునే డ్రైవర్లకు రూ.3 లక్షల వరకు వడ్డీ రాయితీ అందించాలని నిర్ణయించారు. ఆ డ్రైవర్లపై వడ్డీ భారం 6 శాతం మాత్రమే ఉండేలా.. మిగిలిన వడ్డీ భారాన్ని ప్రభుత్వం భరిస్తుందని మేనిఫెస్టోలో ప్రకటించారు.

మరో 10 లక్షల పేదల ఇళ్ల నిర్మాణం

సాక్షి, అమరావతి : రాష్ట్రంలో పేదల సొంతింటి కలను సాకారం చేస్తూ వచ్చే ఐదేళ్లలో మరో 10 లక్షల ఇళ్ల నిర్మాణం చేపడతామని 2024 ఎన్నికల మేనిఫెస్టోలో సీఎం వైఎస్ జగన్ హామీ ఇచ్చారు. గడిచిన ఐదేళ్లలో నవరత్నాలు – పేదలందరికీ ఇళ్లు పథకం కింద వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం 31 లక్షల మంది పేదింటి అక్కచెల్లెమ్మలకు ఉచితంగా ఇంటి స్థలాలను పంపిణీ చేసింది. అదే విధంగా 22.5 లక్షల ఇళ్ల నిర్మాణం ప్రారంభించి, 9.2 లక్షల ఇళ్లను పూర్తి చేసింది. మిగిలిన ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి, వీటికి అదనంగా మరో 10 లక్షల ఇళ్లు నిర్మించడం ద్వారా ఏకంగా పదేళ్లలో 32.5 లక్షల ఇళ్లు పూర్తి చేస్తామని మేనిఫెస్టోలో చెప్పారు.

మధ్యతరగతి సొంతింటి సాకారం దిశగా

రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాల్లో మధ్య తరగతి కోసం దశలవారీగా ఎంఐజీ లేఅవుట్‌లను వచ్చే ఐదేళ్లలో అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఇందుకోసం ఐదేళ్లలో రూ. వెయ్యి కోట్లు ఏటా ఇస్తూ, రూ. 2 వేల కోట్లతో కార్పస్ ఫండ్‌ను సమకూరుస్తామన్నారు.

ప్రతి అడుగులో విశ్వసనీయత

మేనిఫెస్టోను పవిత్ర గ్రంథంలా భావించి అమలు చేసిన సీఎం జగన్

అధికారంలోకి వచ్చాక 99 శాతానికిపైగా హామీలు అమలు

దేశంలో మేనిఫెస్టోకు సరికొత్త నిర్వచనం చెప్పారంటూ పరిశీలకుల ప్రశంసలు

విశ్వసనీయత ఉంటేనే రాజకీయాలు చేయాలన్నది ఆయన సిద్ధాంతం..
అమలు చేయగలిగిన హామీలు ఇవ్వడం..
ఎంత కష్టమైనా వాటికి కట్టుబడటం ఆయన విధానం..
మీ బిడ్డ ప్రభుత్వం వల్ల మీ కుటుంబానికి మీకు మంచి జరిగి ఉంటేనే ఓటు వేయండని వినమ్రంగా కోరడం ఆయన నైజం..
దేశ రాజకీయాల్లో విశ్వసనీయత, నైతిక విలువలకు పట్టం కట్టిన ఏకైక నేత ముఖ్యమంత్రి జగన్.

-సాక్షి, అమరావతి



2019లో వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టోను విడుదల చేస్తున్న వైఎస్ జగన్ (ఫైల్)

ప్రజా సంకల్ప పాదయాత్రలో తాను కళ్లారా చూసినవి, ప్రజలు తన దృష్టికి తెచ్చిన సమస్యల పరిష్కారమే లక్ష్యంగా 2019 ఎన్నికల మేనిఫెస్టోను సీఎం వైఎస్ జగన్ విడుదల చేశారు. 151 శాసనసభ, 22 లోక్‌సభ స్థానాల్లో అఖండ విజయం సాధించి అధికారంలోకి వచ్చాక ఎన్నికల మేనిఫెస్టోను భగవద్గీత, ఖురాన్, బైబిల్ వంటి పవిత్రగ్రంథంలా భావించారు. మేనిఫెస్టోను అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో చిత్రపటాల రూపంలో అందుబాటులో ఉంచారు. అధికారం చేపట్టిన తొలి ఏడాదే 95 శాతం హామీలు అమలు చేసి ఎన్నికల మేనిఫెస్టోకు సరైన నిర్వచనం చెప్పారు. ఇప్పటివరకు 99 శాతానికిపైగా హామీలు అమలు చేసి దేశ రాజకీయ చరిత్రలో సీఎం జగన్ రికార్డు సృష్టించారు. నవరత్నాలు సంక్షేమ పథకాల ద్వారా గత 58 నెలల్లో పేద కుటుంబాల ఖాతాల్లో రూ.2.70 లక్షల కోట్లను నేరుగా జమ చేశారు. దేశ చరిత్రలో డీబీటీ రూపంలో ఇంత భారీ ఎత్తున ప్రజల ఖాతాల్లో నేరుగా డబ్బులు జమ చేయడం ఇదే తొలిసారి. గ్రామ, వార్డు సచివాలయాలు-వలంటీర్ల వ్యవస్థ, జిల్లాల పునర్వ్యవస్థీకరణ ద్వారా ప్రభుత్వ సేవలను ప్రజల ఇంటి గుమ్మం వద్దే అందిస్తున్నారు. విద్య, వైద్య, వ్యవసాయ, పారిశ్రామిక రంగాల్లో సంస్కరణలతో రాష్ట్రాన్ని ప్రగతిపథంలో అగ్రగామిగా నిలిపారు.

విశ్వసనీయతకు ప్రతీక..

ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేశామని.. సంక్షేమ పథకాల ద్వారా మీ ఇంటికి ఇంత మంచి చేశామని.. మీ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని కోరుతూ సీఎం జగన్ ఎమ్మెల్యేలను గడప గడపకూ పంపారు. ఇచ్చిన హామీలన్నీ అమలు చేయడంతో సీఎం జగన్ చెప్పాడంటే చేస్తాడంతే అనే నమ్మకం ప్రజల్లో బలంగా నాటుకుపోయింది. ఇది సిద్ధం సభల్లో.. మేమంతా సిద్ధం బస్సు యాత్రలో ప్రస్ఫుటితమైంది. మీ బిడ్డ పాలన వల్ల మీ కుటుంబానికి మీకు మంచి జరిగి ఉంటేనే ఓటు వేయాలని సీఎం జగన్ ఇచ్చిన పిలుపునకు జనం కెరటాల్లా కదలివస్తుండటమే అందుకు తార్కాణం.

రెండే రెండు పేజీలతో తాజా మేనిఫెస్టో..

విభజన నేపథ్యంలో 2014లో జరిగిన ఎన్నికల్లో అడ్డగోలుగా హామీలు ఇచ్చిన చంద్రబాబు నేతృత్వంలోని టీడీపీ–బీజేపీ–జనసేన కూటమి 5 లక్షల ఓట్ల తేడాతో అధికారంలోకి వచ్చింది. ఆ ఎన్నికల్లో చంద్రబాబు 650కిపైగా హామీలిచ్చి ఏ ఒక్కటీ అమలు చేయకుండా మోసం చేశారు. వంచించిన బాబుకు 2019 ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్పారు. ఇప్పుడు మళ్లీ అదే కూటమి కట్టిన చంద్రబాబు ఘోర పరాజయం తప్పదనే భయంతో మళ్లీ అడ్డగోలుగా హామీలిస్తున్నారు. సీఎం జగన్ 2019 ఎన్నికల తరహాలోనే 2024 ఎన్నికల మేనిఫెస్టోను రెండే రెండు పేజీలతో విడుదల చేశారు. పేదింటి భవిష్యత్తును మరింత గొప్పగా మార్చేందుకు నవరత్నాలు పథకాలను విస్తరించడంతోపాటు రాష్ట్రాభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను మేనిఫెస్టోలో పొందుపరిచారు.



అన్నదాత సంక్షేమానికి ఎన్నికల మేనిఫెస్టో-2024లో పెద్ద పీట వేశాం. విత్తు నుంచి విక్రయం వరకు చేయిపట్టి నడిపిస్తున్నాం. గడిచిన ఐదేళ్లుగా రైతులకు అన్ని విధాలుగా అండగా నిలుస్తూ వారి సంక్షేమానికి రూ.1,84,567 కోట్లు ఖర్చు చేశాం. ఇదే రీతిలో వచ్చే ఐదేళ్లు మరింత వెన్నుదన్నుగా నిలుస్తాం. వైఎస్సార్ రైతు భరోసా కింద ఇచ్చిన హామీకంటే మిన్నగా పెట్టుబడి సాయాన్ని మరింతగా పెంచబోతున్నాం

- వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి, ముఖ్యమంత్రి



రైతు సంక్షేమమే లక్ష్యం

రైతు భరోసా రూ.13,500 నుంచి రూ.16 వేలకు పెంపు హామీ

- గత ఎన్నికల్లో ఏటా రూ.12,500 చొప్పున 4 ఏళ్లలో రూ.50 వేలు ఇస్తామని హామీ
- ఆచరణలో ఆ మొత్తాన్ని రూ.13,500కు పెంచిన వైఎస్ జగన్ ప్రభుత్వం
- ప్రతి రైతు కుటుంబానికి ఐదేళ్లలో రూ.67,500 చొప్పున జమ
- 53.58 లక్షల రైతు కుటుంబాలకు రూ.34,228 కోట్ల లబ్ధి
- ఇప్పుడు ప్రతి రైతు కుటుంబానికి అదనంగా రూ.2,500 భరోసా
- రూ.16 వేల చొప్పున ఐదేళ్లలో ప్రతి రైతు కుటుంబానికి రూ.80 వేల లబ్ధి
- ఇలా ఈ పథకం కింద ప్రతి కుటుంబానికి రూ.1.47 లక్షల లబ్ధి





సాక్షి, అమరావతి

ఎన్నికల మేనిఫెస్టో-2024లో అన్నదాత సంక్షేమానికి సీఎం వైఎస్ జగన్ పెద్ద పీట వేశారు. విత్తు నుంచి విక్రయం వరకు చేయిపట్టి నడిపిస్తున్న సీఎం జగన్ గడిచిన ఐదేళ్లుగా రైతులకు అన్ని విధాలుగా అండగా నిలిచారు. గత 5 ఏళ్లలో రైతుల సంక్షేమానికి రూ.1,84,567 కోట్లు ఖర్చు చేశారు. ఇదే రీతిలో వచ్చే ఐదేళ్లు మరింత వెన్నుదన్నుగా నిలవబోతున్నట్టు తాజా మేనిఫెస్టో ద్వారా సీఎం వైఎస్ జగన్ అన్నదాతలకు భరోసా ఇచ్చారు. వైఎస్సార్ రైతు భరోసా కింద ఇచ్చిన హామీకంటే మిన్నగా ఇస్తున్న పెట్టుబడి సాయాన్ని మరింత పెంచబోతున్నట్టు ప్రకటించారు.

భూ సమస్యలకు పరిష్కారం

- రైతులకు ప్రతిబంధకంగా దీర్ఘకాలంగా ఉన్న అనేక భూ సమస్యలను పరిష్కరించారు. అసైన్డ్ భూములపై పూర్తి హక్కులు కల్పించారు. 22ఏ నిషేధిత భూముల జాబితా నుంచి ఈనామ్ భూములను తొలగించారు.
- భూములు లేని నిరుపేదలకు భూముల అసైన్మెంట్ చేయడం, లంక భూములు, చుక్కల భూములు, షరతులు గల పట్టాలు, ఆర్వోఎఫ్ఆర్ పట్టాలు, గిరిజనులకు ఇచ్చిన డీకేటీ భూముల పంపిణీ వంటి కార్యక్రమాల వల్ల 20.24 లక్షల మంది లబ్ధి పొందారు. ఇలా 35.45 లక్షల ఎకరాలపై వారికి హక్కులు కల్పించారు.

మత్స్యకారులకు భరోసా

- వైఎస్సార్ మత్స్యకార భరోసా ద్వారా ఇప్పటికే 5.38 లక్షల మందికి రూ.538 కోట్లు అందించారు. వరుసగా ఈ ఐదేళ్లలో ఒక్కొక్కరికి రూ. 10 వేల చొప్పున రూ. 50 వేలు లబ్ధి చేకూరింది.
- ఈ పథకాన్ని కొనసాగిస్తూ వచ్చే 5 ఏళ్లలో ఒకొక్కరికి మరో రూ. 50 వేలు అందించబోతున్నారు. ఇలా మొత్తంగా ప్రతి మత్స్యకారుడికి రూ.లక్ష వరకు లబ్ధి చేకూరనుంది.

గత మేనిఫెస్టోలో చెప్పినట్టుగా..

- డీజిల్‌పై సబ్సిడీని లీటర్‌కు రూ.6.03 నుంచి రూ.9 కి పెంచి ఇప్పటికే అందిస్తున్నారు. ఇలా ఏటా సగటున 18,549 బోట్ యజమానులకు సబ్సిడీ రూపంలో గత ఐదేళ్లలో రూ. 148 కోట్లు లబ్ధి చేకూరింది.
- వేటకు వెళ్లి ప్రమాదవశాత్తూ మరణించిన మత్స్యకారుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా రూ.10 లక్షలకు ఇప్పటికే పెంచారు. ఈ ఐదేళ్లలో వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు మృతి చెందిన 175 మంది మత్స్యకారుల కుటుంబాలకు రూ. 16.87 కోట్ల పరిహారాన్ని అందజేశారు.
- మేనిఫెస్టోలో చెప్పకపోయినప్పటికీ, మత్స్యకారుల బంగారు భవితకు 4 పోర్టులు, 10 ఫిషింగ్ హార్బర్లు, 6 ఫిష్ ల్యాండింగ్ సెంటర్లు నిర్మిస్తున్నారు.

ఇచ్చిన హామీ కంటే మిన్నగా పెట్టుబడి సాయం

- 2019 ఎన్నికలకు ముందు ఏటా రూ.12,500 చొప్పున ప్రతి రైతు కుటుంబానికి 4 ఏళ్లలో రూ. 50 వేల పెట్టుబడి సాయం అందిస్తామని హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చీ రాగానే ఈ సాయాన్ని రూ. 13,500కు పెంచడమే కాకుండా ప్రతి రైతు కుటుంబానికి 5 ఏళ్లలో రూ.67,500 చొప్పున పెట్టుబడి సాయం అందించారు. అంటే ఇచ్చిన హామీకంటే అదనంగా ప్రతి రైతుకు రూ.17,500 చొప్పున సాయం చేశారు.
- గతంలో మాదిరిగా భూ విస్తీర్ణంతో ముడిపెట్టకుండా చివరికి అరెకరం లోపు భూమి ఉన్న రైతుకు సైతం రూ.13,500 చొప్పున ఏటా పెట్టుబడి సాయం అందిస్తున్నారు.
- భూ యజమానులకే కాదు.. సెంటు భూమి కూడా లేని నిరుపేద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల కౌలు రైతులతో పాటు అటవీ భూముల సాగుదారులు (ఆర్వోఎఫ్ఆర్), దేవాదాయ భూములు సాగు చేసే వాస్తవ సాగుదారులకు వైఎస్సార్ రైతు భరోసా పేరిట ఏటా 3 విడతల్లో రూ.13,500 చొప్పున పెట్టుబడి సాయం అందిస్తున్నారు.
- ఖరీఫ్ సీజన్‌కు ముందు రూ.7,500, అక్టోబర్/నవంబర్‌లలో రూ. 4 వేలు, రబీ పంట కోత కోసే వేళ జనవరి/ఫిబ్రవరిలలో రూ.2 వేలు చొప్పున జమ చేశారు.
- గడిచిన ఐదేళ్లలో 53.58 లక్షల రైతు కుటుంబాలకు రూ.34,288.17 కోట్ల పెట్టుబడి సాయాన్ని అందించారు. అంటే ఈ ఐదేళ్లలో ఏటా సగటున రూ.6,857.63 కోట్ల సాయం చేశారు.

ప్రతి కుటుంబానికి రూ.1.47 లక్షల లబ్ధి

- వైఎస్సార్ రైతు భరోసా కింద ఏటా 3 విడతల్లో రూ.13,500 చొప్పున అందిస్తున్న పెట్టుబడి సాయాన్ని రూ.16 వేలకు పెంచబోతున్నట్టు 2024 మేనిఫెస్టోలో సీఎం జగన్ పేర్కొన్నారు. అంటే ఒక్కో రైతు కుటుంబం ఏటా రూ. 2,500 చొప్పున అదనంగా లబ్ధి పొందుతుంది.
- ఖరీఫ్ సీజన్‌కు ముందు రూ.8 వేలు, అక్టోబర్‌లో రూ.4 వేలు, జనవరిలో మరో రూ.4 వేలు చొప్పున జమ చేయనున్నట్టు ప్రకటించారు. ఇప్పటికే గత ఐదేళ్లలో ప్రతి రైతు కుటుంబానికి రూ.67,500 చొప్పున పెట్టుబడి సాయం అందించగా, రానున్న ఐదేళ్లలో ఏటా సగటున 54 లక్షల మందికి ఒక్కొక్క కుటుంబానికి రూ.80 వేలు అందించనున్నారు.
- ఇలా ఈ పథకం కింద ఒక్కో రైతు కుటుంబానికి రూ.1.47 లక్షల లబ్ధి చేకూరనుంది.

జీఎల్టీ రూపంలో ఎకరాకు రూ.8 వేల నుంచి రూ.10 వేలు లబ్ధి

- గతంలో ఎన్నడూ లేని విధంగా దళారుల ప్రమేయం లేకుండా, పొలం వద్దే ఆర్బీకేల ద్వారా ధాన్యాన్ని సేకరిస్తున్నారు. ఇలా ఐదేళ్లలో 37.73 లక్షల మంది రైతుల నుంచి 3.41 కోట్ల టన్నుల ధాన్యాన్ని సేకరించి, రైతుల ఖాతాలో రూ.65,313.21 కోట్ల నేరుగా జమచేశారు. ఇంతకు ముందు ఎన్నడూ జరగని విధంగా ధాన్యం కొనుగోలులో జీఎల్టీ పేరిట కనీస మద్దతు ధర (ఎమ్మెస్పీ)తో కలిపి రైతులకు అదనంగా చెల్లిస్తున్నారు.
- వేరే రాష్ట్రాల్లో బోనస్ మాత్రమే ఇస్తారు. కానీ మన రాష్ట్రంలో అదనంగా ఏడాది పొడవునా ఈ జీఎల్టీ ఇస్తున్నారు. ఇలా ఇప్పటివరకు రూ.341 కోట్లు రైతులకు చెల్లించారు. దీనివల్ల ప్రతి రైతుకూ ఎమ్మెస్పీకంటే అదనంగా ఎకరాకు రూ.8. వేల నుంచి రూ.10 వేలు లబ్ధి చేకూరుతోంది.
- కేంద్రం మద్దతు ధర ప్రకటించిన పంటలకు కాకుండా మరో 6 పంటలకు కూడా సీఎం వైఎస్ జగన్ కనీస మద్దతు ధర ప్రకటించారు.

కౌలు రైతుల కోసం..

భూ యజమానులకు ఇబ్బంది లేకుండా కౌలు రైతులకు పంటపై హక్కు ఉండేలా (11 నెలలకు మించకుండా) పంట సాగు హక్కుదారుల చట్టాన్ని తెచ్చారు.

- సులభతరమైన విధానంలో కౌలు రైతులకు పంట సాగుదారు హక్కు పత్రాలు (సీసీఆర్సీ) గ్రామ సచివాలయాల్లోనే జారీ చేస్తున్నారు. ఇలా 5 ఏళ్లలో 8.31 లక్షల మందికి కార్డులు ఇచ్చారు.
- దేశంలో ఎక్కడా లేని విధంగా సెంటు భూమి లేని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కౌలు రైతులతో పాటు ఆటవీ, దేవాదాయ భూముల సాగుదారులకూ రైతు భరోసాతో పాటు నవరత్నాల్లో రైతులకు అమలు చేస్తున్న అన్ని పథకాలూ వీరికీ వర్తింపజేశారు. కౌలు రైతులకు సులభంగా రుణాలు అందించేందుకు చర్యలు తీసుకున్నారు.

మేనిఫెస్టోలో చెప్పకపోయినా..

- రైతులకు విత్తనం నుంచి పంట విక్రయం వరకు అన్ని సేవలూ వారి ఊళ్లోనే అందించేందుకు 10,778 వైఎస్ఆర్ రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేశారు. వీటి ద్వారా నాణ్యమైన, సర్టిఫై చేసిన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, ఇతర సేవలు రైతు ముంగిటికి తీసుకొచ్చారు.
- నాణ్యమైన సాగు ఉత్పాదకాలు అందించేందుకు 162 కొత్త వైఎస్సార్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌లు ఏర్పాటు చేశారు. వైఎస్ఆర్ యంత్ర సేవ ద్వారా ప్రతి ఆర్బీకే స్థాయిలో ఆధునిక యంత్రాలను అతి తక్కువ అద్దెకు అందుబాటులో ఉంచారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఈ-క్రాప్ బుకింగ్ ద్వారా పంటల నమోదు చేస్తున్నారు.
- మూగజీవాలకు ఆరోగ్య భద్రత, పశు పోషకుల జీవితాలకు భరోసా కల్పించేలా వైఎస్ఆర్ పశు బీమా అమలు చేశారు. వైఎస్ఆర్ సంచార పశు ఆరోగ్య సేవ పేరిట 340 వాహనాలను అందుబాటులోకి తీసుకొచ్చారు.
- చేపలు, రొయ్యల మార్కెటింగ్‌కు 2,151 ఫిష్ ఆంధ్రా రిటైల్ దుకాణాలు ఏర్పాటు చేశారు. పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపురం సమీపంలో ఆక్వా యూనివర్సిటీ ఏర్పాటు చేశారు. ఆర్బీకే, మండల, జిల్లా స్థాయిలో వ్యవసాయ సలహా మండళ్లు ఏర్పాటు చేశారు.

భారీ ప్రాజెక్టులు.. పెద్ద ఎత్తున ఉద్యోగాలు

ఈ ఐదేళ్లలో రూ.85,543 కోట్ల పెట్టుబడులు, 28.89 లక్షల ఉద్యోగాలు

సాక్షి, అమరావతి: వచ్చే ఐదేళ్లలో రోడ్లు, సురక్షిత తాగునీరు, మౌలిక సదుపాయాలను మరింత మెరుగుపరచటంతో పాటు కొనసాగుతున్న భారీ ప్రాజెక్టులన్నిటినీ పూర్తి చేస్తామని సీఎం వైఎస్ జగన్ ప్రకటించారు. తద్వారా రాష్ట్రాన్ని మరింత ముందుకు తీసుకెళతామని 'వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ-2024 ఎన్నికల మేనిఫెస్టో' ద్వారా ప్రజలకు హామీనిచ్చారు. 2024లో వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ ఏర్పడగానే విశాఖ పరిపాలన రాజధానిగా పాలన సాగిస్తామని, రాష్ట్రాభివృద్ధికి గ్రోత్ ఇంజన్‌లా పనికొచ్చేలా విశాఖను అభివృద్ధి చేస్తామని, అమరావతిని శాసన రాజధానిగా, కర్నూలును న్యాయ రాజధానిగా అభివృద్ధి చేస్తామని స్పష్టంచేశారు. వచ్చే ఐదేళ్లు ఈ సుపరిపాలన ఇలాగే కొనసాగుతుందని మేనిఫెస్టో విడుదల సందర్భంగా ఆయన స్పష్టంచేశారు. మేనిఫెస్టోలో వచ్చే ఐదేళ్లలో పూర్తిచేయనున్న మౌలిక సదుపాయాలు, వసతులు, ప్రాజెక్టుల వివరాలివీ...

నాలుగు పోర్టులు... 10 హార్బర్లు

గత మేనిఫెస్టోలో ప్రకటించకపోయినా... రూ.20,000 కోట్లతో నాలుగు పోర్టులు, పది ఫిషింగ్ హార్బర్లు, ఆరు ఫిష్‌ల్యాండింగ్ కేంద్రాల నిర్మాణం జరుగుతోంది. నాలుగు పోర్టుల్లో మూడింటిని రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తుండగా... ఒకటి ప్రయివేటు రంగంలో నిర్మితమవుతోంది. ఇవన్నీ ఒకటిరెండేళ్లలో పూర్తవుతాయి. ఇక రూ.4,592 కోట్లతో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం రూపుదిద్దుకుంటోంది. దీనిపనులు వాయువేగంతో జరుగుతున్నాయి. మరో 18 నెలల్లో ఇది పూర్తయి అందుబాటులోకి వస్తుంది. 17 మెడికల్ కాలేజీలు నిర్మాణం చేపట్టాం. వాటితో పాటు 'నాడు- నేడు' కింద ప్రభుత్వ స్కూళ్లు, ఆసుపత్రులతో పాటు అంగన్ వాడీలు, హాస్టళ్ల రూపురేఖలు కూడా మారుస్తాం. పేదలందరికీ ఇళ్ల స్థలాలిచ్చి... వాటిలో ఇళ్ల నిర్మాణానికి మొదలు పెట్టిన విప్లవాన్ని పూర్తి చేస్తాం.

ఆ ప్రాంతాల్లో...సురక్షిత త్రాగునీరు

వచ్చే ఐదు సంవత్సరాలలో సురక్షితమైన తాగునీరుపై అందించటంపై ప్రత్యేకమైన శ్రద్ధ పెట్టబోతున్నాం. వాటర్ గ్రిడ్‌ను అనుసంధానిస్తూ... కాలుష్యభరితమైన నీటి స్థానంలో సురక్షితమైన నీటిని అందించే ప్రయత్నాలు చేస్తున్నాం. ఇప్పటికే పలాస, ఇచ్ఛాపురం ప్రాంతాల్లో రూ.785 కోట్లతో సురక్షితమైన సర్ఫేస్ వాటర్‌ను అందించాం. దీనివల్ల కిడ్నీ వ్యాధులతో సతమతమవుతున్న ప్రాంతానికి మేలు జరుగుతోంది. వెలిగొండ ప్రాజెక్టుకు సంబంధించి 2 టన్నెల్స్ పూర్తి అయ్యాయి కనుక, ప్రకాశం జిల్లాకు సంబంధించి ఫ్లోరైడ్ బాధిత ప్రాంతాలకు ఊరట కలుగుతుంది. వీటన్నిటిని ఒక గ్రిడ్ ద్వారా కనెక్ట్ చేస్తే ఈ ప్రాంతాలకూ శాశ్వతంగా మేలు జరుగుతుంది. తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాలో కూడా రొయ్యల చెరువులున్న ప్రాంతాల్లో కొన్ని చోట్ల నీరు విషతుల్యమవుతున్న సందర్భాలున్నాయి. అక్కడ కూడా నీటి సమస్యను పరిష్కరించి సురక్షితమైన తాగునీరు అందించేలా ప్రత్యేకమైన చర్యలు తీసుకుంటున్నాం.

కొత్త రోడ్లు, రోడ్ల మరమ్మతులకు ప్రాధాన్యం

కొత్త రోడ్లు వేయటం, రోడ్ల మరమ్మతులపై ప్రత్యేక దృష్టి పెడుతున్నాం. నిజానికి రోడ్లు వేయటం, మరమ్మతులు చేయటంలో 2014-19 మధ్య చంద్రబాబు నాయుడి ప్రభుత్వం రూ.26 వేల కోట్లు ఖర్చు చేసింది. కానీ ఈ ప్రభుత్వం ఏకంగా రూ.43 వేల కోట్లు ఖర్చు చేసింది. కాకపోతే చంద్రబాబు హయాంలో ఐదేళ్లూ కరువు పరిస్థితులే. వర్షాలు పెద్దగా పడలేదు. కానీ ఈ ప్రభుత్వ కాలంలో మంచి వర్షాలు పడ్డాయి. మంచి వర్షాల వల్ల రైతులకు మంచే జరిగింది. కానీ దాని ప్రభావం రోడ్లపై కాస్త ఎక్కువగా కనిపించింది. ఈ కారణంతో రోడ్ల విషయంలో అనుకున్న స్థాయిలో అభివృద్ధి కనపడక పోయి ఉండవచ్చు. అందుకని రోడ్లపై ప్రత్యేక ధ్యాస పెట్టబోతున్నాం.

ప్రాధాన్యం మేరకు జల యజ్ఞం

జలయజ్ఞానికి సంబంధించిన ప్రాజెక్టులను ప్రాధాన్య క్రమంలో పూర్తి చేస్తాం. ఇప్పటికే రిజర్వాయర్ల కెపాసిటీని పెంచాం. చిత్రావతితో పాటు, వెలిగొండ రెండు టన్నెల్స్ పూర్తి చేయడం, అవుకు రెండు టన్నెల్స్ పూర్తి కావడంతో పాటు రాయలసీమ లిఫ్ట్ కూడా త్వరలో పూర్తి చేయబోతున్నాం. పోలవరాన్ని కూడా త్వరలో పూర్తి చేస్తాం. వీటన్నిటిని ప్రణాళిక బద్ధంగా పూర్తి చేస్తాం.

- 17 వేల రెవెన్యూ పంచాయతీలకు గాను దాదాపు 6 వేల రెవెన్యూ పంచాయతీలలో రీ సర్వే పూర్తయింది. మిగిలినవి కూడా పూర్తి చేస్తాం.
- ఆక్వా యూనివర్సిటీ పూర్తి చేస్తాం. కర్నూల్ లో లా యూనివర్సిటీ పూర్తి చేస్తాం. డాక్టర్ అబ్దుల్ హక్ యూనివర్సిటీ కూడా పూర్తి చేస్తాం.
- గిరిజన ఇంజనీరింగ్ కాలేజ్, గిరిజన యూనివర్సిటీ రెండు కూడా పనులు వేగంగా జరుగుతున్నాయి. ఇది కూడా త్వరగా పూర్తి చేస్తాం.
- ఇప్పటికే మొదలుపెట్టిన అగ్రి టెస్టింగ్ ల్యాబ్ లు, కోల్డ్ స్టోరేజ్ లు, గోడౌన్లు, ఫుడ్ ప్రాసెసింగ్ సెంటర్లు అవి కూడా పూర్తి అవుతాయి. ఎడెక్స్ ద్వారా మరిన్ని ఆన్‌లైన్ వర్టికల్స్‌ను అందుబాటులోకి తెస్తాం. ప్రపంచ ప్రఖ్యాత యూనివర్సిటీల నుంచి ఈ కోర్సులు పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్లు అందజేస్తూ... డిగ్రీలో కోర్సులను అనుసంధానం చేసే కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకుపోతాం. ఇప్పటికే ఉన్న ఇంగ్లీష్ మీడియంతో పాటు ఏటా ఒక తరగతికి ఐబీ సిలబస్‌ను అమలు చేసుకుంటూ వెళతాం.

స్మార్ట్ సిటీలుగా జిల్లా కేంద్రాలు

రోడ్లు, పార్కులు, డ్రైనేజీల వంటి మౌలిక సదుపాయాలతో జిల్లా కేంద్రాలను స్మార్ట్ సిటీలుగా అభివృద్ధి చేసే దిశగా అడుగులు వేస్తున్నాం. దీనికోసం రూ.2,000 కోట్లు కేటాయించి ఆ వసతులన్నీ వచ్చేలా అడుగులు పడుతున్నాయి. ప్రతి జిల్లాలో ప్రభుత్వ- ప్రయివేటు భాగస్వామ్యంతో ఒక ఇండస్ట్రియల్ పార్క్‌ను అభివృద్ధి చేస్తున్నాం. ఎంఎస్ఎంఈలకు ఇప్పటికే రెండుసార్లు ప్రోత్సాహకాలను అందించాం. ఇకపై ప్రతి సంవత్సరం ఇచ్చే విధంగా అడుగులు ముందుకు వేస్తాం.

ప్రభుత్వోద్యోగులకు సొంత జిల్లాల్లో ఇళ్ల స్థలాలు

ఉద్యోగుల పిల్లల విదేశీ విద్యకు రూ.10 లక్షల వరకు తీసుకునే రుణంపై వడ్డీ చెల్లింపు

సాక్షి, అమరావతి: వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టోలోప్రభుత్వోద్యోగులకు పెద్దపీట వేశారు. ఇల్లులేని ప్రభుత్వోద్యోగులకు వారి సొంత జిల్లాలోనే ఇళ్ల స్థలాలిస్తామని హామీ ఇచ్చింది. ఈ స్థలాలకయ్యే ఖర్చులో 60 శాతాన్ని ప్రభుత్వమే భరిస్తుందని శనివారం విడుదల చేసిన ఈ మేనిఫెస్టోలో తెలిపారు. జగనన్న విదేశీ విద్యా దీవెనకు ఎంపిక కాని ప్రభుత్వోద్యోగుల పిల్లలకు ఈ ఏడాది నుంచి వారు తీసుకునే విదేశీ విద్య రుణంలో రూ.10 లక్షల వరకు ఉన్న మొత్తంపై పూర్తి వడ్డీని ప్రభుత్వం భరిస్తుంది. ఆ కోర్సు పూర్తయ్యే వరకూ లేదా గరిష్ఠంగా ఐదేళ్లపాటు ఇలా వడ్డీని ప్రభుత్వమే చెల్లిస్తుంది. అలాగే, రూ.25 వేల వరకు జీతం పొందే ఆప్కాస్, అంగన్‌వాడీలు, ఆశావర్కర్లు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల కుటుంబాలు విద్య, వైద్యం, ఇళ్లకు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో వారికి అన్ని నవరత్న పథకాలు వర్తింపజేస్తామని ప్రకటించింది.

స్విగ్గీ, జొమాటో డెలివరీ బాయ్స్‌కు బీమా

వైఎస్సార్ జీవన బీమా ద్వారా సహజంగా మృతిచెందిన వారికి, శాశ్వతంగా వికలాంగులైన వారికి రూ.5 లక్షల సాయం అందించిన ప్రభుత్వం వచ్చే ఐదేళ్లలో గిగ్ వర్కర్లకూ దాన్ని వర్తింపజేస్తామని ప్రకటించింది. అంటే.. స్విగ్గీ, జొమాటో, అమెజాన్ వంటి సంస్థల్లో పనిచేసే డెలివరీ బాయ్స్ ప్రమాదవశాత్తూ మృతిచెందితే వారికి రూ.5 లక్షల బీమా ప్రభుత్వం కల్పిస్తుంది.

జర్నలిస్టుల ఇళ్ల ఖర్చులో 60 శాతం ప్రభుత్వమే భరిస్తుంది..

ఇక జర్నలిస్టులకిచ్చే ఇళ్ల స్థలాల కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ప్రభుత్వం అందుకయ్యే ఖర్చులో 60 శాతాన్ని భరిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది.

వైఎస్సార్ లా నేస్తం

వైఎస్సార్ లా నేస్తం ద్వారా జూనియర్ న్యాయవాదులకు మూడేళ్లపాటు ప్రతి నెలా రూ.5 వేల స్టైఫండ్ చొప్పున 6 నెలలకోసారి రూ.30 వేల చొప్పున ఇప్పటికే ఇస్తున్నారు. ఐదేళ్లలో ఇప్పటికే 5,781 మందికి సుమారు రూ.42 కోట్ల ఆర్థిక భరోసా ఇచ్చారు. వచ్చే ఐదేళ్లూ ఈ పథకాన్ని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం కొనసాగించనుంది.

చేనేతలకు రూ.2.40 లక్షలు


ఈ ఐదేళ్లలో నేతన్నల సంక్షేమం, అభివృద్ధి కోసం ఇప్పటికే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రూ.3,706 కోట్లు ఖర్చు చేసింది. మగ్గం ఉన్న ప్రతి చేనేత కుటుంబానికి ఏటా రూ.24 వేల చొప్పున ఐదేళ్లలో ఇప్పటికే రూ.1.20 లక్షలు అందించింది. ఈ పథకాన్ని కొనసాగిస్తూ వచ్చే ఐదేళ్లలో మరో రూ.1.20 లక్షలు అందించనుంది. మగ్గం ఉన్న ప్రతి చేనేత కుటుంబానికీ మొత్తంగా రూ.2.40 లక్షల లబ్ధి చేకూరనుంది.

సుపరిపాలన దిశగా..

లంచాలు, అవినీతి, వివక్ష లేకుండా కుల, మత, పార్టీలు, ప్రాంతాలకు అతీతంగా 2019 నుంచి సుపరిపాలన అందిస్తోంది. అప్పటి మేనిఫెస్టోలో చెప్పినట్టు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి పార్లమెంట్ నియోజకవర్గాన్ని జిల్లాను చేసింది. ప్రభుత్వ పథకాలతోపాటు రేషన్ బియ్యాన్ని డోర్ డెలివరీ చేసి మాట నిలబెట్టుకుంది. గ్రామ, వార్డు సచివాలయాలతో గ్రామ స్వరాజ్యాన్ని తీసుకొచ్చింది. 50-70 ఇళ్లకు ఒక వలంటీర్‌ను నియమించింది. పథకాలకు సంబంధించిన సమస్యలేవైనా 72 గంటల్లోనే పరిష్కరించే వ్యవస్థను నెలకొల్పింది. 6 నెలలకు ఒకసారి బై యాన్యువల్ శాంక్షన్స్ చేసింది. ఫ్రీ జోన్‌గా రాజధాని ప్రాంతం, వికేంద్రీకరణ లక్ష్యంగా 3 ప్రాంతాల అభివృద్ధిని చేపట్టింది.

వ్యవసాయ విద్యుత్‌కు భరోసా

- రానున్న రోజుల్లోనూ రైతులకు ఉచితంగా కరెంట్
- పగటి పూటే 9 గంటలు నిరంతరాయంగా సరఫరా
- రాష్ట్రంలోని 19.92 లక్షల పంపుసెట్లకు నాణ్యమైన విద్యుత్
- మేనిఫెస్టోలో సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హామీ



సాక్షి, అమరావతి: భవిష్యత్‌లోనూ రాష్ట్రంలోని 19.92 లక్షల పంపుసెట్లకు ఉచిత విద్యుత్ సరఫరాలో ఎలాంటి ఢోకా ఉండదని వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టోలో సీఎం వైఎస్ జగన్ స్పష్టం చేశారు. ఆయన అధికారం చేపట్టిన నాటినుంచీ వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తున్నారు. గత ప్రభుత్వం దిగిపోతూ అంటగట్టిన రూ.8,559 కోట్ల వ్యవసాయ విద్యుత్ సబ్సిడీ బకాయిలను కూడా చెల్లించింది. రైతులకు నాణ్యమైన విద్యుత్‌ను అందించడం కోసం వ్యవసాయానికి ప్రత్యేక ఫీడర్లను కూడా రూ.1,700 కోట్లతో ఏర్పాటు చేసింది. ఉచిత విద్యుత్‌కు ఏటా దాదాపు 15 వేల మిలియన్ యూనిట్ల విద్యుత్ అవసరమవుతుంటే.. దానికయ్యే వ్యయాన్ని ప్రభుత్వం సబ్సిడీగా డిస్కంలకు చెల్లిస్తోంది. దీంతోపాటు వ్యవసాయ రంగానికి ప్రత్యేక డిస్కంను ప్రభుత్వం ఏర్పాటు చేస్తోంది. 30 ఏళ్లపాటు వైఎస్సార్ ఉచిత వ్యవసాయ విద్యుత్ పథకాన్ని కొనసాగించడం కోసం సోలార్ పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ (సెకీ) నుంచి 7 వేల మెగావాట్ల సౌర విద్యుత్‌ను కొనుగోలు చేసేందుకు ఒప్పందం కుదుర్చుకుంది. పంపుసెట్లకు స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (డీబీటీ) పథకం కింద రైతు వాడిన విద్యుత్‌కు ప్రభుత్వమే నెలనెలా బిల్లు చెల్లిస్తుంది. మీటర్లకు గానీ, నెల నెల బిల్లుకు గానీ రైతులు ఒక్క రూపాయి కూడా చెల్లించనవసరం లేదని చెప్పింది. తద్వారా వచ్చే ఐదేళ్లూ వ్యవసాయ రంగానికి పగటి పూట నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ ఉచితంగా అందించనుంది.

ప్రత్యేక పంచాయతీలతో దళితులకు మరింత గుర్తింపు

- జనాభాలో 50 శాతం దళితులు.. 500కు పైగా ఆవాసాలుంటే ప్రత్యేక పంచాయతీ
- మేనిఫెస్టోలో ప్రకటించిన సీఎం వైఎస్ జగన్

సాక్షి, అమరావతి: ప్రత్యేక పంచాయతీల ఏర్పాటు ద్వారా దళితులకు మరింత గుర్తింపునిచ్చేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ హామీ ఇచ్చారు. ఇప్పటికే గిరిజనులకు ఉన్న ఈ అవకాశాన్ని దళితులకు కూడా కల్పించనున్నారు. 500 మంది గిరిజన జనాభా ఉన్న ప్రతి తండా, గూడెంను పంచాయతీలుగా వర్గీకరిస్తూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం గతంలో నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే 165 గిరిజన గ్రామ పంచాయతీలను ఏర్పాటు కూడా చేసింది. అలాగే గిరిజన ప్రాంతాల్లోని 497 సచివాలయాల్లో అన్ని ఉద్యోగాలూ స్థానిక గిరిజనులకే ఇచ్చింది. ఇదే తరహాలో దళితులకు కూడా పంచాయతీలు ఏర్పాటు చేస్తామని సీఎం జగన్ వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టోలో ప్రకటించారు. మొత్తం జనాభాలో కనీసం 50 శాతం దళితులు ఉండి, దళిత జనాభా 500కు పైన ఉన్న ఆవాసాలను ప్రత్యేక పంచాయతీలుగా ఏర్పాటు చేస్తామని తెలిపారు. దీని వల్ల స్థానిక పరిపాలన, నామినేటెడ్ పోస్టులు, పనులు, ఉద్యోగాల్లో దళితులకు అధిక ప్రాధాన్యత దక్కుతుంది.

బడుగుల ఇంట విద్యుత్ వెలుగులు

సాక్షి, అమరావతి: నిరంతరం ఎస్సీ, ఎస్టీల సంక్షేమం కోసం పరితపించే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తాను మాటలు చెప్పే మనిషిని కాదని.. చేతల్లో వారి సంక్షేమానికి కృషి చేస్తున్నారు. 'నా ఎస్సీలు.. ఎస్టీలు' అని బహిరంగ సభల్లో సైతం వాళ్లు నావాళ్లు అని గర్వంగా చెప్పుకోగలుగుతున్నారు. అదే స్ఫూర్తిని కొనసాగిస్తూ.. ఎస్సీ, ఎస్టీల జీవితాల్లో విద్యుత్ వెలుగులను మరో ఐదేళ్లు ప్రసరింపజేస్తామని మేనిఫెస్టోలో ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీలకు ఆదుకోవడానికి నెలకు 200 యూనిట్ల వరకు ఉచితంగా ఇస్తున్న విద్యుత్‌ను ఇక ముందు కూడా అందిస్తామని సీఎం వెల్లడించారు. ఈ పథకం ద్వారా లబ్ధి పొందేందుకు ఇప్పటికే 22,31,549 మంది వినియోగదారులు అర్హత సాధించారు. నాయీ బ్రాహ్మణుల షాపులకు 200 యూనిట్ల వరకూ విద్యుత్‌ను ఉచితంగా అందించనున్నట్టు మేనిఫెస్టోలో సీఎం జగన్ స్పష్టం చేశారు. ఈ పథకం ద్వారా ఇంధన వినియోగ చార్జీలతో పాటు, ట్రూ-అప్, ఎఫ్‌పీపీసీఏ చార్జీలను కూడా ప్రభుత్వమే భరించనుంది.

వైరల్

నయన సజనిక్రిష్ణ తార



మనిషిని పోలిన మనుషులు ఏడుగురు ఉంటారట. అయితే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) పుణ్యమా అని అది ఇప్పుడు కోట్లకు చేరింది. ఎందుకంటే ఇద్దరి మధ్య ఏ కాస్త పోలిక ఉన్నా 'అచ్చం అలాగే' అనే భ్రమ కల్పిస్తున్నారు. తాజా విషయానికి వస్తే... నయనతారలా కనిపిస్తున్న సజనిక్రిష్ణ వీడియో వైరల్ అయింది. ఈ వీడియోలో నయనతారలాగే ఒక పాటకు లిప్–సింక్ చేసింది సజనిక్రిష్ణ. ఎక్స్‌ప్రెషన్స్ అచ్చం నయనతార లాగే ఉన్నాయి. 'నెక్స్ట్ నయనతార' 'మీకు సినిమా అవకాశాలు రావడం ఖాయం' అంటూ నెటిజనులు సజనిక్రిష్ణకు కితాబు ఇచ్చారు. కొందరు మాత్రం 'ఈ ఏఐ కలికాలంలో ఏది నిజమో? ఏది అబద్ధమో తెలియకుండా ఉంది!' అని కామెంట్ సెక్షన్‌లో సందేహాన్ని వెలిబుచ్చారు.

ఇంటర్‌నెట్‌లో హల్‌చల్ చేయడం సజనిక్రిష్ణకు ఇదే మొదటిసారి కాదు.

కొన్ని రోజుల క్రితం ఒక సినిమాలోని డైలాగ్‌ను మిమిక్ చేస్తున్న వీడియో వైరల్ అయింది.

మండే ఎండల్లో చల్లని మానవత్వం



ఎండలు మండిపోయే ఈ కాలంలో కాసేపు బయటికి పోవాలంటేనే భయపడే పరిస్థితి. అయినప్పటికీ రెక్కాడితే కాని డొక్కాడని పేదలకు ఎండ బాధలు తప్పవు. ఎండలో రోడ్డు పక్కన పువ్వులు అమ్ముకుంటున్న ఒక వృద్ధురాలిని చూసి చలించిపోయిన ఒక వ్యక్తి తన కుమారుడితో కలిసి ఆమెకు కొన్ని గిఫ్ట్స్‌తో పాటు గొడుగు ఇచ్చాడు. తరువాత పిల్లాడు ఆ బామ్మ కాళ్లకు నమస్కరించాడు. సంబరంతో తబ్బిబ్బైపోయిన బామ్మ పిల్లాడిని 'చల్లగా ఉండు నాయనా' అని అశీర్వదించి అరటిపండు ఇచ్చింది. మానవత్వానికి అద్దం పట్టే ఈ వీడియో వైరల్ అయింది.

ఉద్యోగ రాజీనామా సంబరం

ఉద్యోగం వస్తే సంబరాలు జరుపుకోవడం వింతేమీ కాదు. ఉద్యోగానికి రాజీనామా చేసి 'నా సామిరంగ' అంటూ సంబరాలు చేసుకోవడమే వింత. ఈ వింతే ఈ వీడియోను వైరల్ చేసింది. విషయంలోకి వస్తే...

పుణెకు చెందిన అంకిత్ మూడు సంవత్సరాలు ఒక కంపెనీలో సేల్స్ అసోసియేట్‌గా ఉద్యోగం చేశాడు.

గొర్రె తోకే కాదు తన



జీతం కూడా బెత్తెడే, అది ఎప్పటికీ పెరగదు... అనే సత్యం అతడికి బోధపడింది.

దీంతో ఉద్యోగానికి రాజీనామా చేయడమే కాదు తన రాజీనామా పర్వాన్ని మేళతాళాలతో వేడుక చేసుకున్నాడు.

క్షణాలలో యుగాల సంతోషం

ఒకోసారి చిన్న చిన్న అంశాలు కూడా వీడియో వైరల్ కావడానికి కారణం అవుతాయి అని చెప్పే వీడియో ఇది. ముంబైలో 'లతా దీనానాథ్ మంగేష్కర్' పురస్కారాన్ని ఉషా మంగేష్కర్ ద్వారా అందుకున్నాడు బిగ్ బి అమితాబ్. స్టేజీపై ఉన్న అమితాబ్ దివ్యాంగురాలైన ఒక అమ్మాయి తన దగ్గరకు వస్తుండడాన్ని గమనించి తనే ఎదురువెళ్లి ఆమెను ప్రేమగా పలకరించాడు. ఆమె అమితాబ్ కాళ్లకు నమస్కరించగా, రెండు చేతులు జోడిస్తూ చిరునవ్వుతో బిగ్ బి ప్రతి నమస్కారం చేశాడు. బిగ్ బితో మాట్లాడిన క్షణాల వ్యవధి ఆ అమ్మాయి ముఖంలో యుగాల సంతోషాన్ని తీసుకువచ్చింది.



జైల్ మేన్ జైల్ ఉమన్



ఇన్‌స్టాలో ఫాలోయెర్స్‌ను పెంచుకోవడానికి ఇన్‌ఫ్లూయెన్సర్లు తలతిక్క వేషాలేస్తున్నారు. ఢిల్లీకి చెందిన ఒక ఇన్‌ఫ్లూయెన్సర్ల జంట స్పైడర్ మేన్, స్పైడర్ ఉమన్ పేరుతో ఢిల్లీలో చక్కర్లు కొట్టింది. పోలీసులు వారికి ఫైన్ వేశారు. నెక్స్ట్ జైలే అంటున్నారు.

ఆదిత్యా అనే కుర్రాడికి గట్టిగా చూస్తే 9 వేల మంది ఫాలోయెర్స్ ఉన్నారు ఇన్‌స్టాలో. దానిని పెంచుకోవడానికి స్పైడర్ మేన్ వేషం వేసుకుని ఢిల్లీలో బైక్ ఎక్కి తిరుగుతుంటాడు. ఒక్కోసారి ఆ వేషంలోనే ఉల్లిపాయలు అమ్మి కొంత వినోదం సృష్టించాడు. అక్కడికి పర్లేదు కాని తాజాగా మరో అమ్మాయిని స్పైడర్ ఉమన్‌గా తయారు చేసి బైక్ వెనుక కూచోబెట్టుకుని ద్వారకా (సౌత్‌వెస్ట్ ఢిల్లీ) రోడ్ల మీద చక్కర్లు కొట్టాడు. ఈ వీడియో వైరల్ అయ్యింది. పోలీసులు వెంటనే లెక్క చూశారు. వాళ్లతో వ్యవహారం మామూలుగా ఉండదుగా. బైక్‌కు నంబర్ ప్లేట్ లేదు, రియర్ మిర్రర్ లేదు. డ్రైవింగ్ లైసెన్స్ లేదు. హెల్మెట్లు లేవు. వెంటనే పోలీసులు బైక్ మీద ఉన్న ఇద్దరినీ, ఈ తతంగం షూట్ చేసిన మరో వ్యక్తిని స్టేషన్‌కు పట్టుకు వచ్చారు. మోటార్ వెహికల్ యాక్ట్ ప్రకారం అరెస్ట్ చేసి స్టేషన్ బెయిల్ మీద విడిచి పెట్టారు. అంతే కాదు భారీ ఫైన్ కూడా వేశారు. రేపు జడ్జిగారికి తిక్క పుడితే స్పైడర్ మేన్ కాస్త జైల్ మేన్ కాకతప్పదు.

హాయ్... నా పేరు లయన్ కుమారి



పిల్లల్లో ఉండే సహజమైన క్రియేటివిటీకి అద్దం పట్టే ఈ వీడియో క్లిప్ ఇంటర్‌నెట్‌లో హల్‌చల్ చేస్తోంది. రిలే కే స్కాట్ అనే చిన్నారి సింహగర్జనను పర్‌ఫెక్ట్‌గా ఇమిటేట్ చేసి నెటిజనుల చేత జేజేలు అందుకుంటోంది.

'మా ఇంట్లోకి సింహం దూరిందని భయపడ్డాను' అంటుంది రిలే తల్లి చమత్కారంగా. ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన కొద్ది కాలంలోనే ఈ వీడియో క్లిప్ 2 మిలియన్‌ల వ్యూస్‌ను సొంతం చేసుకుంది.

అమ్మా.. నాన్న వచ్చారు!

సినిమాలను తలపించే సూపర్ వైరల్ సీన్ ఇది. మధ్యప్రదేశ్‌లోని రంజ్రా గ్రామంలో జరుగుతున్న ఒక వివాహ వేడుకలోకి ఒక డేగ వచ్చింది. విశేషం ఏమిటంటే పెళ్లితంతు పూర్తయ్యే వరకు ఈ డేగ ఒక కుర్చీలో కూర్చొని ఉంది. చనిపోయిన వధువు తండ్రి డేగ రూపంలో వచ్చి కుమార్తెను ఆశీర్వదించాడని స్థానికులు భావోద్వేగానికి గురయ్యారు.

పెళ్లికి ముందు వధువు తండ్రి జలమ్‌సింగ్ ఒక యాక్సిడెంట్‌లో చనిపోయాడు. పెళ్లి డేట్ ఫిక్స్ చేసి, శుభలేఖలు పంచిన తరువాత... పెళ్లి వాయిదా వేయడం బాగుండదని భావించారు బంధుమిత్రులు.

దీంతో సింపుల్‌గా పెళ్లి జరిపించారు.

'జలమ్‌సింగ్ తన కుమార్తె పెళ్లి వేడుకను చూడడానికి డేగ రూపంలో వచ్చాడు' అనేది మూఢనమ్మకమా, ఆధారం లేని ఊహా అనే విషయం పక్కన పెడితే పెళ్లిలో కనిపించిన డేగ ఫోటోలు చాలామందికి కళ్లలో నీళ్లు తెప్పిస్తున్నాయి.



హెల్త్

ఈ ఎండల్లో కిడ్నీ ఎమర్జెన్సీల నివారణ ఇలా..!



ఈ ఎండలతో దేహానికి వడదెబ్బ లాంటి ప్రమాదాలు పొంచి ఉన్నట్టే మూత్రపిండాల (కిడ్నీల)కు సంబంధించి కూడా కొన్ని సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉంది. 'అక్యూట్ కిడ్నీ ఇంజ్యూరీ' (ఏకేఐ), మూత్రవ్యవస్థలో రాళ్లు ఏర్పడే'యూరోలిథియాసిస్', కొన్నిరకాల మూత్రసంబంధమైన ఇన్ఫెక్షన్లు, వడదెబ్బ కారణంగా ఏర్పడే కిడ్నీ సమస్యలు ఇందులో కొన్ని. ఈ మెడికల్ ఎమర్జెన్సీ సమయాల్లో ఏం చేయాలి, ఎలా ఎదుర్కోవాలి వంటి వాటి గురించి తెలిపే కథనమిది.

ఏప్రిల్ నెల ఇంకా ముగియక ముందే... నమోదవుతున్న ఉష్ణోగ్రతల తీవ్రత 40 డిగ్రీలకు పైమాటే. దాంతో డీహైడ్రేషన్ వల్ల సమస్యలకు గురయ్యే కీలక అవయవాల్లో కిడ్నీలు ముఖ్యమైనవి.

కిడ్నీపై దుష్ప్రభావాలిలా...

● **అక్యూట్ కిడ్నీ ఇంజ్యూరీ (ఏకేఐ):** దేహంలో నీరు తగ్గినప్పుడు రక్తం చిక్కబడి, రక్తప్రవాహ వేగమూ మందగిస్తుంది. ఫలితంగా అన్ని అవయవాలకు లాగే కిడ్నీకి అందే రక్త పరిమాణం కూడా తగ్గుతుంది. దాంతో దేహంలో పేరుకుపోయే వ్యర్థాలను బయటకు పంపే వేగమూ తగ్గుతుంది. దాంతో కిడ్నీల పనితీరులో అకస్మికంగా మార్పులు వచ్చి, అస్తవ్యస్తంగా పని చేస్తాయి. ఈ కండిషన్ పేరే 'అక్యూట్ కిడ్నీ ఇంజ్యూరీ'. దీని దశలు:



ఆలిగ్యూరిక్ ఫేజ్: ఈ దశలో యూరిన్ ఔట్‌పుట్ బాగా తగ్గి, కిడ్నీల్లోని రీనల్ ట్యూబ్యూల్స్ అనే సన్నటి నాళాలు దెబ్బతింటాయి.

డైయూరెటిక్ ఫేజ్: ఈ దశలో కిడ్నీ తనను తాను రిపేర్ చేసుకునేందుకు ప్రయత్నిస్తుంది.

రికవరీ ఫేజ్: ఒకవేళ తగినన్ని నీళ్లు, ద్రవాహారం అంది రీ–హైడ్రేషన్ జరిగితే...కిడ్నీల పనితీరు మెరుగయ్యే అవకాశం ఉంది.

ఏకేఐ లక్షణాలు...

● మూత్రం తక్కువగా రావడం. ● ఒంట్లో వాపు ● వికారం ● తీవ్రమైన నిస్సత్తువ, అలసట ● శ్వాస వేగంగా తీసుకుంటూ ఉండటం... సరిగా అందకపోవడం.

చికిత్స... ఇది పరిస్థితి తీవ్రత మీద ఆధారపడి ఉంటుంది. సాధారణంగా సెలైన్ పెట్టి, దేహానికి తగినంత రీహైడ్రేషన్ జరిగేలా చూడటం. ● అవసరాన్ని బట్టి యాంటిబయాటిక్స్ వాడటం. ● కిడ్నీలు తాత్కాలికంగా పనిచేయక దేహంలో బాగా వ్యర్థాలు పేరుకుపోయినప్పుడు అవసరాన్ని బట్టి డయాలసిస్ చేయాల్సి రావడం.

కిడ్నీలో రాళ్లు (యూరోలిథియాసిస్): మూత్ర వ్యవస్థలో లవణాల స్ఫటికాలతో రాళ్లు ఏర్పడటాన్ని 'యూరోలిథియాసిస్' అంటారు. దీన్నే వాడుక భాషలో మూత్రపిండాల్లో రాళ్లు రావడంగా చెబుతారు. తీవ్రమైన నడుము నొప్పి, మూత్రంలో రక్తం వంటి లక్షణాలతో వ్యక్తమయ్యే ఈ సమస్యలో రాళ్లు చిన్నగా ఉంటే మందులతో పాటు, తగినన్ని నీళ్లు, ద్రవాహారం తీసుకోవడం, రాళ్లు ఏర్పడేందుకు అవకాశం ఉండే కొన్ని రకాల ఆహారాలకు దూరంగా ఉండటం వంటి జాగ్రత్తలను సూచిస్తారు. రాయి పరిమాణాన్ని బట్టి కొన్ని ప్రక్రియలతో చూర్ణమయ్యేలా చేసి, మూత్రంతో పాటు పోయేలా చూస్తారు. కుదరనప్పుడు శస్త్రచికిత్స చేస్తారు.

మూత్ర సంబంధ ఇన్ఫెక్షన్లు: వ్యర్థాలు బయటకు పోని సందర్భాల్లో... అవి దేహంలో పేరుకుపోయి, బ్యాక్టీరియా పెరిగిపోయి, మూత్రవ్యవస్థలో ఇన్ఫెక్షన్లు వస్తాయి. ఇలాంటి సందర్భాల్లో మూత్ర విసర్జనలో తీవ్ర ఇబ్బంది, నొప్పి, మూత్రం బొట్లు బొట్లుగా రావడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. దీనికి యాంటీబయాటిక్స్‌తో చికిత్స అందిస్తారు.

నివారణ కోసం...

● సాధ్యమైనంతవరకు నీడపట్టునే ఉండటం. ● తేలిక పాటి రంగులతో కూడిన, గాలి తగిలేలా సౌకర్యవంతమైన దుస్తులు ధరించడం, ఎండలోకి వెళ్లేటప్పుడు గొడుగు, బ్రిమ్ హ్యాట్, స్కార్ఫ్ వంటివి వాడటం. ● తగినన్ని నీళ్లు తాగుతూ, లవణాలు (ఎలక్ట్రోలైట్స్) అందేలా చూసుకోవడం. ● డాక్టర్ సూచన లేకుండా డై-యూరెటిక్స్, నొప్పి నివారణ మందుల్ని వాడకపోవడం.





డా. జి. రవీంద్రవర్మ,
సీనియర్ కన్సల్టెంట్ యూరాలజిస్ట్
విశాఖపట్నం

వేసవిలో ఒంటి దుర్వాసన తగ్గాలంటే...



ఈ సీజన్‌లో తీవ్రమైన ఉక్కపోత వల్ల చెమట పట్టడం సాధారణం. అయితే చెమట మూలంగా, కొన్ని ఇతర సమస్యల వల్ల కొందరి ఒంటి నుంచి దుర్వాసన వస్తుంటుంది. వైద్యపరిభాషలో 'బ్రామ్ హిడరోసిస్' అనే ఈ సమస్య ఎందుకు వస్తుంది, దీన్ని అధిగమించడం ఎలాగో తెలుసుకుందాం.

నిజానికి చాలామంది చెమట నుంచి దుర్వాసన వస్తుందనుకుంటారు. కానీ చెమటలో ఎలాంటి దుర్వాసనా ఉండదు. చెమటలో పెరిగే బ్యాక్టీరియా వల్లనే ఈ దుర్వాసన. అదెలాగంటే...

రెండు రకాల గ్రంథులతో చెమట...

మొదటివి ఎక్రైన్ గ్లాండ్స్: చిన్నపిల్లల నుంచి పెద్దవారి వరకూ అందరిలోనూ ఉండే ఈ గ్రంథులు జన్యుస్వభావాన్ని అనుసరించి శరీరమంతటా వ్యాపించి ఉంటాయి.

రెండోరకం అపోక్రైన్ గ్లాండ్స్: బాహుమూలాలతో పాటు దేహంలోని కొన్ని ఇతర ప్రదేశాలలో ఉండే ఈ గ్రంథులు చిన్నప్పటినుంచి ఉన్నప్పటికీ, యుక్తవయసు తర్వాతే పనిచేయడం మొదలుపెడతాయి.

దుర్వాసన ఎందుకంటే...

యుక్తవయస్కులైన నాటి నుంచి ఎక్రైన్ గ్రంథులతో పాటు కొత్తగా క్రియాశీలమైన అపోక్రైన్ గ్రంథుల నుంచి స్రవించే చెమటలో ప్రాపినీ అనే బ్యాక్టీరియా పెరుగుతుంది. ఇది చెమటను ఇతర రసాయన పదార్థాలుగా మార్చే ప్రక్రియలో దుర్వాసననిచ్చే పదార్థాలు ఉత్పన్నం కావడంతో శరీరం నుంచి దుర్వాసన వస్తుంది.

దుర్వాసనకు కారణమయ్యే మరికొన్ని అంశాలు...

జన్యుపరమైనవి: సాధారణంగా పేరెంట్స్‌లో ఎవరికైనా ఆ సమస్య ఉంటే వారి నుంచి అది పిల్లలకూ వచ్చే అవకాశం ఉంది.

ఊబకాయం: స్థూలకాయంతో ఉన్నవారి నుంచి ఇంటర్‌ట్రిగో, ట్రైకోమైసోసిస్ ఆగ్జిలరీస్, ఎరిత్మా వంటి కొన్ని చర్మ సమస్యలు / స్కిన్ ఇన్ఫెక్షన్లతో బాధపడేవారిలోనూ దుర్వాసన సమస్య ఎక్కువే.

కొన్ని దీర్ఘకాల వ్యాధులు ఉన్నవారిలో: డయాబెటిస్, గౌట్, కిడ్నీ జబ్బులు, కాలేయ సమస్యలు, టైఫాయిడ్ జ్వరంతో బాధపడుతున్నవారి నుంచి కూడా చెడువాసన వస్తుంటుంది.

అలాగే... పర్సనల్ హైజీన్ అంతగా పాటించని వారిలో, మద్యం తాగే వారి నుంచి, పెన్సిలిన్, బ్రోమైడ్స్ వంటి మందులు వాడే వారి శరీరం నుంచి దుర్గంధం వెలువడుతుంది

కొన్ని ఆహారాలతో: వేపుళ్లు ఎక్కువగా తినే వారి నుంచి, ఉల్లి, వెల్లుల్లి, మాంసం, కెఫిన్ ఉన్న పానీయాలు ఎక్కువగా తీసుకునేవారిలోనూ ఈ సమస్య కనిపిస్తుంది.

నివారణ ఇలా...

● రోజూ రెండుసార్లు స్నానం చేయడం. ● బాహుమూలాలనూ, చెమట బాగా పట్టే ప్రాంతాల్లో సబ్బుతో శుభ్రం చేసుకోవడం. ● చెమట ఎక్కువగా పట్టే ప్రాంతాలను పొడిగా ఉంచుకోవడం. ● దేహ దుర్వాసనను పెంచే ఉల్లి, వెల్లుల్లి వంటి ఆహార పదార్థాలకు దూరంగా ఉండటం లేదా పరిమితంగా తీసుకోవడం. ● మంచినీళ్లు ఎక్కువగా తాగడం. వ్యాయామం చేయడం.

మేనేజ్‌మెంట్: వాటిని పూర్తిస్థాయి ఔషధాలుగా పేర్కొనడం సబబు కాకపోయినా... వాటినే పూతమందుల్లా ఉపయోగిస్తూ, తమ సమస్యనుంచి చాలావరకు విముక్తం కావచ్చు. ఇవి డియోడరెంట్స్, యాంటీ పెర్‌స్పిరెంట్స్ అని రెండు రకాలు. ఇందులో యాంటీ పెర్‌స్పిరెంట్స్‌ను చెమట ఎక్కువగా వచ్చేచోట పూస్తారు.

డియోడరెంట్స్: డియోడరెంట్స్‌ను చర్మంపై ఎక్కడైనా పూయవచ్చు. వీటిల్లో ఉండే అమోనియమ్ అలమ్, పొటాషియమ్ అలమ్ చెమటలోని వాసన కలిగించే బ్యాక్టీరియాను తాత్కాలికంగా నశింపజేస్తాయి.



యాంటీపెర్‌స్పిరెంట్స్: పేరును బట్టి ఇవి చెమటను తగ్గిస్తాయనే అపోహ కలుగుతుంది గానీ అది వాస్తవం కాదు. ఇందులోని అల్యూమినియమ్ క్లోరోహైడ్రేట్, అల్యూమినియం క్లోరైడ్, అల్యూమినియమ్ ఫీనాల్ సల్ఫొనేట్, అల్యూమినియమ్ సల్ఫేట్, జిర్కోనియమ్ క్లోరో హైడ్రేట్స్ వంటి లవణాలు చెమట గ్రంథుల్ని తాత్కాలికంగా మూసివేసి, చెమటలు చాలా తక్కువగా పట్టేలా చేస్తాయి. దాంతో ప్రాపినీ పెరుగుదల పరిమితంగా ఉండి, దుర్వాసన తగ్గుతుంది. వీటిని దేహంలో చెమట ఎక్కువగా వచ్చే చోట్ల మాత్రమే వాడతారు.

యాంటీ బ్యాక్టీరియల్ వాషెస్: ఇవి కూడా దేహ దుర్వాసనను దూరం చేసేందుకు ఉపయోగపడతాయి.

ఇలా వాడాలి...

● **డియోడరెంట్స్‌**ను రోజూ స్నానం చేశాక బయటికి వెళ్లే ముందు రాసుకోవాలి. చర్మతత్వానికి సరిపడే వాటిని మాత్రమే వాడాలి.

● **యాంటీపెర్‌స్పిరెంట్స్‌**ను రాత్రి నిద్రకు ఉపక్రమించే ముందు, స్నానం చేశాక, ఒంటిని పొడిగా తుడుచుకున్న తర్వాత వాడాలి. నిద్ర లేవగానే శుభ్రం చేసుకోవాలి. ఇలా ఓ 15 రోజులు చేయాలి. ఆ తర్వాత రోజు విడిచి రోజు చొప్పున మరో నెలరోజులు వాడాలి. యాంటీ పెర్‌స్పిరెంట్స్‌ను నోరు, ముక్కు, కనురెప్పలు, మర్మావయవాల వద్ద వాడకూడదు.

యాంటీ బ్యాక్టీరియల్ వాషెస్‌ను స్నానం చేసేటప్పుడు వాడాలి.



డా. స్వప్నప్రియ,
సీనియర్ డర్మటాలజిస్ట్
హైదరాబాద్

మెడి టిప్

వేసవిలో దాహం తీర్చుకునే ప్రయత్నంలో అనారోగ్యకరమైన పానీయాలు తాగడం లేదా ఆకలి తీరడానికి బయటి పదార్థాలు తీసుకోవడం వల్ల విరేచనాలు, కడుపునొప్పివంటి ఇబ్బందులు రావచ్చు. అసలే డీ–హైడ్రేషన్ ప్రమాదం ఎక్కువ. దీనికి తోడు నీళ్ల విరేచనాల వంటి అనర్థాలు చోటు చేసుకుంటే దేహం వేగంగా ద్రవాలను కోల్పోయి ప్రమాదకరమైన స్థితికి చేరుకోవచ్చు. ఈ సమస్యలు

వేసవిలో జీర్ణ వ్యవస్థ సమస్యల నివారణకు...

రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలివి... ● చిన్న చిన్న మోతాదుల్లో ఎక్కువ సార్లు ఆహారం తీసుకోవాలి. ● మసాలాలు ఎక్కువగా ఉన్న ఆహారానికి దూరంగా ఉండాలి. ● ఆకుకూరలు, తాజాపండ్లు ఎక్కువగా తీసుకోవాలి. ● శీతల పానీయాల కంటే పండ్ల రసాలకే ప్రాధాన్యమివ్వాలి. ● అపరిశుభ్రమైన ప్రదేశాల్లో అమ్మే చెరుకురసం వంటి వాటికి దూరంగా ఉండాలి. ● వంటల్లో కొత్తిమీర, అల్లం వంటివాటిని ఎక్కువగా వాడాలి.



‘ఫిడే’ మహిళల గ్రాండ్‌ప్రి సిరీస్‌కు సిద్ధం

2024-25 ఫిడే మహిళల గ్రాండ్‌ప్రి సిరీస్‌లో పాల్గొనే 14 మంది గ్రాండ్‌మాస్టర్లను ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కోనేరు హంపి, ద్రోణవల్లి హారిక, తమిళనాడు క్రీడాకారిణి ఆర్.వైశాలి భారత్‌కు ప్రాతినిధ్యం వహించనున్నారు. ఈ ప్రతిష్టాత్మక సిరీస్‌లో మొత్తం 20 మంది ప్లేయర్లు తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. ఫిడే నిర్దేశించిన అర్హత (ర్యాంకింగ్) ప్రకారం 14 మందికి నేరుగా చోటు దక్కగా... మిగతా ఆరుగురిని నిర్వాహకులు నామినేట్ చేస్తారు. ముగ్గురు మాజీ ప్రపంచ చాంపియన్లు (క్లాసికల్) టాన్ జోంగ్యి, అలెగ్జాండ్రా కోస్టెనిక్, మారియా ముజిచుక్ కూడా టోర్నీ బరిలో నిలిచారు. ప్రస్తుత చాంపియన్ జు వెన్‌జున్ ఈ ఈవెంట్‌నుంచి తప్పుకుంది. మహిళల చెస్‌ను మరింత ఆదరణ పెంచే క్రమంలో పలు మార్పులతో గ్రాండ్‌ప్రి సిరీస్‌ను ఈ సారి కొత్తగా నిర్వహించనున్నట్లు ఫిడే సీఈఓ ఎమిల్ సుటోవ్‌స్కీ వెల్లడించారు. ఇటీవల జరిగిన క్యాండిడేట్స్ టోర్నీలో హంపి రెండో స్థానంలో నిలిచింది.

ముంబైపై ఢిల్లీ పైచేయి

- 10 పరుగులతో క్యాపిటల్స్ గెలుపు
- చెలరేగిన ఫ్రేజర్, హోప్
- తిలక్ మెరుపులు వృథా



జేక్ ఫ్రేజర్ మెక్‌గర్క్

న్యూఢిల్లీ: సీజన్‌లో ఢిల్లీ లెక్క సరిచేసింది... గత మ్యాచ్‌లో ముంబై చేతిలో ఓటమికి సొంతగడ్డపై ప్రతీకారం తీర్చుకుంది... 10 పరుగుల తేడాతో ముంబై ఇండియన్స్‌ను ఓడించింది. మొదట ఢిల్లీ క్యాపిటల్స్ 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 257 పరుగుల భారీ స్కోరు చేసింది. ‘ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్’ జేక్ ఫ్రేజర్ మెక్‌గర్క్ (27 బంతుల్లో 84; 11 ఫోర్లు, 6 సిక్స్‌లు), ట్రిస్టన్ స్టబ్స్ (25 బంతుల్లో 48నాటౌట్; 6 ఫోర్లు, 2 సిక్స్‌లు), షై హోప్ (17 బంతుల్లో 41; 5 సిక్స్‌లు) చెలరేగిపోయారు. తర్వాత ముంబై 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 247 పరుగులు చేసి ఓడింది. తిలక్ వర్మ (32 బంతుల్లో 63; 4 ఫోర్లు, 4 సిక్స్‌లు), హార్దిక్ పాండ్యా (24 బంతుల్లో 46; 4 ఫోర్లు, 3 సిక్స్‌లు) ధాటిగా ఆడారు.

మెరుపు బ్యాటింగ్...

అభిషేక్ పొరేల్ (27 బంతుల్లో 36; 3 ఫోర్లు, 1 సిక్స్)తో ఇన్నింగ్స్ ఓపెన్ చేసిన ఫ్రేజర్ తొలి ఓవర్లోనే 3 ఫోర్లు, 1 సిక్స్‌తో 19 పరుగులు, బుమ్రా వేసిన రెండో ఓవర్లోనూ 18 పరుగులు రాబట్టడం విశేషం. దీంతో 2.4 ఓవర్లలో జట్టు స్కోరు 50కి చేరగా, ఇందులో ఫ్రేజర్ ఒక్కడివే 42 పరుగులున్నాయి! ఇదే దూకుడుతో అతను ఈ సీజన్‌లో తన ఫాస్టెస్ట్ ఫిఫ్టీ (15 బంతుల్లో) రికార్డును మళ్లీ సమం చేశాడు. ఓపెనింగ్ జోరులో ఢిల్లీ పవర్‌ప్లేలో 92/0 స్కోరు చేసింది. మరుసటి ఓవర్లోనే స్కోరు 100 పరుగులకు చేరుకోగా, కాసేపటికే ఫ్రేజర్, పొరెల్ నిష్క్రమించారు. కానీ ఆ తర్వాత కూడా షై హోప్, రిషభ్ పంత్ (19 బంతుల్లో 29; 2 ఫోర్లు, 2 సిక్స్‌లు), స్టబ్స్‌ల వీరబాదుడు వల్ల స్కోరు-హోరు ఏమాత్రం తగ్గలేదు. ల్యూక్ వుడ్ వేసిన 18వ ఓవర్లో స్టబ్స్ 4, 4, 6, 4, 4, 4లతో 26 పరుగుల్ని పిండుకున్నాడు.

టాప్-3 వైఫల్యంతో...

భారీ లక్ష్యం ఎదురైనప్పుడు కచ్చితంగా టాపార్డర్ గట్టి పునాది వేయాలి. కానీ రోహిత్ శర్మ (8), ఇషాన్ కిషన్ (20), సూర్యకుమార్ (26) విఫలమవడంతో 65/3 స్కోరు వద్దే పరాజయానికి బాట పడినట్లయింది. ఆపై తిలక్ వర్మ, కెప్టెన్ హార్దిక్ పాండ్యాలిద్దరు ధాటిగా ఆడారు. స్వల్ప వ్యవధిలో పాండ్యా, నేహల్ (4) వికెట్లు పారేసుకోగా... క్రీజులో పోరాడుతున్న తిలక్‌కు జతయిన టిమ్ డేవిడ్ (17 బంతుల్లో 37; 2 ఫోర్లు, 3 సిక్స్‌లు) కొత్త ఆశలు రేపారు. ముకేశ్ 18వ ఓవర్లో డేవిడ్‌ను ఎల్బీగా పంపడంతో ముంబైకి దారులు మూసుకుపోయాయి. ఆఖరి ఓవర్లో 25 పరుగుల కావాల్సి వుండగా... తిలక్, చావ్లా (10) వికెట్లు కోల్పోయిన ముంబై 14 పరుగులే చేసింది.



తిలక్

స్కోరు వివరాలు

ఢిల్లీ క్యాపిటల్స్ ఇన్నింగ్స్: ఫ్రేజర్ (సి) నబీ (బి) చావ్లా 84; పొరేల్ (సి) ఇషాన్ (బి) నబి 36; హోప్ (సి) తిలక్ (బి) వుడ్ 41; పంత్ (సి) రోహిత్ (బి) బుమ్రా 29; స్టబ్స్ నాటౌట్ 48; అక్షర్ నాటౌట్ 11; ఎక్స్‌ట్రాలు 8; **మొత్తం (20 ఓవర్లలో 4 వికెట్లకు) 257. వికెట్ల పతనం:** 1-114, 2-127, 3-180, 4-235. **బౌలింగ్:** వుడ్ 4-0-68-1, బుమ్రా 4-0-35-1, తుషార 4-0-56-0, చావ్లా 4-0-36-1, హార్దిక్ 2-0-41-0, నబీ 2-0-20-1.

ముంబై ఇండియన్స్ ఇన్నింగ్స్: ఇషాన్ కిషన్ (సి) అక్షర్ (బి) ముకేశ్ 20; రోహిత్ (సి) హోప్ (బి) ఖలీల్ 8; సూర్య (సి) విలియమ్స్ (బి) ఖలీల్ 26; తిలక్ రనౌట్ 63; హార్దిక్ (సి) ముకేశ్ (బి) రసిఖ్ 46; నేహల్ (సి) పంత్ (బి) రసిఖ్ 4; డేవిడ్ (ఎల్బీ) (బి) ముకేశ్ 37; నబీ (సి) హోప్ (బి) రసిఖ్ 7; చావ్లా (సి) హోప్ (బి) ముకేశ్ 10; వుడ్ నాటౌట్ 9; ఎక్స్‌ట్రాలు 17; **మొత్తం (20 ఓవర్లలో 9 వికెట్లకు) 247. వికెట్ల పతనం:** 1-35, 2-45, 3-65, 4-136, 5-140, 6-210, 7-223, 8-234, 9-247. **బౌలింగ్:** విలియమ్స్ 3-0-34-0, ఖలీల్ 4-0-45-2, ముకేశ్ 4-0-59-3, కుల్దీప్ 3-0-47-0, అక్షర్ 2-0-24-0, రసిఖ్ 4-0-34-3.

ఐపీఎల్ పాయింట్ల పట్టిక

జట్టు	ఆ	గె	ఓ	పా	నె.ర.రే
రాజస్తాన్	9	8	1	16	0.694
కోల్‌కతా	8	5	3	10	0.972
హైదరాబాద్	8	5	3	10	0.577
లక్నో	9	5	4	10	0.059
ఢిల్లీ	10	5	5	10	-0.276
చెన్నై	8	4	4	8	0.415
గుజరాత్	9	4	5	8	-0.974
పంజాబ్	9	3	6	6	-0.187
ముంబై	9	3	6	6	-0.261
బెంగళూరు	9	2	7	4	-0.721

నోట్: ఆ-ఆడినవి, గె-గెలిచినవి, ఓ-ఓడినవి, పా-పాయింట్లు, నె.ర.రే-నెట్ రన్‌రేట్

ఐపీఎల్‌లో నేడు

గుజరాత్ X బెంగళూరు
వేదిక: అహ్మదాబాద్
మధ్యాహ్నం 3: 30 గంటల నుంచి

చెన్నై X హైదరాబాద్
వేదిక: చెన్నై
రాత్రి 7: 30 గంటల నుంచి స్టార్ స్పోర్ట్స్, జియో సినిమా యాప్‌లో ప్రత్యక్ష ప్రసారం

జ్యోతి సురేఖ స్వర్ణాల ‘హ్యాట్రిక్’

- మూడు విభాగాల్లో మెరిసిన ఆర్చర్
- భారత్ ఖాతాలో 4 స్వర్ణాలు, 1 రజతం
- వరల్డ్ కప్ స్టేజ్ 1 టోర్నీ కాంపౌండ్



షాంఘై (చైనా): ప్రపంచ ఆర్చరీ కాంపౌండ్ విభాగంలో భారత్‌కు చెందిన వెన్నం జ్యోతిసురేఖ మరోసారి తన ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. వరల్డ్ కప్ స్టేజ్ 1 టోర్నీలో శనివారం జ్యోతి సురేఖ 3 స్వర్ణ పతకాలతో మెరిసింది. దీపికా కుమారి (2021) తర్వాత వరల్డ్ కప్‌లో 3 పసిడి పతకాలు గెలిచిన రెండో భారత ఆర్చర్‌గా సురేఖ నిలిచింది. మహిళల, మిక్స్‌డ్, టీమ్ ఈవెంట్లలో ఆమె అగ్రస్థానాన్ని సాధించడం విశేషం. మహిళల ఈవెంట్ ఫైనల్లో టాప్ సీడ్ ఆండ్రియా బెకెరా (మెక్సికో)ను ఓడించింది. ఇద్దరి స్కోర్లు 146-146తో సమం కాగా...షూటాఫ్ ఫినిష్‌తో సురేఖ పైచేయి సాధించింది. మిక్స్‌డ్ ఈవెంట్ ఫైనల్లో జ్యోతిసురేఖ - అభిషేక్ వర్మ ద్వయం 158-157 స్కోరుతో లిసెల్ జాత్మా - రాబిన్ జాత్మా (ఎస్తోనియా)పై విజయం సాధించింది. మహిళల టీమ్ ఈవెంట్ తుది పోరులోలో సురేఖ, అదితి స్వామి, పర్ణీత్ కౌర్‌లతో కూడిన భారత జట్టు 236-225 తేడాతో ఇటలీ జట్టుపై గెలుపొందింది. పురుషుల విభాగంలో మరో 2 పతకాలు కూడా భారత్ ఖాతాలో చేరాయి. పురుషుల వ్యక్తిగత విభాగంలో ప్రియాన్ష్ రజతం గెలుచుకున్నాడు. ఫైనల్లో అతను 147-150 తేడాతో నికో వీనర్ (ఆస్ట్రియా) చేతిలో ఓటమిపాలయ్యాడు. అయితే పురుషుల టీమ్ ఈవెంట్‌లో భారత్‌కు బంగారం లభించింది. ఫైనల్ అభిషేక్ వర్మ, ప్రియాన్ష్, ప్రథమేశ్‌లతో కూడిన భారత జట్టు 238-231తో నెదర్లాండ్స్‌పై విజయం సాధించింది. ఈ టోర్నీ రికర్వ్ విభాగం ఫైనల్ మ్యాచ్‌లు ఆదివారం జరుగుతాయి.

భారత జట్ల శుభారంభం

చెంగ్డు (చైనా): ప్రతిష్టాత్మక టీమ్ ఈవెంట్లు థామస్ కప్, ఉబెర్ కప్ బ్యాడ్మింటన్ టోర్నీల్లో భారత పురుషుల, మహిళల జట్లు శుభారంభం చేశాయి. థామస్ కప్‌లో భాగంగా గ్రూప్ ‘సి’లో జరిగిన మ్యాచ్‌లో భారత పురుషుల టీమ్ 4-1 తేడాతో థాయిలాండ్‌పై విజయం సాధించింది. మహిళల టోర్నీ ఉబెర్ కప్ గ్రూప్ ‘ఎ’లో భారత్ 4-1 స్కోరుతోనే కెనడాను ఓడించింది. తొలి సింగిల్స్‌లో భారత ఆటగాడు హెచ్‌ఎస్ ప్రణయ్‌పై కున్లావట్ వితిద్‌సన్ గెలుపొందాడు. అయితే ఆ తర్వాత వరుసగా నాలుగు విజయాలు భారత్ ఖాతాలో చేరాయి. తీరారట్‌సకుల్‌పై లక్ష్యసేన్, సరన్‌జమ్‌శ్రీపై కిడాంబి శ్రీకాంత్ విజయం సాధించారు. తొలి డబుల్స్‌లో సుక్‌పున్ - తీరారట్‌సకుల్ జంటపై సాత్విక్ సాయిరాజ్ - చిరాగ్‌శెట్టి జోడి... పన్‌పనిచ్ - సాథోన్‌పై ఎంఆర్ అర్జున్ - ధ్రువ్ కపిల గెలిచారు. ఉబెర్ కప్‌లో తొలి సింగిల్స్‌లో మిచెల్ లిపై అస్మిత చాలిహ, కేథరీన్ - జెస్లీన్‌పై ప్రియ - శృతి, వెన్ జాంగ్‌పై ఇషారాణి బారువా గెలుపొందారు. అయితే రెండో డబుల్స్‌లో జాకీ డెంట్ - క్రిస్టల్ లాయ్ చేతిలో సిమ్రన్ సింఘీ - రితిక ఠాకర్ ఓడిపోగా...చివరి మ్యాచ్‌లో ఎలియానా జాంగ్‌పై అన్మోల్ ఖర్బ్ విజయం సాధించింది.

రాజస్తాన్ దర్జాగా...

- ప్లేఆఫ్స్ దిశగా మరో అడుగు
- 7 వికెట్లతో లక్నోపై గెలుపు
- రాణించిన సామ్సన్, జురేల్



సామ్సన్ విజయానందం

లక్నో: ఈ సీజన్‌లో తిరుగులేని విజయాలతో దూసుకెళ్తున్న రాజస్తాన్ రాయల్స్ అందరికంటే ముందుగా ప్లేఆఫ్స్ చేరేందుకు మరింత చేరువైంది. శనివారం జరిగిన ఐపీఎల్ మ్యాచ్‌లో రాజస్తాన్ 7 వికెట్ల తేడాతో లక్నోపై గెలిచింది. తొలుత లక్నో సూపర్‌జెయింట్స్ 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 196 పరుగులు చేసింది. ఆరంభంలోనే ఓపెనర్ డికాక్ (8), హిట్టర్ స్టొయినిస్ (0) వికెట్లను కోల్పోయి కష్టాల్లో ఉన్న సూపర్‌జెయింట్స్‌ను కేఎల్ రాహుల్ (48 బంతుల్లో 76; 8 ఫోర్లు, 2 సిక్స్‌లు), దీపక్ హుడా (31 బంతుల్లో 51; 7 ఫోర్లు) ఆదుకున్నారు. వీరిద్దరు మూడో వికెట్‌కు 115 పరుగులు జోడించారు. మిగతావారిలో పూరన్ (11), బదోని (18 నాటౌట్), కృనాల్ పాండ్యా (15 నాటౌట్) పెద్ద స్కోర్లేమీ చేయలేదు. అనంతరం లక్ష్యఛేదనకు దిగిన రాజస్తాన్ రాయల్స్ 19 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 199 పరుగులు చేసింది. కెప్టెన్ సంజు సామ్సన్ (33 బంతుల్లో 71 నాటౌట్; 7 ఫోర్లు, 4 సిక్స్‌లు), ధ్రువ్ జురేల్ (34 బంతుల్లో 52 నాటౌట్; 5 ఫోర్లు, 2 సిక్స్‌లు) అభేద్యమైన నాలుగో వికెట్‌కు 121 పరుగులు జోడించి మరో ఆరు బంతులు మిగిలి ఉండగానే గెలిపించారు.

స్కోరు వివరాలు

లక్నో సూపర్‌జెయింట్స్ ఇన్నింగ్స్: డికాక్ (బి) బౌల్ట్ 8; రాహుల్ (సి) బౌల్ట్ (బి) అవేశ్ ఖాన్ 76; స్టొయినిస్ (బి) సందీప్ 0; దీపక్ హుడా (సి) పావెల్ (బి) అశ్విన్ 50; పూరన్ (సి) బౌల్ట్ (బి) సందీప్ 11; బదోని నాటౌట్ 18; కృనాల్ నాటౌట్ 15; ఎక్స్‌ట్రాలు 18; **మొత్తం (20 ఓవర్లలో 5 వికెట్లకు) 196. వికెట్ల పతనం:** 1-8, 2-11, 3-126, 4-150, 5-173. **బౌలింగ్:** బౌల్ట్ 4-0-41-1, సందీప్ 4-0-31-2, అవేశ్ ఖాన్ 4-0-42-1, అశ్విన్ 4-0-39-1, చహల్ 4-0-41-0.

రాజస్తాన్ రాయల్స్ ఇన్నింగ్స్: యశస్వి (సి) బిష్ణోయ్ (బి) స్టొయినిస్ 24; బట్లర్ (బి) యశ్ ఠాకూర్ 34; సామ్సన్ నాటౌట్ 71; పరాగ్ (సి) బదోని (బి) అమిత్ 14; జురేల్ నాటౌట్ 52; ఎక్స్‌ట్రాలు 4; **మొత్తం (19 ఓవర్లలో 3 వికెట్లకు) 199. వికెట్ల పతనం:** 1-60, 2-60, 3-78. **బౌలింగ్:** హెన్రీ 3-0-32-0, మొహసిన్ 4-0-52-0, యశ్ ఠాకూర్ 4-0-50-1, స్టొయినిస్ 1-0-3-1, కృనాల్ 4-0-24-0, అమిత్ మిశ్రా 2-0-20-1, రవి బిష్ణోయ్ 1-0-16-0.

సినిమా

శక్తులన్నీ ఏకమయ్యాయి



దీపికా పదుకోన్, ప్రభాస్, అమితాబ్

థియేటర్స్‌లో ‘కల్కి’ రాక ఖరారైంది. ప్రభాస్ హీరోగా నటిస్తున్న ఫ్యూచరిస్ట్ సైన్స్ ఫిక్షన్ ఫిల్మ్ ‘కల్కి 2898 ఏడీ’ ఈ ఏడాది జూన్ 27న విడుదల కానుంది. ‘‘మెరుగైన భవిష్యత్ కోసం అన్ని శక్తులు ఏకమయ్యాయి’’ అనే క్యాప్షన్‌తో ‘కల్కి 2898 ఏడీ’ రిలీజ్ డేట్ పోస్టర్‌ను శనివారం విడుదల చేశారు మేకర్స్. మహాభారతం కాలంలో ఆరంభమై 2898 ఏడీలో ఈ సినిమా ముగుస్తుందనీ, ఆరువేల ఏళ్ల కాలమానంలో ఈ కథ సాగుతుందనీ సమాచారం. నాగ్ అశ్విన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో అమితాబ్ బచ్చన్, కమల్‌హాసన్, దీపికా పదుకోన్, దిశా పటానీ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. సి. అశ్వనీదత్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: సంతోష్ నారాయణన్.

మంచోడనే చెడ్డపేరు నాకొద్దు



విశ్వక్ సేన్

‘‘గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి’ సినిమాని ఎంతో ఇష్టపడి, కష్టపడి చేశాను. అందుకేనేమో భయంతో పెద్దగా మాటలు రావడం లేదు. ఈ సినిమా అద్భుతంగా వచ్చింది’’ అని విశ్వక్ సేన్ అన్నారు. విశ్వక్ సేన్ హీరోగా నటించిన చిత్రం ‘గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి’. ఇందులో అంజలి, నేహా శెట్టి హీరోయిన్లు. కృష్ణచైతన్య దర్శకత్వంలో శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించిన ఈ చిత్రం మే 17న విడుదల కానుంది. ఈ సందర్భంగా రిలీజ్ చేసిన ఈ సినిమా టీజర్‌లో ‘నేను మంచోడినో చెడ్డోడినో నాకు తెలియదు.. కానీ మంచోడనే చెడ్డ పేరు మాత్రం నాకొద్దు’’ అనే డైలాగ్స్ ఉన్నాయి. ‘‘టీజర్‌లో చూసింది ఒక్క శాతమే. ఈ సినిమా ప్రేక్షకుల అంచనాలకు మించి ఉంటుంది’’ అన్నారు విశ్వక్ సేన్. ‘‘ఈ మూవీలో విశ్వక్ విశ్వరూపం చూస్తారు’’ అన్నారు కృష్ణచైతన్య. ‘‘చాలా రోజుల తర్వాత విశ్వక్ సేన్ నటించిన మాస్ మూవీ ఇది’’ అన్నారు నాగవంశీ. ‘‘ఈ సినిమాలో రత్నమాల పాత్ర చేశాను’’ అన్నారు అంజలి. ‘‘ఇప్పట్నుంచి నేను రాధిక (‘డీజేటిల్లు’లోని పాత్ర పేరు)ను కాదు.. బుజ్జిని (‘గ్యాంగ్స్..’ సినిమాలోని పాత్ర)’’ అన్నారు నెహా శెట్టి.

ఆ రోజే హరోం హర



సుధీర్‌బాబు

సూపర్ స్టార్ కృష్ణ జయంతి మే 31న. కృష్ణ అల్లుడు, హీరో సుధీర్‌బాబు నటించిన ‘హరోం హర’ చిత్రం ఆ రోజే థియేటర్లలోకి రానుంది. 1989లో చిత్తూరు జిల్లా కుప్పం నేపథ్యంలో సాగే పీరియాడికల్ ఫిల్మ్‌గా ‘హరోం హర’ రూపొందింది. ఈ చిత్రాన్ని మే 31న రిలీజ్ చేయనున్నట్లు చిత్రబృందం శనివారం ప్రకటించింది. జ్ఞానసాగర్ ద్వారక దర్శకత్వంలో సుమంత్ జి. నాయుడు నిర్మించిన ఈ చిత్రంలో మాళవికా శర్మ కథానాయికగా నటించగా, సునీల్ కీలక పాత్రలో కనిపించనున్నారు. ‘‘ఈ సినిమా కోసం సుధీర్ బాగా మేకోవర్ అయ్యారు. కథానుసారం కుప్పం స్లాంగ్‌లో డైలాగులు చెప్పారు. ఈ వేసవి సెలవుల్లో మంచి యాక్షన్ థ్రిల్లర్‌గా ఈ చిత్రం అన్ని వర్గాలవారినీ ఆకట్టుకుంటుందనే నమ్మకం ఉంది’’ అన్నారు దర్శక-నిర్మాతలు.

సినిమా చూసి ఏ కరెక్షనూ చెప్పలేకపోయాను
- దర్శకుడు సుకుమార్



సుకుమార్, సుహాస్, మణికంఠ

సుహాస్ హీరోగా, రాశీ సింగ్, పాయల్ రాధాకృష్ణ హీరోయిన్లుగా నటించిన చిత్రం ‘ప్రసన్న వదనం’. అర్జున్ వైకే దర్శకత్వంలో జేఎస్ మణికంఠ, టీఆర్ ప్రసాద్‌రెడ్డి నిర్మించిన ఈ చిత్రం మే 3న రిలీజ్ కానుంది. ఈ సినిమా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌కు ముఖ్య అతిథిగా హాజరైన దర్శకుడు సుకుమార్ మాట్లాడుతూ– ‘‘సుహాస్ నాకు ఫ్యూచర్ నానీలా అనిపిస్తున్నాడు. తన నటన ఆర్గానిక్‌గా ఉంటుంది. నా దగ్గర అసోసియేట్‌గా చేసిన అర్జున్ చాలా లాజికల్‌గా ఆలోచిస్తాడు. అర్జున్, మరో అసిస్టెంట్ తోట శ్రీనుతో కలిసి 23 రోజుల్లో ‘100% లవ్’ స్టోరీ రాశాను. అప్పటినుంచి నా ప్రతి సినిమాకి వీరిద్దరూ పని చేశారు. అర్జున్ డైరెక్ట్ చేసిన ‘ప్రసన్నవదనం’ సినిమా చూశాను. ఏ కరెక్షనూ చెప్పలేకపోయాను. అంత బాగా తీశాడు’’ అన్నారు. సుహాస్ మాట్లాడుతూ– ‘‘కలర్ ఫోటో, రైటర్ పద్మ భూషణ్, అంబాజీ పేట...’ ఇలా నా సినిమాలన్నీ ప్రేక్షకులను అలరించాయి. ‘ప్రసన్న వదనం’ కూడా తప్పక అలరిస్తుంది’’ అన్నారు. ‘‘సుహాస్ ఈజీగా పాత్రలోకి వెళ్లిపోతాడు. సుకుమార్‌గారు ఈ సినిమా చూసి ‘శెబాష్’ అన్నారు’’ అని అన్నారు అర్జున్. ‘‘మా సినిమా వంద శాతం బ్లాక్‌బస్టర్ అవుతుంది’’ అన్నారు మణికంఠ. రాశీ సింగ్, పాయల్ రాధాకృష్ణ కూడా మాట్లాడారు.

పద్దెనిమిదేళ్లు ఎలా గడిచాయో తెలియలేదు
- బెక్కం వేణుగోపాల్



తరుణ్, సృజన్, బెక్కం వేణుగోపాల్, విక్రమ్

హర్ష నర్రా, సందీప్ సరోజ్, తరుణ్ పొనుగోటి, సుప్రజ్ రంగా హీరోలుగా, సోనూ ఠాకూర్, మేఘా లేఖ, ఖుష్బూ చౌదరి, నువేక్ష హీరోయిన్లుగా నటించిన యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ ‘రోటి కపడా రొమాన్స్’. విక్రమ్ రెడ్డి దర్శకత్వంలో బెక్కం వేణుగోపాల్, సృజన్ కుమార్ బొజ్జం నిర్మించిన ఈ చిత్రం త్వరలో విడుదల కానుంది. ఏప్రిల్ 27న బెక్కం వేణుగోపాల్ బర్త్ డే. అలాగే ఆయన నిర్మాణ సంస్థ లక్కీ మీడియా పద్దెనిమిదేళ్లు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా ‘రోటి కపడా రొమాన్స్’ యూనిట్ బెక్కం వేణుగోపాల్ పుట్టినరోజు వేడుకను నిర్వహించింది. ఈ వేడుకలో బెక్కం వేణుగోపాల్ మాట్లాడుతూ– ‘‘ఒక్కో సినిమా నిర్మించుకుంటూ వచ్చాను. 18 ఏళ్లు ఎలా గడిచాయో తెలియడం లేదు. ‘రోటి కపడా రొమాన్స్’ రూపంలో ఓ మంచి సినిమా తీశామనే సంతృప్తి కలిగింది. ఈ సినిమా విజయం సాధిస్తుంది. ఓ ప్రముఖ నిర్మాణ సంస్థ మా చిత్రాన్ని కొనుగోలు చేసింది’’ అని చెప్పుకొచ్చారు.

కార్మికుల దినోత్సవానికి ప్రేమికుడు



ప్రభుదేవా, నగ్మా

గవర్నర్ కూతురు, ఓ మధ్య తరగతి యువకుడు ప్రేమలో పడితే ఏమవుతుంది? గవర్నర్ ఆగ్రహానికి గురై, ఆ యువకుడు జైల్లో చిత్రహింసలకు గురవుతాడు. అయితే అతను నిజాయతీ ఉన్న ప్రేమికుడు. అందుకే అన్నింటినీ భరిస్తాడు. ఫైనల్‌గా ప్రేమికులు ఒకటవుతారు. ఈ ప్రేమకథతో ప్రభుదేవా, నగ్మా జంటగా శంకర్ దర్శకత్వంలో కేటీ కుంజుమోన్ నిర్మించిన చిత్రం ‘ప్రేమికుడు’. 1994లో విడుదలైన ఈ చిత్రం ఘనవిజయం సాధించింది. ఈ చిత్రం రీ రిలీజ్ కానుంది. ఈ కార్మికుల దినోత్సవానికి ప్రపంచవ్యాప్తంగా మే 1న నిర్మాతలు రమణ, మురళీధర్ రెడ్డి విడుదల చేస్తున్నారు. ‘‘300 థియేటర్లలో విడుదల చేస్తున్నాం. బుకింగ్స్ ఓపెన్ చేసిన వెంటనే ప్రేక్షకుల నుంచి అద్భుతమైన రెస్పాన్స్ వస్తోంది’’ అన్నారు మురళీధర్ రెడ్డి. ‘‘ఈ చిత్రాన్ని 4కె క్వాలిటీలో విడుదల చేస్తున్నాం’’ అన్నారు శోభారాణి.

నాన్నతో కలిసి చూడాలి



ధనరాజ్, సముద్ర ఖని

ధనరాజ్ కొరనాని, సముద్ర ఖని తండ్రీకొడుకులుగా నటించిన చిత్రం ‘రామం రాఘవం’. ధనరాజ్ దర్శకత్వం కూడా వహించారు. తెలుగు, తమిళ భాషల్లో ప్రభాకర్ ఆరిపాక సమర్పణలో పృథ్వీ పోలవరపు నిర్మించిన ఈ చిత్రం టీజర్ విడుదలైంది. ‘‘ఎమోషనల్ జర్నీగా సాగే ఈ చిత్రం అందరికీ నచ్చుతుంది’’ అన్నారు పృథ్వీ పోలవరపు. ‘‘రచయిత శివప్రసాద్ ఇచ్చిన కథ ఇది. ఇప్పటివరకూ వంద సినిమాల్లో నటించాను. ఆ చిత్రదర్శకుల నుండి నేర్చుకున్న విషయాలతో ఈ సినిమాకి దర్శకత్వం వహించాను. అందరూ వాళ్ల నాన్నతో కలిసి ఈ సినిమా చూడాలి’’ అన్నారు ధనరాజ్.

ఒంటరిగా ఉండటం హానికరం



ఫరియా అబ్దుల్లా

‘‘ఫ్యామిలీ, యాక్షన్, కామెడీ, లవ్, హారర్.. ఇలా అన్ని తరహా జానర్ సినిమాల్లో నటించాలని ఉంది’’ అన్నారు ఫరియా అబ్దుల్లా. ‘అల్లరి’ నరేశ్, ఫరియా అబ్దుల్లా జంటగా నటించిన చిత్రం ‘ఆ ఒక్కటీ అడక్కు’. మల్లి అంకం దర్శకత్వంలో రాజీవ్ చిలక నిర్మించిన ఈ చిత్రం మే 3న రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా ఫరియా మాట్లాడుతూ – ‘‘ఈ సినిమాలో లైఫ్‌ను ఏమాత్రం ప్లాన్ చేసుకోకుండా ఓ ఫ్లో ప్రకారం వెళ్లే సిద్ధి అనే అమ్మాయి పాత్ర చేశాను. ప్రతి విషయానికి ప్రణాళిక వేసుకునే వ్యక్తి పాత్ర హీరోది. ఇలా విభిన్న మనస్తత్వాలు ఉన్న ఈ ఇద్దరి మధ్య పెళ్లి ప్రస్తావన వచ్చినప్పుడు ఏం జరిగింది? అన్నదే ఈ చిత్రకథ. ప్రస్తుతం తెలుగులో ‘మత్తు వదలరా 2’, ‘భగవంతుడు’ అనే సినిమాలు చేస్తున్నాను. తమిళంలో ఓ సినిమా చేశా’’ అన్నారు. పెళ్లి గురించి మాట్లాడుతూ– ‘‘నా జీవిత భాగస్వామి గురించి కొన్ని ఆలోచనలు ఉన్నాయి. ఒంటరిగా ఉండటం హానికరం అని కోవిడ్ తర్వాత అనిపించింది. కానీ నటిగా ఇప్పుడే బిజీ అవుతున్నాను. అందుకే ఇప్పట్లో పెళ్లి ప్లాన్ లేదు’’ అన్నారు ఫరియా అబ్దుల్లా.

నా జీవితంలో అవి చీకటి రోజులు



ప్రియాంకా చోప్రా

బాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా పేరు సంపాదించుకున్న ప్రియాంకా చోప్రా ఇప్పుడు హాలీవుడ్‌లో సినిమాలు చేస్తూ రాణిస్తున్నారు. హాలీవుడ్ నటుడు, గాయకుడు నిక్ జోనస్‌ని ఆమె వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. ఇక తాజాగా ఓ పాడ్ కాస్ట్ ఇంటర్వ్యూలో తొలి నాళ్లల్లో హాలీవుడ్‌లో తన ప్రయాణం గురించి ప్రియాంకా చోప్రా మాట్లాడుతూ – ‘‘హాలీవుడ్‌కి వెళ్లిన తర్వాత నా కెరీర్ మళ్లీ మొదట్నుంచి మొదలైందా? అనే భావన కలిగింది. హాలీవుడ్‌లో నాకు తెలిసిన వారు ఎవరూ లేరు. ఒంటరిగా ఫీలయ్యాను. చాలా భయం వేసింది. కొన్ని తిరస్కరణలూ ఎదురయ్యాయి. ఇలా హాలీవుడ్‌లో నా కెరీర్ తొలి రోజులు ఓ చీకటి అధ్యాయంలా గడిచాయి. ఇండియాలో నేనో స్టార్ హీరోయిన్‌ని అనే భావనను పక్కన పెట్టి హాలీవుడ్‌లో నా పని చేసుకుంటూ వెళ్లాను. అందుకే ఇప్పుడు హాలీవుడ్‌లో మంచి స్థాయిలో ఉండగలిగానని నా నమ్మకం’’ అని చెప్పుకొచ్చారు. ప్రస్తుతం ప్రియాంక హాలీవుడ్‌లో ‘హెడ్స్ ఆఫ్ స్టేట్’ ఫిల్మ్‌లో నటిస్తున్నారు.

ఏదో జరుగుతోంది!



అదా శర్మ

చీకటి, వెలుతురు మధ్య కనిపించని శత్రువు ఎవరో ఉన్నారు.. ఎవరు చేస్తున్నారు ఇదంతా? నా చుట్టూ ఏదో జరుగుతోంది.. నాతో పాటు ఇంట్లో ఉంటున్నది దెయ్యమా? నన్ను చంపడానికి వచ్చింది ఎవరు? క్రిమినల్ ఆర్ డెవిల్?’ అంటూ హీరో విశ్వంత్ వాయిస్ ఓవర్‌తో ‘సి.డి (క్రిమినల్ ఆర్ డెవిల్) ట్రైలర్ రిలీజైంది. అదా శర్మ కీలక పాత్రలో విశ్వంత్, జబర్దస్త్ రోహిణి, భరణి శంకర్ ముఖ్య పాత్రల్లో నటించిన చిత్రం ‘సి.డి’. విడుదలైన ట్రైలర్‌లో అదా చేసిన రిస్కీ యాక్షన్ సీక్వెన్స్, భయపెట్టేలా చూడటం వంటివి ఉన్నాయి. కృష్ణ అన్నం దర్శకత్వంలో ఎస్ఎస్‌సీఎం ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రూపొందిన ఈ చిత్రం మే 10న విడుదల కానుంది. ఈ చిత్రానికి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: గిరిధర్.

గమనిక

సాక్షి పెళ్ళిచూపులు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయముగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. **బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు.** కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

'పాలిసెట్ 2024' ప్రశాంతం

- 88.74 శాతం హాజరు
- ఏప్రిల్ 30న ప్రాథమిక కీ విడుదల
- మే 10లోగా తుది ఫలితాలు

సాక్షి, అమరావతి: రాష్ట్రవ్యాప్తంగా పాలిటెక్నిక్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్దేశించిన 'పాలిసెట్-2024' శనివారం ప్రశాంతంగా ముగిసింది. 442 పరీక్షా కేంద్రాల్లో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రవేశ పరీక్ష నిర్వహించారు. మొత్తం 1,59,989 మంది విద్యార్థులు పరీక్షకు నమోదు చేసుకోగా, 1,41,978 (88.74 శాతం) మంది హాజరయ్యారు. నైపుణ్యాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సురేశ్ కుమార్ విజయవాడలోని ఆంధ్రా లయోలా కళాశాలలోని పరీక్ష కేంద్రాన్ని స్వయంగా పరిశీలించారు. సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ నాగరాణి పశ్చిమ గోదావరి జిల్లా, తాడేపల్లిగూడెంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఏలూరు జిల్లా కోటదిబ్బలోని కస్తూర్బా పురపాలక ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఏలూరు పట్టణంలోని సీఆర్ రెడ్డి పాలిటెక్నిక్ కళాశాలల్లోని పరీక్ష కేంద్రాలను పరిశీలించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ.. ప్రవేశ పరీక్ష ప్రాథమిక కీ ఏప్రిల్ 30న విడుదల చేస్తామన్నారు.https://apsbtet.ap.gov.in వెబ్‌సైట్‌లో అభ్యర్థులు 'కీ'ని చూసుకోవచ్చునని తెలిపారు. ఫలితాలను మే 10వ తేదీలోగా విడుదల చేసి వీలైనంత వేగంగా కౌన్సెలింగ్‌కు షెడ్యూల్ ప్రకటిస్తామన్నారు. జూన్ ప్రథమార్థంలో విద్యా సంవత్సరాన్ని ప్రారంభించేందుకు కార్యాచరణ సిద్ధం చేస్తున్నట్లు వివరించారు.

షా ప్రసంగం ఫేక్ చేశారంటూ కాంగ్రెస్‌పై బీజేపీ ఫిర్యాదు

సాక్షి, అమరావతి: మైనార్టీ రిజర్వేషన్ల అంశంపై కేంద్ర హోంమంత్రి అమిత్‌షా మాట్లాడిన మాటలను ఎస్సీ, ఎస్టీలకు ఆపాదిస్తూ మార్ఫింగ్ చేశారని కాంగ్రెస్‌పై ఎన్నికల సంఘానికి బీజేపీ శనివారం ఫిర్యాదు చేసింది. ఈ మేరకు బీజేపీ ఉపాధ్యక్షుడు వేటుకూరి సూర్యనారాయణ రాజు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి ఫిర్యాదు చేసినట్లు పార్టీ ప్రకటనలో పేర్కొంది. కాంగ్రెస్ సోషల్ మీడియా కార్యకర్తలపై తగిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

ఎన్డీయేకు మద్దతు ఇవ్వండి

- ప్రజలను కోరిన బీజేపీ

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో 2014-19 మధ్య జరిగిన సంక్షేమం, అభివృద్ధిని ప్రజలందరూ చూశారని, ప్రజలు మళ్లీ ఎన్డీయే కూటమికి మద్దతు తెలిపి ప్రభుత్వ ఏర్పాటుకు సహకరించాలని బీజేపీ కోరింది. ఈ మేరకు పార్టీ అధికార ప్రతినిధి పేరుతో శనివారం ప్రకటన విడుదల చేసింది. రాష్ట్రాభివృద్ధికి, ప్రజల జీవన ప్రమాణాల పెంపులో, పారిశ్రామిక వృద్ధి, మెరుగైన మౌలిక వసతులు, ఉపాధి అవకాశాలకు వైఎస్సార్‌సీపీ తన ఎన్నికల మేనిఫెస్టోలో ప్రాధాన్యత ఇవ్వలేదని ప్రకటనలో విమర్శించింది.

చిరుద్యోగులకు పెద్ద వరం

- రూ.25వేల వరకు వేతనం ఉన్న వారికి ప్రభుత్వ పథకాలు
- అంగన్‌వాడీలు, ఆశాలు, అప్కాస్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు మేలు
- 3 లక్షలకు మందికి పైగా అమ్మఒడి, విద్యాదీవెన, వసతి దీవెన, ఆరోగ్యశ్రీ ప్రయోజనం
- మేనిఫెస్టోలో ప్రకటించిన సీఎం జగన్

సాక్షి, అమరావతి: రాష్ట్రంలోని చిరుద్యోగులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పెద్ద వరం ఇచ్చారు. నెలకు రూ.25వేల వేతనం కలిగిన వారికి ఇళ్లు, విద్య, వైద్యం ఉచితంగా అందించేలా మేనిఫెస్టోలో ప్రకటించారు. దీనివల్ల రాష్ట్రంలో మూడు లక్షలకు పైగా చిరుద్యోగులకు మేలు జరగనుంది. ఆంధ్రప్రదేశ్ కార్పొరేషన్ ఫర్ అవుట్ సోర్సింగ్ సర్వీసెస్ (అప్కాస్), అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు, అంగన్‌వాడీ, ఆశా వర్కర్లను గత టీడీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చిన వెంటనే సీఎం జగన్ వారి గౌరవ వేతనాలను గణనీయంగా పెంచారు. ఆదాయ పరిమితికి మించి వేతనాలు రావడంతో ప్రభుత్వ సంక్షేమ పథకాలు దక్కడంలేదని పలుమార్లు ఆయా ఉద్యోగులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ఉదా.. పట్టణాల్లో ఆదాయ పరిమితి రూ.12వేలు, గ్రామాల్లో రూ.10వేలు ఉండటంతో రూ.11,500 వేతనం పొందే అంగన్‌వాడీ వర్కర్లకు పట్టణాల్లో ప్రభుత్వ పథకాలు వస్తున్నాయి. పల్లెల్లో మాత్రం ఆ నిబంధనతో ఇబ్బంది ఏర్పడింది. అయినప్పటికీ వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించడంలో సీఎం వైఎస్ జగన్ పెద్ద మనస్సు చాటుకుంటూ వచ్చారు. తాజాగా.. ఆదాయ పరిమితిని పెంచడంతో సాంకేతికంగాను ఇకపై వారి కుటుంబాలకు ఉచితంగా ఇళ్లు, విద్యా, వైద్యం అందించనున్నారు. నెలకు రూ.25 వేల ఆదాయం పొందే అప్కాస్, అంగన్‌వాడీలు, ఆశా వర్కర్లు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల కుటుంబాలకు విద్యా, వైద్యం, ఇళ్ల విషయంలో ఇబ్బంది పడకూడదనే ఉద్దేశ్యంతో వారికి అవకాశం కల్పించారు. రానున్న ఐదేళ్లలో వారికి అమ్మఒడి, విద్యా దీవెన, వసతి దీవెన, ఆరోగ్యశ్రీ, ఉచితంగా ఇళ్లు ఇచ్చేలా మేనిఫెస్టో ప్రకటించడంతో హర్షం వ్యక్తమవుతోంది.

సీఎం జగన్ తాజా నిర్ణయంతో లబ్ధి పొందనున్న వివిధ ప్రభుత్వ శాఖల్లోని ఉద్యోగులిలా..

శాఖ	ఉద్యోగులు	ఎంతమంది
మహిళా, శిశు సంక్షేమం	అంగన్‌వాడీ వర్కర్లు,	47,476
	మిని అంగన్‌వాడీ సెంటర్	6,526
	అంగన్‌వాడీ హెల్పర్లు	45,175
పంచాయతీరాజ్, పట్టణాభివృద్ధి	విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్లు/ సంఘమిత్రలు/యానిమేటర్లు	28,152
	పబ్లిక్‌హెల్త్ వర్కర్లు	28,568
ఆరోగ్య, కుటుంబ సంక్షేమం	ఆశావర్కర్లు,	41,416
	శానిటేషన్ అండ్ కంటింజెంట్ వర్కర్లు	3,800
గిరిజన సంక్షేమం	కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్	2,652
హోం	హోంగార్డ్స్	14,984
పాఠశాల విద్య	వంటవాళ్లు, సహాయకులు	84,833

టీడీపీని చిత్తుగా ఓడిస్తారు

- మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



ఇంటింటి ప్రచారంలో మంత్రి పెద్దిరెడ్డి

మడకశిర: చంద్రబాబు నేతృత్వంలోని టీడీపీని బంగాళాఖాతంలో కలిపేసేందుకు రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి స్పష్టం చేశారు. ఆయన శనివారం శ్రీసత్యసాయి జిల్లా మడకశిర పట్టణంలో వైఎస్సార్‌సీపీ అసెంబ్లీ అభ్యర్థి ఈరలక్కప్ప తరఫున ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం నియోజకవర్గస్థాయి విస్తృతస్థాయి సమావేశంలో, మీడియాతోనూ మాట్లాడారు. 160 సీట్లు వస్తాయని చంద్రబాబు మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తున్నారని, టీడీపీ గెలిచే పరిస్థితిలో లేదని ఆ పార్టీ నాయకులకు సైతం తెలుసన్నారు. మడకశిరలో ఉపాధి కూలీ ఈరలక్కప్ప భారీ మెజార్టీతో గెలుపొందడం తథ్యమన్నారు. గత ఎన్నికల్లో చంద్రబాబు 600 హామీలిచ్చి మోసం చేసిన ఘనుడని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ 99 శాతం హామీలను నెరవేర్చారని గుర్తు చేశారు. టీడీపీ హయాంలో జన్మభూమి కమిటీలు సూచించిన వారికే సంక్షేమ పథకాలు వచ్చేవన్నారు. ప్రస్తుతం అర్హతే ప్రామాణికంగా అందిస్తున్నామని వివరించారు. మాజీ మంత్రి రఘువీరారెడ్డి మడకశిరలో ఏం అభివృద్ధి సాధించారో చెప్పాలని ప్రశ్నించారు. మడకశిర అభివృద్ధిపై సీఎం జగన్ ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని తెలిపారు. జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, పార్టీ జిల్లా అధ్యక్షుడు నవీన్‌నిశ్చల్, పార్టీ పరిశీలకులు పోకల అశోక్‌కుమార్, ప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

కిరణ్‌కుమార్‌రెడ్డి, చంద్రబాబు వల్లే రాష్ట్ర విభజన

నెల్లూరు వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డి



నెల్లూరు నగరంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న విజయసాయిరెడ్డి

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట): ముఖ్యమంత్రిగా కిరణ్ కుమార్‌రెడ్డి, ప్రతిపక్షనేతగా చంద్రబాబు ఇద్దరూ కలిసి తమ స్వార్థం కోసం రాష్ట్రం విడిపోవడానికి కారకులయ్యారని వైఎస్సార్‌సీపీ నెల్లూరు ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డి ధ్వజమెత్తారు. శనివారం వైఎస్సార్‌సీపీ నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి ఖలీల్ అహ్మద్‌తో కలిసి విజయసాయిరెడ్డి ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర విభజనకు సోనియాగాంధీకి కిరణ్‌కుమార్‌రెడ్డి సహకరించి దుష్టశక్తిగా నిలిచాడన్నారు. కిరణ్‌కుమార్‌రెడ్డి ప్రభుత్వం పడిపోకుండా చంద్రబాబు కాపాడిన విషయాన్ని ప్రజలింకా మరచిపోలేదని చెప్పారు. అధికారమే పరమావధిగా రాష్ట్ర ప్రయోజనాలు పట్టించుకోని చంద్రబాబును తమ ఓటుతో శాశ్వతంగా రాజకీయాల నుంచి పంపాలని పిలుపునిచ్చారు. నుడా చైర్మన్ ముక్కాల ద్వారకానాథ్ తదితరులు పాల్గొన్నారు.

పవన్, చింతమనేనిపై ఈసీకి ఫిర్యాదు

సీఎంపై అనుచిత వ్యాఖ్యలు చేశారని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే మల్లాది ఆరోపణ




ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేస్తున్న మల్లాది విష్ణు, నారాయణమూర్తి, శ్రీనివాసరెడ్డి

సాక్షి,అమరావతి: జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్, టీడీపీ నేత చింతమనేని ప్రభాకర్‌లు ఎన్నికల నియమావళికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని ఎన్నికల కమిషన్‌కు వైఎస్సార్‌సీపీ ఫిర్యాదు చేసింది. సంబంధిత ఆధారాలను ఎమ్మెల్యే మల్లాది విష్ణు, పార్టీ గ్రీవెన్స్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు అంకంరెడ్డి నారాయణమూర్తి, లీగల్ సెల్ నేత కొమ్మసాని శ్రీనివాసరెడ్డి శనివారం ఎన్నికల అధికారికి అందజేశారు. మల్లాది విష్ణు మాట్లాడుతూ..ఈ నెల 26న ఎన్నికల ప్రచారం సందర్భంగా రాజోలులో సీఎం జగన్, ఎమ్మెల్యే రాపాకపై పవన్ వ్యక్తిగతంగా అనుచిత వ్యాఖ్యలు చేశారని అలాగే, టీడీపీ నేత చింతమనేని ఈ నెల 26 న దెందులూరులో దళితులపై అనుచిత, కించపరిచే వ్యాఖ్యలు చేశారని ఇవి ఎన్నికల నిబంధనలకు విరుద్ధమని పేర్కొన్నారు. దీనిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

ఇంటికో కర్ర చేతబట్టండి

- అప్పుడే సైకో జగన్ పాలనను తరిమేయవచ్చు
- ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు రెచ్చగొట్టే వ్యాఖ్యలు


ఆత్మకూరు: ఇంటికొక కర్ర చేతబట్టుకుని ప్రతి ఒక్కరు రోడ్లపైకి వచ్చి ఎదిరించాలని, అప్పుడే రాష్ట్రంలో సైకో జగన్ పాలనను తరిమేయవచ్చని.. టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ఎన్నికల ప్రచారంలో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఆత్మకూరు నియోజకవర్గంలోని నెల్లూరుపాళెం కూడలి వద్ద శనివారం ఆయన ఎన్నికల ప్రచారానికి వచ్చారు. రెండుగంటలు ఆలస్యంగా 5.15 గంటలకు అక్కడికి చేరుకున్న చంద్రబాబు తొలి పలుకుల్లోనే రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడంతో జనం విస్తుపోయారు. తాను ప్రకటించిన సూపర్ సిక్స్ మేనిఫెస్టో అద్భుతంగా ఉందని, ఈ రోజు జగన్ ప్రకటించిన మేనిఫెస్టో బాగోలేదని చెప్పారు. కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఇది తనకోసం కాదని, రాష్ట్రం బాగుపడేందుకు సైకిల్ గుర్తుకు ఓట్లు వేయాలని చెప్పారు. ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డిపై ఏ2గా ముద్రపడిన వ్యక్తి పోటీచేస్తున్నారన్నారు. తాను గతంలో వైఎస్సార్‌తో రాజకీయం చేశానని, ఎప్పుడూ వ్యక్తిగతంగా విమర్శలు చేసుకోలేదని హుందా రాజకీయాలు చేశామని పేర్కొన్నారు. 45 నిమిషాలు మాట్లాడిన చంద్రబాబు ఆద్యంతం వైఎస్సార్‌సీపీని, జగన్‌మోహన్‌రెడ్డిని విమర్శించడమే పనిగా పెట్టుకున్నారు. స్థానిక సమస్యలు గురించి రాసిచ్చిన స్క్రిప్ట్‌ను చదువుతూ ఎమ్మెల్యేగా విక్రమ్‌రెడ్డి ఉన్నా పెత్తనం అంతా వెంకటేశ్వర్లుదే అని చంద్రబాబు చెప్పడంతో ప్రజలు ఆశ్చర్యపోయారు. ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి వద్ద అసలు వెంకటేశ్వర్లు అనే వ్యక్తి లేరుకదా అని చర్చించుకున్నారు. ప్రసంగం అనంతరం అసెంబ్లీ అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి చంద్రబాబు చెవిలో చెప్పడంతో మాజీ ఎమ్మెల్యేలు కొమ్మి లక్ష్మయ్యనాయుడు, బొల్లినేని కృష్ణయ్య, కంభం విజయరామిరెడ్డి, మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి పేర్లు చదివారు. పార్టీ రాష్ట్ర ప్రతినిధి కన్నబాబు గురించి ప్రస్తావించకపోవడంతో ఆయన వర్గం చిన్నబుచ్చుకుంది.



ఆత్మకూరు ఎన్నికల సభలో మాట్లాడుతున్న చంద్రబాబు

నిబంధనలు తుంగలో తొక్కుతున్న గంటా

కొమ్మాది వద్ద పలు ఆలయాల్లో ప్రచారం



కొమ్మాది ఆంజనేయ స్వామి ఆలయంలో గంటా ప్రచారం


మధురవాడ (విశాఖపట్నం): భీమిలి టీడీపీ అభ్యర్థి గంటా శ్రీనివాసరావు ఎన్నికల నిబంధనలు తుంగలో తొక్కేస్తున్నా ఎన్నికలు అధికారులు చోద్యం చూస్తున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. శనివారం కొమ్మాది జంక్షన్ త్రిశక్తి ఆలయం, రిక్షా కాలనీలోని ఆంజనేయ స్వామి ఆలయంలోకి పార్టీ కండువాలు, జెండాలు, టోపీలు ధరించి ప్రవేశించి గంటా పూజలు చేశారు. అలాగే కాలనీలో ఎన్నికల ప్రచారంలో పలువురికి రూ.500 నగదు అందజేశారు. కాగా, తమను జన సమీకరణకు ఉపయోగించుకోవడం తప్పా టీడీపీ నాయకులు కనీసం విలువ ఇవ్వడం లేదంటూ కొమ్మాది రిక్షా కాలనీకి చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు.

సీఎం జగన్ నిబద్ధతను ప్రజలు విశ్వసిస్తారు

- ఓసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి

సాక్షి, న్యూఢిల్లీ: తాను చేసేవి మాత్రమే ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన సీఎం వైఎస్ జగన్ నిబద్ధతను ప్రజలు విశ్వసిస్తారని, త్వరలో జరగనున్న ఎన్నికల్లో మరోసారి వైఎస్సార్‌సీపీ ప్రభంజనం సృష్టిస్తుందని ఓసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి అన్నారు. ఆయన శనివారం ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ దేశంలో నిజాయితీ, నిబద్ధత కలిగిన ఏకైక రాజకీయ నాయకుడు సీఎం వైఎస్ జగన్ మాత్రమే అని ప్రశంసించారు. తాజాగా సీఎం వైఎస్ జగన్ ప్రకటించిన మేనిఫెస్టోను చూసిన తర్వాత అన్ని వర్గాలవారు ఆయన్ను మరింత నమ్ముతున్నారని వివరించారు. చేయలేనిది మొహమాటం లేకుండా చేయలేనని చెప్పడం, చేసేది మాత్రమే చెప్పడం సీఎం వైఎస్ జగన్ నైజమని అన్నారు. ఎంతమంది కలిసి వచ్చినా సీఎం జగన్‌ను ఎదుర్కోవడం చాలా కష్టమన్నారు. కుప్పంలో చంద్రబాబు, మంగళగిరిలో లోకేశ్, పిఠాపురంలో పవన్‌కళ్యాణ్ అత్యంత ఘోరంగా ఓడిపోతారని చెప్పారు.

ఓటు.. హక్కు మాత్రమే కాదు.. బాధ్యత



యువ ఓటర్లుగా 10.30 లక్షల మంది నమోదు

- పట్టణ ప్రాంతాల్లో ఓటింగ్ శాతం పెంచేందుకు కృషి
- లెట్స్ ఓట్ సంస్థ కృషి అభినందనీయం
- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా



ర్యాలీని ప్రారంభిస్తున్న రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ మీనా, చిత్రంలో కలెక్టర్ వేణుగోపాలరెడ్డి, ఎస్పీ తుషార్‌డూడీ, కమిషనర్ కీర్తి, జాయింట్ కలెక్టర్ రాజకుమారి

గుంటూరు వెస్ట్: యువ ఓటర్లుగా నమోదైన ప్రతి ఒక్కరు ఓటు వేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా కోరారు. ఓటు హక్కు మాత్రమే కాదని అంతకు మించిన బాధ్యతగా భావించాలని చెప్పారు. రాష్ట్ర ఎన్నికల సంఘం, జిల్లా యంత్రాంగం లెట్స్ ఓట్ స్వచ్ఛంద సంస్థతో కలసి శనివారం గుంటూరు ఎన్టీఆర్ స్టేడియంలో యువ ఓటర్ల కోసం 3కే వాక్ నిర్వహించాయి. ఈ సందర్భంగా మీనా మాట్లాడుతూ 18–19 ఏళ్ల మధ్య ఉన్న అర్హులైన యువత రాష్ట్రంలో 10.30 లక్షల మంది ఓటర్లుగా నమోదు చేసుకున్నారని తెలిపారు. ఇది శుభపరిణామమన్నారు. వీరంతా ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గత ఎన్నికల్లో రాష్ట్రంలో ఓటింగ్ శాతం 79 అని తెలిపారు. దీన్ని 82 శాతానికి తీసుకెళ్లేందుకు కృషిచేస్తున్నట్లు చెప్పారు. అర్బన్ ప్రాంతాల్లో ఓటింగ్ కొన్నిచోట్ల తక్కువగా ఉందన్నారు. పరిశ్రమల యజమానులతోపాటు వ్యాపారసంస్థలను సంప్రదిస్తున్నామని, ఆ రోజు తప్పనిసరిగా సెలవు ఇవ్వాలని, జీతం మాత్రం కట్ చేయవద్దని చెబుతున్నామని వివరించారు. దీంతోపాటు స్వచ్ఛంద సంస్థల సహకారం కూడా తీసుకుంటున్నామన్నారు. లెట్స్ ఓట్ స్వచ్ఛంద సంస్థ తీసుకున్న చొరవ చాలా గొప్పదని ప్రశంసించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరు మే 13వ తేదీ ఓటు వేసేందుకు రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అనంతరం మీనా, గుంటూరు జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, ఎస్పీ తుషార్ డూడీ, జాయింట్ కలెక్టర్ జి.రాజకుమారి, జీఎంసీ కమిషనర్ కీర్తి చేకూరి, తెనాలి సబ్ కలెక్టర్ ప్రఖార్ జైన్, లెట్స్ ఓట్ సంస్థ కన్వీనర్ మాలకొండయ్య జెండా ఊపి 3కే వాక్‌ను ప్రారంభించారు. ఆర్డీవో పి.శ్రీకర్, డీఆర్వో పెద్ది రోజా, లెట్స్ ఓట్ సంస్థ గుంటూరు చాప్టర్ కోఆర్డినేటర్ టి.బాలాజీశ్రీనివాస్ పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టో విడుదలతో సంబరాలు

పార్టీ కేంద్ర కార్యాలయం వద్ద టపాసులు కాల్చి.. స్వీట్లు పంచిన నేతలు



మేనిఫెస్టో విడుదల చేసిన సందర్భంగా పార్టీ కేంద్ర కార్యాలయం వద్ద వైఎస్సార్‌సీపీ శ్రేణుల సంబరాలు

సాక్షి,అమరావతి: వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టో విడుదల చేసిన సందర్భంగా శనివారం తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయం వద్ద పార్టీ నాయకులు, కార్యకర్తలు, కార్మికులు పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకొన్నారు. జై జగన్.. వైఎస్సార్‌సీపీ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం పెద్ద ఎత్తున టపాసులు కాల్చి.. స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి మాట్లాడుతూ ఇచ్చిన హామీల్లో సీఎం జగన్ 99.4శాతం అమలు చేయడం దేశ చరిత్రలోనే ఓ సరికొత్త రికార్డుగా అభివర్ణించారు. ప్రస్తుత మేనిఫెస్టోతో రాష్ట్ర ప్రజల జీవితాల్లో అభివృద్ధి వెలుగులు విరజిమ్ముతాయన్నారు. ఎమ్మెల్యే మల్లాది విష్ణు మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టో రెండు పేజీలే అయినా దాని ప్రభావం చాలా పెద్దదని తెలిపారు. మేనిఫెస్టోను సీఎం జగన్.. బైబిల్, ఖురాన్, భగవద్గీతగా భావిస్తున్నారని చెప్పారు. వైఎస్సార్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు పూనూరు గౌతమ్‌రెడ్డి మాట్లాడుతూ అమలు సాధ్యంకాని హామీలను చంద్రబాబు ఇస్తూ విశ్వసనీయతను కోల్పోయారని చెప్పారు. పార్టీ అధికార ప్రతినిధి ఎ.నారాయణమూర్తి మాట్లాడుతూ నెరవేర్చలేని హామీలతో కూటమిని కట్టుకుని వస్తున్నారని, జనం అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. పార్టీ నేతలు మలసాని మనోహర్‌రెడ్డి, కొమ్మూరి కనకారావు, పెరికె ప్రసాదరావు, యలవర్తి మధు మేడపాటి వెంకట్, బందెల కిరణ్ రాజ్, పానుగంటి చైతన్య, అవుతు సునీతారెడ్డి, రాజులపటి కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

అయ్యన్నపాత్రుడికి ఎన్నికల అధికారి నోటీసు

నర్సీపట్నం: అనకాపల్లి జిల్లా నర్సీపట్నం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, మాజీమంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడికి ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో హెచ్.వి.జయరాం నోటీసు జారీచేశారు. అయ్యన్నపాత్రుడు ఇటీవల ఎన్నికల ప్రచారసభలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడిపై అనుచిత వ్యాఖ్యలు చేయటంపై వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అయ్యన్నపాత్రుడికి నోటీసు జారీచేసినట్టు రిటర్నింగ్ అధికారి జయరాం తెలిపారు.

మద్యం విక్రయిస్తున్న ప్రభుత్వం

పీసీసీ అధ్యక్షురాలు షర్మిల విమర్శ



పాడేరులో మాట్లాడుతున్న షర్మిల

సాక్షి, పాడేరు/అరకులోయ టౌన్/నక్కపల్లి/పాయకరావుపేట: మద్యపాన నిషేధం అమలు చేస్తామని చెప్పిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వమే మద్యాన్ని విక్రయిస్తోందని పీసీసీ అధ్యక్షురాలు షర్మిల విమర్శించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు, అరకులోయ, అనకాపల్లి జిల్లా పాయకరావుపేటల్లో శనివారం ఆమె ఎన్నికల ప్రచారం చేశారు. రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మెగా డీఎస్సీ అని చెప్పి ఎన్నికలకు రెండునెలల ముందు ప్రకటించారని విమర్శించారు. టీడీపీ, బీజేపీ, వైఎస్సార్‌సీపీలకు ఓటేయవద్దని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాష్ట్రానికి పదేళ్ల ప్రత్యేకహోదా ఇస్తామని ఆమె చెప్పారు.

‘చంద్రగిరి’లో 1,960 మంది వలంటీర్ల రాజీనామా



తిరుపతి రూరల్ మండలంలో రాజీనామా పత్రాలను చూపుతున్న వలంటీర్లు

తిరుపతి రూరల్: తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం రాష్ట్రంలోనే రికార్డు సృష్టించింది. నియోజకవర్గం పరిధిలోని మొత్తం 1,960 మంది వలంటీర్లు స్వచ్ఛందంగా రాజీనామా చేశారు. ఆరు మండలాల్లో ని 118 సచివాలయాల పరిధిలో అందరూ తమ రాజీనామాలను అధికారులకు అందించారు. వాటికి శనివారం అధికారులు ఆమోదం తెలిపారు. చంద్రబాబు స్వగ్రామం ఉన్న, ఒకప్పటి ఆయన నియోజకవర్గమైన చంద్రగిరిలో వలంటీర్లంతా రాజీనామా చేశారు. తమ సేవలను టీడీపీ, కూటమి నేతలు విమర్శించడం, ఆరోపణలు చేయడంపై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు సేవచేసేందుకు వెళితే అక్కడ కూడా వేధించడం, అవమానించడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అర్హతే ప్రామాణికంగా వలంటీర్లను ఎంపిక చేశారని, ఒక్కసారి వలంటీరుగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సేవలు అందించామని గుర్తు చేస్తున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన తర్వాత స్వార్థ రాజకీయం కోసం చంద్రబాబునాయుడు, పవన్‌కళ్యాణ్, పురందేశ్వరి వలంటీర్లను వేధించడం ప్రారంభించారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజాసేవ చేయాలంటే ఇన్ని కట్టుబాట్లు, అవమానాలు ఎదురుకావడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒకరు తమ మీద ఫిర్యాదు చేయడం ఏమిటీ? వారి ఫిర్యాదుపై సస్పెండ్ చేయడం ఏమిటీ? ఇది మా హక్కులను హరించడమే.. అనే ఆలోచనతోనే స్వచ్ఛందంగా రాజీనామా చేస్తున్నట్లు వలంటీర్లు ప్రకటించారు.

జగనన్నకు కృతజ్ఞతలు తెలిపిన వలంటీర్లు

యువకులైన తమకు ఇంతకాలం ప్రజాసేవచేసే అవకాశం కల్పించిన జగనన్నకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు రాజీనామా చేసిన వలంటీర్లు పేర్కొన్నారు. ఇకపై స్వేచ్ఛగా, మనసాక్షి ప్రకారం వ్యవహరిస్తామన్నారు. మంచిచేసిన వారికి వెన్నంటి ఉంటామని వారు చెప్పారు.

నేను ఎదగాలని ఏరోజూ కోరుకోలేదు

- టీడీపీకి అండగా ఉండాలని త్యాగం చేశా
- జనసేన అధినేత పవన్‌కళ్యాణ్



ఇంద్రపాలెంలో ప్రసంగిస్తున్న పవన్‌కళ్యాణ్

కాకినాడ రూరల్/సామర్లకోట: టీడీపీ అధినేత చంద్రబాబు జైలులో ఉన్నప్పుడు రాష్ట్రం బాగుండటానికి ఒక నాయకత్వం సరిపోదని, చాలామంది నాయకత్వం కావాలని ఆలోచించానని, నలిగిపోతూ, కుమిలిపోతూ ఉన్న టీడీపీ కేడర్‌కు అండగా ఉండాలని త్యాగం చేశానని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చెప్పారు. తాను ఎదగాలని ఏ రోజూ కోరుకోలేదన్నారు. కాకినాడ రూరల్ నియోజకవర్గం ఇంద్రపాలెంలోను, సామర్లకోటలోను శనివారం జరిగిన సభల్లో ఆయన ప్రసంగించారు. తమ్మవరం రైతులకు మాట ఇచ్చి మర్చిపోయావ్ జగన్ అని రాసి ఉన్న ప్లకార్డు ఇందాక చూశానని, ఇలా వైఎస్ జగన్ ఎన్నో మాటలు ఇచ్చి మరచిపోయారని, అందుకే భవిష్యత్ బంగారంలా ఉండేందుకు ఒంటరిగా కాకుండా మూడు పార్టీలూ కలిసి పోటీచేయాల్సిన అవసరం ఉందని గుర్తించానని చెప్పారు. శెట్టిబలిజ సామాజికవర్గానికి చెందిన కల్లుగీత కార్మికులపై దాదాపు 9 వేల కేసులు పెట్టారన్నారు. తాను ఒక కులానికి సంబంధించిన వ్యక్తిని కాదని చెప్పారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఉమ్మడి మేనిఫెస్టో ఈ నెల 30న ప్రకటించనున్నట్లు చెప్పారు. ఈ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి ఓటమి తప్పదని, కూటమి ప్రభుత్వం ఏర్పాటవుతుందని పేర్కొన్నారు. సంక్షేమ పథకాలను నిలిపివేయబోమని, పెంచి ఇస్తామని చెప్పారు. అన్నపూర్ణగా పేరొందిన తూర్పు గోదావరి జిల్లాలో రైతులను ఆదుకోవడానికే తాను పిఠాపురం నుంచి పోటీచేస్తున్నట్లు పేర్కొన్నారు. తాను రూ.72 కోట్ల ఇన్‌కంట్యాక్స్ కట్టానని, ఈ ఐదేళ్లలో తన సంపాదన రూ.200 కోట్లని చెప్పారు. కాకినాడ రూరల్, సిటీ ఎమ్మెల్యేలు కురసాల కన్నబాబు, ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డిలపై అనేక ఆరోపణలు చేశారు. సభలో ఒక కార్యకర్త పార్టీ కండువాలు ఎగురవేయడంతో పవన్ ఒక్కసారిగా ఆవేశానికి గురయ్యారు.

Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Published at Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, NTR District - 520 007 (AP) and Printed at Jagati Publications Limited, Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, NTR District - 520 007 (AP)., Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. 0866-2547436 Fax: No. 0866-2547433. RNI Reg No. APTEL/2008/23794. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.

సాక్షి 2024



జైత్రయాత్ర



ఆదివారం
ఏప్రిల్, 28

గుసగుస

ఎర్ర బుక్ వీరుడేడీ?



ఓ మాజీ సీఎం మనవడు.. **మరో** మాజీ సీఎంకి కొడుకు.. ఆ **ఒక్క అర్హ**తతోనే మంత్రి అయిపోయారు. **గత ఎన్ని**కల్లో ఎన్ని తాయిలాలు పంచినా **మంగళ**గిరిలో ఓటమితో బాబుకు తత్త్వం బోధపడింది. పాదయాత్రతో ఫాయిదా వస్తుందనుకుంటే.. అదింకా మైనస్ అయింది. దీంతో సొంత పుత్రుడిని వదిలి దత్తపుత్రుడినే వెంటబెట్టుకున్నారు బాబు. లోకేశాన్ని మంగళగిరికి పరిమితం చేశారు. దీంతో ఎర్రబుక్ పట్టుకుని వేసిన వేషాలన్నీ లోకేశ్‌కు మాత్రమే కనిపించే 'విజయవాడ మూసీ'లో కలిసిపోయాయి. మరోవైపు టికెట్ హామీ పేరిట దండుకున్న సొమ్ము గురించి బాధితులు వెతుకులాడుతున్నారు. దొరికితే ఆ ఎర్రబుక్‌లో తమ పేర్లను కూడా రాయించుకునైనా తమ డబ్బులు వెనక్కి తెచ్చుకుందామని ఆశపడుతున్నారట.

ఎలా అడిగేది?



బాపట్ల లోక్‌సభ టీడీపీ నాయకుల పరిస్థితి కుడితిలో పడ్డ ఎలుక చందాన తయారైంది. ఎంపీ అభ్యర్థి తెన్నేటి కృష్ణ ప్రసాద్‌కు ఓటేయండని ప్రజల్ని ఎలా అడగాలో తెలియక తల పట్టుకుంటున్నారు. ఆయన తెలంగాణకు చెందిన వ్యక్తి. అక్కడ బీజేపీ రాష్ట్ర స్థాయి నేత. బీజేపీ నుంచి వరంగల్ టికెట్ ఆశించి భంగపడ్డాక ఇక్కడికి టీడీపీ కండువాతో దిగుమతయ్యారు. ఇక్కడే అసలు చిక్కు వచ్చి పడింది. పొరుగు రాష్ట్రానికి చెందిన వ్యక్తికి ఓటేయండని అడిగేందుకు ధైర్యంచాలక స్థానిక నేతలు మల్లగుల్లాలు పడుతున్నారు. ప్రజలు ముఖం మీదే ఛీత్కరిస్తారేమోనని భయపడుతున్నారు. ప్రస్తుత ఎంపీ నందిగం సురేష్‌ను విమర్శించేందుకు ఏమీ లేక, కృష్ణప్రసాద్ గురించి చెప్పేందుకు సాహసించలేక సతమతమవుతున్నారట.

అప్పుల 'వరద'



వరాలిచ్చే వారిని వరదుడు అంటారు. ఎన్నికల సమయంలో నేతలు చాలా వరకు వరదరాజులే. కానీ ప్రొద్దుటూరు టీడీపీ అభ్యర్థి వరదరాజులరెడ్డి దీనికి రివర్స్. ఎన్నికలకు అవసరమైన డబ్బును అప్పులు/చందాల రూపంలో ప్రజల నుంచే వసూలు చేస్తున్నారట. రూ.2 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు స్థాయిని బట్టి వ్యాపారులకు టార్గెట్ విధించారు. బడా వ్యాపారులనైతే అంతకు మించే డిమాండ్ చేస్తున్నారట. ఇదే విషయంపై కొందరు వ్యాపారులు ఎమ్మెల్యే రాచమల్లుని కలిసి ఫిర్యాదు చేశారు. రాజుపాలెం మండలంలోని ఓ గ్రామానికి చెందిన టీడీపీ మహిళా నేతను రూ.10 లక్షలు చందా రూపంలో అడగ్గా ఆమె ససేమిరా అందట. అయినప్పటికీ ఒత్తిడి చేయడంతో బాండ్ రాయించుకుని రూ.5 లక్షలు అప్పుగా ఇచ్చారట.

శబరికి రాముడి షాక్

రామాయణంలో శబరి భక్తికి మెచ్చిన రాముడు ఎంగిలి పండ్లు ఆరగించాడు. ఏపీ ఎన్నికల్లో మాత్రం ఈ శబరికి వ్యతిరేకంగా భార్గవరామ్ పోటీకి దిగారు. నంద్యాల టీడీపీ ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరికి స్వపక్షం నుంచే నిరసన సెగ తగులుతోంది. బీజేపీ జిల్లా అధ్యక్షురాలు అయినప్పటికీ చిత్రమైన పొత్తుల నేపథ్యంలో బీజేపీని వీడి, టీడీపీలో చేరి, ఎన్నికల బరిలో నిలిచారు. అయితే టీడీపీ ఆశావహుడు, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే అభ్యర్థి అఖిలప్రియ భర్త మద్దూరు భార్గవరామ్‌నాయుడు లోక్‌సభ స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసి, టీడీపీ పొత్తులను సవాల్ చేశారు. ఈ నామినేషన్ ఉపసంహరణకు టీడీపీ నేతల తిప్పలు అన్నీఇన్నీ కావట.

చీకటి రాత్రులకు బ్రేక్

ఐదేళ్లుగా 'కోత'ల్లేవు..కల్లాల్లో పడిగాపులు లేవు

- సేద్యానికి 9 గంటల నిరంతర నాణ్యమైన విద్యుత్
- రైతన్నకు నమ్మకమిచ్చిన సీఎం వైఎస్ జగన్ పాలన
- 6,605 ఫీడర్లలో పగటి పూట వ్యవసాయ విద్యుత్.. గతంలో ఉన్నవి కేవలం 3,854 ఫీడర్లే
- పంపుసెట్లకు 30 ఏళ్ల ఢోకా లేకుండా ఉచిత విద్యుత్ అందించే ఏర్పాటు.. లోపభూయిష్టమైన విద్యుత్ సరఫరాకు దిద్దుబాటు
- ఫీడర్ల ఆధునికీకరణకు రూ.1700 కోట్లు కేటాయింపు
- ఏపీ ట్రాన్స్‌కో, డిస్కంలలో రూ.1200 కోట్లతో పనులు వేగవంతం
- రాత్రివేళ విద్యుత్ సరఫరాకు స్వస్తి చెప్పిన ప్రభుత్వం

"'మా ప్రాంతంలో మొత్తం విద్యుత్‌పై ఆధారపడే వ్యవసాయం చేస్తారు. గత ప్రభుత్వంలో 7 గంటలు విద్యుత్ అని ప్రకటించినా అందులో ఒకటి రెండు గంటలపాటు కోతలు ఉండేవి. ఈ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి పగటి పూట 9 గంటలు నిరంతరాయంగా విద్యుత్ అందిస్తున్నారు. దీనివల్ల కూలీలతో పనిచేయించుకొని, చేను మొత్తం తడపడానికి వీలవుతోంది. గతంతో హెచ్‌టీ, ఎల్‌టీ లైన్లు ఒకే స్తంభంపై ఉండేవి. దీనివల్ల కొద్దిపాటి గాలికే కలిపిపోయి ట్రాన్స్‌ఫార్మర్, మోటార్లు కాలిపోయేవి. ఇప్పుడా సమస్య లేదు. గతంలో రోజుకి ఏడు గంటలు రాత్రి సమయాల్లో సేద్యానికి విద్యుత్ ఇవ్వడం వల్ల పొలాల్లోనే ఉండాల్సి వచ్చేది. ఇప్పుడు ఒకే స్పెల్‌లో ఇవ్వడంతో చేను మొత్తం ఒకేసారి తడుస్తోంది'.



\- సూర్పని రామకృష్ణ, ఉద్యాన రైతు, కొమ్ముగూడెం

మరిన్ని పేజీల కోసం క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి

సాక్షి, అమరావతి

'సేద్యానికి విద్యుత్ లోటు రాకూడదు. రైతులకు ఇచ్చే విద్యుత్‌కు ఎంత ఖర్చయినా ప్రభుత్వమే భరిస్తుంది. వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ దెబ్బతింటే 48 గంటల్లోనే బాగుచేయడం, లేదా కొత్తది ఇవ్వాలి. ఎలాంటి జాప్యం ఉండకూడదు. సర్వీసు కూడా అడిగిన వెంటనే మంజూరు చేయాలి. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలుగకూడదు'.అంటూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చెప్పిన మాటలను ఈ ప్రభుత్వం అక్షర సత్యం చేసింది. పంటలకు నీటి కొరత లేకుండా చేసి రైతుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు అవసరమైన అన్ని చర్యలను ఆచరణలో పెట్టింది. పగటిపూట 9 గంటలు నిరంతరాయంగా ఉచిత విద్యుత్ అందించేందుకు ఈ ప్రభుత్వం అధికారంలోకి రాగానే చర్యలు చేపట్టింది. అందుకు అనుగుణంగా ముందుగా వ్యవసాయ విద్యుత్ ఫీడర్లను ఆధునీకరించి ఉచిత విద్యుత్ సరఫరాకు అనుకూలంగా మార్చింది.


గతమెంతో 'హీనం'

రాష్ట్రంలో వ్యవసాయ ఫీడర్లు ఏడాదికి దాదాపు 15,700 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగంలో ఉండేవి. ఇది రాష్ట్రంలో ఏడాదికి జరిగే 64 వేల నుంచి

-మిగతా IIIలో


ప్రతి సర్వీసుకీ ప్రత్యేక ట్రాన్స్‌ఫార్మర్

విద్యుత్ ప్రమాదాలు జరగడానికి, సరఫరా నష్టాలు రావడానికి ఫీడర్లు, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు, లైన్లు బలంగా లేకపోవడం, ఓవర్ లోడ్ కావడమే ప్రధాన కారణం. ఈ సమస్యను తగ్గించడానికి కొత్త సబ్‌స్టేషన్లు నిర్మించడంతో పాటు పాత సబ్ స్టేషన్లలో ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యం పెరిగింది. ట్రాన్స్‌కో పరిధిలో ఉన్న 220కేవీ, 132 కేవీ లైన్లను పాతవి బాగుచేయడంతో పాటు కొత్తవి వేశారు. డిస్కంల పరిధిలోని 33 కేవీ, 11కేవీ లైన్లు మార్చారు. సబ్ స్టేషన్లలో పవర్ కెపాసిటర్లు ఏర్పాటు చేశారు. ప్రతి వ్యవసాయ సర్వీసుకీ ప్రత్యేక ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసి విద్యుత్ ఇస్తున్నారు. ఫలితంగా ప్రస్తుతం రాష్ట్రంలో 19.92 లక్షల వ్యవసాయ పంపుసెట్లకు నాణ్యమైన విద్యుత్ అందుతోంది.



ఇంటర్వ్యూ

"జగన్ చేసిన పనులు కళ్లెదుటే కనిపిస్తున్నాయి. ఆ విషయమే చెబుతుంటే నన్ను వైఎస్సార్‌సీపీ సపోర్టర్ అంటున్నారు. వాస్తవానికి వైఎస్సార్‌సీపీ పథకాలన్నీ కాపీ చేస్తున్న టీడీపీ.. జగన్‌ను సమర్థిస్తున్నట్లే కదా!"



జగన్ పథకాలు కాపీ కొడుతున్న టీడీపీ

- ఆయన **పథకాలే వారి మేనిఫెస్టోలోనూ పెట్టారు**
- వలంటీర్ల వ్యవస్థ **కొనసాగించి... ఎక్కువ వేతనం ఇస్తామంటున్నారు**
- **అంటే అవన్నీ బాగున్నాయని చెబుతున్నట్టే కదా**
- ఈ ప్రభుత్వం తీసుకొచ్చిన ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ బాగా నచ్చింది
- మహిళలైతే ఎక్కువ మంది వైఎస్సార్‌సీపీ వైపే

సాక్షి ఇంటర్వ్యూలో సినీ దర్శక నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ

-పూర్తి వివరాలు IIIలో



డాక్టర్ గారొచ్చారు..

- వైద్య రంగాన్ని కుదేలు చేసిన గత చంద్రబాబు ప్రభుత్వం
- ప్రభుత్వ ఆస్పత్రులను ఏమాత్రం పట్టించుకోని వైనం
- వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రాగానే పూర్తిగా ప్రక్షాళన
- నాడు-నేడు ద్వారా వసతుల కల్పన, భారీగా వైద్యుల నియామకం
- పల్లె ప్రజలకు కొండంత భరోసానిస్తున్న ఫ్యామిలీ డాక్టర్

నాడు..

ప్రజారోగ్య పరిరక్షణ ధర్మాన్ని గత చంద్రబాబు ప్రభుత్వం గాలికొదిలేసింది. ప్రభుత్వ వైద్య రంగాన్ని విస్మరించింది. దివంగత సీఎం వైఎస్సార్ ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ పథకాన్ని అంపశయ్యపైకి ఎక్కించింది. ఈ క్రమంలో ఏదైనా జబ్బు చేస్తే అప్పులు చేయాలి, అప్పు పుట్టని పరిస్థితుల్లో ఆస్తులు అమ్ముకోవాలి. ఆస్తులు లేని వాళ్లు దేవుడిపై భారం వేసి కాలం వెళ్లదీయాలి. రాష్ట్ర విభజనను బూచిగా చూపి 2014–19 మధ్య ఆర్థిక పరిస్థితులు బాగోలేవంటూ ప్రభుత్వ వైద్య కళాశాలలు ఏర్పాటు చేయలేమని చేతులు ఎత్తేశారు. 108, 104 వ్యవస్థకు పాతరేశారు. ప్రభుత్వాస్పత్రుల్లో రోగుల తాకిడికి అనుగుణంగా పోస్టుల భర్తీ చేపట్టలేదు. వసతులు కల్పించలేదు. అత్యవసర మందులు సైతం అందుబాటులో ఉంచలేదు. పారాసెటిమాల్ టాబ్లెట్ కావాలన్నా బయట తెచ్చుకోండని చీటీ రాసిచ్చే దుస్థితి. చిన్న పిల్లలను ఎలుకలు కొరికేసే పరిస్థితి. అయినప్పటికీ ఆ అధ్వాన్న పరిస్థితులే అద్భుతం అంటూ రామోజీ, ఎల్లో మీడియా బాబును ఆకాశానికి ఎత్తాయి.

నేడు..

ఈ అధ్వాన్న పరిస్థితులను చక్కబెడుతూ ఈ ఐదేళ్ల పాలనలో నాడు-నేడు ద్వారా సీఎం వైఎస్ జగన్ వైద్య రంగాన్ని బలోపేతం చేశారు. వైద్యులు, వైద్య సిబ్బంది, ఇతర మానవ వనరుల కొరతకు ప్రణాళికా బద్ధంగా చెక్ పెట్టారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో కొత్తగా 17 ప్రభుత్వ వైద్య కళాశాలలను నిర్మిస్తున్నారు. ఆరోగ్యశ్రీ పథకానికి ఊపిరిలూదారు. పేదలు దురదృష్టవశాత్తు ఏదైనా జబ్బు బారిన పడితే వారి చికిత్సల బాధ్యతలను ప్రభుత్వమే తీసుకునే గొప్ప వ్యవస్థను అందుబాటులోకి తెచ్చారు. ఐదేళ్ల పాలనలో రెండేళ్లు కరోనా తినేసింది. ఆర్థిక వ్యవస్థ దెబ్బతినింది. అయినప్పటికీ ప్రజారోగ్యం విషయంలో వైఎస్ జగన్ ఏ మాత్రం రాజీ పడలేదు. మన ఇంట్లో వాళ్లకు ఎవరికైనా జబ్బు చేస్తే ఎలాంటి వైద్యం ఆశిస్తామో.. ఆ తరహాలో ప్రభుత్వ ఆస్పత్రుల్లోనూ వైద్యం అందించాలనే తాపత్రయంతో 'ఫ్యామిలీ డాక్టర్' కాన్సెప్ట్‌కు శ్రీకారం చుట్టారు. బాగా అభివృద్ధి చెందిన దేశాల్లో సైతం సాధ్యం కాని ఈ విధానం ఏపీలో దిగ్విజయంగా అమలవుతుండటం పట్ల ప్రముఖుల నుంచి ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి.

పూర్తి వివరాలు IVలో

వృత్తి: ట్రాన్స్‌పోర్టు బిజినెస్
ప్రవృత్తి: హత్యా రాజకీయాలు.. నేరాలు.. ఘోరాలు
పదవి: ఉమ్మడి అనంతపురం జిల్లాలో కీలక దేశం నేత
అరాచకాలు, కేసులు: చెప్పలేనన్ని

అతనో నియంత.. అతనికెదురెళ్తే టిప్పర్ లారీకి ఎదురెళ్లినట్లే.. తన దురన్యాయాలను ఎవరైనా ప్రశ్నిస్తే ఆ రోజుతో వారికి భూమ్మీద నూకలు చెల్లినట్లే.. ఊళ్లలో ఫ్యాక్షన్ మంటలను ఎగదోసి, వాటితో చలికాచుకునే దుర్మార్గ రాజకీయం తన సొంతం.. అదే తన హాబీ కూడా.. రౌడీషీట్ తెరిపించుకున్న ఘనత ఆయన సొంతం. ఆయన తనయుడూ తక్కువేమీ తినలేదు. ప్రస్తుతం ఇతను 'దేశం' తరఫున పోటీ చేస్తున్నారు.



ఆ కుటుంబ నైజం.. కస్సుబుస్సు

వివరాలు IIIలో

చిన్నమ్మ.. వెన్నుపోటులో పెద్దమ్మ..



బీజేపీకి వెన్నుపోటులో చిన్నమ్మదే పెద్ద చేయి

- నాడు బాబుతో కలిసి ఎన్టీఆర్‌కూ వెన్నుపోటు
- నేడు అదే మరిది కోసం కమలం పార్టీ తాకట్టు
- తెర వెనక్కు వెళ్లిన భర్త డాక్టర్ దగ్గుబాటి
- స్వార్థమే పరమావధిగాచిన్నమ్మ అడుగులు

సాక్షి ప్రత్యేక ప్రతినిధి: చిన్నమ్మ..తెలుగు రాష్ట్రాల రాజకీయాలపై కనీస అవగాహన ఉన్న వారికి ఈ పేరు సుపరిచితమే. ఎన్టీఆర్ కుమార్తెగా, రాజకీయ నాయకురాలిగా తనకంటూ ఓ గుర్తింపు పొందారు పురందేశ్వరి. మెట్టినిల్లు దగ్గుబాటి ఇంట అడుగిడి రాజకీయ అరంగేట్రం చేశారు. రెండుసార్లు కేంద్ర మంత్రి పదవి చేపట్టారు. వీటితోపాటు తాజాగా ఆమె ఘనతలో మరోసారి 'వెన్నుపోటుదారు'అనే అలంకారం చేరింది. అది కూడా రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు నిర్వర్తిస్తున్న బీజేపీ నుంచే కావడంతో చిన్నమ్మ మరింత చిన్నబోయారు.

నాడు-నేడు బాబుకే చేదోడు

సీఎం పీఠం కోసం అవమానకరంగా ఎన్టీఆర్‌ను పదవీచ్యుతుణ్ని చేసిన నారా చంద్రబాబునాయుడు వెన్నుపోటుదారునిగా అందరి నోళ్లలో నిత్యం నానుతూనే ఉన్నారు. ఈ వెన్నుపోటు వ్యవహారంలో పురందేశ్వరి భర్త, బాబుకు తోడల్లుడు డాక్టర్ దగ్గుబాటి వెంకటేశ్వరరావు తనవంతు పాత్ర పోషించినట్లు పలు సందర్భాలలో బహిరంగంగానే పశ్చాత్తాపం వ్యక్తం చేశారు. తన తండ్రికి వెన్నుపోటు పొడిచిన అంకంలో భర్తను గట్టిగా ప్రోత్సహించి, మరిది బాబుకు చేదోడువాదోడుగా నిలిచారని పురందేశ్వరి గురించి అయినవారంతా చెప్పుకుంటారు. ప్రస్తుతం బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలిగా పొత్తుల ముసుగులో తన పార్టీ కన్నా టీడీపీకే మద్దతిస్తున్నారని కమలం నేతలు గుర్రుగా ఉన్నారు. అధ్యక్షురాలిగా ఈ స్థాయిలో పార్టీకి వెన్నుపోటు పొడవటాన్ని అంతర్గత సమావేశాల్లో నాయకులు ప్రశ్నిస్తున్నారని సమాచారం.

5 ఎన్నికలు... 4 స్థానాలు

పురందేశ్వరి రాజకీయ ప్రస్థానం గమనిస్తే కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా తన తండ్రి టీడీపీని స్థాపించి అధికారంలోకి వస్తే.. ఈమె హస్తం పంచన చేరి, 2004 ఎన్నికల్లో బాపట్ల లోక్‌సభ స్థానం నుంచి గెలుపొందారు. బాబు తమ కుటుంబానికి చేసిన మోసం వల్లే కాంగ్రెస్‌లో చేరినట్లు సమర్థించుకున్నారు. అదే వాస్తవమైతే ఇప్పుడు చంద్రబాబుకు అంతలా వత్తాసు ఎలా పలుకుతున్నారన్నది విశ్లేషకుల ప్రశ్న. బాపట్ల రిజర్వుడు స్థానం కావడంతో 2009లో విశాఖ నుంచి పోటీచేశారు. రెండుసార్లూ దివంగత మహానేత వైఎస్సార్ హవా తన విజయానికి బాటలు వేసింది. కేంద్ర మంత్రి పదవి కూడా దక్కింది. రాష్ట్ర విభజన సాకుతో యూటర్న్ తీసుకుని కాంగ్రెస్‌కు బద్ధశత్రువైన బీజేపీలో చేరారు. 2014లో రాజంపేట నుంచి ఎన్డీయే అభ్యర్థిగా కమలం గుర్తుపై పోటీచేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థి మిథున్‌రెడ్డి చేతిలో దారుణ ఓటమి చవిచూశారు. 2019లో విశాఖ నుంచి బీజేపీ అభ్యర్థిగా 33,892 ఓట్లతో డిపాజిట్ కోల్పోయారు. ఇప్పుడు మళ్లీ ఎన్డీయే అభ్యర్థిగా బీజేపీ తరఫున రాజమండ్రి ఎంపీ స్థానంలో పోటీకి దిగారు.

స్వార్థమే పరమావధిగా...

2019లో దగ్గుబాటి వెంకటేశ్వరరావు పర్చూరు అసెంబ్లీ స్థానం నుంచి వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా పోటీ చేయగా పురందేశ్వరి విశాఖ లోక్‌సభ స్థానం నుంచి బీజేపీ తరఫున బరిలో ఉండటం అప్పట్లో చర్చనీయాంశమైంది. డాక్టర్ దగ్గుబాటికి నాయకునిగా ప్రత్యేక గుర్తింపు లేకపోలేదు. గత ఎన్నికల తరువాత ప్రత్యక్ష రాజకీయాలకు ఆయన దూరమయ్యారు. చిన్నమ్మ కోసం పరోక్ష రాజకీయాలు చేస్తూ తెరమరుగవ్వాల్సి వచ్చిందని ఆయన వీరాభిమానులు వాపోతున్నారు. ఆయన మాత్రం తనకు రాజకీయాలంటే విముఖతని చెప్తూనే.. పురందేశ్వరి కోసం తాజాగా రాజమండ్రిలో తిష్ట వేయడం గమనార్హం.

ఎన్టీఆర్‌ను మించిన నటి చిన్నమ్మ: నందమూరి లక్ష్మీపార్వతి

'అవును, నేను చెబుతున్నది యదార్థం. ఎన్టీఆర్ స్క్రీన్‌పై కనిపించి మహానటుడిగా వినుతికెక్కారు. చిన్నమ్మ తెరవెనుక నటనలో మహానటిని మించారు. ఎన్టీఆర్‌కు వెన్నుపోటు వ్యవహారంలో కుటుంబపరంగా పురందేశ్వరి పాత్రను తెలుసుకున్న ఎన్టీఆర్ అభిప్రాయమిది. ఆ సమయంలో ప్రత్యక్ష సాక్షిగా ఉన్నందునే ఈ మాటలు చెప్పగలుగుతున్నాని' నందమూరి లక్ష్మీపార్వతి 'సాక్షి'కి తెలిపారు. 'చంద్రబాబు, రామోజీల వెన్నుపోటు కుట్ర గురించి దగ్గుబాటికి తొలుత తెలియదు. బాబుకు సహకరించే క్రమంలో పురందేశ్వరే కుటుంబ సభ్యులను కూటమి కట్టేలా చేసింది. భర్తను దగ్గరుండి వైశ్రాయ్ హోటల్‌కు పంపింది. ఆ వెంటనే ఎన్టీఆర్ వద్దకు వచ్చి పక్కన కూర్చుంద'న్నారు. చిన్నమ్మ నాటకాలు ఆ సమయంలో గుర్తించలేకపోయినా ఆ తరువాత వెన్నుపోటుకు సంబంధించిన వాస్తవాలన్నీ తెలిశాయని, నటనలో తనను కూతురు మించిపోయిందని ఎన్టీఆర్ పలు సందర్భాలలో ప్రస్తావించారని లక్ష్మీపార్వతి వివరించారు.

బీజేపీకి భారీ వెన్నుపోటు

టీడీపీ, జనసేనతో జట్టు కట్టిన బీజేపీ ఆరు లోక్‌సభ, పది అసెంబ్లీ స్థానాల్లో పోటీచేస్తుండగా, ఆయా స్థానాల ఎంపిక, అభ్యర్థుల మార్పులు చేర్పుల్లో మరిది బాబుతో కలిసి చిన్నమ్మ ఆడిన డ్రామాలను ప్రజలు గమనించకపోలేదు. అనపర్తిలో మాజీ సైనికుడు శివకృష్ణరాజును కాదని, టీడీపీ మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డికి టికెట్ కట్టబెట్టారు. కడప జిల్లా బద్వేలు అభ్యర్థి రోశన్న టీడీపీ కండువా తీసేసిన మరునాడే బీజేపీ టికెట్ దక్కింది. సుజనాచౌదరి, కామినేని శ్రీనివాస్, ఆదినారాయణరెడ్డి, ఎస్.ఈశ్వరరావులు ఏ పార్టీ వారో అందరికీ తెలుసు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే వరప్రసాద్‌కు తిరుపతి ఎంపీ టికెట్ కేటాయించారు. అనకాపల్లి నుంచి లోక్‌సభకు పోటీచేస్తున్న సీఎం రమేశ్ చంద్రబాబు జేబులో మనిషి. కాపులకు బీజేపీ నుంచి ఒక్క టిక్కెట్ కూడా దక్కకపోవడానికి పురందేశ్వరే కారణమని ఆ వర్గం బాహాటంగానే ఆరోపిస్తోంది. తన కళ్ల ముందు ప్రధాని మోదీ ఫ్లెక్సీలను కొందరు టీడీపీ కార్యకర్తలు చింపుతున్నా, కనీసం వారించకుండా మౌనం వహించిన చిన్నమ్మ వైఖరి బీజేపీ శ్రేణుల్లో తీవ్ర అసంతృప్తి రేపుతోంది.

కళింగ యుద్ధం!

బీజేడీ, బీజేపీ హోరాహోరీ

సత్తా చాటే యత్నాల్లో కాంగ్రెస్




ఒకప్పుడు కాంగ్రెస్ కంచుకోటైన ఒడిశాలో పాతికేళ్లుగా బిజూ జనతాదళ్ అధినేత నవీన్ పట్నాయక్ ఏకఛత్రాధిపత్యం సాగుతోంది. లోక్‌సభ ఎన్నికల్లోనూ ప్రతిసారీ మెజారిటీ స్థానాలు బీజేడీకే దక్కుతున్నాయి. గత ఎన్నికల్లో మాత్రం బీజేపీ గట్టి పోటీ ఇచ్చింది. రాష్ట్రంలో పాగా వేసేందుకు బలమైన పునాదులు ఏర్పాటు చేసుకుంది. రాష్ట్రంలో మళ్లీ సత్తా చాటేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోంది. 'కళింగ' యుద్ధంలో ఈసారి మూడు పార్టీలూ హోరాహోరీగా తలపడుతున్నాయి.

- సాక్షి, నేషనల్ డెస్క్

ఒడిశాలో లోక్‌సభతో పాటు అసెంబ్లీ ఎన్నికలు కూడా జరుగుతున్నాయి. గత లోక్‌సభ ఎన్నికల్లో **బీజేడీకి** ఊహించని షాక్ తగిలింది. మొత్తం 21 స్థానాల్లో **ఒంటరిగా పోటీ** చేసి 12 సీట్లకే పరిమితమైంది. 8 సీట్లు కోల్పోయిం**ది. బీజేపీ కూడా** ఒంటరిగా బరిలో నిలిచి 8 స్థానాలు కొల్లగొట్టింది! **2014 ఎన్నికల్లో ఒకే ఒక్క** సీటు గెలుచుకున్న కాషాయ పార్టీ ఏకంగా 7 సీట్ల**ను పెంచుకుంది. కాంగ్రెస్ సార**థ్యంలోని యూపీఏ కూటమి పూర్తిగా చేతులెత్తేసింది. కాంగ్రెస్ 18 చోట్ల పోటీ చేసినా ఒక్క సీటుకే పరిమితమైంది. సీపీఐ, సీపీఎం, జేఎంఎం సున్నా చుట్టాయి.

స్టేట్ స్కాన్





పోలింగ్ తేదీలు: మే 13, 20, 25, జూన్ 1

సర్వేలు ఏం చెబుతున్నాయి...

బీజేడీకి 11, బీజేపీకి 10 లోక్‌సభ స్థానాలు రావొచ్చని సర్వేలు అంచనా వేశాయి. అసెంబ్లీలోనూ బీజేపీ-బీజేడీ మధ్య టఫ్ ఫైట్ ఉండొచ్చని అంచనా. బీజేడీనే అధికారాన్ని నిలబెట్టుకున్నా, బీజేపీకి 60 సీట్ల వరకు వస్తాయని సర్వేలు చెబుతున్నాయి.



అభివృద్ధే మా నినాదం, గుర్తింపు. దీనికి ప్రతిపక్షాలు అడుగడుగునా అడ్డుపడుతున్నాయి. ప్రతిదీ రాజకీయం చేస్తూ ప్రాజెక్టులకు మోకాలడ్డుతున్నాయి. అభివృద్ధి నిరోధకులుగా మారాయి. వాటి అసలు రంగేమిటో ఒడిశా ప్రజలకు తెలుసు. వచ్చే పదేళ్లను 'ఒడిశా దశాబ్ది'గా మార్చి చూపిద్దాం. 2036 నాటికి రాష్ట్రాన్ని దేశంలో నంబర్‌వన్‌గా నిలిపేందుకు పునరంకితమవుదాం.

- హింజలిలో ఎన్నికల ప్రచార ప్రారంభం సందర్భంగా సీఎం నవీన్ పట్నాయక్



ఒడిశాలో రాష్ట్రాన్ని నడుపుతున్నది అధికారులే. బీజేడీ ప్రభుత్వం పూర్తిగా చతికిలపడింది. అపారమైన ఖనిజ వనరులున్నా రాష్ట్ర ప్రజలు పేదరికంలో మగ్గుతున్నారు. నవీన్ పట్నాయక్‌కు పాతికేళ్లు అధికారం కట్టబెట్టారు. మాకు ఐదేళ్లు అవకాశమివ్వండి. 20 ఎంపీ స్థానాల్లో గెలిపించండి. డబుల్ ఇంజిన్ ప్రభుత్వాలున్న రాష్ట్రాలకు దీటుగా అభివృద్ధిని పరుగులు పెట్టిస్తాం.

- సోనేపూర్ ఎన్నికల సభలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా

నవీన్ మ్యాజిక్...

సీఎంగా, కేంద్ర మంత్రిగా వెలుగు వెలిగిన బిజూ పట్నాయక్ కుమారుడైన నవీన్ 1997లో జనతాదళ్‌ను వీడారు. బిజూ జనతాదళ్ (బీజేడీ) పేరుతో పార్టీ పెట్టి తిరుగులేని శక్తిగా అవతరించారు. ఒడిశా అంటే నవీన్ పట్నాయక్ అనే స్థాయిలో పాతికేళ్లుగా పాతుకుపోయారు. వరుసగా ఐదుసార్లు అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి సీఎంగా కొనసాగుతున్న రెండో వ్యక్తిగా (సిక్కింలో పవన్ చామ్లింగ్ తర్వాత) నిలిచారు. తొలుత కేంద్రంలో ఎన్డీఏ కూటమిలో చేరిన నవీన్ వాజ్‌పేయి ప్రభుత్వంలో గనుల శాఖ మంత్రిగా చేశారు. 2000 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీతో పొత్తుతో మెజారిటీ సీట్లను గెల్చుకుని తొలిసారి ఒడిశా సీఎం అయ్యారు. నాటి నుంచి పదవిలో కొనసాగుతున్నారు. 2004లో ఎన్డీఏ కేంద్రంలో అధికారం కోల్పోయినా ఒడిశాలో మాత్రం నవీన్ జోరు తగ్గలేదు. 2008లో కొంధొమాల్ జిల్లాలో అల్లర్ల నేపథ్యంలో ఎన్డీఏ కూటమిని వీడారు నాటినుంచీ ఒంటరిగానే పోటీ చేస్తూ వస్తున్నారు.

లోక్‌సభ పోరులో తడబాటు

2019లోనూ ఒడిశాలో జమిలి ఎన్నికలు జరిగాయి. అసెంబ్లీలో 147 స్థానాలకు 112 చోట్ల నెగ్గిన బీజేడీ లోక్‌సభ పోరులో 12 సీట్లకు పరిమితమైంది. అనూహ్యంగా 8 సీట్లకు ఎగబాకిన బీజేపీ, అసెంబ్లీలో కూడా బలాన్ని 10 నుంచి 23 సీట్లకు పెంచుకుంది. కాంగ్రెస్ కేవలం 9 అసెంబ్లీ స్థానాలతో సరిపెట్టుకుంది. ఎన్డీఏకు దూరంగా ఉన్నా పార్లమెంట్‌లో పలు కీలక బిల్లులపై ఎన్డీఏకు బీజేడీ మద్దతు కొనసాగిస్తూనే ఉంది! 15 ఏళ్ల తర్వాత నవీన్ మరోసారి ఎన్డీఏలో చేరేలా కన్పించినా చివరికి ఒంటరిగానే బరిలోకి దిగాలని నిర్ణయించారు. ప్రధానంగా రాష్ట్రంలో అభివృద్ధి ఎజెండాను నవీన్ ఎన్నికల ప్రచారాస్త్రంగా చేసుకున్నారు.

ఇండియా కూటమి పోటీ ఇచ్చేనా...!

కాంగ్రెస్ పరిస్థితి ఒడిశాలో నానాటికీ తీసికట్టుగా మారుతోంది. నాయకత్వం లేమితో అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలు రెండింట్లోనూ పేలవ ప్రదర్శన చేస్తోంది. ఈసారి కేంద్ర రాష్ట్రాల్లో ప్రభుత్వ వ్యతిరేకతను సొమ్ము చేసుకోవాలని ఆశ పడుతోంది. ఒడిశాలో 93 శాతం హిందువులే. 3 శాతం క్రైస్తవులు. 2.5 శాతం మేర ముస్లింలున్నారు. హిందూ జనాభాలో 40 శాతం ఆదివాసీలు, దళితులు. వీరిలో ఎస్టీలు 23 శాతముంటారు. ఓబీసీలు, ఎస్సీ, ఎస్టీ ఓట్లే లక్ష్యంగా చేపట్టిన దేశవ్యాప్త కులగణన అస్త్రం ఒడిశాలో బాగా కలిసొస్తుందని కాంగ్రెస్ భావిస్తోంది. 6 న్యాయాలు, 25 గ్యారంటీలతో కూడిన మేనిఫెస్టోను కూడా బలంగా ప్రజల్లోకి తీసుకెళ్తోంది. ఇండియా కూటమిలో భాగంగా జేఎంఎం, సీపీఐ, సీపీఎంతో కలిసి పోటీ చేస్తోంది. మోదీ హయాంలో నిరుద్యోగం, ధరల పెరుగుదల, కార్పొరేట్లతో కుమ్మక్కు అంశాలను కూడా గట్టిగా ప్రచారం చేస్తోంది.

బీజేపీలోకి వలసల జోరు

బీజేపీకి ఒడిశాలో ఒకప్పుడు సరైన ప్రాతినిధ్యమే లేదు. అలాంటిది ఇప్పుడు లోక్‌సభతో పాటు అసెంబ్లీ ఎన్నికల్లోనూ బీజేడీతో నువ్వా నేనా అన్నట్టుగా తలపడే స్థాయికి చేరింది. మోదీ ఫ్యాక్టర్‌తో పాటు అభివృద్ధి ఎజెండా, రామమందిర అంశంతో హిందూ ఓటు బ్యాంకును కొల్లగొట్టేలా ప్రచారాన్ని పరుగులు పెట్టిస్తోంది. ఈసారి ఎంపీ సీట్లను రెండంకెలకు పెంచుకోవడమే లక్ష్యంగా పెట్టుకుంది. బీజేడీ నుంచి పలువురు నేతలు కాషాయ తీర్థం పుచ్చుకుంటుండటం విశేషం. ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన బీజేడీ నేత అరబింద ధాలి బీజేపీలో చేరారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది బీజేపీయేనని బల్లగుద్ది చెబుతున్నారు! కటక్ నుంచి వరుసగా 6 సార్లు ఎంపీగా గెలిచిన బీజేడీ నేత భర్తృహరి మహతాబ్ కూడా బీజేపీ గూటికి చేరారు. ఆ పార్టీ టికెట్‌పై అక్కడి నుంచే పోటీ చేస్తున్నారు. ఆయన ఒడిశా తొలి సీఎం కృష్ణహరి మహతాబ్ కుమారుడు. బీజేడీ వ్యవస్థాపక సభ్యుడు కూడా. ప్రముఖ నటుడు, రాజకీయ నాయకుడు సిద్ధాంత్ మహాపాత్ర కూడా కాషాయ జెండా కప్పుకున్నారు. ఆయన బరంపురం నుంచి బీజేడీ తరఫున రెండుసార్లు ఎంపీగా గెలిచారు. రాష్ట్రం నుంచి కేంద్ర మంత్రివర్గంలో కీలక నేతగా ఉన్న ధర్మేంద్ర ప్రధాన్ ఈసారి సంబల్‌పూర్ నుంచి బరిలోకి దిగారు. ఆయనను బీజేడీలో నంబర్ టూగా వెలుగుతున్న పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రణబ్ ప్రకాశ్ దాస్ ఢీకొంటున్నారు. దాంతో సంబల్‌పూర్ హాట్ సీట్‌గా మారింది.

ఓటింగ్ పార్ట్‌నర్ కావాలి?!

డేటింగ్ పార్ట్‌నర్ కోసం వెళ్తే ఓటింగ్ పార్ట్‌నర్ ఎదురైతే? ప్రముఖ డేటింగ్ యాప్ 'టిండర్' అలాంటి పనే చేస్తోంది! ఈ లోక్‌సభ ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంచేందుకు స్వచ్ఛందంగా ప్రచార కార్యక్రమం చేపట్టింది. ఈ ఎన్నికల్లో 2 కోట్ల మంది యువతీ యువకులకు కొత్తగా ఓటు హక్కు లభించింది. వారిని ఓటేసేలా ప్రోత్సహించేందుకు టిండర్ కృషి చేస్తోంది. 'ఎవ్రీ సింగిల్ ఓట్ కౌంట్స్' (ప్రతి ఓటూ కీలకమే) అంటూ అవగాహన కార్యక్రమం చేపట్టింది. ఇందుకు యూత్ మీడియా సంస్థ 'యువ', ప్రజాస్వామ్య బలోపేతానికి కృషి చేస్తున్న స్వచ్ఛంద సంస్థ 'మార్క్ యువర్ ప్రెజెన్స్' సాయం తీసుకుంటోంది. టిండర్ యాప్‌లో 'ఓటింగ్ పార్ట్‌నర్ కావాలి', 'ఫస్ట్ టైమ్ ఓటర్', 'ఐ ఓటెడ్' పేరుతో ఓటింగ్ థీమ్డ్ స్టిక్కర్లు పెట్టింది. యూజర్లు తమ ప్రొఫైల్‌లో వాటిని ప్రదర్శించుకోవచ్చు. అలా తమ అభిరుచులను వ్యక్తం చేస్తూ భావ సారూప్యమున్న వ్యక్తులను చేరుకోవచ్చని టిండర్ చెబుతోంది. ఈ నెల 18న మొదలైన ఈ కార్యక్రమం మే 15 దాకా కొనసాగుతుంది.

ఓటేస్తే డేటింగ్!

ఓటేసే వారితో డేటింగ్‌కు ప్రాధాన్యమిస్తామని 60 శాతం జెనరేషన్–జెడ్ యువత ఇటీవలి 'యువ' సర్వేలో చెప్పడం విశేషం! ఎన్నికలను సీరియస్‌గా తీసుకునే వ్యక్తులతో డేటింగ్‌కు ప్రతి ముగ్గురిలో ఒకరు ప్రాధాన్యమిస్తున్నారు. జెనరేషన్ జెడ్‌కు చెందిన 79 శాతం మంది తమ ఫ్రెండ్ లేదా డేటింగ్ భాగస్వామితో వెళ్లి ఓటేయాలని అనుకుంటున్నట్టు చెప్పారు. ''మా యూజర్లలో సగం మంది 18–25 ఏళ్ల లోపువారే. యువ, తొలిసారి ఓటర్లను పోలింగ్ బూత్‌లకు రప్పించేందుకు ఈ భాగస్వామ్యం సాయపడుతుందని ఆశిస్తున్నాం'' అంటున్నారు టిండర్ వ్యవస్థాపకుడు చైతన్య ప్రభు. – సాక్షి, నేషనల్ డెస్క్

యూపీఏకు ప్రజామోదం

వరుసగా రెండోసారి సర్కారు | ఫలించని బీజేపీ 'ఉగ్ర' ప్రచారం

2009 సార్వత్రిక ఎన్నికల్లో ప్రచారమంతా లౌకికవాదం, ఉగ్రవాదం, మతతత్వం చుట్టూ తిరిగింది. ఐదేళ్లలో అభివృద్ధిని కాంగ్రెస్ ప్రధానంగా నమ్ముకుంది. ఉద్యోగావకాశాల కల్పన, సమాచార హక్కు చట్టం, గ్రామీణ ఉపాధి హామీ వంటి పథకాలను ప్రజలకు గుర్తు చేసింది. మత, భాష, ప్రాంతీయ వాదం, కుల వాదాలకు తాము వ్యతిరేకమంటూ ప్రచారం చేసింది. యూపీఏ హయాంలో ఉగ్రవాదం పెచ్చు మీరిందని బీజేపీ ఎంతగా ప్రచారం చేసినా జనం పట్టించుకోలేదు. మరోవిడత యూపీఏనే ఆశీర్వదించారు... - సాక్షి, నేషనల్ డెస్క్

గతం



2013లో అమెరికా అధ్యక్షుడు ఒబామాతో మన్మోహన్

2009లో 15వ లోక్‌సభ ఎన్నికలు ఏప్రిల్ 16 నుంచి మే 13 దాకా ఐదు దశల్లో జరిగాయి. 2004లో జనం తన పాలనను తిరస్కరించడంతో నొచ్చుకున్న వాజ్‌పేయి ఇక ఎన్నికల్లో పోటీ చేయబోనని ప్రకటించారు. దాంతో ఎన్డీఏ ప్రధాని అభ్యర్థిగా ఎల్‌కే అద్వానీ తెరపైకి వచ్చారు. కానీ ఆయన పట్ల పలు ప్రాంతీయ పార్టీలు సానుకూలంగా లేవు. యూపీఏలోనూ కాస్త అనిశ్చితి నెలకొంది. మళ్లీ గెలిస్తే రాహుల్‌ను ప్రధాని చేస్తారన్న ప్రచారం సాగినా మన్మోహనే కొనసాగుతారని సోనియా స్పష్టం చేశారు. ఎన్నికలకు 5 నెలల ముందు ముంబై ఉగ్ర దాడి 170 మందిని పొట్టన పెట్టుకుంది. ఈ పరిస్థితుల్లో యూపీఏ, ఎన్డీఏ కూటముల్లో దేనికీ మెజారిటీ రాకపోవచ్చని అంతా అంచనా వేశారు. కాంగ్రెస్ బలం 145 నుంచి 206 ఎంపీలకు పెరిగింది. బీజేపీ 22 స్థానాలు కోల్పోయి 116కు పరిమితమైంది. యూపీఏకు 261 స్థానాలు దక్కాయి. మిత్రపక్షాల సాయంతో మొత్తం 322 మంది ఎంపీల మద్దతుతో మన్మోహన్ మరోసారి ప్రధాని అయ్యారు. కాంగ్రెస్‌కు అత్యధికంగా ఆంధ్రప్రదేశ్‌లో 33 స్థానాలు లభించాయి! సీపీఎం సారథ్యంలోని థర్డ్ ఫ్రంట్‌కు 78 సీట్లొచ్చాయి.

15వ లోక్‌సభలో పార్టీల బలాబలాలు

(మొత్తం స్థానాలు 543)

పార్టీ	స్థానాలు
కాంగ్రెస్	206
బీజేపీ	116
ఎస్పీ	23
బీఎస్పీ	21
జేడీయూ	20
టీఎంసీ	19
డీఎంకే	18
బిజూ జనతాదళ్	14
శివసేన	11
ఇతరులు	86
స్వతంత్రులు	9

నియోజకవర్గాల పునర్విభజన

2001 జనాభా లెక్కల ఆధారంగా 2008లో లోక్‌సభ స్థానాల పునర్విభజన జరిగింది. ఇది కూడా ఎన్నికల ఫలితాలపై ప్రభావం చూపిందంటారు. 499 స్థానాల స్వరూపం మారింది. ఆ మేరకు ఓటర్ల జాబితాల్లోనూ మార్పుచేర్పులు చేయాల్సి వచ్చింది.

కుంభకోణాలతో అప్రతిష్ఠ

యూపీఏ పాలనలో అతి పెద్ద కుంభకోణాలు వెలుగు చూశాయి. 2జీ స్కాం వీటిలో ముఖ్యమైనది. డీఎంకే నేత ఎ.రాజా టెలికం మంత్రిగా ఉండగా 2008లో 122 కొత్త టెలికం లైసెన్సులు జారీ చేశారు. అనుభవం లేని కంపెనీలకు కారుచౌకగా కట్టబెట్టినట్టు ఆరోపణలొచ్చాయి. దాంతో ఖజానాకు ఏకంగా రూ.1.76 లక్షల కోట్ల నష్టం జరిగిందని కాగ్ పేర్కొంది. 2004–11 మధ్య 194 బొగ్గు గనులను వేలం వేయకుండా కేటాయించడం వల్ల మరో రూ.1.86 లక్షల కోట్ల నష్టం వాటిల్లినట్టు తేల్చింది!

విశేషాలు

2009 సార్వత్రిక ఎన్నికలు ఇద్దరు చీఫ్ ఎలక్షన్ కమిషనర్ల సారథ్యంలో జరగడం విశేషం! ఏప్రిల్ 20న తొలి దశ పోలింగ్ ఎన్.గోపాల స్వామి ఆధ్వర్యంలో, మిగతా దశలు నవీన్ చావ్లా పర్యవేక్షణలో జరిగాయి. వీరి విభేదాలు సంచలనంగా మారాయి. ఏప్రిల్ 20న రిటైరైన గోపాలస్వామి, ఆలోగా ఒక విడత పోలింగైనా నిర్వహించాలని భావించారు. దాన్ని ఎన్నికల కమిషనర్‌గా చావ్లా వ్యతిరేకించడం, ఆయన్ను తొలగించాలంటూ రాష్ట్రపతికి గోపాలస్వామి సిఫార్సు చేయడం కలకలం రేపింది.

- 2009 ఎన్నికల్లో ఏకంగా 114 మంది అభ్యర్థులు కేవలం 3 శాతం ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు.
- యూపీఏ తొలి ఐదేళ్లలో జీడీపీ వృద్ధి రేటు 9.8 శాతంతో ఆల్‌టైం గరిష్టానికి చేరింది.
- 2008 అంతర్జాతీయ ఆర్థిక సంక్షోభాన్ని యూపీఏ ప్రభుత్వం విజయవంతంగా అధిగమించింది.

ఫొటో ఓటర్ జాబితాలు

ఎన్నికల సంఘం కొత్తగా ఓటర్ల స్టాంప్ సైజు ఫొటోలతో జాబితాలను ప్రవేశపెట్టింది. దాంతో 2009 లోక్‌సభ ఎన్నికలను ఫొటో ఓటర్ల జాబితాలతో జరిగాయి. అప్పటిదాకా వాటిపై కేవలం పేర్లే ఉండేవి. అయితే అసోం, నాగాలాండ్, జమ్మూ కశ్మీర్‌లో మాత్రం ఫొటోల్లేని జాబితాలనే ఉపయోగించారు.

పరిచయం

డింపుల్ యాదవ్. సైనిక కుటుంబానికి చెందిన సాదాసీదా అమ్మాయి. అఖిలేశ్ యాదవ్‌ను పెళ్లాడి అనూహ్యంగా బడా రాజకీయ కుటుంబంలో అడుగు పెట్టారు. తొలుత తనను అంతగా ఇష్టపడని ములాయం సింగ్ యాదవ్‌కు ప్రియమైన కోడలిగా మారారు. తండ్రీ కొడుకుల రాజకీయ విభేదాలను పరిష్కరించే స్థాయికి ఎదిగారు. అంతే అనూహ్యంగా రాజకీయ అరంగేట్రమూ చేసినా స్వయంకృషితో ఎంపీగానూ రాణించారు. అలా ఇంటా బయటా ఫుల్ మార్కులు కొట్టేశారు.

- సాక్షి, నేషనల్ డెస్క్

డింపుల్‌కు తొలుత రాజకీయాలు, కులాల గురించి అస్సలు అవగాహన లేదు. ఆమె పుట్టింది పూర్తి భిన్నమైన కుటుంబం కావడమే అందుకు కారణం. అలాంటిది పెళ్లి తర్వాత వాటిపై లోతుగా అవగాహన పెంచుకున్నారు. కుల సమీకరణాలకు పుట్టిల్లయిన యూపీ వంటి రాష్ట్రంలో బలమైన నాయకురాలిగా ఎదిగారు. స్వతహాగా మితభాషి అయినా వేదిక ఎక్కితే మాత్రం డింపుల్ అద్భుతమైన వక్త. యూపీలోని మెయిన్‌పురి లోక్‌సభ స్థానానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈసారీ అక్కడి నుంచే సమాజ్‌వాదీ అభ్యర్థిగా బరిలోకి దిగుతున్నారు.



డింపుల్ యాదవ్

సింపుల్ పొలిటీషియన్

అనూహ్యంగా రాజకీయాల్లోకి...

రాజకీయాల్లోకి రావాలని డింపుల్ ఎప్పుడూ అనుకోలేదు. భర్త అఖిలేశ్ యాదవ్ 2009 సార్వత్రిక ఎన్నికల్లో ఫిరోజాబాద్, కన్నౌజ్ లోక్‌సభ స్థానాల నుంచి పోటీ చేసి రెండింట్లోనూ విజయం సాధించారు. కన్నౌజ్‌ను అట్టిపెట్టుకోవడంతో ఫిరోజాబాద్‌కు ఉప ఎన్నిక జరిగింది. దాంతో అక్కడ డింపుల్ బరిలో దిగాల్సి వచ్చింది. కానీ బాలీవుడ్ నటుడు రాజ్‌బబ్బర్ చేతిలో ఓడిపోయారు. 2012లో అఖిలేశ్ యూపీ సీఎం కావడంతో కన్నౌజ్ లోక్‌సభ స్థానమూ ఖాళీ అయింది. అక్కడి నుంచి డింపుల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కన్నౌజ్‌కు ప్రాతినిధ్యం వహించిన రెండో మహిళగా, యూపీ చరిత్రలో ఏకగ్రీవంగా ఎంపికైన తొలి మహిళా ఎంపీగా రికార్డు నెలకొల్పారు. 2014 లోక్‌సభ ఎన్నికల్లో కన్నౌజ్ స్థానం నుంచి మళ్లీ గెలుపొందారు. 2019లో బీజేపీ నేత సుబ్రతా పాఠక్ చేతిలో ఓడిపోయారు. 2022లో మామ ములాయం సింగ్ యాదవ్ మరణంతో మెయిన్‌పురి లోక్‌సభ స్థానం ఖాళీ అయింది. ఉప ఎన్నికలో డింపుల్ భారీ విజయం సాధించారు. ఎక్కువగా మాట్లాడటానికి ఇష్టపడని డింపుల్ 2017 అసెంబ్లీ ఎన్నికల్లో తొలిసారి ఒంటరిగా ప్రచారం చేశారు. భర్తకు మద్దతుగా 20 ర్యాలీల్లో ప్రసంగించారు. అంతకుముందు కుటుంబ కలహాల వేళ తండ్రీ కొడుకుల మధ్య సఖ్యత నెలకొల్పారు.

ప్రేమ, పెళ్లి, పిల్లలు..

డింపుల్ మహారాష్ట్రలోని పుణెలో 1978 జనవరి 15న జన్మించారు. తండ్రి ఆర్మీ కల్నల్ రామ్‌చంద్ర సింగ్ రావత్. వారిది ఉత్తరాఖండ్. తండ్రి ఉద్యోగరీత్యా పుణె, భటిండా, అండమాన్, నికోబార్ దీవుల్లోని ఆర్మీ పబ్లిక్ స్కూళ్లలో చదివారు డింపుల్. లక్నో యూనివర్సిటీ నుంచి కామర్స్ డిగ్రీ పొందారు. అఖిలేశ్‌ను తొలిసారి చూసినప్పుడు డింపుల్ ప్లస్ టూ చదువుతున్నారు. ఆమెకు 17 ఏళ్లు, అఖిలేశ్‌కు అప్పుడు 21 ఏళ్లు. ఇంజనీరింగ్ చేస్తున్నారు. కామన్ ఫ్రెండ్ పార్టీలో పరిచయమైంది. తొలి భేటీలోనే మంచి స్నేహితులయ్యారు. పై చదువులకు అఖిలేశ్ ఆస్ట్రేలియా వెళ్లారు. అప్పుడు ఇద్దరూ ఉత్తరాలు రాసుకునేవారు. అలా ప్రేమ చిగురించింది. తిరిగొచ్చాక అఖిలేశ్‌పై పెళ్లి ఒత్తిడి పెరగడంతో డింపుల్ గురించి అమ్మమ్మకు చెప్పారు. కుటుంబ నేపథ్యాలు వేర్వేరు కావడంతో వారు పెళ్లికి అంగీకరించలేదు. అఖిలేశ్ పట్టుదల చూసి తండ్రి ములాయం సింగ్ చివరికి పెళ్లికి అంగీకరించారు. అలా 1999న వారు ఒకటయ్యారు. వారికి ముగ్గురు పిల్లలు. పెద్దమ్మాయి అదితి. అర్జున్, టీనా కవలలు. ఖాళీ సమయాల్లో పుస్తకాలు చదవడం, పెయింటింగ్ వేయడానికి ఇష్టపడతారు డింపుల్. ''పిల్లలే దేశ భవిష్యత్తు. రాజకీయాలతోపాటు పిల్లలకు సమయమివ్వడానికి ఇష్టపడతా'' అంటారు.

ఇదీ నవరత్నాల వెలుగులు



పూజిత నాగలక్ష్మి కుటుంబానికి 2019 నుంచి వివిధ పథకాల ద్వారా అందిన లబ్ధి మొత్తం వివరాలు

దివ్యాంగ పింఛను	సుమారు రూ.1.50 లక్షలు
వైఎస్సార్ ఆసరా	42,000
వైఎస్సార్ చేయూత	56,250
జగనన్న చేదోడు	40,000
అమ్మ ఒడి	60000
వైఎస్సార్ వాహనమిత్ర	50,000
ఇంటి స్థలం	1,50,000
పక్కా గృహం	1,80,000

స్వయం ఉపాధితో సగర్వంగా!

విజయవాడ రూరల్ మండలం ఎనికేపాడుకు చెందిన మెరుగు పూజిత నాగలక్ష్మి, శ్రీనివాసరావు దంపతులకు హర్షవర్ధన్, రాకేష్, తేజస్వినిలు సంతానం. పూజిత అత్త, మామ మెరుగు దుర్గ, రాఘవులతో పాటు మరిది నాగరాజు కలిసే ఉంటున్నారు. పెద్ద కుటుంబం కావడంతో 2019 కు ముందు పూజిత ఓ హోటల్‌లో కూలీ పనులకు వెళ్లేది. రోజంతా కష్టపడితే రూ.200 నుంచి రూ. 300 వచ్చేవి. భర్త, మరిది అరకొర సంపాదనకు తోడు ఆమె సంపాదనతోనే కుటుంబాన్ని నెట్టుకొచ్చేది. పైగా తన పెద్ద కుమారుడు హర్షవర్ధన్ నెలలు నిండకముందే పుట్టడంతో అవయవ లోపం ఏర్పడింది. ప్రస్తుతం 5వ తరగతి చదువుతున్నా మాటలు మాత్రం సరిగా రావు. ఒక కాలు పాదం ఎదగకపోవడంతో కృత్రిమ పాదం అమర్చారు. ఓవైపు ఇంట్లో ఆర్థిక పరిస్థితులు సహకరించకపోవడం, మరో పక్క హర్షవర్ధన్‌కు హాస్పిటల్ ఖర్చులు, పిల్లల చదువు ఖర్చులతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. 2019లో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాల పథకాలు వారి కుటుంబంలో వెలుగులు నింపాయి. పథకాల లబ్ధితో పశువులను కొనుగోలు చేసి సొంతంగా వ్యాపారం చేసుకుంటున్నారు. జగనన్న చేదోడు కింద పూజిత భర్త శ్రీనివాసరావుకు ఆర్థిక లబ్ధి చేకూరడంతో తన టైలరింగ్ షాపును అభివృద్ధి చేసుకున్నాడు. మరో పక్క మరిది నాగరాజుకు వాహన మిత్రఅందింది. అత్త మెరుగు దుర్గకు ఇంటి స్థలంతో పాటు పక్కా గృహం కూడా మంజూరైంది. ప్రత్యేక అవసరాలు కలిగిన పెద్ద కొడుకు హర్షవర్ధన్‌కు నెలకు రూ. 3వేలు పింఛను మంజూరైంది. అమ్మ ఒడి కూడా వస్తోంది. నాగలక్ష్మికు వైఎస్సార్ ఆసరా ద్వారా అందిన డబ్బును తన వ్యాపార అవసరాలకు వాడుకుంటోంది. ఇప్పుడు ఆ కుటుంబం సంతోషంగా ఉందని చెబుతున్నారు.



సొంత టైలరింగ్ షాపులో మెరుగు శ్రీనివాసరావు

–రామవరప్పాడు(విజయవాడ)


సొంత వ్యాపారంతో ఉపాధి



"గతంలో ఓ హోటల్‌లో రోజువారి కూలీగా పని చేసే దాన్ని. రోజంతా కష్టపడితే రూ.300 వచ్చేవి. పెద్ద కుటుంబం కావడంతో కుటుంబ పోషణ భారంగా ఉండేది. 2019లో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత మా జీవితాలు బాగుపడ్డాయి. సంక్షేమ పథకాల ద్వారా పొందిన లబ్ధితో పశువులను కొనుగోలు చేసి ఇంటి వద్దే పాల వ్యాపారాన్ని మామయ్య రాఘవులు సాయంతో చేసుకుంటున్నా. గతంలో కంటే ఇప్పుడు ఆర్థిక పరిస్థితి మెరుగుపడింది. సంక్షేమ పథకాల ద్వారా సీఎం చేసిన సహాయాన్ని ఎప్పటికి మరిచిపోలేం."

– పూజిత నాగలక్ష్మి

ఆ కుటుంబ నైజం కస్సుబుస్సు



చెప్పలేనన్ని నేరాలు.. విప్పలేనన్ని కేసులు..!

- **అధికారాన్ని అడ్డుపెట్టుకుని అవినీతి సామ్రాజ్యం విస్తరణ**
- **గ్రానైట్ మాఫియా, నిబంధనలకు పాతరతో ట్రావెల్స్ నిర్వహణ**
- పదుల సంఖ్యలో గాలిలో కలిసిన ప్రాణాలు..?
- బెట్టింగ్, మట్కా వంటి అసాంఘిక శక్తులకు ఊతం
- పరిశ్రమలపై ఆధిపత్యం, అక్రమ వసూళ్లు

సాక్షి, టాస్క్‌ఫోర్స్ : ట్రావెల్స్ ద్వారా కండిషన్ లేని బస్సులను నడిపి ఆ 'దేశం' నేత ప్రయాణికుల జీవితాలతో చెలగాటమాడారు. 2013 అక్టోబరు 30వ తేదీన మహబూబ్‌నగర్ సమీపంలో పాలెం వద్ద జరిగిన బస్సు ప్రమాదంలో దాదాపు 45 మంది అగ్నికి ఆహుతైన విషయం తెలిసిందే. ఈ కేసులో ఆ సీనియర్ నేత భార్యను పోలీసులు అరెస్టు చేశారు. నకిలీ లీజు అగ్రిమెంట్లు సృష్టించారని ఆ నేతపై సీఐడీ అభియోగాలను మోపింది. 2017లో విజయవాడ వద్ద ట్రావెల్స్ బస్సు ప్రమాదంలో 11 మంది ప్రయాణికులు మృత్యువాతపడ్డారు. కాంట్రాక్ట్ క్యారేజ్ పేరుతో పర్మిట్లు తీసుకుని స్టేట్ క్యారేజ్‌గా బస్సులు నడపడంపై అప్పట్లో తెలంగాణ ప్రభుత్వం అడ్డుకట్ట వేసింది. తప్పు చేసింది కాకుండా తన మోసాన్ని కప్పిపుచ్చుకునేందుకు ఆ నేత హైదరాబాద్ ఆర్టీఓ కార్యాలయాన్ని తన అనుచరులతో కలిసి ముట్టడించే ప్రయత్నం చేశారు.

అక్రమాలకు పరాకాష్టగా బీఎస్ 3 వాహనాలు

ఆ నేత అక్రమాలకు పరాకాష్టగా బీఎస్-3 వాహనాల కుంభకోణం నిలిచింది. ఓ ప్రముఖ సంస్థ వద్ద స్క్రాప్ ద్వారా కొనుగోలు చేసిన 154 బీఎస్-3 లారీలను బీఎస్-4 వాహనాలుగా నకిలీ ఎన్‌ఓసీ, ఇన్సూరెన్స్‌తో నాగాలాండ్‌లో అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించారు. ఈ వ్యవహారంలో రూ.కోట్లలో లబ్ధి పొందినట్లు ఆరోపణలున్నాయి. ఈ అక్రమాలపై సీబీఐ,ఈడీ దాడులు చేశాయి. 2020లో ఆ నేతతో పాటు ఆయన కుమారుడు, అనుచరుడు, మరికొందరిపై వివిధ పోలీసు స్టేషన్లలో 24 కేసులు నమోదయ్యాయి. బస్సులను సీజ్ చేయడంతోపాటు ఈ నేత, బినామీల పేరుపై ఉన్న రూ.22 కోట్లకు పైగా ఆస్తులను ఈడీ అటాచ్ చేసి, పలు రికార్డులు స్వాధీనం చేసుకోవడంతోపాటు బ్యాంకు ఖాతాలను ఫ్రీజ్ చేసింది.

తాడిపత్రి ఎమ్మెల్యే హోదాలో ప్రభుత్వ నిధులను పెద్ద ఎత్తున దుర్వినియోగం చేసినట్లు ఆరోపణలు ఎన్నో ఉన్నాయి. 2015 లో యాడికి మండలంలో గ్రామీణ సడక్ యోజన కింద రూ.2.40 కోట్లతో చేపట్టిన రోడ్డు పనులను కమీషన్ల కక్కుర్తితో నాసిరకంగా పూర్తి చేయించారు. రాయలచెరువులో నీరు-చెట్టు కింద పూడికతీత పనుల్లో రూ.2.5 కోట్లు దండుకున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. పెద్దవడుగూరు మండలంలో 2015లో రూ.6.45 కోట్లతో నీరు-చెట్టు కింద చేపట్టిన పనుల్లో ఎక్కువ శాతం చేయకుండానే పూర్తయినట్లు రికార్డుల్లో చూపించి నిధులు బొక్కేశారు. పెద్దవడుగూరు మండలంలోని పెద్ద వంక వద్ద జంగిల్ క్లియరెన్స్ పేరుతో దాదాపు రూ.8 లక్షలు కాజేశారు. చిన్నవడుగూరులో కుంట, కాలువల్లో ముళ్ల పొదల తొలగింపునకు దాదాపు రూ.18 లక్షలు, పెద్దవంకలో రూ.7 లక్షలను పనులు చేయకుండానే పక్కదారి పట్టించారు.

ప్రభుత్వ నిధులూ స్వాహా...?

డబ్బు కోసం దేనికైనా సై

- తాడిపత్రి మండలం హుస్సేన్‌పురం వద్ద రెండు వేల ఎకరాల్లో ఏర్పాటు చేసిన గెర్డావ్ స్టీల్ ప్లాంట్‌పై కన్నేసిన ఆ నేత కంపెనీ యజమానులను బ్లాక్‌మెయిల్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. సొంతంగా ట్రాన్స్‌పోర్టును ఏర్పాటు చేసి, స్టీల్ ప్లాంట్ ఉత్పత్తుల ఎగుమతులు, దిగుమతులకు తన లారీలనే వినియోగించుకునేలా వారిపై ఒత్తిడి చేశారు. సరుకు రవాణాకు సంబంధించి ట్రాన్స్‌పోర్టు వే బిల్లులు కాకుండా తాడిపత్రి లారీ అసోసియేషన్ ద్వారా చేయించి ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండికొట్టారు. బినామీ లెక్కలతో రూ.300 కోట్లకు పైగా అక్రమంగా ఆర్జించినట్లు ఆరోపణలున్నాయి.
- స్టీల్ ప్లాంట్‌లో డ్రైస్లాగ్ ద్వారా నెలకు దాదాపు రూ.15 కోట్ల చొప్పున ఆయన ఎమ్మెల్యేగా ఉన్న ఐదేళ్ల కాలంలో రూ.900 కోట్లు ఆర్జించారని సమాచారం.
- గుత్తి నుంచి తాడిపత్రి మండలం బొందలదిన్నె వద్ద ఉన్న వైఎస్సార్ జిల్లా సరిహద్దు వరకూ 63 కి.మీ. హైవే పనులకు రూ.275 కోట్ల అంచనా వ్యయంతో నేషనల్ హైవే అధికారులు ఆహ్వానించిన టెండర్లను నాటి టీడీపీ ఎంపీకి చెందిన కన్‌స్ట్రక్షన్ కంపెనీతో పాటు మరో విదేశీ కంపెనీ 13 శాతం తక్కువకు కోట్ చేసి దక్కించుకున్నాయి. విదేశీ కంపెనీకి మన దేశంలో అనుమతుల్లేవంటూ అధికారులను బెదిరించి ఆ టెండర్‌ను రద్దు చేయించారు. అనంతరం ఎంపీకి చెందిన కంపెనీతోపాటు మరో కంపెనీతో కలసి 4.9 శాతం ఎక్కువకు టెండర్ కోట్ చేయించి దక్కించుకున్నారు. ఈ అక్రమాలతో రూ.50 కోట్ల మేర ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టారు.
- మున్సిపాలిటీ ఆధీనంలోని కాంప్లెక్స్‌లోని మొదటి అంతస్తును తన ముఖ్య అనుచరుడు ఏడాదికి రూ.7.36 లక్షలు అద్దె చెల్లించేలా ఆ నేత లీజుకు ఇచ్చి, గుడ్‌విల్ రూపంలోనే దాదాపు రూ.2.66 కోట్లు పక్కదారి పట్టించారన్న ఆరోపణలున్నాయి.
- ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న కాంప్లెక్స్‌లో 6, 67, 68, 72 రూములను తక్కువ మొత్తంతో అద్దెకు తీసుకుని సబ్ లీజులకు ఇచ్చి పెద్ద మొత్తంలో వెనకేసుకున్నట్లు సమాచారం.
- పెద్దపప్పూరు మండలం జూటూరు భూముల్లో ఆయన అనుచరులు రూ. కోట్ల విలువైన ఇసుకను అక్రమంగా తరలించి సొమ్ము చేసుకున్నారు. పెన్నా, చిత్రావతి నదీ పరివాహక ప్రాంతాల్లో ఇసుక అక్రమ రవాణాలోనే వారి అనుచరులు రూ.40 కోట్లకు పైగా కూడబెట్టారు.
- తమ కుటుంబ సిమెంట్ ఫ్యాక్టరీకి సంబంధించి యాడికి మండలం కోనుప్పలపాడు సమీపంలోని గనుల్లో లైమ్‌స్టోన్ వెలికి తీసే క్రమంలో చారిత్రక గుహలు వెలుగు చూడకుండా తొక్కిపెట్టారు.
- మట్కా డాన్‌గా పేరున్న ఓ వ్యక్తికి ఈ నేత పూర్తి అండదండలు ఉండేవి. అప్పట్లో కడప విజిలెన్స్ విభాగంలో పనిచేస్తున్న సీఐ, తన సిబ్బందితో కలసి మట్కా డాన్ ఇంట్లో తనిఖీలు నిర్వహించినప్పుడు తన అనుచరులను ఉసిగొల్పి పోలీసులపై దాడులు చేయించి, పోలీసు వాహనాలకు నిప్పంటించారు.

కేసుల వివరాల

- ఇప్పటికే రౌడీ షీట్ నమోదై ఉంది.
- 1996లో జరిగిన టౌన్‌బ్యాంకు ఎన్నికల సందర్భంగా జరిగిన హింసాత్మక సంఘటనల్లో టీడీపీకి చెందిన లక్ష్మీనారాయణ హత్యకు గురయ్యారు. ఈ కేసులో ఆయన నిందితునిగా ఉన్నారు.
- మున్సిపల్ ఛైర్మన్‌గా ఎన్నికైన తర్వాత వివిధ పోలీస్ స్టేషన్లలో మొత్తం 70కి పైగా కేసులు ఉన్నాయి. 1996 నుంచి 2024 వరకు తాడిపత్రి పట్టణ పోలీసు స్టేషన్‌లో 57 కేసులు, తాడిపత్రి అప్‌గ్రేడ్ రూరల్ పోలీసు స్టేషన్‌లో 5, పెద్దపప్పూరు పోలీసు స్టేషన్‌లో 6, యాడికిలో ఒక కేసు నమోదయ్యాయి.
- 2020లో నకిలీ ఇన్సూరెన్స్ కుంభకోణంలో తాడిపత్రి పట్టణ, అప్‌గ్రేడ్ రూరల్ పోలీసు స్టేషన్లలో 28 చీటింగ్ కేసుల నమోదు. బీఎస్ 3 వాహనాలను బీఎస్ 4 వాహనాలుగా మార్చి నాగాలాండ్‌లో అక్రమ రిజిస్ట్రేషన్లు చేయించడంతో ఆయనపై పోలీసులు ఒకేసారి 28 కేసులు నమోదు చేశారు.

(1). ఎఫ్ఐఆర్ నెం. 28/2020. ఐపీసీ 420, 467, 468, 471, 472, 120(బి), 201 రెడ్‌విత్ 34 ఐపీసీ సెక్షన్లు.

(2) ఎఫ్ఐఆర్ : 85/2020. ఐపీసీ 420, 467, 468, 471, 120-బి రెడ్‌విత్ 34 ఐపీసీ, 179, 182, 190 ఎం.వి.యాక్టు) మరో 27 ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి.

- 2023లో పెద్దపప్పూరులోని ఇసుక రీచ్‌లో అక్రమాలు జరుగుతున్నాయంటూ అనుచరులతో కలిసి వెళ్లిన ఆయన అక్కడున్న టిప్పర్ డ్రైవర్ వీరాంజనేయులుని కులం పేరుతో దూషించిన ఘటనపై ఎస్సీ, ఎస్టీ యాక్ట్ కింద కేసు నమోదు చేశారు.
- 1996 నుంచి 1999 వరకు జరిగిన పలు హింసాత్మక ఘటనల్లో ఆయన నిందితునిగా ఉన్నాడు. పీడీ యాక్ట్ ద్వారా పోలీసులు కేసు నమోదు చేసి హైదరాబాద్‌లోని చంచల్‌గూడ జైలుకు తరలించారు. తాడిపత్రి టౌన్ పోలీస్ స్టేషన్‌లో 2014లో ఎఫ్ఐఆర్ నెం. 142/14, సెక్షన్ 151 సీఆర్‌పీసీ కింద పీడీ యాక్టు నమోదైంది.

అసెంబ్లీ పోటీలో ఉన్న తనయుడిపై కేసులు :

ఆయన తనయుడిపై 30 కేసులు నమోదయ్యాయి. నకిలీ పత్రాలను సృష్టించి వాహనాలను విక్రయాలు జరిపిన నేరంపై 2022లో ఐపీసీ 420, 467,468,471,120బి రెడ్‌విత్ 34 సెక్షన్ల కింద కేసు నమోదైంది. ఈ కేసులో తండ్రీకొడుకులు కడప సెంట్రల్ జైలులో 50 రోజులు జ్యుడిషియల్ రిమాండ్‌లో ఉన్నారు.

బీఎస్-3 వాహనాల కుంభకోణంలో బెయిల్‌పై వస్తూ తాడిపత్రి మండలం బొందలదిన్నె వద్ద సీఐ దేవేంద్ర కుమార్‌పై అనుచితంగా ప్రవర్తించినందుకు తండ్రితోపాటు తనయుడిపై ఎస్సీ, ఎస్టీ యాక్ట్ కింద కేసు నమోదైంది. మనీ ల్యాండరింగ్‌పై తాడిపత్రిలోని నివాసంలో ఈడీ అధికారులు దాడులు జరిపి ఆయన తనయుడిపై రెండు కేసులు నమోదు చేశారు. ఇంకా వైఎస్సార్ సీపీ నేతలు, కార్యకర్తలపై దాడులు చేసిన పలు కేసుల్లో తనయుడిపై కేసులు నమోదయ్యాయి. ఎన్నికల నిబంధనల ఉల్లంఘన కేసులూ నమోదయ్యాయి.

మీకు తెలుసా?

వైఎస్సార్‌సీపీ పాలనలో మహిళలకు నవరత్నాల కింద ఇచ్చిన మొత్తం రూ.1, 89,519.08 కోట్లు

మహిళలకు ఇంటిస్థలంతో పాటు నిర్మాణానికి ఇచ్చినది రూ.94,347.26 కోట్లు



ఒక్క ఓటైనా విలువైనదే...

ఒక్క ఓటుతో ప్రభుత్వాలు కూలాయి... నిలిచాయి. చరిత్రను పరిశీలిస్తే... 1999లో వాజ్‌పేయి ఒక్క ఓటు తేడాతో అధికారాన్ని కోల్పోయారు. ఒక్క ఓటు తేడాతో ఆంగ్లంపై గెలిచి హిందీ మన జాతీయ భాషగా అధికార గుర్తింపు పొందింది. రాజస్థాన్ శాసనసభ ఎన్నికల్లో ఆ రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు సీపీ జోషి ఒక్క ఓటు తేడాతో ఓడిపోయారు. గెలిస్తే ఆయనే ముఖ్యమంత్రి అయ్యేవారు. 1714లో ఒక్క ఓటు తేడాతో కింగ్ జార్జి-1 ఇంగ్లాండ్‌లో పీఠం ఎక్కారు. 1800లో థామస్ జఫర్సన్, 1824లో జాన్ క్విన్ ఆడమ్స్, 1876లో రూథర్ ఫర్డ్ జేమ్స్ ఎలక్టోరల్ కాలేజ్‌లో ఒకే ఓటు ఆధిక్యంతో అమెరికా అధ్యక్ష పదవులను అధిష్టించారు.

రాష్ట్ర పార్టీ అర్హతలు

ఎన్నికల సంఘం 2013లో జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం రాష్ట్ర పార్టీగా గుర్తింపు పొందాలంటే ఒక రాజకీయ పార్టీ ఆ రాష్ట్ర శాసనసభకు జరిగిన ఎన్నికల్లో పోలై, చెల్లిన ఓట్లలో కనీసం ఆరు శాతంతోపాటు, రెండు అసెంబ్లీ స్థానాలను గెలవాలి. లేదా ఆ రాష్ట్రంలో లోక్‌సభకు జరిగిన ఎన్నికల్లో చెల్లిన ఓట్లలో కనీసం ఆరు శాతం ఓట్లతో పాటు ఒక లోక్‌సభ స్థానాన్ని గెలవాలి. అదీ కాకుంటే ఆ రాష్ట్రంలోని ప్రతి 25 లోక్‌సభ స్థానాలకు కనీసం ఒక స్థానాన్ని/ ఆ రాష్ట్ర శాసనసభకు జరిగిన ఎన్నికల్లో కనీసం మూడు శాతం ఓట్లు లేదా మూడు సీట్లు సాధించాలి. లేకుంటే లోక్‌సభ/శాసనసభలో గత ఎన్నికల్లో పోలై, చెల్లిన ఓట్లలో ఎనిమిది శాతం ఓట్లు రావాలి. ఒక ఎన్నికల్లో జాతీయ పార్టీగా లేదా ప్రాంతీయ పార్టీగా గుర్తింపు పొందితే అదే హోదా శాశ్వతంగా ఉండదు. దీనివల్లే జాతీయ పార్టీల సంఖ్య, రాష్ట్ర స్థాయి పార్టీల సంఖ్య మారే అవకాశం ఉంటుంది.

జగన్ పథకాలు కాపీ కొడుతున్న టీడీపీ

సినీ దర్శక, నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ

తెలుగు రాష్ట్రాల్లో గతంలో ఎన్నడూ లేని విధంగా మంచి ప్రయత్నాలు విద్య, వైద్య రంగంలో ప్రారంభమయ్యాయి. ఉద్దానం కిడ్నీ బాధితుల కోసం అంత పెద్ద ఆస్పత్రిని ఈ ప్రభుత్వ కట్టించింది. ఈ పని ఇంత కాలంగా ఎవ్వరూ చేయలేదు. పెద్ద సంఖ్యలో మెడికల్ కాలేజీలు వస్తున్నాయి. మరోవైపు నిన్న, మొన్నటి వరకూ ఎవరూ పట్టించుకోని గవర్నమెంట్ స్కూల్స్‌లో చాలా అద్భుతమైన మార్పులు తెచ్చారు. ఇంటింటికీ వచ్చి హెల్త్ చెకప్స్, మందులు పంపిణీ చేసే ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ కూడా నాకు చాలా నచ్చింది. మొత్తంగా చూస్తే ప్రజలకు అత్యంత ప్రధానమైన ఈ రెండు రంగాలకు జగన్ ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యాన్ని ఎవ్వరైనా ఒప్పుకుని తీరాల్సిందే.

లంచాలకు బ్రేక్ పడింది

ఈ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన వలంటీర్ వ్యవస్థ కూడా చాలా బాగుంది. ప్రజల ఇళ్ల దగ్గరకు వెళ్లి లబ్ధిదారులకు పథకాలు అందించడం వినూత్న ప్రయత్నం. ఒకప్పుడు ప్రభుత్వ పథకాలు అందుకోవాలంటే చాలా కష్టమయ్యేది. లంచాలతో తప్ప పనయ్యేది కాదు. వలంటీర్ వ్యవస్థ అలాంటి సమస్యలకు పరిష్కారం చూపింది. గ్రామ సెక్రటేరియట్స్‌లోనూ చాలా వరకూ పనులు సులభంగా అవుతున్నాయంటున్నారు. అక్కడక్కడా చిన్న చిన్న సమస్యలు ఉన్నాయంటున్నా.. కొత్త వ్యవస్థ కాబట్టి బాలారిష్టాలు తప్పవు. అయితే వీటి ప్రభావం వల్ల ఇప్పటికే ఉన్న రెవెన్యూ, పంచాయతీ రాజ్ వ్యవస్థ లాంటివి వృథాగా మారకుండా చూడాల్సిన అవసరం ఉంది.

చేసిన అభివృద్ధిని చెప్పుకోలేకపోయారు

మెడికల్ కాలేజీలు, బందరు పోర్ట్‌తో సహా నాలుగు పోర్ట్‌లు కడుతున్నారు. షిప్పింగ్ హార్బర్స్ నిర్మాణంలో ఉన్నాయి. ఇలాంటివన్నీ చెప్పుకోవడంలో ఈ ప్రభుత్వం వెనుకబడిందని నా అభిప్రాయం. ఇప్పుడు చెబుతున్నారు కానీ తాము చేసిన అభివృద్ధి గురించి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం మొదటి నుంచీ చెప్పుకుని ఉండాల్సింది.

మద్యం రేట్లపై విపక్షాల హామీ దురదృష్టకరం

మద్యపాన నిషేధంలో భాగంగా చాలా వరకూ బెల్ట్ షాపులు తగ్గించారు. వినియోగం తగ్గించడానికి రేట్లు కూడా పెంచారు. ఈ చర్యలు తాగుబోతులకు నచ్చకపోవచ్చు. అందుకనే ఈ ఎన్నికలు తాగుబోతులకు నాన్ తాగుబోతులకు మధ్య అన్నట్టు మారాయి. ఎన్నికల ప్రచారంలో 'నాణ్యమైన మద్యం ఇస్తాం... మ ద్యం రేట్లు తగ్గిస్తాం' అంటూ ప్రతిపక్ష పార్టీలు ప్రచా రం చేయడం చాలా దురదృష్టకరం. మద్యపాన నిషే ధం చేయలేదని విమర్శిస్తున్న వారు తాము చేస్తామని ధైర్యంగా చెప్పాలి గానీ... నాణ్యమైన మద్యం ఇస్తాం అనడం ఏమిటి? మొత్తంగా చూస్తే అత్యధిక సంఖ్యలో మహిళలు వైఎస్సార్‌సీపీ వైపే ఉన్నారు. తాగుబోతు భర్తల్ని మహిళలు అదుపు చేయగలిగితే మ రోసారి వైఎస్సార్‌సీపీ బంపర్ మెజార్టీతో వస్తుంది.

నవరత్నాలపై రాష్ట్ర నాశనం అన్నవారే ఫాలో అవుతున్నారు

మొన్నటి దాకా నవరత్నాలు వృథా... అవి ఇవ్వడం వల్ల రాష్ట్రం నాశనం అయిపోతోంది అన్నారు. ఇప్పుడు పన్నెండున్నర రత్నాలు ఇస్తామంటున్నారు. వలంటీర్ల వల్ల నేరాలు ఘోరాలు అన్నారు. కానీ జీతాలు పెంచి మరీ కొనసాగిస్తామంటున్నారు. వీళ్ల అవన్నీ అనేసి నాలోటి వాళ్లని వైఎస్సార్‌సీపీ సపోర్ట్ అంటున్నారు. నిజానికి నేను బాగుందని మాత్రమే అంటున్నా 'జగన్ పథకాలన్నీ తిరిగి తెస్తాం, జీతాలు పెంచి మరీ వలంటీర్లను కొనసాగిస్తాం.. గ్రామ సెక్రటేరియట్, నాడు నేడు వంటివన్నీ మేమూ అమలు చేస్తాం' అంటున్నారంటే తమకు కూడా ఈ పథకాలన్నీ నచ్చాయని చెబుతున్నట్టే కదా.. అంటే తెలుగుదేశం వాళ్లు కూడా వైఎస్సార్‌సీపీ మద్దతు దారులన్నట్టే కదా.

పోలవరం పూర్తయితే బాగుంటుంది

పోలవరం వచ్చే ఐదేళ్లలో పూర్తయితే బాగుంటుందని ఆశిస్తున్నా. అలాగే విభజన హామీలు కూ డా పూర్తిగా సాధించాల్సి ఉంది. మరోవైపు అధికార ప్రతిపక్షాలు ఇకనైనా వ్యక్తిగత దూషణలు వదిలేసి రాష్ట్రం, రాష్ట్ర ప్రజల అభివృద్ధి గురించి మాత్రమే ఎక్కువగా మాట్లాడితే బాగుంటుంది.

–సత్యార్థ

నవతరం కదలాలి.. పోలింగ్ పెరగాలి...

- 20 శాతం ఓటర్లు 30 ఏళ్లలోపు వారే
- రాష్ట్రంలో మొత్తం ఓటర్ల సంఖ్య 4.10 కోట్లు
- అందులో 30 ఏళ్లలోపుఓటర్ల సంఖ్య 79.03 లక్షలు
- తొలిసారి ఓటు హక్కు వినియోగించుకోనున్న వారు 8.25 లక్షలు
- 85 ఏళ్లు దాటిన వయోవృద్ధులు 2.12 లక్షలు
- వారికి ఇంటి వద్ద నుంచే ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం
- 5.17 లక్షల దివ్యాంగ ఓటర్ల కోసం పోలింగ్‌స్టేషన్ల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు



యువతరమే ముందు యుగం దూతలు..పావన నవజీవన, బృందావన నిర్మాతలు... అని శ్రీశ్రీ ఒక పాటలో అభివర్ణించారు.. వారు తల్చుకుంటే సమాజాన్ని అత్యద్భుతంగా ముందుకు తీసుకెళ్లగలరని కొనియాడారు. అది నూరు శాతం వాస్తవం. ముఖ్యంగా ఎన్నికల్లో వారి పాత్ర కీలకం... యువత ఇంటి నుంచి పోలింగ్ కేంద్రానికి రావాలే కానీ రాజకీయ తీరుతెన్నులే మారిపోతాయి. సంక్షేమానికి పట్టం కడుతున్నదెవరో, ఓట్ల కోసం మేనిఫెస్టోలనే బుట్టదాఖలు చేస్తున్నదెవరో యువత ఇట్టే గ్రహిస్తుంది. అణగారిన వర్గాలను ఉన్నత స్థానానికి తీసుకువెళ్లాలనే తపన పడేదెవరో- ఆ వర్గాల వంచకులెవరో గుర్తించే శక్తియుక్తులు వారికే ఉన్నాయి...దేశంలో ఈ సారి తొలిసారిగా ఓటుహక్కు వినియోగించుకోబోతున్న యువత 1.85 కోట్ల మంది. ఆంధ్రప్రదేశ్‌నే తీసుకుంటే మొత్తం ఓటర్లలో 20 శాతం 30 ఏళ్లలోపు యువతే ఉంది...ఎన్నికల సంఘం ఈ యువతను పోలింగ్ కేంద్రాలకు రప్పించే దిశగా చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తోంది.

సాక్షి, అమరావతి: వచ్చే సార్వత్రిక ఎన్నికల ఫలితాలను యువ ఓటర్లు దిశా నిర్దేశం చేయనున్నారు. దేశవ్యాప్తంగా 96.88 కోట్ల మంది ఓటర్లు ఉండగా, అందులో 30 ఏళ్లలోపు ఓటర్ల సంఖ్య 20 కోట్లుగా ఉన్నట్లు కేంద్ర ఎన్నికల సంఘ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. అందులో 18 నుంచి 19 ఏళ్ల ఉండి తొలిసారిగా ఓటు హక్కు వినియోగించుకుంటున్న వారి సంఖ్య 1.85 కోట్లు. దీంతో ఈ సారి ప్రధాన రాజకీయ పార్టీలన్నీ యువ ఓటర్లను ఆకర్షించే దిశగా అడుగులు ముందుకేస్తున్నాయి. మన రాష్ట్ర విషయానికి వస్తే మొత్తం 4.10 కోట్ల ఓటర్లలో సుమారు 20 శాతం మంది 30 ఏళ్లలోపే ఉన్నారు. 18 నుంచి 30 ఏళ్లలోపు మొత్తం 79.03 లక్షల మంది ఉంటే అందులో తొలిసారి ఓటు హక్కు వినియోగించుకుంటున్న 18-19 ఏళ్ల వారు 8.25 లక్షల మంది ఉన్నారు. ఈ సారి ఎన్నికల్లో యువ ఓటర్ల సంఖ్య అధికంగా ఉండటంతో వీరంతా విధిగా తమ ఓటు హక్కు వినియోగించుకునే విధంగా ఎన్నికల సంఘం పెద్ద ఎత్తున ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు విలువను తెలియచేసే విధంగా సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్ (స్వీప్) పేరిట కాలేజీలు, విశ్వవిద్యాలయాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు సెలబ్రిటీలతో ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తోంది.

వయోవృద్ధులకు ఇంటి వద్దే..

రాష్ట్రంలో తొలిసారిగా 85 ఏళ్లు దాటిన వయోవృద్ధులు పోలింగ్ బూతులకు రావాల్సిన అవసరం లేకుండా ఇంటి వద్ద నుంచే ఓటు హక్కును వినియోగించుకునే అవకాశాన్ని కల్పిస్తోంది. పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు వేయలేమనుకున్న వారు ముందుగా నమోదు చేసుకుంటే అధికారులు ఇంటి వద్దకు వచ్చి ఓటు హక్కు వినియోగించుకునే విధంగా ఏర్పాట్లు చేస్తారు. రాష్ట్రంలో 2.12 లక్షల మంది ఓటర్లు 85 ఏళ్లు దాటిన వారు ఉన్నారని, వీరు ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చని ఎన్నికల సంఘ అధికారులు వెల్లడిస్తున్నారు. దివ్యాంగులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా నేరుగా పోలింగ్ బూత్‌లోకి వెళ్లి ఓటు హక్కు వినియోగించుకునే విధంగా ప్రతీ పోలింగ్ కేంద్రం వద్ద ర్యాంపులు ఏర్పాటు చేయాల్సిందిగా ఇప్పటికే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో మొత్తం 5.17లక్షల దివ్యాంగ ఓటర్లు ఉండటంతో వారు ఓటు హక్కు వినియోగించుకునే పోలింగ్ కేంద్రాలను గుర్తించి అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. 2019లో జరిగిన ఎన్నికల్లో రాష్ట్రంలో 79.77 శాతం ఓటింగ్ నమోదు కాగా, ఇప్పుడు ఈ మొత్తాన్ని 83 శాతం దాటించాలని కేంద్ర ఎన్నికల సంఘం లక్ష్యంగా నిర్దేశించుకుంది.


చీకటి రాత్రులకు బ్రేక్

▶ మొదటి పేజీ తరువాయి

66 వేల మిలియన్ యూనిట్ల వినియోగంలో దాదాపు నాలుగింట ఒక వంతు. జూన్ 2019కి ముందు, ఏడు గంటల విద్యుత్ సరఫరాకే గ్యారెంటీ ఉండేది కాదు. అప్పుడు దాదాపు 18 లక్షల వ్యవసాయ సర్వీసులకు ఒకేసారి విద్యుత్ ఇవ్వాల్సిన అవసరం ఉండేది కాదు. అయినప్పటికీ వాటికే సరిపెట్టలేక రాత్రి పూట సహా రెండు, మూడు విడతల్లో విద్యుత్ అందించేవారు. కానీ ప్రస్తుత ప్రభుత్వం పగటి పూట విద్యుత్ సరఫరా అందిస్తోంది. దానికి తగ్గట్టుగా ప్రణాళికలు రచించి అమలు చేసింది.

రెట్టింపైన ఫీడర్లు

టీడీపీ హయాంలో రాష్ట్ర వ్యాప్తంగా 6,663 ఫీడర్లలో కేవలం 3,854 మాత్రమే వ్యవసాయ విద్యుత్ సరఫరా చేయడానికి అందుబాటులో ఉండేవి. దానిని మెరుగుపరచడం కోసం చంద్రబాబు ఏమాత్రం దృష్టి సారించలేదు. కానీ వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే దాదాపు రూ.1,700 కోట్లను కేటాయించింది. దీంతో ఏపీ ట్రాన్స్‌కో, ఆంధ్రప్రదేశ్ తూర్పు, మధ్య, దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (డిస్కం)లు తమ తమ పరిధిలో ఫీడర్ల ఆధునికీకరణ చేపట్టాయి. రూ.1200.20 కోట్లతో 32 ప్యాకేజీలలో మౌలిక సదుపాయాల పనులను పూర్తి చేశాయి. పెరిగిన 6,735 ఫీడర్లలో 6,605 ఫీడర్లకు పగటిపూట 9 గంటల పాటు విద్యుత్ సరఫరా చేయగల సామర్థ్యం వచ్చింది.



70 ఏళ్లుగా మూడు కుటుంబాలదే గెలుపు

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ప్రత్తిపాడులో 70 ఏళ్లుగా పర్వత, ముద్రగడ, వరుపుల కుటుంబాలకు చెందిన వ్యక్తులే ఎమ్మెల్యేలుగా ఎన్నికవుతుండటం గమనార్హం. ఇప్పటి వరకు ప్రత్తిపాడుకు 14 సార్లు ఎన్నికలు జరగగా పర్వత గుర్రాజు కుటుంబానికి చెందిన వారు ఐదుసార్లు గెలుపొందారు. ముద్రగడ పద్మనాభం నాలుగుసార్లు, ఆయన తండ్రి వీరరాఘవరావు రెండు సార్లు కలిపి మొత్తం ఆ కుటుంబం ఆరు సార్లు, వరుపుల జోగిరాజు కుటుంబానికి చెందిన వారు మూడుసార్లు గెలుపొందారు. ఇక 2024 ఎన్నికల్లోనూ వైఎస్సార్‌సీపీ తరఫున వరుపుల సుబ్బారావు, టీడీపీ తరఫున వరుపుల సత్యప్రభ పోటీ పడుతున్నారు. ప్రస్తుత ఎన్నికలతో కలిపి మొత్తం 15 సార్వత్రిక ఎన్నికల్లోనూ ప్రధాన ప్రత్యర్థులుగా 1955లో యనుముల వెంకన్న దొర, 1985లో సంపర రామ్‌కుమార్ మినహా మిగిలిన అన్ని ఎన్నికల్లోనూ ఈ మూడు కుటుంబాలకు చెందిన వ్యక్తులే ప్రత్యర్థులుగా ఉండటం విశేషం.

ఒప్పంద ఉద్యోగుల ఆశాజ్యోతి



సీఎం జగన్ ప్రభుత్వంలోనే ఒప్పంద ఉద్యోగులకు సంపూర్ణ న్యాయం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గతంలో ఏ ప్రభుత్వం తీసుకోని సాహసోపేత నిర్ణయం ఒప్పంద ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయడం. ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుంది. అర్హులైన ప్రతి ఒక్కరినీ రెగ్యులర్ చేశారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు గౌరవప్రదమైన జీతం అందుతోందంటే అది సీఎం జగన్ చలవే. మాలాంటి వేల కుటుంబాల్లో జగన్ ప్రభుత్వం వెలుగులు నింపింది.

- రామిశెట్టి లలిత, కోవూరు, నెల్లూరు జిల్లా

మీరూ స్పందించండి

పబ్లిక్ వాయిస్

ఎన్నికల గురించి మీరేం అనుకుంటున్నారు.. గత ప్రభుత్వానికి, ప్రస్తుత ప్రభుత్వానికి మధ్య తేడా ఏమిటి? పట్టణ ప్రాంతాల్లో ఓటింగ్ శాతం పెరగాలంటే మీ సూచనలేంటి? అభివృద్ధికి మీరిచ్చే నిర్వచనం ఏమిటి? ప్రజలకు, రాజకీయ పార్టీలకు మీరేమైనా చెప్పాలనుకుంటున్నారా? ఇలా ఎన్నికలకు సంబంధించి ఏ అంశంపై అయినా సరే మీ అభిప్రాయాలను **73867 92224** నంబర్‌కు మీ ఫొటో సహా వాట్సాప్ ద్వారా పంపిస్తే ప్రచురిస్తాం.

ఇంత గొప్ప పాలన ఎరుగం



నేను దాదాపు 35 ఏళ్ల ప్రభుత్వ ఉద్యోగిగా వివిధ హోదాల్లో గ్రామీణ ప్రాంతాల్లో పనిచేశాను. ఉద్యోగ బాధ్యతల్లో భాగంగా అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేశా. అప్పటి ప్రభుత్వానికి, ఈ ఐదేళ్ల ప్రభుత్వానికి చాలా తేడా ఉంది. ఈ విషయం నేటి యువతకు తెలియక పోవచ్చు. ప్రస్తుత ప్రభుత్వం ప్రజల ప్రతి అవసరాన్ని గుర్తించి, నెరవేర్చింది. అలాంటపుడు ఇంకో ప్రభుత్వం గురించి ఆలోచించే అవసరం ఏముంది? పాత్తు పార్టీల బూటకపు హామీలను నమ్మి ఓటేసేపరిస్థితి లేదు.

- గుర్రం జయపాలరెడ్డి, జెడ్పీ సీఈవో(రిటైర్డ్), కర్నూలు

➤ ఉమ్మడి విజయనగరం జిల్లా జనాభా 20 లక్షలకు పైనే.. అయితే జిల్లాలో ఒక్క ప్రభుత్వ మల్టీస్పెషాలిటీ ఆస్పత్రి లేదు. మెరుగైన వైద్యం అవసరమైతే విశాఖపట్నం వెళ్లాల్సిందే. 2014 టీడీపీ ప్రభుత్వ హయాంలో జిల్లాకు ఒక వైద్య కళాశాల మంజూరు చేయాలని అసెంబ్లీ వేదికగా అడిగితే.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదు. ప్రభుత్వ వైద్య కళాశాల సాధ్యం కాదు.. ప్రైవేట్ వైద్య కళాశాలకు అనుమతి ఇస్తున్నామని అప్పటి వైద్య శాఖ మంత్రి కామినేని సమాధానమిచ్చారు.

➤ ప్రతి జిల్లాలో ప్రభుత్వ వైద్య కళాశాలను ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీని నెరవేరుస్తూ సీఎం వైఎస్ జగన్ ప్రభుత్వం విజయనగరంలో రూ.500 కోట్లతో కొత్త వైద్య కళాశాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. జిల్లా ఆస్పత్రిని బోధనాస్పత్రిగా అభివృద్ధి చేసి.. 2023-24 విద్యా సంవత్సరంలో 150 ఎంబీబీఎస్ సీట్లతో వైద్య కళాశాల ప్రారంభించారు. ఇప్పుడు కార్పొరేట్ ఆస్పత్రులకు దీటుగా అక్కడ వైద్య సేవలందుతున్నాయి.

➤ జిల్లాకో ప్రభుత్వ వైద్య కళాశాల.. ఇంతవరకూ ఏ ప్రభుత్వం చేయని సాహసం.. ఏజెన్సీ అయినా, వెనుకబడిన ప్రాంతమైనా.. ప్రతి ఒక్కరికి నాణ్యమైన, ఖరీదైన వైద్యం ఉచితంగా అందాలనే సంకల్పంతో ఖర్చు ఎంతయినా వెనకాడకుండా.. వైద్య కళాశాలలు, ఆస్పత్రుల నిర్మాణం ప్రారంభించారు. 2023-24 విద్యా సంవత్సరంలో ఐదు ప్రభుత్వ వైద్య కళాశాలలు ప్రారంభించగా.. 2024-25లో 5, 2025-26లో 7 వైద్య కళాశాలలు ప్రారంభించనున్నారు.



కొత్తగా ప్రారంభించిన మెడికల్ కాలేజీలు

(అంకెలు రూ.కోట్లలో)

కళాశాల	నిధులు
విజయనగరం	500
మచిలీపట్నం	550
రాజమండ్రి	475
ఏలూరు	525
నంద్యాల	475

2024-25లో ప్రారంభించేవి	
పాడేరు	500
మార్కాపురం	475
మదనపల్లె	475
పులివెందుల	500
ఆదోని	475

2025-26లో ప్రారంభించేవి	
పిడుగురాళ్ల	500
పెనుకొండ	475
పాలకొల్లు	475
నర్సీపట్నం	500
పార్వతీపురం	600
బాపట్ల	505
అమలాపురం	475

స్వాతంత్ర్యం వచ్చాక రాష్ట్రంలో ఏర్పాటైన ప్రభుత్వ మెడికల్ కాలేజీలు 11. సీఎం జగన్ పాలన వచ్చాక ఏకంగా 17 కళాశాలలు ఏర్పాటు చేస్తున్నారు. రూ.8,480 కోట్లతో వీటి నిర్మాణం ప్రారంభించారు. రాష్ట్రంలో ఒకే ఏడాది 5 వైద్య కళాశాలలను ప్రారంభించి సీఎం జగన్ కొత్త రికార్డు సృష్టించారు. విజయనగరం, ఏలూరు, రాజమహేంద్రవరం, మచిలీపట్నం, నంద్యాల వైద్య కళాశాలలను ప్రారంభించి ఒకే ఏడాది 750 ఎంబీబీఎస్ సీట్లలో అడ్మిషన్లు కల్పించారు. 1923లో రాష్ట్రంలో మొదటిగా ఆంధ్రా మెడికల్ కాలేజీ ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి 2019 వరకు ప్రభుత్వ రంగంలో కేవలం 11 కళాశాలలు మాత్రమే ఉన్నాయి. సీఎం జగన్ మాత్రం కేవలం ఐదేళ్లలో 17 మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేస్తూ ప్రజల మనసుల్లో నిలిచిపోయారు. ఈ విద్యా సంవత్సరం (2024-25)లో మార్కాపురం, మదనపల్లె, పాడేరు, పులివెందుల, ఆదోని మెడికల్ కాలేజీలు ప్రారంభిస్తారు. ఇప్పటికే ఈ ఐదు

కొత్తగా 17 మెడికల్ కళాశాలలు

వైద్య కళాశాలల ఏర్పాటు కోసం నేషనల్ మెడికల్ కమిషన్(ఎన్ఎంసీ)కి దరఖాస్తు చేశారు. త్వరలో తనిఖీలు చేస్తారు. మిగిలిన ఏడు వైద్య కళాశాలలను 2025-26 విద్యా సంవత్సరంలో ప్రారంభించేందుకు వీలుగా చర్యలు మొదలు పెట్టారు. కొత్త వైద్య కళాశాలలతో మన విద్యార్థులకు వైద్య విద్య చదివేందుకు అవకాశం కల్పించడమే కాకుండా.. పరిసర ప్రాంతాల్లోని పేదలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు చేరువవుతాయి. కొత్తగా ప్రారంభించే కళాశాలల్లో ఎంబీబీఎస్ బ్యాచ్ పూర్తయ్యి బయటకు వచ్చే సమయానికి 600 పడకల సామర్థ్యంతో ఆస్పత్రులు కార్యకలాపాలు నిర్వహిస్తాయి. కొత్త బోధనాస్పత్రుల్లో కిడ్నీ, న్యూరో, కార్డియాలజీ, క్యాన్సర్ లాంటి సూపర్ స్పెషాలిటీ విభాగాల్ని ప్రభుత్వం మంజూరు చేస్తోంది. రేడియాలజీ, పాథాలజీ, మైక్రోబయాలజీ విభాగాల ఏర్పాటుతో వివిధ వ్యాధుల నిర్ధారణ సులభతరమవుతుంది.



నిర్మాణంలో ఉన్న పిడుగురాళ్ల మెడికల్ కాలేజీ





పూర్తయిన మచిలీపట్నం, ఏలూరు మెడికల్ కాలేజీలు

వైద్యం.. సువర్ణాధ్యాయం

రాష్ట్ర వైద్య రంగంలో ఫలించిన సీఎం జగన్ యజ్ఞం

- 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీల ఏర్పాటుతో రికార్డు
- ఇప్పటికే 5 కళాశాలలు ప్రారంభం.. రెండేళ్లలో మిగతావి అందుబాటులోకి..
- ఫ్యామిలీ డాక్టర్‌తో పల్లె చెంతకే వైద్యం.. రోగుల వద్దకే చికిత్స
- 10,032 విలేజ్ క్లినిక్‌ల ఏర్పాటుతో గ్రామాల్లోనే వైద్య సేవలు
- అందుబాటులో 105 రకాల మందులు.. 14 రకాల పరీక్షలు
- స్పెషలిస్టు వైద్యులతో జగనన్న ఆరోగ్య సురక్షలో 98 లక్షల మందికి సేవలు
- వైద్య రంగంలో 54 వేల పోస్టుల భర్తీ
- ప్రభుత్వాసుపత్రుల రూపురేఖలు మార్చేలా రూ.16,880 కోట్లతో 'నాడు-నేడు'

ఆస్పత్రికి వెళ్తే వైద్యులు ఉంటారో లేదో? తమ జబ్బు నయమవుతుందా? అని ఒకప్పుడు సామాన్యుడు సర్కారు దవాఖానా అంటే ముఖం చాటేసేవాడు. ఆ దుస్థితి నుంచి ప్రభుత్వ వైద్యులే ప్రజల వద్దకు వెళ్లి సేవలు అందించే స్థాయికి నేడు వైద్య రంగం అభివృద్ధి చెందింది. నాడు-నేడు వంటి విప్లవాత్మక కార్యక్రమం, ఫ్యామిలీ డాక్టర్, జగనన్న ఆరోగ్య సురక్ష వంటి వినూత్న విధానాలు పేదోడి వైద్యానికి ఊపిరిపోశాయి. ఒక్క రూపాయి ఖర్చు కాకుండా ప్రజలకు అత్యాధునిక సూపర్ స్పెషాలిటీ వైద్యసేవలు అందుతున్నాయి. ఈ ఐదేళ్ల వ్యవధిలో పేద, మధ్య తరగతికి కావాల్సింది జగన్ చేసి చూపించారు. 17 మెడికల్ కళాశాలల ఏర్పాటు చేసి పేద, మధ్య తరగతికి వైద్య విద్యను చేరువ చేయడంతో పాటు మెడికల్ కాలేజీ ఆస్పత్రులతో అత్యాధునిక వైద్యం చేరువ చేశారు. బడ్జెట్‌తో సంబంధం లేకుండా మెరుగైన వైద్యం అందించాలనే సంకల్పం సీఎం జగన్‌ది.. అందుకే ఆయన యజ్ఞం ఫలించింది.

-వడ్డే బాలశేఖర్, సాక్షి, అమరావతి



సూపర్‌హిట్.. ఫ్యామిలీ డాక్టర్

ప్రభుత్వ వైద్య సేవలను ప్రజలకు చేరువ చేస్తూ సీఎం జగన్ ప్రభుత్వం ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని ప్రవేశపెట్టింది. ఈ విధానంలో భాగంగా పీహెచ్‌సీల్లో ఇద్దరు వైద్యులకు తమ పరిధిలోని వైఎస్సార్ విలేజ్ క్లినిక్స్ బాధ్యతలను అప్పగించారు. రోజు మార్చి రోజు తమకు కేటాయించిన విలేజ్ క్లినిక్‌లకు వెళ్లి వైద్య సేవలు అందిస్తున్నారు. 104 వాహనంతో పాటు వెళ్లి ఉదయం నుంచి మధ్యాహ్నం వరకూ ఓపీ సేవలు, అనంతరం కదల్లేని స్థితిలో మంచానికే పరిమితమైన వృద్ధులు, వికలాంగులు, ఆరోగ్యశ్రీ రోగుల ఇళ్లకు వెళ్లి ఇంటి వద్దే వైద్యం చేస్తున్నారు. అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి చిన్నారులు, విద్యార్థుల ఆరోగ్యం వాకబు చేస్తున్నారు. టెలిమెడిసిన్ కన్సల్టేషన్ ఇక్కడ అందుబాటులో ఉంది. ఫ్యామిలీ డాక్టర్ విధానం అమలులో విలేజ్ క్లినిక్‌లు కీలక పాత్ర పోషిస్తున్నాయి.

3.83 కోట్ల వైద్య సేవలు

ఫ్యామిలీ డాక్టర్ ట్రయల్‌రన్ 2022 అక్టోబర్ 21న ప్రారంభించారు. పూర్తి స్థాయిలో గత ఏడాది ఏప్రిల్‌లో అందుబాటులోకి వచ్చింది. ఇంతవరకూ పీహెచ్‌సీ వైద్యులు 10,032 విలేజ్ క్లినిక్స్‌ను సందర్శించి 3,83,19,985 మందికి వైద్య సేవలు అందించారు.

'ఫ్యామిలీ డాక్టర్'లో అందే వైద్య సేవలు

- ✔ జనరల్ అవుట్ పేషెంట్ సేవలు
- ✔ బీపీ, సుగర్, ఊబకాయం వంటి జీవనశైలి జబ్బుల కేసుల ఫాలోఅప్
- ✔ గర్భిణులకు యాంటినేటల్ చెకప్స్, బాలింతలకు పోస్ట్‌నేటల్ చెకప్స్, ప్రసవానంతర సమస్యల ముందస్తు గుర్తింపు
- ✔ చిన్నపిల్లల్లో పుట్టుకతో వచ్చిన లోపాల గుర్తింపు
- ✔ రక్తహీనతతో బాధపడుతున్న మహిళలు, చిన్న పిల్లలకు వైద్య సేవలు
- ✔ ఆరోగ్యశ్రీలో శస్త్ర చికిత్స జరిగిన రోగులు, క్యాన్సర్, ఇతర దీర్ఘకాలిక జబ్బులతో మంచానికే పరిమితమైన వారికి, వృద్ధులకు ఇంటి వద్దే వైద్యం
- ✔ పాలియేటివ్ కేర్ ✔ తాగునీటి వనరుల్లో క్లోరినేషన్ నిర్ధారణ
- ✔ 2,500 జనాభాకు ఒకటి చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 10,032 వైఎస్సార్ విలేజ్ క్లినిక్‌లను నెలకొల్పారు.

ఫ్యామిలీ డాక్టర్‌లో సేవలు

విభాగం	వైద్య సేవలు
జనరల్ ఓపీ	1,01,36,801
గర్భిణులు	28,76,014
బాలింతలు	8,81,412
రక్తహీనత	1,63,368
బీపీ	95,32,752
సుగర్	57,23,906
బీపీ, సుగర్	87,03,543

గ్రామాల్లోనే 14 రకాల వైద్య పరీక్షలు

గర్భ నిర్ధారణకు	మలేరియా పరీక్ష	స్ట్రిప్స్ (డిప్ స్టిక్)	ఫైలేరియాసిస్ టెస్ట్
యూరిన్ టెస్ట్	హెచ్ఐవీ నిర్ధారణ	అయోడిన్ టెస్ట్	సిఫిలిస్ ర్యాపిడ్ టెస్ట్
హిమోగ్లోబిన్ టెస్ట్	డెంగ్యూ టెస్ట్	వాటర్ టెస్టింగ్	విజువల్ ఇన్‌స్పెక్షన్
సుగర్ పరీక్ష	మల్టీపారా యూరిన్	హెపటైటిస్ బీ నిర్ధారణ	స్పుటమ్ (ఏఎఫ్‌బీ)

ఆరోగ్య సురక్షలో 6.45 కోట్ల వైద్య పరీక్షలు

అందరి ఆరోగ్యమే లక్ష్యంగా ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్షను ప్రవేశపెట్టింది. గ్రామాల్లోని జగనన్న సురక్ష శిబిరాల్లో స్పెషలిస్టు వైద్యులతో ఉచితంగా వైద్య సేవలు అందించి మందులు ఇస్తున్నారు. ఆస్పత్రుల్లో వైద్యం అవసరం ఉన్న వారికి ఆరోగ్యశ్రీలో ఉచితంగా చికిత్సలు నిర్వహిస్తున్నారు. గత ఏడాది ఈ కార్యక్రమం ప్రవేశపెట్టగా తొలి దశలో 60,27,843 మందికి ఉచిత వైద్య సేవలు అందించారు. వైద్య సిబ్బంది 1.45 కోట్ల గృహాలు సందర్శించి స్క్రీనింగ్ చేశారు. 6.45 కోట్ల వైద్య పరీక్షలు నిర్వహించారు. శిబిరాల్లో పరిశీలించిన అనంతరం వైద్యులు తదుపరి వైద్యం కోసం ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రులకు రిఫర్ చేసి ఉచితంగా చికిత్సలు అందించారు. ఆస్పత్రులకు వెళ్లి సేవలు పొందేలా ప్రయాణ ఖర్చుల కోసం రూ.500 చొప్పున ప్రభుత్వం సాయం చేసింది. ఈ ఏడాది జనవరిలో రెండో దశ సురక్షను ప్రారంభించగా.. ఇంతవరకూ 10,881 శిబిరాలు నిర్వహించారు.

జగనన్న ఆరోగ్య సురక్ష -1లో సేవలు

నిర్వహించిన శిబిరాలు-	12,423
మొత్తం ఓపీలు-	60,27,843
నిర్వహించిన వైద్య పరీక్షలు-	6,45,06,018
మెరుగైన వైద్యం కోసం సిఫార్సు-	1,66,828
జనరల్ సిఫార్సుల్లో పూర్తయిన చికిత్సలు-	86,053
కేటరాక్ట్ సిఫార్సుల్లో పూర్తయిన చికిత్సలు-	80,115
కంటి స్క్రీనింగ్- (5.73 లక్షల మందికి అద్దాలు పంపిణీ)	9,52,066
కొత్తగా గుర్తించిన బీపీ కేసులు-	2,51,529
కొత్తగా గుర్తించిన సుగర్ కేసులు-	1,54,248

జగనన్న ఆరోగ్య సురక్ష -2లో సేవలు

నిర్వహించిన సురక్ష శిబిరాలు-	10,881
ఓపీలు-	38,58,410
నిర్వహించిన పరీక్షలు-	88,83,316
మెరుగైన వైద్యానికి సిఫార్సు-	17,558
సిఫార్సుల్లో పూర్తయిన చికిత్సలు-	8,699
కళ్లద్దాలు అవసరమని గుర్తింపు-	2,09,319
అద్దాలు పంపిణీ-	1,70,594





ఆధునీకరించిన బొబ్బిలి సామాజిక కేంద్రం(సీహెచ్‌సీ)

పార్వతీపురం మన్యం జిల్లాలోని బొబ్బిలి సామాజిక కేంద్రం(సీహెచ్‌సీ) చుట్టుపక్కల ఆరు మండలాల రోగులకు ఆధారం. గత టీడీపీ ప్రభుత్వంలో ఇక్కడ ముగ్గురు లేదా నలుగురు వైద్యులు మాత్రమే పనిచేసేవారు. ఆస్పత్రిలో మౌలిక సదుపాయాలు అంతంత మాత్రమే. తప్పనిసరి పరిస్థితుల్లో ప్రైవేటు ఆస్పత్రులను ఆశ్రయించేవారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆసుపత్రిని అభివృద్ధి చేశారు. ఓపీ బ్లాక్ పాత భవనాన్ని కూల్చి రూ.3.36 కోట్లతో నూతన భవనం నిర్మించారు. ప్రైవేట్ కార్పొరేట్ ఆసుపత్రికి దీటుగా నిర్మించారు. ఓపీ, ల్యాబ్, సర్జికల్, లేబర్ ఆపరేషన్ థియేటర్లు ఏర్పాటు చేశారు. పడకల సామర్థ్యం 50కు పెంచి తొమ్మిది మంది వైద్యులను సమకూర్చారు.



నర్సాపురం ఏరియా ఆస్పత్రిలోని ఆపరేషన్ థియేటర్

పశ్చిమగోదావరి జిల్లా నర్సాపురం ఏరియా ఆస్పత్రిని గత టీడీపీ ప్రభుత్వంలో 50 పడకల నుంచి 100 పడకలకు పెంచుతామని హామీలిచ్చి గాలికి వదిలేశారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో 100 పడకలకు ఆస్పత్రిని అప్‌గ్రేడ్ చేశారు. రూ.13 కోట్లతో నాడు-నేడులో మాతా శిశు సంరక్షణ విభాగాన్ని ఏర్పాటు చేశారు. ఆస్పత్రిలో ఉండే 100 పడకలకు నిరంతరం ఆక్సిజన్ సరఫరా అవుతుంది. 2022లో ఈ విభాగాన్ని సీఎం జగన్ ప్రారంభించారు. లేబర్ రూమ్, ఆపరేషన్ థియేటర్‌లతో అత్యాధునిక వైద్య పరికరాలు అందుబాటులో ఉంచారు. కార్పొరేట్ ఆస్పత్రులను తలదన్నేలా వార్డులు, ఆపరేషన్ థియేటర్‌లు, లేబర్ రూమ్, ఇతర వసతులను సమకూర్చారు.

మానవ వనరుల కొరతకు చెక్

2019 నుంచి ఇప్పటి వరకు వైద్యశాఖలో 54 వేల పోస్టులను భర్తీ చేశారు. బాబు హయాంలో కేవలం 4,469 పోస్టులు మాత్రమే భర్తీ చేశారు. నేడు ప్రతి పీహెచ్‌సీలో ఇద్దరు వైద్యులు, ముగ్గురు నర్సులు సహా 14 మంది సిబ్బంది అందుబాటులో ఉంటున్నారు. దేశవ్యాప్తంగా ప్రభుత్వాస్పత్రుల్లో స్పెషలిస్ట్ వైద్యుల కొరత తీవ్రంగా ఉండగా.. ఏపీలో 94.6 శాతం స్పెషలిస్ట్ వైద్యులు ప్రభుత్వాస్పత్రుల్లో అందుబాటులో ఉన్నారు.




వైద్య సేవలు అందిస్తున్న 104 సిబ్బంది



రూ.వేల కోట్లతో అత్యాధునిక పరికరాలు

108 వ్యవస్థకు ఊపిరిలూదుతూ రూ.136 కోట్లతో 768 అంబులెన్స్‌లు సమకూర్చి సేవలు విస్తరించారు. ఫ్యామిలీ డాక్టర్ అమలుకోసం రూ.166 కోట్లతో 104 వాహనాలు సమకూర్చారు. మొత్తం 936 వాహనాలు సేవలందిస్తున్నాయి. రూ.1685.95 కోట్లతో ఆస్పత్రులకు కంప్యూటర్‌లు, ఇతర ఐటీ పరికరాలు సరఫరా చేశారు. విలేజ్ క్లినిక్స్, పీహెచ్‌సీలు, యూపీహెచ్‌సీలకు రూ.218.16 కోట్లతో మెడికల్ పరికరాలు అందించారు. పీహెచ్‌సీలు, సీహెచ్‌సీలు, ఏరియా, జిల్లా ఆస్పత్రుల్లో వైద్య పరీక్షలు నిర్వహించడానికి రూ.131.27 కోట్లతో పరికరాలు సమకూర్చారు. కేజీహెచ్, కర్నూలు, కాకినాడ జీజీహెచ్‌లకు రూ.46.11 కోట్లతో సీటీ, ఎంఆర్ఐ, క్యాథ్‌ల్యాబ్ సేవలను ప్రారంభించారు. క్యాన్సర్ వైద్యాన్ని బలోపేతం చేస్తూ రూ.190 కోట్లతో కేజీహెచ్, కర్నూలు, కడప ఆస్పత్రులకు అత్యాధునిక వైద్య పరికరాలు అందిస్తున్నారు. రూ.193.50 కోట్లతో ఏపీవీవీపీ ఆస్పత్రుల్లో ఐసీయూల అభివృద్ధి చేపట్టారు.



డబ్ల్యూహెచ్ఓ ప్రమాణాల మేరకు మందులు

ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రమాణాల మేరకు ఆస్పత్రుల్లో 608 రకాల మందులు అందుబాటులో ఉంచుతున్నారు. టీడీపీ హయాంలో 2014-19 మధ్య మందుల కోసం సుమారు రూ. 868 కోట్లు ఖర్చు చేశారు. ఏడాదికి సుమారు రూ.216 కోట్లు మాత్రమే వెచ్చించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో 2019 నుంచి మందుల కోసం రూ. 2,090.39 కోట్లు ఖర్చు చేశారు. అంటే ఏడాదికి రూ. 418.07 కోట్ల వ్యయం

రూ.16,880 కోట్లతో నాడు-నేడు

తాానిచ్చిన హామీని నెరవేరుస్తూ సీఎం జగన్ నాడు-నేడులో ఆస్పత్రుల రూపురేఖలు మార్చేశారు. అధ్వానంగా ఉన్న ఆస్పత్రులను ఐదేళ్లలో చక్కదిద్దారు. భవనాలకు మరమ్మతులు, పాతవాటి స్థానంలో కొత్తవాటి నిర్మాణం, 17 కొత్త వైద్య కళాశాలలు, సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రుల నిర్మాణం కోసం ఏకంగా రూ.16,880 కోట్లతో నాడు-నేడు కార్యక్రమం చేపట్టారు. 640 ఆస్పత్రులకు నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్ (ఎన్‌క్వాష్), 42 ఆస్పత్రులకు ముస్కాన్, 2022-23లో 3,161 ఆస్పత్రులకు కాయకల్ప గుర్తింపుతో దేశంలోనే మొదటి స్థానంలో ఏపీ నిలుస్తోంది. కేరళ సైతం ఈ అంశాల్లో ఏపీ కన్నా ఎంతో వెనుకబడి ఉంది.

నాడు-నేడులో చేపట్టిన పనులు

అంశం	నిధులు (రూ.కోట్లలో)	చేపట్టిన పనులు	ప్రస్తుత పరిస్థితి
వైఎస్సార్ విలేజ్ క్లినిక్స్	1,692	10,032 (తాత్కాలిక భవనాలలో మిగిలిన చోట్ల సేవలు)	4,531 పూర్తి
వైఎస్సార్ అర్బన్ హెల్త్ క్లినిక్స్	399	528	496
పీహెచ్‌సీలు	670	1,125	1,019
సీహెచ్‌సీ, ఏరియా ఆస్పత్రులు	1,223	168	107
వైఎస్సార్ కిడ్నీ రీసెర్చ్ సెంటర్	78	1	1
వైఎస్సార్ ప్రభుత్వ వైద్య కళాశాలలు	8,480	17 (ఈ ఏడాది 5, వచ్చే ఏడాది 7 ప్రారంభం)	5 ప్రారంభం
పాత వైద్య కళాశాలల బలోపేతం	3,820	13	పురుగోతిలో
గిరిజన మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులు	246	5	పురుగోతిలో
కడపలో కేన్సర్, మెంటల్ హెల్త్ ఇన్‌స్టిట్యూట్, సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులు	272	3	3
మొత్తం	16,880	11,892	